'ప్రజా ప్రతినిధులు చేయాల్సింది రెండే, ప్రజా సేవలో సమర్థతను చాటుకోవడమా! లేక తప్పుకోవడమా!'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 329

గురువారం 19-2-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్ వార్షికోత్సవ డిస్కౌంట్ సేల్

అన్ని కంపెనీల LED, రిఫ్రిజిరేటర్స్, AC, వాషింగ్‌మెషిన్స్, ఎయిర్ కూలర్స్, మొబైల్స్& ల్యాప్‌టాప్స్ అత్యధిక డిస్కౌంట్‌తో లభిస్తున్నాయి 0% ఫైనాన్స్ సదుపాయం మరియు ముఖ్యంగా 22.5% వరకు క్యాష్‌బ్యాక్ లభించడం అత్యంత లాభదాయకంగా ఉంది.

సోనోవిజన్ వార్షికోత్సవ సంబరాలు

శ్రీ తక్కువ ధరలు Lowest Prices GUARANTEED Best Service నమ్మకమైన సర్వీస్

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్ అందించే అతిపెద్ద ఎలక్ట్రానిక్ స్టోర్

SONOVISION Anniversary SALE SPECIAL DISCOUNT

సోనోవిజన్ డిస్కౌంట్ సేల్

LG 195 Cm (77") OLED — Flexi EMI : 6999/-
SAMSUNG 189 Cm (75") 4K QLED — Flexi EMI : 2990/-
SONY 164 Cm (65") LED 4K Ultra HD Smart — Flexi EMI : 2995/-
LG 164 Cm (65") LED 4K UHD — Flexi EMI : 2999/-
Haier 139 Cm (55") LED 4K HD Smart — Flexi EMI : 1994/-
TCL 139 Cm (55") Mini LED — EMI : 3500/-
LLOYD 108 Cm (43") LED 4K UHD — EMI : 2059/-

vivo 5G X - 300 Pro 8/0, 12/0, 24/0 Schemes Available 10% Cash Back — EMI : 4666/-
oppo F-31, F-31 PRO 5G 8/0, 9/0 Schemes & 12/1 Scheme Available — EMI : 2500/-
iPhone 17, 17 Pro 4000/- Cash Back 12/0, 24/0 & 24/8 Schemes Available. Selected Bank Cards (Exchange Bonus 6000/-) iPhone 16 EMI : 3454/- iPhone 16+ EMI : 3175/-
SAMSUNG S-25 Ultra Mobile 7000/- Cash Back 24/0 Scheme Available — EMI : 4875/-
ONEPLUS 15 5G Ram Expandable Instant Cash Back ICICI Credit Card 12/4 Scheme Available — EMI : 3750/-
realme 15 - 5G 6/0, 8/2, 10/3 Schemes Available Selected Models — EMI : 3700/-
mi Redmi 5G Note 15 Series 6/0, 8/0, 10/2, 12/4 Schemes Available
Smart Watch, Ear Buds, Mobile Accessories — Boat, Realme, Fastrack, Hapipola

hp 12/4 Scheme Available — EMI : 4333/-
Lenovo 12/4 Scheme Available — EMI : 4166/-
DELL 15/5 Scheme Available — EMI : 4583/-
ASUS 12/4 Scheme Available — EMI : 3960/-
MacBook 24/0 Scheme Available — EMI : 4166/-
boAt Sound Bar

LG 5 & 3Star Inverter A.C — Starting EMI : 2750/-
LLOYD 5 & 3Star Inverter A.C — Starting EMI : 2625/-
BLUE STAR 5 & 3Star Inverter A.C — Starting EMI : 2875/-
VOLTAS 5 & 3Star Inverter A.C — Starting EMI : 2709/-
DAIKIN 5 & 3Star Inverter A.C — Starting EMI : 1834/-
Godrej 5 & 3Star Inverter A.C — Starting EMI : 2417/-
HITACHI 5 & 3Star Inverter A.C — Starting EMI : 2750/-
Haier 5 & 3Star Inverter A.C — Starting EMI : 2709/-

LG FL W/M 12/7 Kg 100% Dryer — EMI : 4709/-
LG FL W/M 9-Kg — EMI : 2767/-
SAMSUNG FL W/M 12-Kg — EMI : 3408/-
BOSCH FL W/M 7-Kg — EMI : 2816/-
LG TL W/M 7-Kg — EMI : 1435/-
Whirlpool TL W/M 7-Kg — EMI : 1250/-
IFB TL W/M 7-Kg — EMI : 1617/-
LG Semi W/M 7-Kg — EMI : 884/-
LLOYD Semi W/M 7.5 Kg — EMI : 975/-

LG RF SBS 635 Ltrs — EMI : 4999/-
SAMSUNG RF SBS 650 Ltrs — EMI : 5750/-
LG RF FF 466 Ltrs — EMI : 2499/-
LG RF FF 272 Ltrs — EMI : 2591/-
Godrej RF FF 270 Ltrs — EMI : 1791/-
LG RF FF 246 Ltrs — EMI : 1916/-
Haier RF FF 240 Ltrs — EMI : 1899/-
Whirlpool RF FF 235 Ltrs — EMI : 1800/-
LG RF DC 210 Ltrs — EMI : 1708/-
VOLTAS beko RF DC 175 Ltrs — EMI : 1250/-
LLOYD RF DC 188 Ltrs — EMI : 1160/-

KITCHEN SMALL APPLIANCES

Water Dispenser — Starting Price Rs: 9500/-
Water Purifier RO — Starting Price Rs: 13000/-
Water Geyser 10 Litres — Starting Price Rs: 6700/-
Microwave Oven — Starting Price Rs: 7500/-
Air Chimney — Starting Price Rs: 8100/-
3 Burner Glass Cooktop — Starting Price Rs: 5000/-
Wet Grinder — Starting Price Rs: 3100/-
Rice Cooker — Starting Price Rs: 1650/-
Mixer Grinder 3 Jar, 750 Watts — Starting Price Rs: 2900/-
Juicer, Air Fryer, Kettle, Iron Box, Blender

T & C Apply

BAJAJ Electricals, Preethi, Prestige, HAVELLS, morphy richards, KENT Mineral RO, EUREKA FORBES, FABER, pureit, Livpure, V-GUARD, Sunflame, Crompton, AO Smith, Butterfly, Vidiem

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం
డైమండ్‌పార్క్-1, ద్వారకా నగర్, వైజాగ్. - 8333924946
డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
3వ కొత్త షోరూం : ద్వారకానగర్, పోలక్స్‌మాల్ ఎదురు, డైమండ్‌పార్క్ వైజాగ్ - 8712635857, 858, 859.
దువ్వాడ స్టేషన్ రోడ్, కుర్మన్నపాలెం. 8712416261, 62, 63.
శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
న్యూ గాజువాక జంక్షన్,గాజువాక. 9440804187, 9100991705
న్యూ సుకన్య థియేటర్,గోపాలపట్నం 9100991704, 9154281129
భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833
కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి
కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
ఇన్నీసుపేట, రాజమండ్రి. 9154281197, 98, 99
రాజమండ్రి - 4, కోటిపల్లి బస్టాండ్ వి.టి.కాలేజ్ రోడ్ - 9246666212.
రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78

శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా
చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.- 8712600519, 20, 21
ఒంగోలు, బాపూజి మార్కెట్, 9246666329, 9154279911

పశ్చిమ గోదావరి
జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
అంజికాదేవి టెంపుల్, సత్రంపాడు, ఏలూరు - 8712635838, 839
హైదిపర్రు జంక్షన్, తణుకు. 9154281114, 9154281115.

తాడేపల్లిగూడెం
గొల్లగూడెం సెంటర్, 8712635854, 55, 56
అమలాపురం, కె.యన్.ఎఫ్. రోడ్, 8712416257, 58, 59.

విజయనగరం
3 లాంతర్ల సెంటర్, 9246666208, 9154281239
ఐస్ ఫ్యాక్టరి జంక్షన్, 8712600523, 8712600535
శ్రీకాకుళం, రామలక్ష్మణ్ జంక్షన్, జి.టి.రోడ్. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా
రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702
దుర్గా ప్లాజా, యం.జి.రోడ్, పటమట, విజయవాడ. 8712417841, 42, 43.
రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
పాయకాపురం, విజయవాడ. 8712648704, 05, 06.
విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
ఎనికేపాడు - 1, విజయవాడ. 9100991703, 9154281626
ఎనికేపాడు - 2, ఏలూరు రోడ్, విజయవాడ. 8712416250, 51, 52.
గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47
గుడివాడ, ఏలూరు రోడ్. 9100991708, 9154281178, 79
మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు, 7331149379, 80, 81

గుంటూరు జిల్లా
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
బ్రాడిపేట్, గుంటూరు. 9246666215, 9100991706
రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368
బాపట్ల మెయిన్ రోడ్, బాపట్ల. 9246666207.

నరసరావుపేట
రైల్వేస్టేషన్ రోడ్, అరండల్‌పేట, 8712648710, 11, 12.

రాయలసీమ
న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372
అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918
నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43.
అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
అంబేడ్కర్ నగర్ స్ట్రీట్, ఆదోని. 8712417853, 54, 55.
హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యన్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47
టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం
కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
పర్ణశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38

కొత్తగూడెం
కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27
సూర్యాపేట, కుడకుడ రోడ్. 8712648761, 62, 63
నల్గొండ, ప్రకాశం బజార్. 8712648715, 16, 17.

వరంగల్
అదాలత్ సర్కిల్, హనుమకొండ. 8712648718, 19, 20.

కరీంనగర్
వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42

హైదరాబాద్
పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188
బి.యన్.రెడ్డి నగర్, సాగర్ రోడ్. 8712648707, 708, 709
ప్యారడైస్ కాలని, షాద్‌నగర్. 8712648701, 02, 03.
మహబూబ్‌నగర్, మెట్టుగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర. 8712635851, 52, 53
నిజామాబాద్, వినాయక్ నగర్. 8712648766, 67, 68.
మిర్యాలగూడ, ఆర్&బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర - 8712635848

'ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి గొంతు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 329

గురువారం 19-2-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

భారతీయతత్వాన్ని ప్రపంచానికి చాటాం

12 లో

ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే విషయాన్ని ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) ద్వారా మరోసారి చాటిచెప్పామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న ఐఎఫ్ఆర్‌లో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తోందని ఆమె అన్నారు.

ఎఫ్‌టీఏతో సువర్ణ అధ్యాయం

ఎఫ్‌టీఏతో భారత్‌–ఈయూ సంబంధాల్లో సువర్ణ అధ్యాయం ప్రారంభమైందని ప్రధాని మోదీ అన్నారు.

వివరాలు 6లో ▸

ముస్లిం రిజర్వేషన్ రద్దు

విద్య, ఉద్యోగాల్లో ముస్లింలకు ఉన్న 5 శాతం రిజర్వేషన్ కోటాను మహారాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.

వివరాలు 6లో ▸



ఫ్రెషర్స్‌కు పండగే!

ఈ ఏడాది 73% సంస్థలు ఫ్రెషర్లను నియమించుకునే ఉద్దేశంతో ఉన్నట్లు టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ కెరీర్ అవుట్‌లుక్ సర్వేలో తేలింది.

వివరాలు 11లో ▸

అజేయంగా.. అగ్రస్థానంతో..

టీ20 వరల్డ్‌కప్‌లో లీగ్ దశను భారత జట్టు 4 వరుస విజయాలతో అజేయంగా ముగించి.. 'సూపర్‌ఎయిట్స్'కు సిద్ధమైంది.

వివరాలు 8లో ▸

సబ్ ప్లాన్‌కు చిల్లు.. కోతల 'ప్లాన్'

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు బాబు సర్కారు దగా

- ఉప ప్రణాళిక నిధుల్లో ఏకంగా దాదాపు రూ.27,000 కోట్లు కటింగ్
- రెండేళ్లుగా ప్రచారం కోసం బడ్జెట్ కాగితాల్లో భారీగా కేటాయింపులు
- నిధులు వ్యయం చేయకుండా ఆయా వర్గాలకు వంచన..
- బీసీలకు బాబు ఎగ్గొట్టింది రూ.12,426 కోట్లు..
- ఎస్సీలకు రూ.9,591 కోట్లు.. ఎస్టీలకు రూ.3,695 కోట్లు ఎగవేత
- సబ్‌ప్లాన్ కోతలతో మైనారిటీలు మోసపోయిన మొత్తం రూ.1,132 కోట్లు
- బడుగు, బలహీన వర్గాల విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, వ్యవసాయం, సంక్షేమానికి గండం

సాక్షి, అమరావతి: సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలను ఎగ్గొడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సైతం నిలిపివేసిన చంద్రబాబు సర్కారు కనీసం ఉప ప్రణాళిక నిధులైనా వ్యయం చేయకుండా బడుగు, బలహీన వర్గాలను దారుణంగా వంచిస్తోంది. సబ్ ప్లాన్ నిధులను కాగితాలపై చూపిస్తూ.. ఖర్చు పెట్టకుండా మురగబెడుతోంది. సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చంద్రబాబు సర్కారు రెండేళ్లలో ఎగ్గొట్టిన మొత్తం ఏకంగా దాదాపు రూ.27,000 కోట్లు!! గత రెండు బడ్జెట్ల గణాంకాల సాక్షిగా చంద్రబాబు సర్కారే దీన్ని ఒప్పుకుంది! విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, వ్యవసాయం..

మిగతా 2వ పేజీలో ▶

భయపడటం నా రక్తంలోనే లేదు

7లో

'నన్ను జైలులో పెడితే భయపడతానని అనుకున్నారు. అది నా రక్తంలో లేదు' అని జైలు నుంచి విడుదలైన సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

నేడు వైఎస్ జగన్ ప్రెస్‌మీట్

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ గురువారం మీడియా సమావేశం నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ఆయన మీడియాతో మాట్లాడనున్నారు.

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75				
	ఫారం దగ్గర లైవ్ బర్డ్	120 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	213 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	147 కిలో	స్కిన్ లెస్	243 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఏపీలో అర్ధరాత్రి ఓట్ల మిస్టరీ!!

రాష్ట్రంలో ప్రజల తీర్పునకు తూట్లు

- ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలలోనే దొరికిపోయిన 'కల్తీ' కూటమి
- అర్ధరాత్రి మెరుపువేగంతో పోలింగ్ వెనుక 'మాయాజాలం'
- సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 2 గంటల మధ్య 51.83 లక్షల ఓట్లు
- ఒక్కో నియోజకవర్గంలో 29వేలకు పైగా ఓట్లు కలిశాయి..
- 'అద్భుత'మైన ఫలితాలకు ఇదే కారణం
- ప్రముఖ పరిశోధనాత్మక వెబ్‌సైట్ 'ద వైర్' విశ్లేషణాత్మక కథనం

4 లో

అప్పులపై బాబు ప్రచారం పచ్చి అబద్ధం

శాసనమండలి సాక్షిగా గత ప్రభుత్వ అప్పులపై స్పష్టత

- 2023-24 మార్చి నాటికి బడ్జెట్ అప్పు రూ.4,91,734 కోట్లు.. బడ్జెట్ బయట అప్పు రూ.1,40,470 కోట్లు.. మొత్తంగా రూ.6,32,204 కోట్లే
- అంతకు ముందు బాబు ప్రభుత్వ అప్పు తీసేస్తే వైఎస్ జగన్ హయాంలో చేసిన బడ్జెట్ అప్పు రూ.2,34,224.41 కోట్లే
- మండలిలో ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ వెల్లడి.. బాబు చెప్పినట్లు రూ.10 లక్షల కోట్లు, రూ.14 లక్షల కోట్ల అప్పులు అసత్యాలే
- రెండేళ్ల చంద్రబాబు బడ్జెట్ బయట అప్పులు వెల్లడించని మంత్రి

2 లో



తిరుపతి లడ్డూపై చర్చకు ససేమిరా

- హెరిటేజ్ నెయ్యి సరఫరాపై మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం
- చర్చించేందుకు భయపడ్డ అధికారపక్షం
- హెరిటేజ్ అంశంపై చర్చించాల్సిందేనని ప్రతిపక్ష నేత బొత్స పట్టు
- తీర్మానాన్ని తిరస్కరించిన మండలి చైర్మన్.. చర్చ లేకుండానే వాయిదాపడిన పెద్దల సభ

2 లో

ఏఐ కీలక సదస్సు నేటి నుంచే..

6 లో

- దేశాధినేతల నుంచి ఏఐ సీఈఓల దాకా పాల్గొననున్న అతిరథ మహారథులు

సముద్ర గర్భంలో ఇండో–యూఎస్ కేబుల్

- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటన
- రూ.272 కోట్ల ఏఐ సైన్స్ చాలెంజ్ కూడా

6 లో

* Terms and conditions apply. Creative visualisation: digitally created visual. Picture of the vehicle was not taken while driving.

Toyota Mobility Service — Conversion | Fleet | Leasing

TOYOTA TRUST — Buy | Sell | Exchange

TOYOTA FINANCIAL SERVICES

Lakshmi Toyota
Guntur: 7331100607
Machilipatnam: 7331100729;
Ongole: 7331100717
Vijayawada: 7331100748;
Visakhapatnam: 8977738142

Harsha Toyota
Anantapur, Kadapa, Kurnool, Nellore, Tirupati:
8008202248, 08776682121

Mody Toyota
Srikakulam, Visakhapatnam:
8096012222

Pruthvi Toyota
Kakinada: 7330836668
Rajamahendravaram:
Lalacheruvu: 7330826668
4th Bridge Road: 9063766650
Vijayawada: 9996664264, 8712628427

మీడియా పాయింట్

హెరిటేజ్ కోసమే బురద చల్లారు

- వైఎస్సార్‌సీపీపై చంద్రబాబు వేసిన నింద ఆయనపైనే పడింది
- సీఎం చంద్రబాబు తీరుపై మండిపడిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: తిరుమల లడ్డూ అంశంపై సీఎం చంద్రబాబు విష ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు మండిపడ్డారు. హెరిటేజ్ యూనిట్ అయిన ఇందాపూర్ డెయిరీకి టెండర్లు కట్టబెట్టేందుకు పకడ్బందీగా అల్లిన కుట్ర బయటపడటంతో చంద్రబాబు అండ్ కో తేలుకుట్టిన దొంగల్లా ఉండిపోయారని ఎద్దేవా చేశారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఏమన్నారంటే..

భోలేబాబాతో బంధం బయటపడుతుందనే..

హెరిటేజ్ అనుబంధ ఇందాపూర్ డెయిరీకి భారీ ధరకు తిరుపతి లడ్డూ నెయ్యి టెండర్ కట్టబెట్టేందుకే కల్తీ నిందలు వేశారని తేలిపోయింది. ప్రజల్ని మభ్యపెట్టడానికి చంద్రబాబు చేసిన ప్రయత్నాలను శ్రీవారే బయటపెట్టారు. స్వయంగా హెరిటేజ్ సంస్థే తన వెబ్‌సైట్‌లో ఈ విషయం చెప్పింది. భోలేబాబా డెయిరీతో ఉన్న సంబంధాల వల్లే ప్రభుత్వం సభలో చర్చకు అంగీకరించకుండా పారిపోతోంది.

– వరుదు కల్యాణి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

సున్నితమైన అంశంపై బాబు విష ప్రచారం

చాలా సున్నితమైన అంశంపై చంద్రబాబు విష ప్రచారం చేస్తున్నారు. ప్రజలు భయాందోళనలకు గురయ్యేలా, వైఎస్ జగన్ హిందూ మతానికి వ్యతిరేకంగా చేస్తున్నారనే ఆలోచన తెచ్చేలా ఇదంతా చేస్తున్నారు. హెరిటేజ్‌కు ఆర్థిక ప్రయోజనం కలిగేలా, దీన్ని ఎవరూ ప్రశ్నించకుండా ఉండేలా ఈ బురదను వైఎస్సార్‌సీపీ మీద, వైఎస్ జగన్ మీద, టీటీడీ మాజీ చైర్మన్ల మీద వేస్తున్నారు. ఇదంతా పకడ్బందీగా అల్లిన కుట్రలా ఉంది.

– వంకా రవీంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

ఇదంతా స్క్రిప్ట్‌లో భాగమే

నెయ్యిలో కల్తీ పేరుతో చంద్రబాబు ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూనే ఉన్నారు. ఇందాపూర్ డెయిరీకి అధిక ధర చెల్లించి నెయ్యి కొనుగోలు చేశారు. ఏడాదికి 50 లక్షల కేజీల నెయ్యి కొనుగోలు చేస్తున్నారు. హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అయిన ఇందాపూర్ కంపెనీకి వీళ్లు టెండర్లు కట్టబెట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భోలే బాబు డెయిరీని ఎప్పుడో బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. తీరాచూస్తే భోలేబాబా షేర్లను హెరిటేజ్ సంస్థ కొనుక్కుంది. అంటే భోలేబాబా కూడా మీ స్క్రిప్ట్‌లో భాగమేనని అర్థమవుతోంది.

– పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

తప్పు చేయకపోతే చర్చకు రావాలి

తిరుమల లడ్డూ నెయ్యిపై వాయిదా తీర్మానం ఇస్తే చర్చించడానికి కూటమి సర్కార్‌కు ఎందుకంత భయం? నెయ్యి కల్తీ మీద చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడిన అవాస్తవాలకు సిట్ రిపోర్ట్‌తో చెక్ పడింది. ఇప్పుడు హెరిటేజ్‌కు చెందిన ఇందాపూర్ డెయిరీకి భారీ ధరకు నెయ్యి ఆర్డర్లు ఇస్తున్నారు. ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్‌కు సంబంధం లేదని సభలోనే చెప్పొచ్చుగా. ఎందుకు తప్పించుకుంటున్నారు? లడ్డూ నెయ్యిపై చర్చ జరిగే వరకూ మా పోరాటం కొనసాగుతుంది.

– కల్పలతారెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

అప్పులపై బాబు ప్రచారం పచ్చి అబద్ధం

శాసన మండలి సాక్షిగా గత ప్రభుత్వ అప్పులపై స్పష్టత

బాబు చెప్పినట్లు రూ.10 లక్షల కోట్లు, రూ.14 లక్షల కోట్ల అప్పులు అసత్యాలే

సాక్షి, అమరావతి: గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో అప్పులపై ఇన్ని రోజులు చంద్రబాబు, కూటమి నేతలు చెబుతూ వస్తున్న లెక్కలన్నీ పచ్చి అబద్ధాలేనని శాసన మండలి సాక్షిగా బట్టబయలైంది. వైఎస్సార్‌సీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి పి.కేశవ్ బుధవారం మండలిలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాగ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం వైస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి బడ్జెట్ లోపల, బడ్జెట్ బయట చేసిన అప్పులన్నీ మొత్తం రూ.6,32,204 కోట్లేనని మంత్రి సమాధానంలో స్పష్టం చేశారు. అంటే చంద్రబాబు, కూటమి నేతలు చెబుతున్నట్లు రూ.10 లక్షల కోట్లు, రూ.14 లక్షల కోట్లు అనేది పూర్తి అవాస్తవమని తేట తెల్లమైంది. 2023–24 ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి బడ్జెట్ అప్పులు రూ.4,91,734 కోట్లు, బడ్జెట్ బయట అప్పులు రూ.1,40,470 కోట్లేనని మంత్రి తెలిపారు. మొత్తంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పులు రూ.6,32,204 కోట్లేనని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు బడ్జెట్ బయట చేసిన అప్పుల గురించి ఆర్థిక మంత్రి కేశవ్ చెప్పకుండా దాట వేశారు. బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో కూడా బాబు సర్కారు బడ్జెట్ బయట అప్పులను చెప్పకుండా కనుమరుగు చేసిన విషయం తెలిసిందే. బడ్జెట్ అప్పులు 2018–19 నాటికి చంద్రబాబు దిగిపోయే నాటికి రూ.2,57,509 కోట్లు ఉండగా, 2023–24 మార్చి నాటికి బడ్జెట్ అప్పులు రూ.4,91,734 కోట్లుగా ఆర్థిక మంత్రి తెలిపారు. అంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ అప్పులు రూ.2,34,225 కోట్లేనని విస్పష్టంగా తేలింది.

ii) Outstanding Debt of the Government (in crores)

FY	Outstanding Debt of the Government
2014-15	1,48,743.46
2015-16	1,69,458.08
2016-17	1,94,862.16
2017-18	2,23,705.96
2018-19	2,57,509.90
2019-20	3,01,802.37
2020-21	3,50,556.91
2021-22	3,78,066.60
2022-23	4,29,525.73
2023-24	4,91,734.31

Source : AG Accounts

iii) Further the outstanding off-budget borrowings as on 31 March 2024 as per SFAR of PAG Audit is Rs. 1,40,470 crs.

2019-24 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ అప్పు రూ.2,34,224.41 కోట్లేనని శాసన మండలిలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పిన ప్రభుత్వం

'ఇందాపూర్'తో హెరిటేజ్ చీకటి ఒప్పందం

శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం

సాక్షి, అమరావతి: పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు అసత్య ప్రచారాలను శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డూ నెయ్యిలో జంతుకొవ్వు కలిసిందంటూ రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు దారుణ ఆరోపణలు చేశారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ సిట్ నివేదికతో చంద్రబాబు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలని తేలిపోయిందని స్పష్టం చేశారు. దేవుడి నైవేద్యాన్ని కూడా వదలకుండా ధన దాహంతో అపచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కిలో రూ.320కే లభించిన నెయ్యిని ఇవాళ చంద్రబాబు తన సొంత సంస్థ హెరిటేజ్‌తో సంబంధాలున్న ఇందాపూర్ డెయిరీ ద్వారా కిలో రూ.700కి సరఫరా చేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. నెయ్యి సరఫరా ధర రెట్టింపు చేయడంపై మండలిలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఇక కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా వట్టి డొల్ల అని తేల్చి చెప్పారు. సభలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే ప్రభుత్వం చర్చకు రావడం లేదన్నారు. నెయ్యి పేరుతో జరుగుతున్న దోపిడీతోపాటు ప్రజా సమస్యలపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బొత్స వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీలతో కలసి మాట్లాడుతూ టీడీపీ కూటమి సర్కారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, బడ్జెట్‌లో డొల్లతనాన్ని ఎండగట్టారు.

హెరిటేజ్ చీకటి ఒప్పందం..

చంద్రబాబు ధన దాహం, దుర్బుద్ధితో హెరిటేజ్‌తో సంబంధాలున్న ఇందాపూర్ డెయిరీ ద్వారా నెయ్యి సరఫరా చేస్తూ దోచుకుతింటున్నారు. వారం రోజులుగా ఈ మొత్తం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ అంశంపై చర్చించాలని మేం శాసన మండలిలో పట్టుబడితే హోంమంత్రి అనిత కేవలం ఒక నిమిషం పాటు కల్తీ నెయ్యి గురించి మాట్లాడారు. హెరిటేజ్ సంస్థ ఇందాపూర్ డెయిరీతో చీకటి ఒప్పందం చేసుకుని దోచుకుతింటోంది. ఇది ముమ్మాటికీ వాస్తవం. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం స్వామి వారి సొమ్మును ఏ విధంగా కైంకర్యం చేస్తోందో చర్చించేందుకు మేం సిద్ధం. హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీకి ఉన్న లింకులు, వాటి అనుబంధంపై ఇప్పటికే ఆధారాలతో సహా వెల్లడించాం. దీంతో నిన్న సాయంత్రం టీటీడీ నుంచి వివరణ ఇప్పించారు. దీనిపై నేరుగా సభలో చర్చించాలని ప్రభుత్వాన్ని మేం కోరుతుంటే ముందుకు రావడం లేదు.

అడ్డగోలు దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా?

అన్నింటికన్నా ముఖ్యమైన అంశం... ఇంతవరకూ రూ.320 నుంచి రూ.350 చొప్పున కొన్న నెయ్యిని రూ.700కి పెంచి రెట్టింపు చేశారంటే ఎంత అవినీతి జరిగిందో అర్థం అయింది. ఇదే విషయాన్ని ప్రశ్నిస్తే పాల ధరలు పెరిగాయని చెబుతున్నారు. కేజీ రూ.320 నెయ్యి ఏ సంవత్సరం కొనుగోలు చేశారు? అప్పుడు పాల ధర లీటర్ ఎంతుంది? మరి రూ.700 కేజీ నెయ్యి కొంటున్నప్పుడు లీటర్ పాల ధర ఎంత ఉంది? దీనిపై చర్చించడానికి సిద్ధమా? మీ ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుకుని.. మీ సొంత సంస్థలకు దోచిపెడుతుంటే ప్రజలు అమాయకులనుకుంటున్నారా చంద్రబాబూ? మీ మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుంది. మీ నోటికొచ్చినట్లు మాట్లాడి... కల్తీ జరిగిందని ఆరోపించి... రెట్టింపు ధరకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ మీ సొంత సంస్థలకు కట్టబెట్టి దోచుకుంటారా? ప్రజల ఆస్తులకు రక్షకులుగా ఉండాల్సిన వాళ్లు.. ప్రభుత్వ పెద్దలే ఇలాంటి తప్పులు చేస్తుంటే అధికారంలో కొనసాగే హక్కు ఉంటుందా? కూటమి ప్రభుత్వానికి ఒక్క రోజు కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు చిత్తశుద్ధి ఉంటే, వారు గతంలో చెప్పిన మాటలకు కట్టుబడి ఉంటే దీనిపై చర్చకు ముందుకు రావాలి. నెయ్యి పేరుతో చంద్రబాబు సొంత సంస్థకు అడ్డగోలుగా దోచిపెట్టటాన్ని బీజేపీ నేతలు సమర్థిస్తారా?

హామీల ఊసే లేని డొల్ల బడ్జెట్..

ఈ ప్రభుత్వం ఉత్త డొల్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ప్రజల అవసరాలు, ఎన్నికల హామీల అమలు ఊసే లేకుండా బడ్జెట్‌కు రూపకల్పన చేశారు. దీనిపై ప్రభుత్వం చర్చకు ముందుకు రాకుండా బురద చల్లి తప్పించుకుంటోంది. రైతులు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను వంచించింది. సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైంది. వీటన్నింటిపై చర్చించకుండా డైవర్ట్ చేయడానికే లడ్డూ అంశాన్ని తెరపైకి తెచ్చింది.

శాసన మండలికి ప్లకార్డులతో నిరసనగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

టీటీడీలో హెరిటేజ్ పాత్రపై చర్చకు విపక్షం పట్టు

ఇందాపూర్ డెయిరీ పేరుతో టీటీడీలో హెరిటేజ్ పాత్రపై శాసన మండలిలో తక్షణమే చర్చ చేపట్టాలని ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ గట్టిగా పట్టుబట్టింది. బుధవారం ఉదయం శాసన మండలి ప్రారంభ సమయంలో పార్టీ ఎమ్మెల్సీలు దీనిపై నిరసనకు దిగారు. తొలుత ఉదయం 9.40 గంటలకు అసెంబ్లీ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ న్యాయసేవా సాధికారత సంస్థ భవన్ వద్దకు చేరుకుని బ్యానర్లు, ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ''టీటీడీలో హెరిటేజ్ పాత్రపై విచారణ జరపాలి. మీ హెరిటేజ్ కోసం దైవంపై నిందలా..? సిగ్గు సిగ్గు.. భోలే బాబా వెనుక ఉన్న అలీ బాబా చంద్ర బాబే.. ఇందాపూర్ పేరుతో హెరిటేజ్ దోపిడీ నశించాలి.. రాజకీయాల కోసం దైవాన్ని అవమానించిన చంద్రబాబు వెంటనే క్షమాపణ చెప్పాలి.. భోలే బాబాను తెచ్చింది హెరిటేజ్ బాబే...'' అంటూ నినాదాలతో అసెంబ్లీ గేట్ నెంబర్ 4 వరకు ప్రదర్శనగా చేరుకుని బైఠాయించారు. అనంతరం హెరిటేజ్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ విపక్ష ఎమ్మెల్సీలు శాసన మండలిలోకి ప్రవేశించారు.

అవును.. అది అదానీ డేటా సెంటరే

ఎట్టకేలకు ఒప్పుకున్న చంద్రబాబు ప్రభుత్వం

- విశాఖలో 601.4 ఎకరాలు అదానీ ఇన్‌ఫ్రాకు బదలాయింపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ లేఖ మేరకు భూమి కేటాయింపు
- క్రెడిట్ చోరీకి సర్కారు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం

సాక్షి, అమరావతి: గూగుల్ పేరుతో డేటా సెంటర్ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవడానికి చంద్రబాబు సర్కారు చేసిన గిమ్మిక్కు అదే ప్రభుత్వం విడుదల చేసిన జీవో సాక్షిగా బట్టబయలైంది. చివరకు ప్రభుత్వమే దిగివచ్చి మొత్తం భూ కేటాయింపులను అదానీ ఇన్‌ఫ్రా (ఇండియా) పేరు మీదకు మార్చడమే కాకుండా, ఇకపై ఈ ప్రాజెక్టును అదాని ఇన్‌ఫ్రా (ఇండియా) లిమిటెడ్‌గా ప్రస్తావించాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన 480 ఎకరాలను ఇప్పుడు 601.4 ఎకరాలకు పెంచడమే కాకుండా, ఈ మొత్తం భూమిని అదాని ఇన్‌ఫ్రా పేరుపైకి బదలాయించనున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ బుధవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో అడవివరం–ముడసర్లలోవ వద్ద 120 ఎకరాలు కేటాయించగా, ఇప్పుడు దానిని 160 ఎకరాలకు పెంచారు. అలాగే తర్లవాడ వద్ద 200 నుంచి 266.6 ఎకరాలకు, రాంబిల్లి వద్ద 160 నుంచి 174.80 ఎకరాలకు పెంచుతూ భూ కేటాయింపులు చేశారు. ఇందుకోసం అదానీ ఇన్‌ఫ్రా అడవివరం–ముడసర్లలోవ భూముల కోసం వైజాగ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్, తర్లవాడ భూముల కోసం వైజాగ్ మెగా డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్, రాంబిల్లి భూముల కోసం వైజాగ్ రాంబిల్లి డేటా సెంటర్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో మూడు అనుబంధ కంపెనీలను ఏర్పాటు చేశాక, వాటి పేరు మీద భూ కేటాయింపులు చేయనుంది. ఇలా మొత్తంగా 601.4 ఎకరాల భూమిని డేటా సెంటర్ కోసం అదానీ ఇన్‌ఫ్రాకు కేటాయించింది.

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

ITE&C Dept – Prom Wing – Establishment of AI Data Center Project by M/s Raiden Infotech India Pvt Ltd in three locations in Visakhapatnam and Anakapalli District – Subsequent requests of M/s Raiden Infotech India Pvt Ltd for additional extent of lands, duly authorizing M/s Adani Infra (India) Limited for land related matters – Allotment of total of 601.4 acres in Visakhapatnam & Anakapalli Districts in three locations against the previous allotment of 480 acres – Re-constitution of Executive Steering Committee – Orders – Issued.

INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS (Prom Wing) DEPARTMENT

G.O.M.S.NO. 2 — Date: 18.02.2026

3. In the reference-4, M/s Raiden Infotech India Pvt. Ltd., vide email communication, has sent the revised the land requirements for the AI Data Center Project viz Site–1: Tarluvada – 322 acres / Site–2: Mudasarlova – 160 acres /Site–3: Rambilli – 174.80 acres. Further requested that all three land allotments to be made to M/s **Adani Infra (India) Limited**, subject to survey and handover of possession of the land to APIIC. The mail has also requested for change in the names of the notified partners.

4. In the reference-5, M/s Adani Infra (India) Limited, vide letter dated 12.1.2026 submitted DPRs for 3 locations viz Site–1: Tarluvada – 266.6 acres / Site–2: Adavivaram & Mudasarlova – 160 acres /Site 3: Rambilli – 174.80 acres (total – 601.4 acres at three locations). Further, vide letter dated 20.1.2026, M/s Adani Infra (India) Limited has informed that they are in the process of incorporating following SPVs as 100% wholly owned subsidiaries of M/s Adani Infra (India) Limited, to ensure efficient project execution, local/state level regulatory compliances, including GST and appropriate financial structuring and requested for (i) issuance of the land allotment letter in the name of the respective SPV by APIIC upon completion of the land payment from the SPVs to the APIIC (ii) approval of the applicable incentives, subsidies and financial benefits in the name of the SPVs and (iii) allowing all future statutory approvals, financial processes and project specific execution in the name of the respective SPVs. Viz

అదానీ ఇన్‌ఫ్రాకు 601.4 ఎకరాలు బదలాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో

వైఎస్ జగన్‌కు క్రెడిట్ దక్కకూడదని కుతంత్రం

- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి గతేడాది అక్టోబర్ 14న న్యూఢిల్లీలో ఎంవోయూ కుదుర్చుకున్న సందర్భంలో ప్రభుత్వం అదానీ పేరును ప్రస్తావించలేదు. కానీ అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీ మాత్రం ఈ డేటా సెంటర్‌లో తాము భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందంటూ ట్వీట్ చేశారు.
- అలాగే భారతీ ఎయిర్‌టెల్ గ్రూపు కూడా ఈ డేటా సెంటర్‌లో తాము భాగస్వాములమంటూ ట్వీట్ చేసింది. గత నెలలో విశాఖలో జరిగిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో కూడా అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ, సీఎం చంద్రబాబు సమక్షంలోనే గూగుల్‌తో కలిసి 15 బిలియన్ డాలర్ల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో చంద్రబాబు క్రెడిట్ చోరీ అంతర్జాతీయ స్థాయిలో బయట పడింది.
- ఈ విషయమై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్టోబర్‌లో విలేకరుల సమావేశంలో సాక్ష్యాధారాలతో బయట పెట్టిన సంగతి తెలిసిందే. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి క్రెడిట్ దక్కుతుందనే సంకుచిత బుద్ధితోనే సీఎం చంద్రబాబు గూగుల్‌తో ఒప్పందం సమయంలో అదానీ పేరెత్తలేదన్న విషయాన్ని ఎత్తి చూపారు. ఇప్పుడు వైఎస్ జగన్ చెప్పిన ప్రతీ అంశం నిజమేనని ప్రభుత్వ జీవో సాక్షిగా వెల్లడైంది. తొలుత గూగుల్ పేరిట జీవో విడుదల చేసి, ఆ తర్వాత ఆ భూములను అదానీ ఇన్‌ఫ్రా పేరు మీదకు బదలాయించడమే ఇందుకు నిదర్శనం.
- ఈ నేపథ్యంలో రూ.87,250 కోట్ల పెట్టుబడితో 1,000 మెగావాట్ల డేటా సెంటర్‌ను అదానీ ఇన్‌ఫ్రా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థన మేరకు భూ కేటాయింపులు పెంచి, ఆ మేరకు అదానీ ఇన్‌ఫ్రాకు కేటాయించినట్లు తెలిపింది.

సబ్ ప్లాన్‌కు చిల్లు.. కోతల 'ప్లాన్'

▶ మొదటి పేజీ తరువాయి

సంక్షేమం కోసం ఉప ప్రణాళిక నిధులను వ్యయం చేయాలి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఉప ప్రణాళిక నుంచి అందించాలి. సంక్షేమానికి రూ.వేల కోట్లు కోత పడటంతో ఆయా వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.

భారీ కేటాయింపులు చూపిస్తూ మోసం..

2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి ఉత్త కేటాయింపులు మినహా ఖర్చు చేయలేదని చంద్రబాబు ప్రభుత్వమే సవరించిన బడ్జెట్ అంచనాల్లో వెల్లడించింది. కేవలం బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చూపించి మోసం చేయడం మినహా వాస్తవంగా ఖర్చు చేయడం లేదని బహిర్గతమైంది. గత రెండు ఆర్థిక సంవత్సరాల (2024–25, 2025–26) బడ్జెట్ల కేటాయింపుల్లో చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ ఉప ప్రణాళికలకు ఏకంగా రూ.9,591 కోట్లు కోత విధించింది. ఇక ఎస్టీ సబ్‌ప్లాన్ కేటాయింపుల్లో ఏకంగా రూ.3,695.23 కోట్లు కోత పెట్టింది. బీసీ సంక్షేమానికి గత రెండు బడ్జెట్ల కేటాయింపుల్లో ఏకంగా రూ.12,426 కోట్లు కోత విధించింది. మైనారిటీ సంక్షేమానికి గత రెండు బడ్జెట్‌ల కేటాయింపుల్లో రూ.1,132 కోట్ల మేర కోత విధించింది.



ఆగిపోతున్న పిల్లల చదువులు...!

చంద్రబాబు సర్కారు ప్రచారం కోసం ఎక్కువ మొత్తంలో సబ్‌ప్లాన్‌కు కేటాయింపులు చేస్తున్నట్లు బడ్జెట్లలో చూపిస్తోంది. కేటాయింపుల మేరకు ఆయా వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి చేయూతనివ్వకుండా మోసగిస్తోంది. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఉప ప్రణాళిక నుంచే అందించాలి. వీటిని ఎగ్గొట్టడంతో పేదింటి పిల్లల చదువులు అర్ధంతరంగా ఆగిపోతున్నాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ పేదల గృహ నిర్మాణం కోసం బడ్జెట్లో రూ.4,642 కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల్లో కేవలం రూ.545.51 కోట్లకే పరిమితం చేయడం గమనార్హం. అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం పట్ల చంద్రబాబు సర్కారు ఎంత చిన్న చూపు చూస్తోందో స్పష్టం అవుతోంది.

తిరుపతి లడ్డూపై చర్చకు ససేమిరా

హెరిటేజ్ నెయ్యి సరఫరాపై మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం

సాక్షి, అమరావతి: తిరుమల లడ్డూల కోసం హెరిటేజ్ నెయ్యిని ఇందాపూర్ డెయిరీ పేరుతో సరఫరా చేసిన అంశంపై చర్చించేందుకు అధికారపక్షం భయపడింది. ఈ అంశంపై వరుసగా రెండో రోజూ శాసనమండలిలో ఎటువంటి చర్చ లేకుండా సభ వాయిదా పడింది. ఇందాపూర్ డెయిరీ పేరుతో హెరిటేజ్ సంస్థ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన అంశంపై వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆర్.రమేష్‌యాదవ్, కేఆర్‌జే భరత్, సిపాయి సుబ్రమణ్యం బుధవారం ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. అదేవిధంగా టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణచక్రవర్తి తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీపై ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని కూడా తిరస్కరించారు. దీంతో వైఎస్సార్ సీపీ సభ్యులు ఇది సరికాదని, వాయిదా తీర్మానాలపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు. వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలియాలని ఆందోళనకు దిగారు. దీనిపై మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు కల్పించుకుని ఒకసారి తిరస్కరించిన తీర్మానంపై చర్చించేది లేదంటూ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. అయితే.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సభ ఆర్డర్‌లో లేదంటూ మాట్లాడటానికి నిరాకరించారు. ఇదే సమయంలో వాయిదా తీర్మానంపై చర్చ జరగాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు చైర్మన్ పోడియంను చుట్టిముట్టి పట్టుబట్టారు. దీంతో సభ ప్రారంభమై 10 నిమిషాలు కాకుండానే వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. మూడు గంటల అనంతరం తిరిగి ప్రారంభమైన సభలో అదే గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. హెరిటేజ్ నెయ్యి సరఫరా అంశంపై చర్చించాల్సిందేనని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పట్టుబట్టారు. చర్చను ప్రారంభించాలని వైఎస్సార్ సీపీ సభ్యులు 'గోవింద.. గోవింద' అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజాహితం గురించి ఎటువంటి చర్చకైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిట్ దర్యాప్తులోని అంశాలను ఉటంకిస్తుండటంతో డైవర్ట్ చేయవద్దంటూ చైర్మన్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ కల్పించుకుని మాట్లాడుతుండగా చైర్మన్ సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

ఇందాపూర్ డెయిరీ గురించి అడిగితే బయటకు వెళ్లిపోతున్నారు!

అసెంబ్లీలో పనిచేయని మైకులు

సాక్షి, అమరావతి: వరుసగా రెండోరోజు కూడా అసెంబ్లీలో మైకులు మొరాయించాయి. దీంతో మాట్లాడేందుకు సభ్యులు ఇబ్బంది పడ్డారు. చివరకు అందరికీ స్టాండ్ మైకులే ఆధారమయ్యాయి. సభ్యుల టేబుల్‌పై ఉన్న కొన్ని వైర్‌లెస్ స్పీకర్లు పనిచేయగా, మెజార్టీ సభ్యులకు అవి పని చేయలేదు. అసెంబ్లీ ఆవరణలో ఉన్న సౌండ్ సిస్టమ్‌కు స్టాండ్ మైకులను అనుసంధానం చేస్తున్న సందర్భంలో రీ సౌండ్ వస్తుండడంతో ఎవరేమి మాట్లాడుతున్నారో గ్యాలరీలో కూర్చున్న వారికి అర్థం కాని పరిస్థితి నెలకొంది. చివరికి స్పీకర్ పోడియంపై ఉన్న మైకులు కూడా పనిచేయకపోవడంతో స్పీకర్ సైతం స్టాండ్ మైకుపై ఆధారపడాల్సి వచ్చింది. సెషన్ అంతా ఇదే పరిస్థితి కొనసాగింది. టెక్నికల్ టీమ్ వస్తుందని మైక్ సిస్టమ్‌ను సరి చేస్తుందని పలువురు సభ్యులు లాబీల్లో చెప్పుకొచ్చారు. కానీ రెండ్రోజులైనా సాంకేతిక లోపాలను సరిచేయకపోవడం ఏమిటన్న ప్రశ్న తలెత్తింది.

మాజీ ఎమ్మెల్సీల మృతికి సంతాపం

సాక్షి, అమరావతి: మాజీ ఎమ్మెల్సీలు ఐలాపురం వెంకయ్య, టి.రత్నాబాయి మృతికి శాసన మండలి బుధవారం సంతాపం తెలిపింది. సభ ప్రారంభం కాగానే చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాజీ ఎమ్మెల్సీల మృతిపై సంతాప తీర్మానాన్ని ప్రస్తావించారు. వెంకయ్య ఎమ్మెల్సీగా, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు, బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. రత్నాబాయి ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా విశేష సేవలు అందించారన్నారు. వారి మృతి పట్ల సభ తీవ్ర సంతాపం తెలుపుతోందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతోందని చైర్మన్ ప్రకటించారు. ఈ సందర్భంగా శాసన మండలి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది.

క్లుప్తంగా...

పవిత్ర లెంట్, రంజాన్ ప్రారంభం సందర్భంగా వైఎస్ జగన్ శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: క్రైస్తవ సోదర సోదరీమణులు పవిత్ర లెంట్ ఆరంభించగా, ముస్లిం సోదర సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ప్రారంభిస్తున్న ఈ రోజు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రత్యేకమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఉపవాసం, ప్రార్థన, ఆత్మ పరిశీలనకు అంకితమైన ఈ పవిత్ర కాలం ప్రతి కుటుంబానికీ శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. పరస్పర ప్రేమ, కరుణ, దానధర్మాల వంటి మానవీయ విలువలను మరింత బలపరుచుకుందామని పిలుపునిచ్చారు. మతాల మధ్య సౌహార్దం, సామరస్యం మన రాష్ట్రానికి బలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ఆనందంగా ఈ పవిత్ర కాలాన్ని జరుపుకోవాలని వైఎస్ జగన్ బుధవారం 'ఎక్స్' పోస్టులో శుభాకాంక్షలు తెలిపారు.

డబ్బులిచ్చి దావోస్ ప్రచారం

మూడు ఇంగ్లిష్ చానల్స్‌కు రూ.1.9 కోట్లు విడుదల


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
General Administration (I&PR) Department – Ratify the action taken by the M.D., APDC in having been issued Work release Order to M/s. Business Today Multiverse, Noida for an amount of Rs.99,75,000/- (Rupees ninety nine Lakhs and seventy five thousand Only) towards execution WEF Davos Social & Digital Media Campaign in connection with "World Economic Forum 2026" at Davos – Orders – Issued.
GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT
G.O.RT.No. 443 Dated: 18-02-2026

బిజినెస్ టుడేకు నగదు మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: చంద్రబాబు సర్కారు ప్రచార పిచ్చి ఎల్లలు దాటింది. జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొన్న చంద్రబాబు, ఆయన తనయుడు మంత్రి లోకేశ్ జాతీయ డబ్బులిచ్చి మరీ మీడియాలో ప్రచారం చేయించుకున్నారు. ఇందుకోసం మూడు ఇంగ్లిష్ జాతీయ చానల్స్‌కు రూ.1.97 కోట్లు చెల్లించారు. నెట్‌వర్క్–18లో 22 నిమిషాల నిడివి ప్రసారంతో పాటు 60 సెకన్ల ప్రచార వీడియోలు ప్రసారం చేసినందుకు రూ.49,77,240 చెల్లిస్తూ జీఏడీ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే బిజినెస్ టుడేకి రూ.99,75,000, టైమ్స్ నెట్‌వర్క్‌కి రూ.48,22,985 చెల్లిస్తూ వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.

రైల్వే లైన్ కోసం దేవుడి భూమి మార్పిడికి అనుమతి

సాక్షి, అమరావతి: నంద్యాల జిల్లాలో కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో 7.86 ఎకరాల దేవదాయ శాఖ భూమి మార్పిడికి అనుమతి తెలుపుతూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవదాయ శాఖ భూములను కోల్పోయే సంజామల, కనాల, కోటపాడులో ఉన్న 7.86 ఎకరాల ఆలయాల భూములకు బదులుగా రామ్‌కో సిమెంట్స్ కంపెనీకి చెందిన 7.99 ఎకరాల భూమితో ఆయా ఆలయాలకు మార్పిడికి ఆమోదం తెలుపుతూ దేవదాయ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి హరిజవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

గంజాయి మూకల నియంత్రణలో సర్కార్ విఫలం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గంజాయి మూకలను నియంత్రించడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మండిపడ్డారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ బుధవారం విజయవాడలో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. మదనపల్లెలో ఏడేళ్ల బాలిక హత్యాచార ఘటన ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. గంజాయిని అరికట్టే విషయంలో ప్రకటనలు మాని.. కార్యాచరణ చేపట్టాలని హోం మంత్రి అనితకు సూచించారు. ఏఐ, వికసిత రాష్ట్రం అంటూ గొప్పలు చెబుతున్న చంద్రబాబు.. యువత జీవితాలను నాశనం చేసే మాదకద్రవ్యాలను మాత్రం అరికట్టడంలేదన్నారు. సమావేశంలో నాయకులు దిగుపాటి రాజగోపాల్, ఆంద్ర మాల్యాద్రి పాల్గొన్నారు.

టీడీపీ జేబు సంస్థగా టీటీడీ

- ఆ పార్టీ కార్యాలయ స్క్రిప్టులా దేవస్థానం ప్రకటనలు
- చంద్రబాబు పాలనలోనే నందిని, ఇందాపూర్ టెండర్లు
- ఇందాపూర్ డెయిరీ కోసమే నిబంధనల మార్పు
- సొంత సంస్థలకు దోచిపెట్టడానికే బాబు కల్తీనెయ్యి డ్రామా
- అక్రమాలు బయటపడడంతో ఉద్యోగులకు బీఆర్ నాయుడు బెదిరింపులు
- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్

సాక్షి ప్రతినిధి తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అధికార తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంస్థగా మార్చిన పాలక మండలి తీరుపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. టీడీపీని ప్రశ్నిస్తే టీటీడీ ఎందుకు సమాధానం చెబుతోందని నిలదీశారు. హెరిటేజ్ సంస్థ గురించి టీటీడీ ఎలా వివరణ ఇస్తుందని ప్రశ్నించారు. తిరుపతిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ ప్రకటనను చూస్తుంటే అది దేవస్థానం ఇచ్చిందా లేక టీడీపీ కార్యాలయం నుంచి వచ్చిందా అనే అనుమానం కలుగుతోందన్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియాలో ఆ ప్రకటనలను షేర్ చేయడం ద్వారా టీటీడీని టీడీపీకి అనుబంధ సంస్థగా మార్చేశారని స్పష్టమవుతోందన్నారు. గతంలో నెయ్యి సేకరణ పరిధి 1,500 కిలోమీటర్లు ఉంటే, దానిని ఇందాపూర్ డెయిరీ కోసమే 800 కిలోమీటర్లకు కుదించారని.. కేవలం బాబు సొంత సంస్థలకు లబ్ధిచేకూర్చేందుకే నిబంధనలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. భూమన ఇంకా ఏమన్నారంటే.. టీటీడీ నిన్న ఒక ప్రకటన ఇచ్చి దాన్ని దేవస్థానం వెబ్‌సైట్‌లో కూడా పెట్టింది. టీడీపీ అనుకూల పత్రికలు, చానెళ్లు దానికి విస్తృత ప్రచారం కల్పించాయి. టీడీపీని ప్రశ్నిస్తే టీటీడీ ఎందుకు సమాధానమిచ్చిందన్నది? భోలేబాబా మా అసోసియేటెడ్ సంస్థ అని.. ఇందాపూర్ మా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అని హెరిటేజ్ అన్నట్లుగా నిన్న టీటీడీ ఇచ్చిన ప్రకటనతో టీడీపీకి టీటీడీ అనుబంధ సంస్థా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

ఇందాపూర్ కోసమే నిబంధనలకు పాతర..

10 లక్షల కేజీలకు మించి సరఫరా చేయమని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ చెప్పింది కనుక.. తాము పెట్టిన 800 కిలోమీటర్ల సేకరణ పరిధి నిబంధనను తుంగలో తొక్కిన టీటీడీ.. తిరుమల నుంచి దాదాపు 900 కిలోమీటర్ల దూరంలో ఉన్న హెరిటేజ్ అనుబంధ ఇందాపూర్ డెయిరీని తీసుకొచ్చింది. కేవలం ఆ డెయిరీ కోసమే కూటమి ప్రభుత్వం, టీటీడీ నిబంధనను మార్చింది. ఇదే ఇందాపూర్ డెయిరీ 2015లో కేజీ నెయ్యి రూ.306కే సరఫరా చేసింది. అలాగే, ఇందాపూర్ డెయిరీని హెరిటేజ్ సంస్థ తన మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అని చెప్పుకుంది. పైగా.. సీబీఐ సిట్ నిందితుడుగా పేర్కొన్న ప్రీమియర్ డెయిరీతో కలిసి 9.50 లక్షల కేజీల నెయ్యిని హెరిటేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ డెయిరీ సరఫరా చేసింది.

నందిని డెయిరీపై బీఆర్ నాయుడు అసత్యాలు..

రూ.300కే కేజీ నెయ్యి ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్న చంద్రబాబూ.. మీ ఉత్పత్తి సంస్థ అయిన ఇందాపూర్ డెయిరీ కూడా ఇదే ధరకు సరఫరా చేసిన విషయం బయటపడింది. ఇప్పుడు మీరేం చెబుతారు? ఇంకా 2019–24 మధ్య నందినీ డెయిరీకి ఏ రకమైన టెండర్లు ఇవ్వలేదని చెబుతున్నారు. వాస్తవానికి.. నందిని డెయిరీ 29–01–2021న జరిగిన టెండర్లలో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌గా రూ.396కే బిడ్ ప్రైస్ కోట్ చేసింది. అందులో ఎల్–1గా ప్రీమియర్ ఆగ్రో, ఎల్–2గా ఆల్ఫా మిల్క్ ప్రొడక్ట్స్ సంస్థలు వస్తే టీటీడీ ఎల్–3 అయిన కర్ణాటక మిల్క్ పెడరేషన్ వాళ్లకు కూడా ఎల్–1, ఎల్–2తో కలిపి 20 శాతం నెయ్యి సరఫరాకు అనుమతిచ్చింది. మరోవైపు.. పాల ధర పెరిగింది కాబట్టి ఇందాపూర్ డెయిరీ 2025లో 137 శాతం పెంచి రూ.658కి కోట్ చేసిందని టీటీడీ చెబుతోంది. అయితే, అదే 2025 నాటికే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఏకంగా రూ.716 వరకు ధరను పెంచుకుంటూ పోయింది. వీటన్నింటినీ గమనిస్తే చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడే నందిని, ఇందాపూర్ సంస్థలు టెండర్లలో పాల్గొనడంపై ఎవరికైనా అనుమానాలు వస్తాయి. దొంగలంతా కలిసి దోచుకున్నారనడానికి ఇదే నిదర్శనం. ఇది మహాపాతకం.. దైవ ద్రోహం.. పచ్చి మోసం. శ్రీవారి ఆలయాన్ని సీఎం కార్యాలయం మానిటరింగ్ చేస్తుందని చెప్పడం దారుణం. అలాగే, బీఆర్ నాయుడు, ఆయన తొత్తులు వేద పారాయణదారులు, సిబ్బందిని పిలిచి బెదిరిస్తున్నారు. వీటన్నింటిపై టీడీపీ సమాధానం చెప్పాలి.

ఇందాపూర్ డెయిరీపై చర్చంటే భయమెందుకు?

- ఆ డెయిరీతో హెరిటేజ్ బంధం నిజమా? కాదా?
- కల్తీనెయ్యి ముసుగులో ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు చంద్రబాబు కుట్ర
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ఇందాపూర్ డెయిరీ ముసుగులో టీటీడీ నిధులు హెరిటేజ్‌కి మళ్లించి భారీ అవినీతికి పాల్పడింది నిజం కాబట్టే దానిపై శాసనమండలిలో చర్చకు వైఎస్సార్‌సీపీ పట్టుబడితే ప్రభుత్వం భయంతో పారిపోయిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఏడాదిన్నరగా కల్తీనెయ్యి ముసుగులో ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు కుట్ర చేసిన చంద్రబాబు.. అవన్నీ బహిర్గతమై నిండా మునిగిపోవడంతో లడ్డూ సున్నితమైన అంశమని, దాని గురించి మాట్లాడనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.300కు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందంటూ చంద్రబాబు ప్రచారం చేయడం ఇందాపూర్ డెయిరీకి కిలో రూ.658కు నెయ్యి సప్లై కాంట్రాక్టు కట్టబెట్టడానికేనని స్పష్టం చేశారు. 'చంద్రబాబు దేవుడిని రాజకీయాల్లోకి లాగి చేయరాని పాపం మూటకట్టుకున్నాడు. లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వు, చేపనూనె కలిసిందంటూ ఆరోపణలు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకున్నాడు. సీబీఐ సిట్ చార్జిషీట్ సాక్షిగా చంద్రబాబు చెప్పినదంతా అబద్ధమని తేలినా ఆగకుండా బాత్‌రూమ్ క్లీన్‌చేసే కెమికల్స్ కలిపారంటూ ఇంకా దిగజారి ప్రచారం చేశాడు. అటు సిట్ చార్జిషీట్, ఇటు ఇందాపూర్ డెయిరీ వ్యవహారంతో అడ్డంగా దొరికిపోయాడు. తాను తీసుకున్న గోతిలో తానే కూరుకుపోయాడు' అని చెప్పారు. 'ఇందాపూర్ డెయిరీ ముసుగులో తన కుటుంబ సంస్థ హెరిటేజ్‌కు టీటీడీ నిధులు మళ్లించాలని బాబు స్కెచ్ వేశాడు. ఆ కుట్రలో భాగంగానే కల్తీనెయ్యి డ్రామాకు తెరదీసి వైఎస్సార్‌సీపీని ఇరికించే ప్రయత్నం చేశాడు. నెయ్యి ధరలు పెంచేసి ఇందాపూర్‌కు కిలో రూ.658 ధరకి కట్టబెట్టేశాడు. చంద్రబాబు కుట్రపై మండలిలో చర్చించాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆర్.రమేష్‌యాదవ్, భరత్, సిపాయి సుబ్రహ్మణ్యం వాయిదా తీర్మానం కోరారు. ఇక్కడా ప్రభుత్వం కుట్రచేసింది. టీడీపీకి అమ్ముడుబోయిన బల్లి కళ్యాణచక్రవర్తి, మర్రి రాజశేఖర్ ద్వారా మరో వాయిదా తీర్మానం పెట్టించింది. ఇన్ని కుట్రలు చేసి విపక్ష నేత బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారని లోకేశ్ మాట్లాడటం ఆయన దివాలాకోరుతనానికి నిదర్శనం' అని మండిపడ్డారు.

కోర్టులకు బాంబు బెదిరింపులు

సాక్షి నెట్‌వర్క్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. కోర్టుల్లో బాంబులు పెట్టామని, కొద్దిసేపట్లోనే పేలుతాయని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా సమాచారం పంపారు. అనంతపురంలోని జిల్లా కోర్టుతో పాటు ఉరవకొండ, గుంతకల్లు, ధర్మవరం కోర్టులకు బెదిరింపు ఈ–మెయిల్స్ అందాయి. దీంతో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు బయటకు పరుగులు తీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. అణువణువూ పరిశీలించి ఉత్తుత్తి బెదిరింపులేనని తేల్చారు. అలాగే రాజమండ్రిలోని తూర్పుగోదావరి జిల్లా కోర్టుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే ఆర్మ్‌డ్ పోలీసులు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దింపి జిల్లా కోర్టు ప్రాంగణమంతా జల్లెడ పట్టారు. ఎక్కడా ఎటువంటి బాంబు ఆనవాళ్లు కనిపించలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

లడ్డూపై చంద్రబాబు అబద్ధాలు దారుణం

- లడ్డూలో బాత్‌రూం క్లీనర్ కలిసిందని సీఎం చంద్రబాబు చెప్పడం అసమంజసం
- టీడీపీవి కక్షసాధింపు చర్యలు: మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్

సాక్షి, రాజమహేంద్రవరం: అధికారంలోకి వచ్చాం కదా.. ఎవరి మీదైనా కక్షసాధింపు చర్యలు చేపట్టవచ్చని టీడీపీ 'రెజీమ్ రివెంజ్' తీర్చుకుంటోందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ చెప్పారు. తిరుపతి లడ్డూ కల్తీ విషయమై కూటమి నేతలు, సీఎం చంద్రబాబు రాజకీయం చేయడం తగదని హితవు చెప్పారు. రాజమహేంద్రవరంలో బుధవారం ఆయన మాట్లాడారు. తిరుమల లడ్డూలో పందికొవ్వు, గొడ్డుకొవ్వు, చేపనూనె కలిసిందని చంద్రబాబు చెప్పడం దారుణమన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను రాజకీయంగా ఇరుకున పెట్టేందుకు మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని చెప్పారు. తిరుమల లడ్డూలో కొవ్వు కలవలేదనటం చాలా రిలీఫ్ ఇచ్చే అంశమని.. కొవ్వు కలపలేదన్న సీబీఐ రిపోర్టులో అంశాన్ని మాత్రమే తాను చెబుతున్నానని పేర్కొన్నారు. టాయిలెట్ క్లీనర్ కూడా కలిసిందని చంద్రబాబు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగితే పరీక్షించే మెషినరీ టీటీడీ వద్ద లేదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు వేసిన సిట్ ప్రకారమే ఇష్యూ నడవాలిగానీ, ఎవరో ఒక అధికారిని బలిచేయాలనే ఉద్దేశంతో అనిల్ సింఘాల్‌పై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోందని విమర్శించారు. సీబీఐని దుర్వినియోగం చేయవచ్చేమోగానీ.. తప్పుడు కేసులు పెట్టిన ఏ ఒక్కరికి కూడా కన్విక్షన్ పడినట్టు లేదని, సీబీఐపై ప్రజలకు నమ్మకం ఉందని చెప్పారు. కాగా, రాష్ట్ర విభజన అంశానికి సంబంధించి జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రస్తుత ప్రభుత్వం తరపున ఎందుకు సపోర్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

లైంగికదాడి ఘటనపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలి

ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు యాదవ్ డిమాండ్

సాక్షి, అమరావతి: మదనపల్లెలో ఏడేళ్ల బాలిక హత్యాచారం ఘటనపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసు యాదవ్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గంజాయి మత్తులో నిందితుడు ఘాతుకానికి పాల్పడ్డాడని ఆరోపించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి లభ్యమవడంతో యువత మత్తుకు బానిసలైపోతున్నారని మండిపడ్డారు. డ్రగ్స్ మాఫియాను అరికట్టడానికి తక్షణమే పున్నయ్య కమిషన్ తరహాలో రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బాబు సర్కారులో దళితులకు రక్షణ లేదు

- టీడీపీ పాలనలో మాదిగలపై దాడులు, హత్యలు
- టీఎం రమేష్ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి
- విజయవాడలో మాదిగల మహాధర్నా

మహా ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): చంద్రబాబు ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని ఎమ్మార్పీఎస్ నేతలు మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంలో ఇప్పటికే 15 మందిపైగా మాదిగలు హత్యకు గురయ్యారన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు టీఎం రమేష్‌ను అత్యంత క్రూరంగా హత్య చేశారని మండిపడ్డారు. రమేష్ హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, రూ. కోటి పరిహారం ప్రకటించాలంటూ బుధవారం విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. దళితుల పట్ల చంద్రబాబు ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 29 మంది దళిత ఎమ్మెల్యేలు ఉంటే ఏ ఒక్కరూ రమేష్ కుటుంబానికి అండగా నిలవలేదన్నారు. హోం మంత్రిగా అనిత పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గంపై జరుగుతున్న వరుస దాడులు, హత్యలు అత్యంత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రమేష్ కుటుంబానికి రూ.కోటి పరిహారం ప్రకటించాలని, ఆయన కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఈ నెల 20న ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. రమేష్ భార్య రాణి మాట్లాడుతూ.. తన భర్తకు జరిగిన అన్యాయం మరే దళితుడికీ జరగకూడదన్నారు. దోషులకు జీవితకాల శిక్ష పడాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, దాసరి సువర్ణరాజు మాదిగ, బుంగా సంజయ్ మాదిగ, పేరుపోగు వెంకటేశ్వరరావు, మానుకొండ శ్రీధర్ మాదిగతో పాటు పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగలు పాల్గొన్నారు.


చంద్రశేఖర్‌రావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న వైఎస్ జగన్

తలశిల చంద్రశేఖర్‌రావుకు వైఎస్ జగన్ నివాళి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తండ్రి చంద్రశేఖర్‌రావు (88) బుధవారం కన్నుమూశారు. ఈ విషయం తెలిసి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని రఘురాం ఇంటికి వెళ్లి చంద్రశేఖర్‌రావు భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం రఘురాం కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించి.. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. 'చంద్రశేఖర్‌రావు మరణం వారి కుటుంబసభ్యులకు తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో తలశిల రఘురాం, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. చంద్రశేఖర్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నా' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. కాగా రఘురాంను వైఎస్ విజయమ్మ, పువ్వాడ నాగేశ్వరరావు ఫోన్‌లో పరామర్శించి సంతాపం తెలిపారు.



సరిగ్గా 18 నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో దారుణ “మోసం’ జరిగింది. వ్యవస్థలన్నిటినీ అత్యంత హేయమైన రీతిలో వాడుకుని ప్రజల తీర్పునకు దుర్మార్గంగా తూట్లు పొడిచారు. కూటమి అనూహ్యమైన గెలుపు వెనక నీతిబాహ్యమైన, నీచమైన కుట్రలు ఉన్నాయని ఇపుడు సాక్ష్యాలతో సహా బయటపడింది. ఎన్నికల సంఘం గణాంకాలలోనే ఈ దుర్మార్గం స్పష్టంగా కనిపిస్తోందని, ఇది ప్రజలిచ్చిన తీర్పు కాదని, ఇందులో ఏదో మోసం దాగి ఉందని ప్రముఖ పరిశోధనాత్మక వెబ్‌సైట్ “ద వైర్’ ఓ విశ్లేషణాత్మక వ్యాసాన్ని ప్రచురించింది. అది రాసింది మరెవరో కాదు ప్రముఖ రాజకీయ సామాజిక ఆర్థిక వేత్త డాక్టర్ పరకాల ప్రభాకర్. ఆయన 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వంలో కమ్యూనికేషన్ సలహాదారు కూడా. పరకాల బయట పెట్టిన సంచలన అంశాలపై అటు నేషనల్ మీడియాలోనూ, ఇటు సోషల్ మీడియాలోనూ విస్తృతమైన చర్చ జరుగుతోంది. అందులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి..

సమాధానం లేని ప్రశ్నలు

- మే 13 నుంచి మే 17 వరకు పోలింగ్ శాతాలను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం పదేపదే ఎందుకు మార్చాయి?
- రెండు సంస్థల ప్రకటనల మధ్య అంత తేడా ఎందుకు ఉంది?
- క్యూలో ఉన్న ఓటర్లనే అనుమతించారనుకుంటే సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు కేవలం 33,064 ఓట్లు (0.08%) మాత్రమే నమోదవడం ఏమిటి?
- రాత్రి 8 గంటల నుంచి రాత్రి 11.45 మధ్య 34,63,767 ఓట్లు (8.38%) పెరగడమేమిటి?
- అర్ధరాత్రి తర్వాత 3,500 పోలింగ్ కేంద్రాలలో 17,19,482 ఓట్లు (4.16%) పోలవడం అసాధారణం కాదా? ఇంత తక్కువ సమయంలో అసెంబ్లీ, లోక్‌సభ ఓట్లు ఎలా వేశారు?
- పోలింగ్ కేంద్రంలో ఓటరు ఓటువేయడానికి కనీసం నిమిషం పట్టిందని అనుకున్నా. 2 గంటల 15 నిముషాల్లో 17.19 లక్షల మంది ఓటర్లు ఓటేయడం సాధ్యమేనా?
- సగటున ఒక్కో పోలింగ్ కేంద్రంలో 491 మంది ఓటేశారనుకుంటే పోలింగ్ మరుసటి రోజు ఉదయం 10 లేదా 11 గంటల వరకు కొనసాగాలి కదా? రాత్రి 2 గంటలకు ఎలా ముగిసింది?
- పోలింగ్ ముగిసే సమయానికి క్యూలైన్‌లలో ఉన్న ఓటర్లకు టోకెన్లు ఎందుకు ఇవ్వలేదు?
- “వీడియోగ్రఫీ ఆఫ్ క్రిటికల్ ఈవెంట్స్ ఇన్ పోలింగ్ స్టేషన్స్” మార్గదర్శకాల ప్రకారం లైన్‌లలో ఉన్న ఓటర్లను ఎందుకు వీడియో తీయలేదు?
- ఈ ప్రక్రియను ప్రిసైడింగ్ ఆఫీసర్ తన డైరీలో ఎందుకు నమోదు చేయలేదు?
- ఒకవేళ ఇవన్నీ పాటించి ఉంటే ఆ రికార్డులను ఎందుకు బయటపెట్టడం లేదు?
- అత్యంత ఆధునిక టెక్నాలజీ అందుబాటులో ఉన్నా తుది పోలింగ్ శాతం ప్రకటనకు 4 రోజుల సమయం ఎందుకు పట్టింది?



ఏపీలో అర్ధరాత్రి ఓట్ల మిస్టరీ!!

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల తీర్పుకు తూట్లు.. ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలలోనే దొరికిపోయిన ‘కల్తీ’ కూటమి

పోలింగ్ శాతం... మెరుపు వేగం

సమయం	పోలింగ్
ఉ. 7 గం. - సా. 5 గంలకు	68.04% (గంటకు సగటున 6.8%)
సా. 5 గం - రా. 8 గంలకు	68.12% (+0.08%)
రా 8 గం. - రా 11.45 గంలకు	76.50% (+ 8.38%)
రా. 11.45 గం - రా. 2 గంలకు	80.66% (+4.16%)

ఫైనల్‌గా సవరించిన పోలింగ్ 81.79 శాతం

ఏ సమయంలో ఎన్ని ఓట్లు?

సమయం	ఓట్లు
సా. 5 - రా. 8 గం. వరకు	కేవలం 33,064 (0.08%)
రా. 8 - 11.45 గం. వరకు	34,63,767 (8.38%)
రా. 11.45 - 2 గం. వరకు	17,19,482 (4.16%)

అర్ధరాత్రి 11.45 గంటల నుంచి 2 గంటల మధ్య 17.19 లక్షల ఓట్లేమిటి? సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల మధ్య కేవలం 33,064 ఓట్లు పోల్ అవడం ఏమిటి?

ఆంధ్రప్రదేశ్‌లో 2024 అసెంబ్లీ ఎన్నికల డేటాను సమగ్రంగా పరిశీలిస్తే.. అధికార కూటమి 175 అసెంబ్లీ స్థానాలలో 164 స్థానాలను గెలుచుకోవడానికి కారణమైన ‘అద్భుతం’ వెనుక ఉన్న మోసం ఏమిటో తెలుస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) అధికారికంగా విడుదల చేసిన సమాచారం, ప్రకటనలు, నోటిఫికేషన్‌లు, పత్రికా ప్రకటనలలో పేర్కొన్న గణాంకాలను పరిశీలిస్తే వాస్తవాలేమిటో సులువుగా అర్థమౌతాయి.

68.04% నుంచి 81.79% వరకు...

2024, మే 13 సాయంత్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీడియాతో మాట్లాడు తూ సాయంత్రం 5 గంటల వరకు 68.04 శాతం పోలింగ్ నమోదైందని ప్రకటించారు. ఇంకా ఓటర్లు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల వద్ద వరుసలో ఉన్నారని తెలిపారు.

- 2024, మే 13న రాత్రి 8 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆంధ్రప్రదేశ్‌లో 68.12 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొంది.
- అదే రోజు అంటే మే 13, 2024 రాత్రి 11:45 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఏపీలో ఓటింగ్ 76.50 శాతానికి పెరిగిందని వెల్లడించింది.
- ఆ తర్వాత 2024, మే 17న కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ శాతం మరింత పెంచి 80.66 శాతానికి సవరించింది.
- ఇవన్నీ కాదు కాదు.. అంటూ సీఈఓ పోలింగ్ శాతాన్ని 81.66 శాతంగా పేర్కొంటే.. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నివేదికలో తుది పోలింగ్ శాతం 81.79 శాతమని తేల్చింది. కేంద్ర ఎన్నికల సంఘం, ఏపీసీఈఓ విడుదల చేసిన గణాంకాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఎన్నికల ఫలితాల ‘అద్భుతం’ వెనుక అనుమానాస్పద అంశాలు కనిపిస్తాయి.

అర్ధరాత్రి తర్వాత 17.19 లక్షల ఓట్లు ఎలా?

పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల వరకు 68.04 శాతం ఓటింగ్ నమోదైంది. ఏపీసీఈఓ ప్రకారం.. గంటకు సగటున 6.8 శాతం పోలింగ్ జరిగినట్లు అర్థమవుతుంది. అప్పటికి 10 గంటల పోలింగ్ పూర్తయింది. రాత్రి 8 గంటల వరకు 68.12 శాతానికి పెరిగింది. అంటే సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మూడు గంటల వ్యవధిలో పోలింగ్ శాతం పెరుగుదల కేవలం 0.08 శాతం మాత్రమే. కానీ.. అదే రోజు రాత్రి 11.45 గంటలకు పోలింగ్ 76.50 శాతానికి పెరిగింది. అంటే సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:45 గంటల వరకూ పోలింగ్ 8.38 శాతం పెరిగినట్లు స్పష్టమవుతోంది.

- అర్ధరాత్రి తర్వాత ఈ 3,500 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లు ఓటరు టర్నౌట్ (వీటీఆర్) మరో 4.16 శాతం పెంచి 80.66 శాతానికి చేర్చినట్లు, మే 17, 2024 తేదీతో విడుదలైన కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన పత్రికా ప్రకటన పేర్కొంది. ఇందులో పోస్టల్ బ్యాలెట్లు లెక్కలో లేవు. ఈ శాతాన్ని వాస్తవ సంఖ్యలుగా మార్చితే, అర్ధరాత్రి తర్వాత ఈ 3,500 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 17,19,482 ఓట్లు నమోదయ్యాయని అర్థం. అంటే, సగటున ప్రతి పోలింగ్ కేంద్రంలో అర్ధరాత్రి తర్వాత 491 కంటే కొంచెం ఎక్కువ ఓట్లు నమోదయ్యాయి.
- పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రంలోని మొత్తం 46,389 పోలింగ్ కేంద్రాల్లో గంటకు సగటున 60.7 ఓట్లు నమోదయ్యాయి. ప్రతి ఓటరు రెండు ఓట్లు వేయాల్సి ఉన్న పరిస్థితిలో (ఒకటి లోక్‌సభకు, మరొకటి అసెంబ్లీకి) ఇది కూడా వేగవంతమైన పోలింగ్‌గా చెప్పవచ్చు.
- అయితే, ఈ 3,500 కేంద్రాల్లో రాత్రి 11:45 తర్వాత ఇంకా అంత పెద్ద సంఖ్యలో ఓట్లు వేయాల్సి ఉంటే.. ఉదయం 7 గంటల నుండి రాత్రి 11:45 వరకు అక్కడ పోలింగ్ అసాధారణంగా నెమ్మదిగా జరిగి ఉండాలి. అది గంటకు 24 ఓట్ల కంటే ఎక్కువగా ఉండకపోవచ్చు. ఈ అసాధారణ మందగమనాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, రాష్ట్ర సగటు పోలింగ్ వేగాన్ని తీసుకుంటే, ఈ 3,500 కేంద్రాల్లో పోలింగ్ మరుసటి రోజు ఉదయం 7 లేదా 8 గంటల వరకు కొనసాగాలి. ఇంకా 491 కంటే ఎక్కువ ఓట్లు నమోదైన కేంద్రాల్లో అయితే, అది ఉదయం 10 లేదా 11 గంటల వరకు కొనసాగాలి. అలా జరిగిందా? జరగలేదు.

16.5 సెకన్లలోనే రెండు ఓట్లా ?

- మే 14, 2024న జరిగిన మీడియా సమావేశంలో ఏపీ సీఈఓ చివరి ఓటు మే 14 తెల్లవారుజామున సుమారు 2 గంటలకు నమోదైందని తెలిపారు. అంటే.. మే 13 రాత్రి 11:45 పోలింగ్ శాతాన్ని ప్రకటించిన తర్వాత కేవలం 2 గంటలు 15 నిమిషాల్లో పోలింగ్ పూర్తయింది. అంటే ఈ 2 గంటలు 15 నిమిషాల్లోనే మొత్తం 17,19,482 ఓట్లు నమోదయ్యాయి.
- ఒక్క ఓటు వేయడానికి కనీసం ఒక నిమిషం పట్టిందని అనుకుంటే, ఒక్క పోలింగ్ కేంద్రంలో 491 ఓట్లు వేయడానికి 491 నిమిషాలు.. అంటే కనీసం 8 గంటలు పట్టాలి. ఒక ఓటుకు 2 నిమిషాలు పట్టిందని అనుకుంటే, అది సుమారు 16 గంటలు పడుతుంది. ఈ 17,19,482 ఓట్లు అన్ని కేంద్రాల్లో సమానంగా నమోదయ్యాయని అనుకోవడం అసాధ్యం. కొన్ని కేంద్రాల్లో 491 కంటే తక్కువ ఉంటే, మరికొన్ని కేంద్రాల్లో 491 కంటే ఎక్కువ ఉండాల్సిందే. 491 లేదా అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు క్యూలో ఉన్న కేంద్రాల్లో పోలింగ్ మరింత ఎక్కువ సమయం కొనసాగాలి. 491 కంటే తక్కువ ఉన్న కేంద్రాల్లో మాత్రం ముందుగానే ముగియాలి. కానీ.. ఏపీ సీఈఓ చివరి ఓటు మే 14న తెల్లవారుజామున సుమారు 2 గంటలకు నమోదైంది అని చెప్పారు. అంటే.. 491 లేదా అంతకంటే ఎక్కువ మంది క్యూలో ఉన్న కేంద్రాల్లో పోలింగ్ 2 గంటలకు ముగియడం సాధ్యం కాదు. ఒకవేళ నిజంగా 2 గంటలకు ముగిసిందంటే, ఏ కేంద్రంలోనైనా క్యూలో ఉన్న గరిష్ట ఓటర్ల సంఖ్య 491 కంటే చాలా తక్కువగా ఉండాలి..
- కానీ.. మే 13 రాత్రి 11:45 నుంచి 14 తెల్లవారుజామున 2 గంటల మధ్య 17,19,482 మంది ఓటేశారని సీఈఓ చెప్పిన లెక్కతో 2 గంటల సమయం ఎలా సరిపోతుంది? సీఈఓ చెప్పిన 2 గంటల సమయాన్ని తీసుకుంటే, 491 మంది ఓటర్లు ఉన్న ఒక కేంద్రంలో నిమిషానికి సుమారు 3.6 మంది ఓటేయాలి.. అంటే ప్రతి 16.5 సెకన్లకు ఒక ఓటరు లోక్‌సభ, అసెంబ్లీకి రెండు ఓట్లేయాలి.

క్యూలో ఉన్న ఓటర్లు కేవలం 33,064 మాత్రమే!

మరి 51.83 లక్షల ఓట్లు ఎక్కడివి?

ఈసీ నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్న వారికి టోకెన్లు ఇవ్వాలి. (చివరలో ఉన్నవారికి 1వ నెంబర్, మొదట ఉన్న వారికి చివరి నెంబర్). ఓటు వేసినపుడు ఆ టోకెన్లు తీసి భద్రపరచాలి. పోలింగ్ సరళిని గమనిస్తే 5 గంటల నుంచి 8 గంటల వరకు ఓటేసిన 33,064 మంది ఓటర్లే సరైన ఓటర్లని అర్థమవుతుంది. ఓటేయడానికి పట్టిన సమయం మ్యాచ్ అవుతోంది.. కానీ తర్వాత 11.45 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు జరిగినదంతా రిగ్గింగే. ఈవీఎం మిషన్ల దగ్గర కూర్చుని నొక్కితే గానీ 51.83 అన్ని లక్షల ఓట్లు పోలవడం సాధ్యం కాదని ఆ పోలింగ్ శాతాలను గమనిస్తే అర్థమవుతుందని విశ్లేషకులంటున్నారు.

ఈ రికార్డులివ్వడానికి ఈసీ సిద్ధమా?

పోలింగ్ అధికారులు తీసుకోవలసిన చర్యలు తీసుకున్నారా?

- ఈసీ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ హ్యాండ్‌బుక్–2023(సెక్షన్ 7.1.1)ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద నిర్ణీత సమయానికి ముందు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు ఉంటుంది. దానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉంటాయి. మొదట గేట్లు మూసివేయాలి.
- ‘వీడియోగ్రఫీ ఆఫ్ క్రిటికల్ ఇవెంట్స్ ఇన్ పోలింగ్ స్టేషన్స్’ మార్గదర్శకాల్లో పోలింగ్ ముగిసే సమయానికి బయట క్యూలో ఉన్న ఓటర్లను.. చివరి ఓటరు వరకూ వీడియో తీయాలని స్పష్టంగా పేర్కొన్నారు. క్యూలో ఉన్న ప్రతి ఓటరు ముఖం స్పష్టంగా కనిపించేలా వీడియో తీసి భద్రపరచాలి. ఈ అన్ని రికార్డులు భవిష్యత్ పరిశీలన కోసం నిల్వ ఉండాలి. ప్రిసైడింగ్ ఆఫీసర్ తన డైరీలో ఈ మొత్తం ప్రక్రియను నమోదు చేయాలి. ఆ డైరీ కూడా పరిశీలనకు అందుబాటులో ఉండాలి. ఈ అంశాలపై సవాల్ స్వీకరించి రికార్డులను పరిశీలనకు అందించడానికి ఎన్నికల సంఘం సిద్ధమా?

బూత్‌లో ఓటరు 16.5 సెకన్లలో ఈ పనులన్నీ చేశారా?

- ఈసీ చెప్పిన ప్రకారం 17,19,482 మంది రెండుంబావు గంటల్లో ఓట్లేశారంటే ఒక్కొక్కరు 16.5సెకన్లలోనే లోక్‌సభ, అసెంబ్లీలకు రెండు ఓట్లు వేసి ఉంటారని అనుకోవాలి. మరి పోలింగ్ బూత్‌లో నిర్వహించాల్సిన పనులన్నీ ఆ 16.5 సెకన్లలోనే పూర్తి చేశారంటారా.. అది సాధ్యమయ్యే పనేనా? ఇది మోసపూరితంగా కనిపించడంలేదా?
- పోలింగ్‌బూత్‌లో ప్రతి ఓటరు కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది.. ఓటర్ల జాబితాలో పేరు ధృవీకరించుకోవాలి. సంతకం చేయాలి లేదా బొటనవేలు ముద్ర ఇవ్వాలి.
- వేళ్లపై ఇంక్ వేయించుకోవాలి.
- రెండు వేర్వేరు కంపార్ట్‌మెంట్‌లలో రెండు ఓట్లు వేయాలి. బయటకు రావాలి.. ఇవన్నీ 16.5 సెకన్లలో పూర్తవ్వాలి.
- ప్రతి ఓటు తర్వాత వీవీప్యాట్ స్లిప్ రావడానికి ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో 7 సెకన్లు పడుతుంది. అంటే మొత్తం 14 సెకన్లు.
- అంటే మిగిలిన ప్రక్రియలన్నీ.. పేరు ధృవీకరణ, సంతకం లేదా బొటనవేలు ముద్ర, ఇంక్ వేయడం, మొదటి కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి ఓటేయడం, తర్వాత రెండో కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి ఓటేయడం.. ఇవన్నీ పూర్తి చేయడానికి ఎంత సమయం పట్టవచ్చు?
- ఈ ప్రక్రియను పరిగణనలోకి తీసుకుంటే, కేవలం 2 గంటలు 15 నిమిషాల్లో 17,19,482 ఓట్లు నమోదవడం అసాధ్యం.
- ఈ అసాధారణ విషయాన్ని ఎలా సుసాధ్యమయ్యేలా చేశారో కేంద్ర ఎన్నికల సంఘం మాత్రమే చెప్పగలదు.

మొత్తం అదనపు ఓట్లు 51.83 లక్షలు.. ఇదే కూటమి సృష్టించిన ‘మాయాజాలం’

పోలింగ్ శాతం పెరుగుదల పరిమాణాన్ని నిశితంగా పరిశీలిస్తే...

- 2024 మే 13న సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు.. అంటే 3 గంటల్లో పోలింగ్ శాతం 68.04 శాతం నుంచి 68.12 శాతం అంటే కేవలం 0.08 శాతం మాత్రమే పెరిగింది. మొత్తం సంఖ్యల్లో చూస్తే, ఇది కేవలం 33,064 ఓట్లు మాత్రమే.
- అదే రోజు రాత్రి 8 గంటల నుండి 11.45 వరకు.. అంటే 3 గంటలు 45 నిమిషాల్లో పోలింగ్ శాతం 68.12 శాతం నుంచి 76.50 శాతానికి అంటే 8.38 శాతం పెరిగింది. మొత్తం సంఖ్యల్లో ఇది భారీగా 34,63,767 ఓట్లు. ఈ సమయంలో ప్రతి పోలింగ్ కేంద్రానికి సగటున 74 నుంచి 75 ఓట్లు నమోదైనట్లు అవుతుంది.
- ఓట్లు అన్ని కేంద్రాల్లో సమానంగా నమోదు కాలేవు అన్నది సహజం. అయితే ప్రతి ఓటరు రెండు ఓట్లు వేసిన సంగతి గుర్తుంచుకోవాలి. ఒకటి అసెంబ్లీకి, మరొకటి లోక్‌సభకు.
- పోలింగ్ ముగిసిన నాలుగు రోజుల తర్వాత, 2024 మే 17 నాటికి పోలింగ్ శాతం మరోసారి పెరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన గణాంకాలను సంఖ్యను తీసుకుంటే 4.16%పెరుగుదల.
- మొత్తం సంఖ్యల్లో చూస్తే.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన 80.66 శాతాన్నే తీసుకున్నా, ఇది మరో 17,19,482 ఓట్ల పెరుగుదల.
- ఈ మొత్తం పెరుగుదల కలిపి చూస్తే, 2024 మే 13 పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటలకు ప్రకటించిన శాతం నుంచి మే 17న ప్రకటించిన తుది శాతం వరకు మొత్తం 12.54 శాతం పెరుగుదలతో 51,83,249 ఓట్లు అదనంగా నమోదయ్యాయి.
- అంటే మొత్తం అదనపు ఓట్లు: 51,83,249..
- ఈ సంఖ్యను రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు సమానంగా పంచితే, ఒక్కో నియోజకవర్గానికి సగటున 29,618 అదనపు ఓట్లు వస్తాయి.
- అయితే ఈ పెరుగుదల అన్ని చోట్ల సమానంగా జరిగి ఉండదు. ఒకవేళ ఈ పెరుగుదల కొన్ని ఎంచుకున్న నియోజకవర్గాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే జరిగి ఉంటే, అది కొంతమంది అభ్యర్థులు లేదా పార్టీలకు భారీ విజయాన్ని ఇవ్వగలదు, మరికొంతమందిని పూర్తిగా ఓడించగలదు.
- అందువల్లే ఈ పెరుగుదల 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది అభ్యర్థులు, పార్టీల ఘన విజయాలకు కారణమైందని చెప్పవచ్చు.

మే 13న సాయంత్రం 5 గంటలకు 68.04% పోలింగ్

Cliffhanger in Andhra Pradesh as voter turnout may touch 80%

incidents of violence mar polling, particularly in palnadu, As supporters of ysrc & TDP clash ; Several hurt, cars & EVMs ransacked

VIJAYAWADA: By 5 pm on Monday, 68.04% voters in Andhra Pradesh exercised their franchise. Polling was marred

ఏపీ ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ప్రకటన

మే 13న రాత్రి 8 గంటలకు 68.12% పోలింగ్

ELECTION COMMISSION OF INDIA
Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001
No. ECI/PN/82/2024 13.05.2024

State-Wise Approximate Voter Turnout in Phase - 4 (8 PM)

Sl. No.	State / UT	No. PCs	Approximate Voter Turnout %
1	Andhra Pradesh	25	68.12
2	Bihar	5	55.90

కేంద్ర ఎన్నికల సంఘం చేసిన ప్రకటన

మే 13న రాత్రి 11.45 గంటలకు 76.50% పోలింగ్

ELECTION COMMISSION OF INDIA
Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001
No. ECI/PN/84/2024 13.05.2024

PRESS NOTE

Voter Turnout - 67.25 % as of 11:45 PM for phase 4

Polling in the fourth phase of General Elections recorded an approximate voter turnout of 67.25% as of 11:45 pm. The same shall continue to be updated by the field level officers as polling parties keep returning and will be available PC wise (along with respective AC segments) live at VTR App, as was the case in earlier phases.

The state wise approximate voter turnout at 11:45 pm is as below:

Sl. No.	State / UT	No. PCs	Approximate Voter Turnout %
1	Andhra Pradesh	25	76.50
2	Bihar	5	57.06

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన

మే 17న కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన పోలింగ్ 80.66%

ELECTION COMMISSION OF INDIA
Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001
No. ECI/PN/89/2024 17.05.2024

PRESS NOTE

Voter turnout of 69.16% recorded in phase-4 of General Elections 2024

PHASE - 4
TABLE 1: STATE-WISE & GENDER-WISE VOTER TURNOUT AT POLLING STATIONS

Sl. No.	State/UT	No. of PCs	VOTER Turnout (%) Male	Female	Others	Total
1	Andhra Pradesh	25	81.04	80.30	44.34	80.66
2	Bihar	5	54.39	62.47	12.44	58.21
3	Jammu and Kashmir	1	43.73	33.21	37.50	38.49

మే 17న రాష్ట్ర ఎన్నికల అధికారి మీనా ప్రకటించిన పోలింగ్ 81.86%

Chief Electoral Officer, Andhra... X.com
@CEOAndhra

Andhra Pradesh's voters show us the power of democracy in action and record the highest voter turnout among the 4 Phases of polling concluded until now in the 2024 General Elections.

Thank you for voting!

మే 17న కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన పోలింగ్ 81.79%

3A	POLLING PERCENTAGE (STATE)	81.79
4A	TOTAL VOTES POLLED (EVM + POSTAL)	33864103
4B	TOTAL VALID VOTES (EVM + POSTAL)	33371250
5A	NOTA VOTES (EVM + POSTAL)	365667

చివరి ఓటు రాత్రి 2 గంటలకు..

THE HINDU

Mr. Meena attributed the delay in declaration of the final details to various reasons, including bad weather condition, continuation of polling beyond the stipulated hours at various polling stations, problems encountered in transporting the EVMs and election material from the polling stations to the strong rooms, and holding post-poll meetings with the political parties and Returning Officers by the observers.

The CEO said that there were about 5,600 polling stations having more than 1,200 votes in the State. He added that the polling continued even after 6 p.m. on May 13 at more than 3,500 polling stations, and the last vote was exercised at around 2 a.m. on May 14.

రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ప్రకటన..

వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్థ స్నానం

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాకుళం జిల్లా శ్రీముఖలింగం ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగమైన చక్రతీర్థ స్నానాల (త్రిశూల స్నానం)కు భక్తులు పోటెత్తారు. బుధవారం ఆలయ సమీపంలోని వంశధార నదిలో నిర్వహించిన ఈ పుణ్యక్రతువుకు స్థానికులతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను నంది వాహనంపై కొలువుదీర్చి ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. – జలుమూరు

కమనీయం ఆదిదంపతుల కల్యాణం

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున జ్ఞానప్రసూనాంబ, శ్రీకాళహస్తీశ్వరుని కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. స్వామి, అమ్మవార్లను అలంకరించి స్వామివారిని గజ వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై పెళ్లిమండపానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామి,అమ్మవార్లు రుద్రాక్ష చప్పరాలపై ఊరేగారు. రాత్రి ఆలయంలో సభాపతి కల్యాణం జరిగింది. – ఏర్పేడు

శ్రీశైలంలో ముగిసిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలంలో 11రోజుల పాటు వైభవంగా నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు బుధవారం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ నిర్వహించారు. ముందుగా అక్కమహాదేవి అలంకార మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజాదికాలు చేపట్టారు. అనంతరం ఆలయ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో డప్పువాయిద్యాలు, జానపద కళాకారుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్వామిఅమ్మవార్లకు 21 రకాల సుగంధ పుష్పాలతో పుష్పోత్సవం జరిపారు. ఉత్సవమూర్తులకు అద్దాల మండపంలో(శయనమందిరం) శయనోత్సవం నిర్వహించి చివరిగా స్వామిఅమ్మవార్లకు ఏకాంత సేవ నిర్వహించారు. – శ్రీశైలం టెంపుల్

యువహో.. ప్రీమియంకు జయహో

సాక్షి, స్పెషల్ డెస్క్

వాహనాల విషయంలో కస్టమర్ల ఆకాంక్షలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. సులభ వాయిదాల్లో చెల్లించే అవకాశాలు విస్తృతం అయ్యాయి. ఆకట్టుకునే మోడళ్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. పైగా వినియోగదారులకు ఖర్చు చేయదగ్గ ఆదాయాలు పెరుగుతున్నాయి. ఇంకేముంది.. నచ్చిందే తడవుగా యువ కస్టమర్లు ప్రీమియం బైక్స్‌తో దూసుకుపోతున్నారు. భారతీయ ద్విచక్ర వాహన విపణి క్రమంగా అధిక ఇంజన్ సామర్థ్యం కలిగిన ప్రీమియం బైక్స్ వైపు మళ్లుతోంది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జనవరి కాలంలో రూ.80,000 ప్రారంభ ధర కలిగిన 125 సీసీ, అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల మోడళ్ల వాటా మొత్తం మోటార్ సైకిల్స్ మార్కెట్‌లో 26% చేరుకుంది. 2019–20లో ఇది 22.1% నమోదైంది. గత సెప్టెంబర్‌లో జీఎస్టీ సవరణతో ధరలు తగ్గడం కూడా ఈ వృద్ధికి దోహదపడింది.



- 10 నెలల్లో రోడ్డెక్కిన 28,90,823 యూనిట్లు
- బైక్స్‌లో నాలుగింట ఒక వంతు వాటా వీటిదే
- ఖరీదైన వాహనాలను కోరుకుంటున్న యూత్
- సియామ్ గణాంకాల్లో ఆసక్తికర అంశాలు

సంవత్సరం	మొత్తం మోటార్‌సైకిల్స్	125 సీసీ+ సెగ్మెంట్	వాటా (శాతాల్లో)
2019-20	1,12,13,662	24,72,839	22.1
2020-21	1,00,21,231	22,11,904	22.1
2021-22	89,84,186	18,13,752	20.2
2022-23	1,02,30,502	23,08,153	22.6
2023-24	1,16,53,237	28,07,543	24.1
2024-25	1,22,52,305	29,94,778	24.4
2025-26 (ఏప్రిల్-జనవరి)	1,07,99,738	28,90,823	26.0

ప్రీమియమైజేషన్ వైపు..

భారత్‌లో 125 సీసీ, అంతకంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న బైక్స్ వాటా ఈ స్థాయికి చేరుకోవడం ఆరేళ్లలో ఇదే అత్యధికం. 2024–25లో మొత్తం మోటార్‌సైకిళ్ల విక్రయాలలో ఈ సెగ్మెంట్ 24.4% వాటాను కలిగి ఉంది. జీఎస్టీ హేతుబద్ధీకరణ తర్వాత మోటార్‌సైకిల్స్ విభాగం బలమైన రికవరీని చూసిందని రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ తెలిపింది. 125 సీసీ వరకు ఉన్న ఎంట్రీ–లెవల్ మోడల్స్ 73% వాటాతో మార్కెట్‌లో ఆధిపత్యం కొనసాగిస్తున్నప్పటికీ డిమాండ్ క్రమంగా 150–350 సీసీ శ్రేణి వైపు మళ్లుతోంది. ఏటా వృద్ధి చూస్తుంటే వినియోగదార్లకు ఇవి అందుబాటులో లభించడం, మారుతున్న ప్రీమియమైజేషన్ ధోరణిని ప్రతిబింబిస్తోంది.

టాప్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్..

తయారీ కంపెనీల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్ మోటార్ ఈ ప్రీమియమైజేషన్ ధోరణి ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందిన సంస్థలుగా అవతరించాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ 125 సీసీ+ సెగ్మెంట్‌లో తన మార్కెట్ వాటాను 2019–20లో 27% నుంచి 2025–26 మొదటి తొమ్మిది నెలల్లో 32%కి పెంచుకుంది. జెఫరీస్ రీసెర్చ్ నివేదిక ప్రకారం ఇదే కాలంలో టీవీఎస్ మోటార్ వాటా 15% నుంచి19%కి చేరింది. బజాజ్ ఆటో వాటా 32% నుంచి 22%కి తగ్గడం వల్ల ఈ రెండు సంస్థలు లాభపడ్డాయి.

తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న నెర్నిపల్లి గ్రామస్తులు

వి.కోట: తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు నీటి బిందెలతో జాతీయ రహదారిపై ధర్నా చేసిన సంఘటన చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది. వివరాలు.. వి.కోట మండలం నెర్నిపల్లి గ్రామస్తులు బుధవారం పలమనేరు– వి.కోట జాతీయ రహదారిలో బైఠాయించారు. వారు మాట్లాడుతూ తమ గ్రామంలో తాగునీటి సమస్య గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. గత నెల రోజులుగా గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి బోరు మోటార్ వైర్లు కాలిపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు. అధికారులకు ఈ విషయంపై ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధర్నాకు దిగామని తెలిపారు. దీంతో గంటకు పైగా జాతీయ రహదారిలో రాకపోకలు స్తంభించడంతో వాహనాలు బారులు తీరాయి. స్థానిక సీఐ ఘటనా స్థలికి చేరుకుని అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

24న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 24న మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తీసుకువెళ్లాల్సిన ప్రతిపాదనలతోపాటు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టాల్సిన ముసాయిదా బిల్లులనూ 23వ తేదీ ఉదయం 11 గంటలకల్లా సాధారణ పరిపాలన శాఖ (కేబినెట్ విభాగం)కు పంపాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని శాఖలకు బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

నేటి నుంచి ఆర్జిత సేవలు పునరుద్ధరణ

శ్రీశైలం టెంపుల్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా 11రోజుల పాటు శ్రీశైల ఆలయంలో అన్ని ఆర్జితసేవలను నిలిపివేసిన అధికారులు గురువారం వాటిని పునరుద్ధరించారు. బుధవారంతో బ్రహ్మోత్సవాలు పూర్తవడంతో మల్లన్న స్పర్శదర్శనం, సామూహిక అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం, రుద్రహోమం, స్వామిఅమ్మవార్ల కల్యాణం తదితర అన్ని ఆర్జితసేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. టికెట్లు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చునని దేవస్థాన అధికారులు తెలిపారు.

ఏపీలో ఎన్నికల 'మిస్టరీ' పై ఈసీ సమాధానం చెప్పాలి

సామాజిక మాధ్యమంలో ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

'ద వైర్'లో పరకాల వ్యక్తం చేసిన అనుమానాలు విలువైనవి

కూటమికి 164 సీట్లు ఎలా వచ్చాయన్నది ప్రశ్నార్థకమే

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల 'అద్భుతం' వెనుక విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ వ్యక్తం చేసిన అనుమానాలకు ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ పేర్కొన్నారు. ఏపీలో టీడీపీ కూటమి 175 స్థానాలకు 164 స్థానాలు గెలుచుకోవడం రాజకీయ వర్గాల్లో సంచలనమని, ఈ అద్భుతం ఎలా జరిగిందనే ప్రశ్న ఇప్పటికీ ఉత్పన్నమవుతూనే ఉందని వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు గతంలో సలహాదారుగా వ్యవహరించిన పరకాల ప్రభాకర్ ఆ మిస్టరీ ఏమిటి..? అంటూ తాజాగా 'ద వైర్'లో ఒక వ్యాసం రాశారని చెప్పారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన పరకాల తన విలువైన వ్యాసంలో పోలింగ్ సరళిపై వ్యక్తం చేసిన అనుమానాలకు ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలని నాగేశ్వర్ సూచించారు. పరకాల వ్యక్తం చేసిన అనుమానాలను సామాజిక మాధ్యమంలో ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ వెల్లడించారు. ఆ వివరాలివీ..

వీటికి బదులివ్వాల్సిందే..

మే 13న సాయంత్రం 5 గంటల సమయంలో అప్పటి వరకూ ఓటింగ్ శాతం లెక్కలను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. 68.04 శాతం పోలింగ్ జరిగినట్లు పేర్కొంది. అయితే అప్పటికే పోలింగ్ బూత్‌లలో ఉన్నవారు ఓట్లు వేస్తారు కనుక అది పెరిగే అవకాశం ఉందని తెలిపింది. తర్వాత 8 గంటలకు మరో ప్రెస్ నోట్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. అందులో ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ శాతం 68.12 శాతం అని ఉంది. ఇక అదే రోజు రాత్రి 11.45 గంటలకు 76.50 శాతంగా ఎన్నికల కమిషన్ పేర్కొంది. నాలుగు రోజుల తర్వాత మే 17న మరో ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. దానిలో 80.66 శాతం అని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి పోలింగ్ శాతం 81.86 అని పేర్కొంటూ ట్వీట్ చేశారు. చివరిగా ఎన్నికల కమిషన్ అన్ని రకాల సమాచారాన్ని క్రోడీకరించి ఏపీలో పోలింగ్ శాతం 81.79గా నిర్ధారించింది. సాయంత్రం ఐదు గంటల వరకూ పది గంటల పాటు పోలింగ్ జరిగింది. అంటే గంటకు 6.8 శాతం, తర్వాత మూడు గంటలు 0.08 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. అంత తక్కువ పోలింగ్ ఎందుకు జరిగిందనే దానికి ఎన్నికల కమిషన్ ఇంత వరకూ వివరణ ఇవ్వలేదు.

ఇదెలా సాధ్యం..?

ఎన్నికల రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల మధ్య 3,500 పోలింగ్ బూత్‌లలో 4.16 శాతం పోలింగ్ పెరిగింది. అంటే గంటకు 2 శాతం కంటే ఎక్కువ జరిగింది. అంత భారీ స్థాయిలో ఆ సమయంలో ఓటింగ్ ఎలా జరిగిందనేది పెద్ద ప్రశ్న. కేవలం 2.15 గంటలలో 17,19,482 మంది ఓట్లు వేసేశారు. అంటే ఒక్కో పోలింగ్ బూత్‌లలో 491 మంది ఓట్లు వేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరిగిన ఓటింగ్‌లో ఏపీలో ఉన్న 46,389 బూత్‌లతో గంటకు దాదాపు 60 ఓట్లు పడ్డాయి. అంటే నిమిషానికి ఒక ఓటు చొప్పున పడ్డాయి. కానీ అర్ధరాత్రి ఒక్కో బూత్‌లో 491 మంది.. అంటే నిమిషానికి ముగ్గురు కంటే ఎక్కువ మంది ఓట్లు వేశారు. ఇది సాధ్యమయ్యే పనేనా? 3,500 పోలింగ్ బూత్‌లలో అప్పటికే 17 గంటల పాటు పోలింగ్ జరిగితే సగటున గంటకు 24 మందే ఓట్లు వేశారు. అదే అర్ధరాత్రి 11.45 నుంచి 2 గంటల మధ్య గంటకు 200 మంది కంటే ఎక్కువ ఓట్లు వేశారు. ఈ నెంబర్ల మధ్య అనుమానాలకు ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలి. అర్ధరాత్రి బారులు తీరి ఉన్న ఓటర్ల వీడియోలు బయటపెట్టాలి.

ఏపీలో పోలింగ్ తీరుపై అన్నీ అనుమానాలే

నిజానిజాలు ప్రజలకు తెలియాలి

సెఫాలజిస్టు ఇంద్రనీల్ రెడ్డి

సాక్షి, అమరావతి: ఏపీలో గత సాధారణ ఎన్నికల పోలింగ్ తీరుపై అన్నీ అనుమానాలే వ్యక్తమవుతున్నాయని సెఫాలజిస్టు ఇంద్రనీల్ రెడ్డి వివరించారు. ఈ మేరకు బుధవారం తాడేపల్లిలో ఆయన మాట్లాడుతూ.. 'మే 13 పోలింగ్ రోజు రాత్రి 11.45 గంటల సమయంలో కూడా ఇంకా 3,500 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ కొనసాగుతుంది అని ఆంధ్రా సీఈవో ప్రకటించారు. ఆంధ్రా సీఈవో మే 14న నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చివరి ఓటు తెల్లవారుజామున రెండింటికి పోలైందని చెప్పారు. అంటే రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకు 3,500 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ జరిగింది. పైన పేర్కొన్న 2.15 గంటల సమయంలో పెరిగిన పోలింగ్ పర్సంటేజీ 4.16 శాతం అనగా 17,19,482 ఓట్లు. అంటే సరాసరిన ఒక పోలింగ్ బూత్‌లో 491 ఓట్లు. ఒక నిమిషానికి 3.63 ఓట్లు పోలైనట్టు. ఒక ఓటు పోల్ అవటానికి పట్టిన సమయం 16 సెకన్లు. ఎన్నికల నియమావళిలో స్పష్టంగా వీవీ పాట్ స్లిప్పు అభ్యర్థి సీరియల్ నంబరు, అభ్యర్థి పేరు, అభ్యర్థి గుర్తు ప్రింట్ అయ్యి చూపించడానికి ఏడు సెకన్ల సమయం పడుతుంది. ఏడు సెకన్ల తర్వాత స్లిప్పు కట్ అయి డ్రాప్ బాక్స్‌లో పడుతుంది. ఎమ్మెల్యే ఓటుకు సంబంధించి వీవీ పాట్ స్లిప్‌కి 7 సెకన్లు, ఎంపీ ఓటుకు సంబంధించి వీవీ పాట్ స్లిప్‌కి 7 సెకన్లు పడుతుంది. అంటే 14 సెకన్లు కేవలం వీవీ పాటి స్లిప్ తయారై చూపించడానికి పట్టే సమయం. 16 సెకన్లలో ఒక ఓటర్ తన రెండు ఓట్లు వేయడం పూర్తయిందంటే, రెండు సెకన్ల వ్యవధిలో ఓటర్ వెరిఫికేషన్, ఓటర్ సిగ్నేచర్, ఓటర్ వేలు మీద సిరా ముద్ర, ఓటరు రెండు కంపార్టుమెంటులోకి వెళ్లి ఓటు వేయటం పూర్తి కావాలి. ఈ మొత్తం ప్రక్రియ పూర్తికావడానికి రెండు నిమిషాలకుపైగా పడుతుంది. అలాంటిది రెండు సెకన్లలో జరిగింది అంటే, అది కేవలం సాఫ్ట్‌వేర్ ఆధారంగా చేసి ఉండాలి' అని సెఫాలజిస్టు ఇంద్రనీల్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

కత్తితో గొంతు కోసుకున్న యువకుడు

- సకాలంలో స్పందించని 108
- ఆటోలో ఆస్పత్రికి తరలించిన పోలీసులు

రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంటలో ఓ యువకుడు కత్తితో గొంతు కోసుకున్న ఘటన వెలుగు చూసింది. వివరాలు.. రేణిగుంటలోని అంబేడ్కర్ విగ్రహం ఎదురుగా ఒక యువకుడు బుధవారం ఉదయం కత్తి పట్టుకుని హల్‌చల్ చేశాడు. తరువాత తన చేతిలో ఉన్న కత్తితో మెడ పైభాగంలో నరుక్కున్నాడు. రక్తస్రావమై అక్కడే పడిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. 108 వాహనానికి ఎన్నిసార్లు ఫోన్‌చేసినా స్పందన లేకపోవడంతో స్థానికుల సహాయంతో పోలీసులు ఆ యువకుడిని ఆటోలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకెళ్లారు. యువకుడి మొబైల్ ఆధారంగా పోలీసులు విచారణ జరపగా అసోం రాష్ట్రానికి చెందిన నలుగురు యువకులు ఉద్యోగరీత్యా కోయంబత్తూర్‌కు రైలులో బయలుదేరారు. వారిలో కరోల్ అనే యువకుడు రేణిగుంట రైల్వేస్టేషన్‌లో దిగేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉందని, అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. మానసిక పరిస్థితి బాగా లేక చేశాడా? లేక డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఇలా ప్రవర్తించాడా అనేది విచారణలో తెలియాల్సి ఉంది.

ఇన్నోవేర్ ల్యాబ్స్‌లో ప్రమాదం.. వ్యక్తి మృతి

అమ్మోనియం సిలిండర్లు పేలిన ప్రదేశం (ఇన్‌సెట్‌లో) అజయ్‌కుమార్ (ఫైల్)

రాంబిల్లి (అచ్యుతాపురం): అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ఇన్నోవేర్ ల్యాబ్స్‌లో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ కెమిస్టు మృతి చెందాడు. ల్యాబ్‌లో అమ్మోనియం గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో విధుల్లో ఉన్న కెమిస్టు బొద్ద అజయ్‌కుమార్(21) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీవ్రత తగ్గించే ప్రయత్నం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

భార్యను హత్య చేసిన ఇస్రో మాజీ ఉద్యోగి

మానసిక సమస్యతో బాధపడుతున్నట్టు గుర్తింపు

వారి స్వస్థలం విజయవాడ

సంధ్యాశ్రీ, నాగేశ్వరరావు (ఫైల్)

యశవంతపుర: మానసిక సమస్యతో బాధపడుతున్న ఇస్రో మాజీ ఉద్యోగి తన భార్యను టవల్‌తో గొంతు నులుమి హత్య చేసిన ఘటన బెంగళూరు ఆవలహళ్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. స్థానిక పోలీసులు అందించిన వివరాలు ఇలా.. ఏపీలోని విజయవాడకు చెందిన నాగేశ్వరరావు(72), ఆయన భార్య సంధ్యాశ్రీ(60) బెంగళూరు బొమ్మనహళ్లి బిదరహళ్లిలోని వర్చూసా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. నాగేశ్వరరావు భారత అంతరిక్ష సంస్థ ఇస్రోలో పని చేసి రిటైరయ్యారు. వివాహం అయిన వారి కుమార్తె విదేశాల్లో స్థిరపడింది. నాగేశ్వరరావు డిప్రెషన్‌తో బాధపడేవాడు. తాను చనిపోతే భార్య పరిస్థితి ఏంటి, ఆమె బాగోగులు ఎవరు చూసుకుంటారని తరచూ కలతచెందేవాడు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఇదే విషయమై తీవ్రంగా ఆలోచించి భార్యతో వాదనకు దిగి టవల్‌తో గొంతు నులుమి హత్య చేశాడు. ఆపై తానూ ఆత్మహత్య చేసుకోవాలనుకుని.. అంతలోనే మళ్లీ వద్దనుకున్నాడు. పక్కింటివారికి ఫోన్ చేసి విషయం చెప్పగా వారు పోలీసులకు సమాచారమిచ్చారు. స్థానిక పోలీసులు నిందితుణ్ణి అదుపులోకి తీసుకున్నారు. సంధ్యాశ్రీ మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

తాను చనిపోతూ ఏడుగురికి ప్రాణదానం

ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన యువతి

కుటుంబీకుల అంగీకారంతో అవయవదానం

సుంకిరెడ్డి సంగీత

వీరపునాయునిపల్లె: ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన యువతి తన అవయవాలతో మరో ఏడుగురికి ప్రాణం పోసింది. వైఎస్సార్ కడప జిల్లా పాయసంపల్లెకి చెందిన సుంకిరెడ్డి సంగీత(21) బీటెక్ పూర్తి చేసింది. బెంగళూరులో కోచింగ్ పూర్తి చేసుకొని శివరాత్రికి ఇంటికి వచ్చింది. ఇంటి వద్ద బాత్రూమ్‌లో ప్రమాదవశాత్తు కిందపడి తలకు బలమైన గాయమైంది. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యులు బ్రెయిన్‌డెడ్ అయినట్లు తెలిపారు. ఆమె అవయవాలు దానం చేయాలని కోరగా కుటుంబీకులు అంగీకరించారు. దీంతో వైద్యులు సంగీత కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులు, 2 కళ్లు, గుండె, మూత్రపిండాలు తొలగించి, వాటి అవసరమున్న ఏడుగురికి అమర్చి పునర్జన్మ కల్పించారు.

ప్రాజెక్టులు త్వరగా కార్యరూపం దాల్చాలి: సీఎం

సాక్షి, అమరావతి: రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం క్యాంప్ కార్యాలయంలో జరిగింది. రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ ప్రాతిపదిక కావాలని, ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని అధికారులను కోరారు. మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

లొంగిపోయిన మావోయిస్టులు హిడ్మే, భీమా

సాక్షి,పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ డివిజన్ పరిధిలో ఇద్దరు కీలక మావోయిస్టులు బుధవారం జిల్లా ఎస్పీ అమిత్‌బర్దర్ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యురాలు కడితి హిడ్మే అలియాస్ అంజు అలియాస్ కరుణ, ఏరియా కమిటీ సభ్యుడు బడ్సే భీమా అలియాస్ మనీష్‌ను జిల్లా ఎస్పీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కడితి హిడ్మే 2010లో మావోయిస్టు పార్టీ బాలల సంఘంలో చేరిందని, 2012లో దళ సభ్యురాలిగా, 2017లో మాడ్ మిలిటరీ కంపెనీ డాక్టర్స్ బృందంలోను, 2020లో మిలిటరీ కంపెనీలో ఏసీఎంగాను పనిచేశారన్నారు. 2024లో మాడ్ డివిజనల్ కమిటీ సభ్యురాలుగా పదోన్నతి పొంది అదే క్యాడర్‌లో ఇప్పటివరకు కొనసాగారని వివరించారు. ఏసీఎం క్యాడర్‌కు చెందిన బడ్సే భీమా 2018లో కేర్రపర గ్రామ మిలిషియా సభ్యుడిగా మావోయిస్టు పార్టీలో చేరారన్నారు. 2019లో దళ సభ్యుడిగా పదోన్నతి పొంది, మాడ్ డివిజన్‌కు బదిలీ అయ్యి, 2024వరకు పనిచేశారని తెలిపారు. 2024లో ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది ప్రస్తుతం అదే క్యాడర్‌లో పనిచేస్తున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల మేరకు పోలీసుశాఖ తగిన సహాయక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఎస్పీ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 11/2025-26, నిట్ నెం. 68 నుండి 80 వరకు తేది : 16.02.2026
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, తెనాలి పరిధిలోని తెనాలి మరియు పొన్నూరు నియోజకవర్గంలో భవన నిర్మాణ పనులు, రోడ్ల నిర్మాణం, అదనపు సౌకర్యములు ఏర్పాటు చేయు 13 పనులకు అంచనా విలువ : రూ. 176.50 లక్షలతో వివిధ గ్రాంట్ల క్రింద మంజూరు చేయబడినవి. టెండర్లు 25.02.2026 నుండి https://www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, పంచాయతీరాజ్ డివిజన్, తెనాలి
DIPR RO No. 19117/CL/Advt/1/1/2021-22, Dt : 18.02.2026

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద నెలకొల్పబడిన విశ్వవిద్యాలయం)
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082, తెలంగాణ, ఫోన్: 040-23489000/9244, 040-23396552, ఫ్యాక్స్: 040-23310076, వెబ్‌సైట్: www.nims.edu.in
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Rc.No. Plng II/20/2024/TCU/Newspapers తేది : .2.2026
NIMS లో సివిల్ డిపార్ట్‌మెంట్ నుండి దిగువ టెండరు నోటిఫికేషన్ల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (www.eprocurement.telangana.gov.in) ద్వారా బిడ్లు కోరబడుచున్నవి.

క్ర.సం.	సేకరణ వివరణ
1	NIMS లో వివిధ ప్రదేశాల వద్ద సివిల్ పనులు – (8 నంబర్లు)

పూర్తి టెండరు స్పెసిఫికేషన్లు, అమెండ్‌మెంట్స్, సవరణ, ప్రీ–క్వాలిఫికేషన్ ప్రమాణాలు, గడువు తేదీలు, రెగ్యులర్ అప్‌డేట్స్ మరియు పాల్గొనుట కొరకు పై వెబ్‌సైట్ దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.
DIPR RO No.15544-PP/CL/Advt/1/2025-26, Dt: 18.02.2026 సం/- ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్

బుధవారం ఏఐ ఇండియా ఇంపాక్ట్ సదస్సులో పలువురు దేశాధినేతలతో మోదీ



గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో ప్రధాని మోదీ

ఏఐ సదస్సు నేటినుంచే

- దేశాధినేతల నుంచి ఏఐ సీఈఓల దాకా పాల్గొననున్న అతిరథ మహారథులు
- సదస్సును ప్రారంభించి ప్రసంగించనున్న మోదీ
- తర్వాత మాక్రాన్, గుటెరస్ తదితరుల ప్రసంగాలు
- దేశాధినేతలు, సీఈఓలతో ప్రధాని వరుస భేటీలు

న్యూఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు గురువారం లాంఛనంగా ప్రారంభం కానుంది. రంగాలవారీగా ఏఐ ప్రభావం, దాని సమర్థ వినియోగం, ప్రతికూల ప్రభావాల కట్టడి తదితరాలపై పలువురు దేశాధినేతలు, దిగ్గజ ఏఐ కంపెనీల సారథులు, విద్యావేత్తలు, పరిశోధకులు సదస్సు వేదికగా లోతుగా మేధోమథనం జరపనున్నారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సు గ్లోబల్ సౌత్‌లో జరగనుండటం ఇదే తొలిసారి. గురువారం ఉదయం ఢిల్లీలోని భారత్ మండపంలో సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. అనంతరం అందులో పాల్గొంటున్న పలువురు దేశాధినేతలు, ప్రముఖులతో విడిగా సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారు. తర్వాత సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. మోదీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కూడా సదస్సులో మాట్లాడతారు. పలు ఏఐ దిగ్గజ సంస్థల సీఈఓలు, పారిశ్రామిక ప్రముఖులు తదితరులు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ'నినాదంతో సదస్సు జరగనుంది. ప్రధానంగా ఏడు వర్కింగ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి వాటిపై కూలంకషంగా చర్చించనున్నారు. అవి ఆర్థిక ప్రగతి, సామాజిక హితానికి ఏఐ; ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ; సామాజిక సాధికారతకు చోటు; సురక్షిత, విశ్వసనీయ ఏఐ; మానవ వనరుల పెట్టుబడి; సైన్స్; పుంజుకునే సత్తా, ఇన్నొవేషన్, సామర్థ్యం. ఈ చర్చలన్నీ 'ప్రజలు, భూమి, ప్రగతి'ప్రధానాంశాలుగా సాగుతాయి. పలువురు దేశాధినేతలతో పాటు 500 మందికి పైగా అంతర్జాతీయ స్థాయి ఏఐ సారథులు, 100 మందికి పైగా సీఈఓలు, 150 మంది విద్యావేత్తలు, పరిశోధకులు, 400 మంది సీటీఓలు, ఉపాధ్యక్షులు, దాతలు సదస్సులో భాగస్వాములు కానున్నారు. ఏఐ రంగంలో భారత్‌ను సారథ్య స్థానంలో నిలిపే లక్ష్యసాధనలో భాగంగా ఈ సదస్సును కేంద్రం నిర్వహిస్తోంది.

బిజీ బిజీగా మోదీ

సదస్సును ప్రారంభించి అనంతరం పలువురు దేశాధినేతలు, సీఈఓలు, ప్రముఖులతో కలిసి ఏఐ ఇండియా ఇంపాక్ట్ ఎక్స్‌పో–2026ను మోదీ సందర్శిస్తారు. సోమవారం భారత్ మండపంలో ప్రారంభమైన ఎక్స్‌పోకు విశేష ఆదరణ లభిస్తుండటం తెలిసిందే. మధ్యాహ్నం నుంచి అదే వేదిక వద్ద లీడర్ల సదస్సులో ప్రధాని పాల్గొంటారు. దేశాధినేతలు, పలు దేశాల మంత్రులు, ఉన్నతాధికారులు తదితరులు ఇందులో భాగస్వాములు కానున్నారు. పాలన, మౌలిక సదుపాయాలు, సహకారంతో పాటు పలు అంశాలకు సంబంధించి ఏఐలో జాతీయ, అంతర్జాతీయ ప్రాథమ్యాలపై వారంతా మేధోమథనం జరుపుతారు. సాయంత్రం 5:30 నుంచి జాతీయ, అంతర్జాతీయ ఏఐ దిగ్గజ కంపెనీల సారథులు, సీఈఓలతో రౌండ్‌టేబుల్ సమావేశంలో మోదీ పాల్గొంటారు. ఏఐ, సంబంధిత వ్యవస్థల్లో పెట్టుబడులు, పరిశోధనలు, కొలాబరేషన్, సరఫరా వ్యవస్థలు తదితరాలపై వారితో చర్చిస్తారు.

ఎల్లుండి దాకా ఎక్స్‌పో

ఏఐ సదస్సుకు దేశాధినేతలు, సీఈఓలు, వీవీపీల రాక నేపథ్యంలో ఏఐ ఇండియా ఎక్స్‌పోను గురువారం మూసేయనున్నారు. అయితే ఎక్స్‌పోకు లభిస్తు న్న విశేష ఆదరణ నేపథ్యంలో దాన్ని శనివారం దాకా పొడిగించాలని కేంద్రం నిర్ణయించింది. షెడ్యూల్ ప్రకారం ఎక్స్‌పో శుక్రవారం ముగియాల్సి ఉంది.

అధినేతలకు మోదీ స్వాగతం

న్యూఢిల్లీ: ఏఐ ఇండియా ఇంపాక్ట్ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన పలువురు దేశాధినేతలు, ప్రముఖులకు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఢిల్లీలోని భారత్ మండపం వద్ద స్వయంగా స్వాగతం పలికారు. శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస్సనాయకె, గ్రీస్ ప్రధాని కైరియాకోస్ మిత్సోతకిస్, ఫిన్లండ్ ప్రధాని పెటెరీ ఓర్పో, భూటాన్ ప్రధాని షెరింగ్ గోబ్గే, మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్ గులాం, క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్, సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుకిక్, సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్లై, ఎస్తోనియా అధ్యక్షుడు అలర్ కరిస్, గయానా ఉపాధ్యక్షుడు భారత్ జగ్‌దేవ్ తదితరులు వీరిలో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలినా జార్జియెవా తదితరులను కూడా ప్రధాని ఆప్యాయంగా స్వాగతించారు. ఆహూతులందరికీ ఈ సందర్భంగా మేళతాళాలు, పూలు, అక్షింతలతో సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం లభించింది.

మహారాష్ట్రలో ముస్లిం కోటా రద్దు

ఫడ్నవీస్ సర్కారు నిర్ణయం

ముంబై: మహారాష్ట్రలో విద్య, ఉద్యోగావకాశాల్లో ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లను బీజేపీ సారథ్యంలోని మహాయుతి ప్రభుత్వం బుధవారం రద్దు చేసింది. 2014లో కాంగ్రెస్, ఎన్సీపీ సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ రిజర్వేషన్లు వాస్తవానికి ఎప్పుడూ అమలు కాలేదు. రాష్ట్రంలో ముస్లింలకు స్పెషల్ బ్లాక్‌వర్డ్ క్లాస్–ఏ (ఎస్‌బీసీ–ఏ) కేటగిరీ కింద ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నాటి ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. కానీ అది చట్టరూపం దాల్చలేదు. దాంతో ఆ రిజర్వేషన్లకు ఎప్పుడో కాలదోషం పట్టింది. అయినా వాటిని లాంఛనంగా రద్దు చేస్తూ ఫడ్నవీస్ సర్కారు నిర్ణయం తీసుకోవడం విశేషం. అంతేగాక ఎస్‌బీసీ–ఏ కేటగిరీ కింద రాష్ట్రంలో ముస్లింలకు కుల, నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్ల జారీని కూడా నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. ముస్లిం రిజర్వేషన్ల అమలుపై 2014 నవంబర్‌లోనే బాంబే హైకోర్టు స్టే విధించింది. అయితే విద్యా సంస్థల్లో వాటిని అమలు చేసేందుకు మాత్రం అనుమతించింది. కానీ ఆ తర్వాత నెల రోజులకే ఆర్డినెన్స్ కాలపరిమితి ముగిసింది. దాంతో ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు కూడా అటకెక్కాయి. అయినా ఈ అంశం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. కోర్టు కూడా ఆ రిజర్వేషన్లు చెల్లవని ప్రకటించింది.

భగ్గుమన్న విపక్షాలు

ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై విపక్షాలు భగ్గుమన్నాయి. ఫడ్నవీస్ సర్కారు నిర్ణయం ముస్లింలను ప్రధాన స్రవంతికి దూరం చేస్తుందంటూ కాంగ్రెస్ ఆందోళన వెలిబుచ్చింది. ముస్లింలు అంటే బీజేపీకి ఏ మాత్రం విలువ లేదని ఎన్సీపీ (ఎస్‌పీ), సమాజ్‌వాదీ పార్టీ విమర్శించాయి. ముస్లిం యువత ఏ రంగంలోనూ ఎదగరాదన్నదే బీజేపీ ఉద్దేశమని మజ్లిస్, ఆరోపించింది.

ఫక్తు ప్రచార కసరత్తు

ఏఐ ఎక్స్‌పోపై రాహుల్ విసుర్లు

న్యూఢిల్లీ: ఏఐ ఇండియా ఇంపాక్ట్ ఎక్స్‌పో ఫక్తు ప్రచార కసరత్తుగా మారిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. చైనా ఉత్పత్తులను మనవిగా పేర్కొంటూ ఎక్స్‌పో వేదికగా ప్రదర్శిస్తున్న ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. గల్గోటియాస్ ప్రైవేట్ వర్సిటీ ఉదంతాన్ని ఉటంకిస్తూ బుధవారం ఆయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల దృష్టిలో ఇది భారత్‌కు చాలా ఇబ్బందికరంగా మారిందని రాహుల్ ఆవేదన వెలిబుచ్చారు. ''డేటా తదితర రంగాల్లో భారత నైపుణ్యాన్ని ఎక్స్‌పో వేదికగా ప్రపంచానికి ఘనంగా ప్రదర్శించాల్సింది. కానీ ఈ ఎక్స్‌పో కేవలం ప్రచార పటాటోపంగా మారిపోయింది''అంటూ ఎక్స్ పోస్టులో రాహుల్ విమర్శలు గుప్పించారు. మోదీ సర్కారు నవ్వులపాలైందంటూ కాంగ్రెస్ పార్టీ పెట్టిన సోషల్ మీడియా పోస్టును టాగ్ చేశారు.

భారత్‌లో ఈయూ 'న్యాయ' కార్యాలయం

న్యూఢిల్లీ: భారత్‌లో యూరోపియన్ 'లీగల్ గేట్‌వే' కార్యాలయం ఏర్పాటైంది. భారత్ నుంచి 27 ఈయూ సభ్య దేశాలకు వెళ్లేవారికి చట్టపరంగా, ఇతరత్రా అవసరమైన సహాయ సహకారాలు అందించడం దీని ఉద్దేశం. తమ దేశాల్లోకి వారి వలస చట్టబద్ధంగా, సురక్షితంగా జరిగేలా ఈ కార్యాలయం తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఈ సందర్భంగా బుధవారం ఢిల్లీలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పాల్గొన్నారు. భారత్, ఈయూ నడుమ నానాటికీ బలోపేతమవుతున్న బంధానికి, పరస్పర విశ్వాసానికి ఈ కార్యాలయం మరో నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. సభ్య దేశాలకు ఆవల ఈయూ ఏర్పాటు చేసిన తొలి గేట్‌వే కార్యాలయం ఇదే కావడం విశేషం. విద్యార్థులు, పరిశోధకులు, వృత్తి నిపుణులకు ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని ఈయూ పేర్కొంది. భారత్‌లోని ప్రతిభావంతుల అన్వేషణలో కూడా ఈయూ విద్యా, ఉద్యోగ సంస్థలకు ఈ కార్యాలయం సాయపడుతుందని తెలిపింది.

టార్గెట్ 300 మంది నక్సలైట్లు

న్యూఢిల్లీ: నక్సలైట్ ఉద్యమం ఇప్పటికే చావుదెబ్బ తిన్నదని, దేశవ్యాప్తంగా ఇంకా 300 మంది నక్సల్స్ మాత్రమే మిగిలి ఉన్నారని కేంద్ర హోం శాఖ భావిస్తోంది. వారిలో నలుగురు సీనియర్ కమాండర్లున్నట్టు అధికారులు చెబుతున్నారు. వీరందరినీ కూడా మట్టుబెడితే ఈ మార్చి నెలాఖరు నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలన్న లక్ష్యం నెరవేరినట్టేనని అంటున్నారు. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యులు మిసిర్ బెస్రా అలియాస్ భాస్కర్, దేవ్‌జీ అలియాస్ కుంభా దాదా అలియాస్ చేతన్, రామన్న అలియాస్ గణపతి అలియాస్ లక్ష్మణ్ రావు, మల్లా రాజిరెడ్డి అలియాస్ సాగర్ ఆచూకీ చిక్కలేదు. రాజిరెడ్డి మినహా ముగ్గురు చత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులో ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

గల్గోటియాస్ గోల్‌మాల్

- చైనా రోబోపై 'సొంత ముద్ర'
- ఏఐ ఎక్స్‌పోలో ప్రైవేట్ వర్సిటీ నిర్వాకం
- ఎక్స్‌పో నుంచి బహిష్కరించిన కేంద్రం

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఏఐ ఇండియా ఇంపాక్ట్ ఎక్స్‌పోలో ఓ ప్రైవేట్ వర్సిటీ కక్కుర్తి పనికి పాల్పడి అభాసుపాలైంది. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ అనే ప్రైవేట్ యూనివర్సిటీ సోమవారం నుంచి ఎక్స్‌పోలో పాల్గొంటోంది. తమకు కేటాయించిన స్టాల్‌లో పలు రోబో ఇన్నొవేషన్లను ప్రదర్శిస్తోంది. ఆ క్రమంలో చైనా రూపొందించిన ఓ రోబోటిక్ డాగ్‌ను తమదిగా ప్రచారం చేసుకుంది! ఈ మేరకు డీడీ న్యూస్ వార్తా సంస్థకు వర్సిటీ ప్రొఫెసర్ నేహా సింగ్ ఇచ్చిన ఇంటర్వ్యూ కలకలం రేపింది. చైనా తయారు చేసిన రోబోటిక్ డాగ్ 'ఓరియాన్'ను వర్సిటీ తమ స్టాల్‌లో ప్రదర్శనకు పెట్టింది. దాన్ని తమ వర్సిటీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తయారు చేశామని నేహ ఘనంగా చెప్పుకొచ్చారు. ఆ వీడియో వైరల్ కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆ రోబో డాగ్ నిజానికి చైనాకు చెందిన యూనిట్రీ రోబోటిక్స్ తయారు చేసిన యూనిట్రీ జీఓ2 అని నెటిజన్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యా రంగ పరిశోధనల్లో ఆ రోబో డాగ్ ఎప్పటినుంచో ఉపయోగంలో ఉందని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తడంతో గగ్గోలు రేగింది. దాంతో కేంద్రం జోక్యం చేసుకుంది. గల్గోటియాస్ నిర్వాకంపై ఆగ్రహించింది. ఆ వర్సిటీని ఎక్స్‌పో నుంచి బహిష్కరించింది. దానికి కేటాయించిన స్టాల్‌ను బుధవారం ఖాళీ చేయించింది. ప్రతిష్టాత్మక వేదికపై ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఉపేక్షించబోమని కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ స్పష్టం చేశారు.

వివాదానికి కారణమైన చైనా రోబో డాగ్ ఇదే

వర్సిటీ క్షమాపణలు

చైనా రోబో డాగ్ దుమారంపై గల్గోటియాస్ వర్సిటీ క్షమాపణలు చెప్పింది. బుధవారం సాయంత్రం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. అయితే, అయోమయమే వివాదానికి దారి తీసింది తప్ప నిజానికి చైనా రోబోను తమదిగా ప్రకటించుకునే ఉద్దేశం లేనేలేదని చెప్పుకొచ్చింది. స్టాల్‌ను నిర్వహిస్తున్న తమ ప్రొఫెసర్‌కు అవగాహనరాహిత్యం వల్లే ఈ తప్పిదం జరిగిందంటూ వివరణ ఇచ్చింది.

ఎఫ్‌టీఏతో సువర్ణాధ్యాయం

- భారత్–ఈయూ సంబంధాలు మరింత బలోపేతం
- ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటన
- స్పెయిన్, ఫిన్‌లాండ్, సెర్బియా, ఎస్తోనియా, కజకిస్తాన్, క్రొయేషియా అధినేతలతో సమావేశం
- కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్, ఫిన్‌లాండ్ ప్రధాని పెటెరీ ఓర్పోతోపాటు సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుకిక్, ఎస్తోనియా అధ్యక్షుడు అలార్ కరీస్, కజకిస్తాన్ ప్రధానమంత్రి ఒల్జాస్ బెక్తెనోవ్, క్రొయేషియా ప్రధానమంత్రి అండ్రెజ్ ప్లెంకోవిక్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు. భారత్–యూరోపియన్ యూనియన్(ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)తో భారత్–ఈయూ సంబంధాల్లో సువర్ణ అధ్యాయం ప్రారంభమైందని, దీంతో ఇరుపక్షాల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా ఈ భేటీలు జరిగాయి. ఆయా దేశాల అధినేతలతో సమావేశం అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. స్పెయిన్ అధ్యక్షుడు సాంచెజ్‌తో ఫలవంతమైన సమావేశం జరిగినట్లు వెల్లడించారు. భారత్–స్పెయిన్ మధ్య ద్వైపాక్షిక అంశాలతోపాటు స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, అంతరిక్షం, పర్యాటకం, రక్షణ, టెక్నాలజీ తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారంపై అభిప్రాయాలు పంచుకున్నామని ఉద్ఘాటించారు. 2026వ సంవత్సరం భారత్–స్పెయిన్ భాగస్వామ్యానికి సాంస్కృతిక, పర్యాటక, కృత్రిమ మేధ(ఏఐ) సంవత్సరమని వివరించారు. ఇరుదేశాల ప్రజల మధ్య బంధం మరింత బలపడడం తథ్యమని చెప్పారు. స్పెయిన్ యూనివర్సిటీల నుంచి ప్రతినిధి బృందం భారత్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. భారత్–ఈయూ ఎఫ్‌టీఏ వల్ల స్పెయిన్‌తో ఆర్థిక భాగస్వామ్యంపై సానుకూల ప్రభావం కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇరుదేశాల ప్రజలకు నూతన అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. భారత్, ఈయూ మధ్య జనవరి 27న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా ఇరుపక్షాలు అభివర్ణిస్తున్నాయి. భారత్‌తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని స్పెయిన్ అధ్యక్షుడు సాంచెజ్ స్పష్టంచేశారు. ఇంపాక్ట్ ఏఐ సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేశారు.

రూ.10,000 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్!

ఉత్తర్వు జారీ చేసిన ఈడీ

న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ కేసులో రూ.10,000 కోట్ల విలువైన 247 చరాస్తుల అటాచ్‌మెంట్‌కు ఉత్తర్వు జారీ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) బుధవారం వెల్లడించింది. ఇప్పటిదాకా ఇదే అతిపెద్ద సింగిల్ అటాచ్‌మెంట్ ఆర్డర్ అని తెలియజేసింది. చండీగఢ్‌కు చెందిన పీఏసీఎల్ లిమిటెడ్ (రత్నాల వ్యాపారం చేసే గ్రూప్) అనే సంస్థ పెట్టుబడుల పథకం ముసుగులో దేశవ్యాప్తంగా లక్షలాది మంది నుంచి రూ.48,000 కోట్లు సేకరించి, తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఇందులో మనీ లాండరింగ్ కూడా జరిగినట్లు తేలింది. దీనిపై ఈడీ విచారణ చేపట్టింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కింద పంజాబ్‌లోని మొహాలీ, రూప్‌నగర్, జిరాక్‌పూర్‌లో ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఉత్తర్వు జారీ చేసింది. మొత్తం 247 చరాస్తుల విలువ రూ.10,021.46 కోట్లు ఉంటుందని ఈడీ వెల్లడించింది. పీఏసీఎల్ లిమిటెడ్‌పై తొలుత 2014 ఫిబ్రవరిలో సీబీఐ విచారణ ప్రారంభించింది. తర్వాత ఈడీ రంగ ప్రవేశం చేసింది. 2016లో కేసు నమోదు చేసింది. ఇప్పటిదాకా కోర్టులో నాలుగు చార్జిషీట్లు దాఖలు చేసింది. గతంలో రూ.7,610 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను అటాచ్ చేసింది.

ఏఐ 'విండోస్'!

న్యూఢిల్లీ: ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇండియా ఇంపాక్స్ ఎక్స్‌పోకు సందర్శకులు పోటెత్తుతున్నారు. వారితో పాటు పలు అంతర్జాతీయ దిగ్గజ ఏఐ కంపెనీల సీఈఓలు తదితరులతో బుధవారం ఎక్స్‌పో వేదిక, స్టాళ్లు కళకళలాడాయి. ఏఐ భవితవ్యంతో పాటు పలు కీలక అంశాలపై ఔత్సాహికులతో ప్రముఖులంతా తమ అభిప్రాయాలను పంచుకుంటూ కన్పించారు. అంతేగాక సరికొత్త స్టార్టప్‌లు, పెట్టుబడులు తదితరాలకు సంబంధించి పలు ఏఐ కంపెనీల సీఈఓలు ఈ సందర్భంగా కీలక ప్రకటనలు చేశారు.

సముద్రగర్భంలో ఇండో-యూఎస్ కేబుల్

రూ.272 కోట్లతో ఏఐ సైన్స్ చాలెంజ్ ● గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటన

భారత్‌లో దాగున్న అపారమైన ఏఐ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో ఒడిసిపట్టడమే తమ లక్ష్యమని ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. భారత్, అమెరికా మధ్య ఏఐ కనెక్టివిటీని మరింత పెంపొందించే లక్ష్యంతో సముద్రగర్భంలో కేబుల్ మార్గాలు ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ వెల్లడించారు. ఏఐ ఎక్స్‌పో వేదిక వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ''2 కోట్ల మంది ప్రభుత్వోద్యోగులకు ఏఐ శిక్షణ ఇస్తాం. ఇందుకోసం కర్మయోగి భారత్ పథకంలో గూగుల్ భాగస్వామి కానుంది. అంతేగాక 1.1 కోట్ల మంది విద్యార్థులకు ఏఐ నైపుణ్య సాధనలో మద్దతుగా నిలుస్తుంది. గూగుల్ ఏఐ ప్రొఫెషనల్ సర్టిఫికెట్ కోర్సులు అందజేస్తుంది. దీనికోసం 10 వేల అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో సమన్వయంతో గూగుల్ పని చేస్తుంది''అని వెల్లడించారు. కృత్రిమ మేధను మన జీవితకాలాల్లో చోటుచేసుకుంటున్న అతి పెద్ద పరిణామంగా పిచాయ్ అభివర్ణించారు. అలాంటి కీలక రంగంలో భారత్ శరవేగంగా దూసుకుపోతోందంటూ పిచాయ్ ప్రశంసించారు. భిన్న రంగాల్లో ప్రపంచ స్థాయి ఏఐ పరిశోధనలను ప్రోత్సహించేందుకు రూ.272 కోట్లతో 'ఏఐ ఫర్ సైన్స్ ఇంపాక్ట్'చాలెంజ్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఏఐ సామర్థ్యాలను మరింతగా ఒడిసిపట్టేందుకు గూగుల్ డీప్‌మైండ్ సాయంతో ఐఐటీ మద్రాస్‌తో పాటు పలు కేంద్ర ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో పని చేస్తున్నట్టు తెలిపారు. గూగుల్ ఏఐ మోడ్ ఇప్పటికే 200 దేశాల్లో 35 పై చిలుకు భాషల్లో అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. మున్ముందు వాయిస్, కెమెరా ఆధారిత రియల్‌టైమ్ లైవ్ సెర్చ్ వంటి అధునాతన ఆప్షన్లను కూడా తేనున్నట్టు వెల్లడించారు.

మోదీతో పిచాయ్ భేటీ

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీతో పిచాయ్ భేటీ అయ్యారు. భారత్‌లో వ్యవసాయం, ఆరోగ్యంతో సహా అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి ఏఐ వాడకంలో గూగుల్ పోషిస్తున్న కీలక పాత్రపై మోదీతో చర్చించా. సమాచారాన్ని అన్ని భాషల్లోనూ అందుబాటులోకి తేవడం, స్టార్టప్‌లకు దన్నుగా నిలవడం వంటివి కూడా ప్రస్తావనకు వచ్చాయి. ఏఐలో భారత్ చేస్తున్న కృషి, ఈ రంగంలో విద్యార్థులు, ఉద్యోగుల నైపుణ్యాల పెంపులో గూగుల్ పాత్ర గురించి చర్చించాం ''అని వివరించారు. పిచాయ్‌తో భేటీ ఫలప్రదంగా సాగినట్టు ఎక్స్ పోస్టులో మోదీ పేర్కొన్నారు.

పదేళ్లలో రూ.45 లక్షల కోట్లు!

మైక్రోసాఫ్ట్ ఏఐ పెట్టుబడి ప్రణాళికలు

కృత్రిమ మేధ రంగంలో వచ్చే పదేళ్లలో గ్లోబల్ సౌత్‌లో ఏకంగా రూ.45 లక్షల కోట్ల (50 బిలియన్ డాలర్ల) మేరకు పెట్టుబడులు పెట్టనున్నట్టు టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారీ ప్రకటన చేసింది. గ్లోబల్ సౌత్‌లో ఏఐ యాక్సెస్‌ను మరింత విస్తరించేందుకు ఈ నిధులను వెచ్చిస్తామని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్, సంస్థ వైస్ చైర్మన్ నటాషా క్రాంప్టన్ ఈ మేరకు వెల్లడించారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోలో వారు మాట్లాడారు. ''గ్లోబల్ సౌత్‌తో పోలిస్తే ఉత్తరార్ధ గోళంలో ఏఐ వాడకం దాదాపు రెండింతలుగా ఉంది. ఈ అంతరాన్ని పూడ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం''అని తెలిపారు. కీలకమైన ఈ సవాలును ఏఐ సదస్సు అజెండాలో కీలకంగా ఉంచడం అభినందనీయమని స్మిత్ అన్నారు. తద్వారా సరైన సమయంలో దీన్ని తెరపైకి తేవడం తీసుకొచ్చారన్నారు. విద్యుత్ సదుపాయం విషయంలో కూడా దక్షిణ, ఉత్తరార్ధ గోళాల నడుమ శతాబ్దానికి పైగా అంతరాలు కొనసాగాయని ఆయన గుర్తు చేశారు. ఏఐ అంతరాలు పెరిగితే వర్ధమాన దేశాలకు ఆర్థిక వృద్ధి తదితర అవకాశాలు తగ్గిపోతాయని ఆందోళన వెలిబుచ్చారు. మౌలిక సదుపాయాలు, నైపుణ్య పెంపు, భిన్న భాషల్లో ఏఐ అభివృద్ధి, స్థానిక ఇన్నొవేషన్లు, ఏఐ అడాప్షన్ మెజర్‌మెంట్... ఇలా తమ భారీ పెట్టుబడులను ఐదంచెల్లో వెచ్చిస్తామని స్మిత్ వెల్లడించారు.ఒక్క గత ఆర్థిక సంవత్సరంలోనే భారత్, మెక్సికో సహా మొత్తం గ్లోబల్ సౌత్‌లో మౌలిక సదుపాయాల డేటా సెంటర్లపై మైక్రోసాఫ్ట్ ఏకంగా రూ.72 వేల కోట్లు వెచ్చించినట్టు తెలిపారు. క్లౌడ్, ఏఐ, డిజిటల్ స్కిల్లింగ్ తదితరాలపై ఈ ఏడాది రూ.18 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు చెప్పారు. 2030 నాటికి భారత్‌లో 2 కోట్ల మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని ప్రకటించారు. అలాగే దేశవ్యాప్తంగా 2 లక్షల సంస్థలకు చెందిన 20 లక్షల మంది టీచర్లకు ఏఐ సామర్థ్యాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించిన 'ఎలివేట్ ఫర్ ఈక్వేటర్స్'కార్యక్రమాన్ని కూడా స్మిత్ ఈ సందర్భంగా ప్రకటించారు.

వర్సిటీలతో జట్టు: ఓపెన్‌ఏఐ

కృత్రిమ మేధ విస్తృతిని రెండు చేతులతోనూ అందిపుచ్చుకునేందుకు భారత్‌కు చెందిన ప్రఖ్యాత విద్యా సంస్థలతో కలిసి పని చేస్తామని ఐఏ దిగ్గజం ఓపెన్‌ఏఐ ప్రకటించింది. ''మేనేజ్‌మెంట్, ఆరోగ్యం, ఇంజనీరింగ్ వంటి పలు రంగాల్లో యువతలో, విద్యార్థుల్లో ఏఐ సామర్థ్యాలను విస్తృతంగా పెంపొందించడమే మా లక్ష్యం. ఇందుకోసం ఆయా ఉన్నత విద్యా సంస్థలతో భాగస్వామ్యం అవుతాం''అని ఓపెన్‌ఏఐ విద్యా విభాగం సారథి రాఘవ్ గుప్తా వెల్లడించారు. తొలి దశలో ఐఐటీ ఢిల్లీ, ఐఐఎం అహ్మదాబాద్, ఎయిమ్స్–న్యూఢిల్లీ, మనిపాల్ అకాడెమీ, యూపీఈఎస్, పెరల్ అకాడెమీతో జట్టు కట్టనున్నట్టు తెలిపారు. తద్వారా వచ్చే ఏడాది కాలంలో లక్ష మందికి పైగా విద్యార్థులు, బోధన సిబ్బందిని ఏఐ, సంబంధిత టూల్స్ వాడకంల నిష్ణాతులుగా తీర్చిదిద్దాలన్నది తమ ఉద్దేశమని చెప్పారు. ''ప్రస్తుతం మానవ వనరులపై ఆధారపడుతున్న కోర్ స్కిల్స్‌లో కనీసం 40 శాతం 2030 నాటికి ఏఐ ఆధారితంగా మారిపోతాయని పలు అధ్యయనాలు నొక్కిచెబుతున్నాయి. కనుక అందుకు తగ్గట్టుగా మన భావి తరాలను ఏఐ నైపుణ్యాలతో తీర్చిద్దుకోవడం తప్పనిసరి. ఇందులో విద్యా సంస్థలదే కీలక పాత్ర''అని గుప్తా అభిప్రాయపడ్డారు. తమతో భాగస్వామ్యానికి ఓపెన్‌ఏఐ ముందుకు రావడం పట్ల ఐఐటీ ఢిల్లీ, ఐఐఎం అహ్మదాబాద్, ఎయిమ్స్ ఢిల్లీ హర్షం వెలిబుచ్చాయి. ఎడ్‌టెక్ వేదికల రూపకల్పన నిమిత్తం ఫిజిక్స్‌వాలా, అప్‌గ్రేడ్ వంటి విద్యా సంస్థలతో కూడా ఓపెన్‌ఏఐ జట్టు కట్టనుందని గుప్తా తెలిపారు.

ఏఐ లీడర్‌గా భారత్: సునాక్

కృత్రిమ మేధ రంగంలో ప్రపంచ సారథిగా భారత్ ఎదుగుతోందని బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ప్రస్తుతించారు. అపార నైపుణ్యంతో కూడిన యువత, డిజిటల్ రంగంలో ప్రభుత్వ రంగంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు భారత్‌కు తిరుగులేని బలమని అభిప్రాయపడ్డారు. ''లీడర్‌షిప్ సొంతం కావాలంటే టెక్నాలజీని కనిపెట్టాల్సి తీరాల్సిన అవసరమే లేదు. దాన్ని పూర్తిస్థాయిలో ఎలా ఉపయోగించుకోవాలో తెలిసుంటే చాలు. ఏఐ విషయంలో భారత్ దీన్ని నిరూపిస్తోంది'' అన్నారు. ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోలో కార్నెగీ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 'అందరికీ ఏఐ' చర్చాగోష్టిలో ఆయన పాల్గొన్నారు. ఏఐ విషయమై ప్రపంచవ్యాప్తంగా పలు భిన్నాభిప్రాయాలున్నా భారత్‌లో మాత్రం దానిపై మొదటినుంచీ అద్భుతమైన సానుకూలత, విశ్వాసం వ్యక్తమవుతూ వస్తుండటం నిజంగా గొప్ప విషయమన్నారు. స్టాన్‌ఫర్డ్ వర్సిటీ తాజాగా రూపొందించిన 'గ్లోబల్ ఏఐ వైబ్రన్సీ–2025' అంతర్జాతీయ సూపర్ పవర్స్ ర్యాంకింగ్ జాబితాలో భారత్ మూడో స్థానానికి ఎగబాకిందని సునాక్ గుర్తు చేశారు. ఏఐ పోటీతత్వం, మౌలిక సదుపాయాలు తదితరాల్లో ఎవరికీ అందనంత వేగంతో దూసుకుపోతోందన్నారు. ఏఐ సాంకేతిక విసురుతున్న సవాళ్లను, దాని వాడకంలో ఇమిడి ఉన్న రిస్కులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఏఐ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్ల ఏర్పాటుకు ఏఐ ఇండియా ఎక్స్‌పో, ఏఐ సదస్సు బాటలు పరుస్తాయని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. పౌరులకు మెరుగైన ఆరోగ్య, ప్రభుత్వ సేవలు అందించడంలో మున్ముందు ఏఐ పాత్ర మరింత కీలకం కానుందన్నారు.

నైపుణ్యానికి ఏఐ ప్రత్యామ్నాయం కాదు

ఎయిర్‌బస్ ఇండియా చీఫ్ యురిగన్

కృత్రిమ మేధ ఎంతగా విస్తరించినా మానవ నైపుణ్యానికి అది ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని ఎయిర్‌బస్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు యురిగన్ వెస్టర్‌మెయిర్ అభిప్రాయపడ్డారు. అయితే మానవ సామర్థ్యాల పెంపుదలకు ఏఐ ఎంతగానో తోడ్పడుతుందని గుర్తు చేశారు. ఏఐని ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక అంతరాలను పూడ్చే వంతెనగా చూడాలని అభిప్రాయపడ్డారు.

స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలకు గ్రాంట్: ఇన్‌స్పేస్

అంతరిక్ష కార్యకలాపాల్లో కృత్రిమ మేధ వాడకానికి అవకాశాల అన్వేషణ తదితరాలకు భారత అంతరిక్ష రంగ కంపెనీ ఇన్‌స్పేస్ రూ.6 కోట్ల గ్రాంట్ ప్రకటించింది. ఇన్‌స్పేస్ తాలూకు సీడ్ ఫండ్ పథకం 'ఏఐ ఇన్‌స్పైర్డ్'(ఇన్నొవేటింగ్ స్పేస్ ప్రోగ్రాం విత్ ఇంటలిజెంట్ రెజీలియంట్ ఇంజన్స్ డెవలప్‌మెంట్) కింద ఈ నిధులను అందజేయనున్నట్టు సంస్థ డైరెక్టర్ వినోద్‌కుమార్ వెల్లడించారు. ఎంపిక చేసిన సంస్థలకు ఈ ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. దీర్ఘకాలికంగా దేశ ప్రాథమ్యాలకు అవసరమైన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేసే సంస్థలకు గ్రాంట్ అందిస్తాం. కనీసం ఆరు సంస్థలను ఎంపిక చేస్తాం. ఒక్కో సంస్థకు గరిష్ఠంగా రూ.కోటి మేరకు చెల్లిస్తాం''అని ఆయన వివరించారు.

భారత యువతకు సువర్ణావకాశం

డీప్‌మైండ్ సీఈఓ హస్సబిస్

కృత్రిమ మేధ వృద్ధికి సారథులుగా మారే సువర్ణావకాశం భారత యువత ముందుందని గూగుల్ డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హస్సబిస్ అభిప్రాయపడ్డారు. సరికొత్త ఏఐ టూల్స్‌లో తిరుగులేని నైపుణ్యం సాధించడమే అందుకు కీలకమని సూచించారు. వచ్చే పదేళ్లలో ఇది భారత్‌ను అన్ని రంగాల్లోనూ సూపర్ పవర్‌గా నిలుపుతుందని జోస్యం చెప్పారు. ఇండియా ఏఐ ఎక్స్‌పో వేదికగా ఔత్సాహికులతో ఆయన ముచ్చటించారు. సాంకేతికత నానాటికీ అనూహ్య మార్పులకు లోనవుతున్న నేపథ్యంలో యువత తమ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ''భారత్‌లో దాగున్న ఎనలేని శక్తి సామర్థ్యాలు చూసి ఎంతో ముచ్చటేస్తోంది. ముఖ్యంగా ఏఐ విషయంలో ఇక్కడి యువత సానుకూల భావనతో ఉరకలెత్తుతోంది. రానున్న దశాబ్దాల్లో ఇది భారత్‌కు గొప్ప సానుకూలత కానుంది''అని అభిప్రాయపడ్డారు.

ప్రజలపైనే నాన్ బెయిలబుల్ కేసులు!

- హత్యాచార ఘటన తర్వాత ఆందోళనలపై పోలీసులు సీరియస్
- మదనపల్లె వన్‌టౌన్, టూటౌన్‌లో రెండేసి కేసుల నమోదు
- కఠిన చర్యలు ఉంటాయన్న అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్

మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్

మదనపల్లె: రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలను అరికట్టడంలో విఫలమైన చంద్రబాబు సర్కారు ఓ బాలికపై జరిగిన దారుణాన్ని నిరసించిన ప్రజలపైనే కేసులు పెట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో బాలికపై హత్యాచారం ఘటనపై రగిలిపోయిన ప్రజలపై బాబు ప్రభుత్వం నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయించింది. మంగళవారం బాలిక హత్యాచార ఘటన వెలుగులోకి రాగానే పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, ప్రతిపక్ష నాయకులు, మహిళలు, యువకులు ఆగ్రహంతో ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందే. తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ పలుచోట్ల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన విషయం విదితమే. మంగళవారం రాత్రే ఈ ఆందోళనలపై నాలుగు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఇందులో నిందితులుగా ఎంతమందిని చేర్చారో స్పష్టత లేకపోయినా ప్రస్తుతానికి 50 మందిని గుర్తించి వారిపై కేసులు పెట్టినట్టు సమాచారం. ఈ కేసుల్లో కొందరి పేర్లు పెట్టి ఇతరులు అని నమోదు చేశారని తెలిసింది. వన్‌టౌన్‌లో రెండు, టూటౌన్‌లో రెండు కేసులు పెట్టామని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ధీరజ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఆందోళనలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఇప్పటికే గుర్తించిన వారిపై కేసులు నమోదు చేయగా వీడియోల ఆధారంగా మిగిలిన వారి వివరాలను సేకరిస్తున్నారు.

దారి తప్పిన ఆందోళనలు: ఎస్పీ

బాలికపై హత్యాచారం అనంతరం ఆందోళనలు దారితప్పాయని, కొందరు తమ సొంత సంస్థల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం యత్నించారని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి చెప్పారు. ఎవరైతే తప్పుడు మార్గంలో ఆందోళనను తీసుకెళ్లారో, సొంత సంస్థలు, రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ఘటనను వాడుకునే యత్నం చేశారో వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఇసుక ఉచితమైతే.. ఆ రూ.500 ఎవరికి!

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సమాధానం చెప్పాలి
- బైక్‌పై వెళ్లి వేదావతి నదిని పరిశీలించిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి

వేదావతి నదిలో ఇసుక తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విరూపాక్షి

హొళగుంద: ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తున్నట్లు చంద్రబాబు సర్కారు ఊదరగొడుతున్నా.. స్థానిక టీడీపీ నాయకులు ట్రాక్టరుకు వసూలు చేస్తున్న రూ.500 ఎవరికి వెళ్తున్నాయని ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే విరూపాక్షి ప్రశ్నించారు. బుధవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మార్లమడికి వద్ద వేదావతి నదిని పరిశీలించారు. ఇసుక తవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండడంతో బైక్‌పై రెండు కిలోమీటర్ల మేర నది లోపలకు వెళ్లి ఇసుక లోడింగ్‌ను పరిశీలించారు. ఇసుక తరలింపులో సమస్యలను ట్రాక్టర్ డ్రైవర్లు, లోడింగ్ చేస్తున్న హమాలీలను అడిగి తెలుసుకున్నారు. లోడింగ్ చేసే హమాలీలకు ఒక ట్రాక్టర్‌కు రూ.700 ఇస్తారని, టీడీపీ నాయకులు రూ.500 తీసుకుంటున్నారని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు సర్కార్ ఉచిత ఇసుకని చెబుతుంటే టీడీపీ నాయకులు మాత్రం డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోజుకు 200 ట్రాక్టర్ల వరకు ఇసుక వెళ్తుందని, టీడీపీ నాయకులు ప్రతి ట్రాక్టర్‌కు రూ.500 అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇవ్వకపోతే స్థానిక ఎస్‌ఐ ద్వారా ట్రాక్టర్ సీజ్ చేయిస్తామని బెదిరిస్తున్నారన్నారు. సదరు ఎస్‌ఐపై అనేకసార్లు జిల్లా ఎస్పీ, డీఐజీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. అక్రమ వసూళ్లను ఆపకపోతే ప్రతి రోజూ రోడ్డుపై, పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆయన హొళగుంద తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్‌కు అక్రమ వసూళ్లపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ జిల్లా మైనింగ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. స్థానిక విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులైన తహసీల్దారు, ఎంపీడీఓ, ఎస్‌ఐలు ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు, అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి తదితరులు ఉన్నారు.

కృష్ణా జలాలపై విభజన చట్టమే గీటురాయి

సుప్రీంకోర్టులో ఏపీ వాదనలు.. తదుపరి విచారణ 25వ తేదీకి వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లోని నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన కొత్త రిఫరెన్స్ చెల్లదని, కృష్ణా జలాల పంపిణీలో చట్టబద్ధమైన ట్రిబ్యునల్ పరిధిని కుదించేలా కేంద్రం వ్యవహరించడం సరికాదని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదించారు. పార్లమెంటు ఆమోదించిన ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్–89 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, కేంద్ర జలశక్తి శాఖ 1956 నాటి అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం కింద కొత్తగా 'ఫర్దర్ రిఫరెన్స్' జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. కృష్ణా జలాల వివాదంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు పలు సాంకేతిక, న్యాయపరమైన అంశాలను ధర్మాసనం దృష్టికి తెచ్చారు. వాదనలు విన్న ధర్మాసనం.. 2002కు ముందు వెలువడిన ట్రిబ్యునల్ తీర్పులను, కేటాయింపులను ఇప్పుడు పునఃసమీక్షించడం సాధ్యం కాదని పేర్కొంది. చట్టపరంగా వాటికి రక్షణ ఉందని తెలిపింది. అయితే విభజన చట్టం, కొత్త రిఫరెన్స్‌ల మధ్య ఉన్న వైరుధ్యాలను లోతుగా పరిశీలించాల్సి ఉందని వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను ఈనెల 25వ తేదీకి వాయిదా వేసింది.

వాదనల్లో కొన్ని ముఖ్యాంశాలు..

- నీటి కేటాయింపులు ప్రాజెక్టుల వారీగా కాకుండా, రాష్ట్రానికి ఒకే మొత్తంగా ఉండాలి.
- కృష్ణా జలాలపై బచావత్ ట్రిబ్యునల్ (కే డబ్ల్యూడీటీ–ఐ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800 టీఎంసీల నీటిని కేటాయించింది. ఆ నీటిపై దిగువ రాష్ట్రాలకు సంపూర్ణ హక్కు ఉంది. ఇందులో ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రమేయం అనవసరం.
- వందేళ్ల ప్రవాహాలను పరిగణనలోకి తీసుకుంటే 75 ఏళ్ల పాటు కచ్చితంగా లభించే నీటి ఆధారంగానే (75 శాతం డిపెండబిలిటీ) బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు చేసింది.
- అయితే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ లభ్యత శాతాన్ని 65 శాతానికి తగ్గించడం ద్వారా.. ఇప్పటి వరకు రక్షణ ఉన్న 'మిగులు జలాలను' కూడా పంపిణీ చేసేలా కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇది దిగువ రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేస్తుంది.
- 1996 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. నీటిని మళ్లించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలి. కేంద్రం ప్రాజెక్టుల వారీగా ఆంక్షలు విధించడం సహేతుకం కాదు
- శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు సంబంధించి స్పష్టమైన ఆపరేషన్ ప్రొటోకాల్ లేకపోవడం సమస్యలకు దారితీస్తోంది.

పీపీపీ విధానంలోనే ప్రభుత్వాస్పత్రుల అభివృద్ధి

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 50 పడకల కంటే తక్కువ సామర్థ్యం కలిగిన నియోజకవర్గాల్లోని ప్రభుత్వాస్పత్రుల ఉన్నతీకరణకు ప్రత్యేక పాలసీ తెస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వాస్పత్రులు అన్నింటినీ పీపీపీ విధానంలోనే అభివృద్ధి చేస్తామని చెప్పారు. తొలి విడతలో భాగంగా 61 నియోజకవర్గాల్లోని ఆస్పత్రులను అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. 40కు పైగా సెకండరీ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. దాదాపు 75 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఉన్న జగ్గంపేట నియోజకవర్గంలో ఒక్క ట్రామాకేర్ సెంటర్ లేదన్నారు. ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

భయపడడం నా రక్తంలోనే లేదు

ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

బెయిలబుల్ కేసులో అన్యాయంగా జైలులో ఉంచారు

- మా ఇంటిపై దాడిని చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారు
- వైఎస్ జగన్ నాయకత్వంలో ప్రజాస్వామ్యయుతంగా కూటమి ప్రభుత్వాన్ని కూలదోస్తాం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నన్ను జైలులో పెడితే భయపడతానని అనుకున్నారని, అది నా రక్తంలోనే లేదని... ఎన్ని కేసులు పెట్టినా ఒక్క అడుగూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. జైలుకు వెళ్లినప్పుడు సంతోషంగానే ఉన్నానని, తిరిగి వచ్చినప్పుడూ అంతే సంతోషంగా ఉన్నానని, ఐ డోంట్‌కేర్ అన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో 18 రోజులుగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న రాంబాబు బుధవారం విడుదలయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బెయిలబుల్ కేసుకు ఇన్ని రోజులు జైలులో ఉండాల్సి వచ్చిందన్నారు. తనకు మద్దతు పలికిన వారికి, పలకని వారికి ధన్యవాదాలన్నారు. తనను జైలులో పెట్టడానికి చంద్రబాబు, లోకేశ్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారని, వారికి ఈ చిన్నపాటి విషయం దొరికిందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యయుతంగా కూల్చేవరకు ఈ పోరాటం ఆగదన్నారు. సెంట్రల్ జైలును తనలో పట్టుదల పెంచే శిక్షణ కేంద్రంగా భావించానన్నారు. త్వరలో పరిస్థితులు మారుతాయన్నారు. తనను అన్యాయంగా, అక్రమంగా జైలులో పెట్టారన్నారు.

చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షణలోనే దాడి

'నా ఇంటిని దహనం చేయడానికి ప్రయత్నం చేశారు, నా కార్లు, ఆఫీసు పగులకొట్టారు. నా భార్య, పిల్లలను తరిమికొట్టారు, నన్ను చంపడానికి ప్రయత్నం చేశారు, తీసుకొచ్చి జైలులో పెట్టారు, అయితే ఏమైంది..' అని చంద్రబాబు, లోకేశ్‌ను అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఏడు గంటల సేపు తన ఇంటిపై దాడి జరిగిందని, దాన్ని చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారన్నారు. పోలీసుల సమక్షంలో తెలుగుదేశం కార్యకర్తలు, రౌడీలు, గంజాయి బ్యాచ్ తమపై దాడి చేశారన్నారు. ఎప్పుడూ, ఎక్కడా తప్పు చేయలేదని, పొరబాటు మాట్లాడి వెంటనే పశ్చాత్తాప పడ్డానన్నారు. దానికి మించిన ప్రాయశ్చిత్తం లేదన్నారు. దేనికైనా సిద్ధపడి ఉన్నామని, అప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి వెనుక, ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెనుక నడుస్తున్నామన్నారు. ఎన్ని కుట్రలైనా, కుతంత్రాలైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. జైలు అధికారులు వారి డ్యూటీ చేశారని, తనకు నచ్చకపోయినా వారు పెట్టిన ఆహారాన్నే తిన్నానని, తనను ప్రత్యేకంగా చూడాలని కోరలేదన్నారు. జైలులో ఇబ్బంది పడలేదని, బాత్‌రూమ్‌లో జారిపడ్డానని తెలిపారు. జైలు బయట అంబటి వెంట మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, మాజీ ఎంపీ వంగా గీత, మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, చిర్ల జగ్గిరెడ్డి, తలారి వెంకట్రావు ఉన్నారు.

అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు

గుంటూరు లీగల్: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.8 /23 కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదిని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ''రంగోలి లక్కీ డ్రా' కార్యక్రమానికి సంబంధించి ఆర్థిక నేర ఆరోపణలపై కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు పీటీ వారెంట్ ఆధారంగా అరెస్టు చేసి ఆయనను రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట రాంబాబు తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి బుధవారం కోర్టులో వాదనలు వినిపిస్తూ... ఆ కార్యక్రమం ప్రజా ఉత్సవాల్లో భాగమని, మోసం, బలవంతం లేదా ఆర్థిక దుర్వినియోగం జరగలేదని, కేసులో నమోదు చేసిన సెక్షన్లు వర్తించవని, విచారణ పూర్తికాక ముందే అరెస్టు చేయడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని వివరించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించిన అనంతరం, న్యాయమూర్తి రెండు పక్షాల వాదనలు పరిశీలించి బెయిల్ మంజూరు చేశారు. విచారణకు పూర్తిగా సహకరించాలని స్పష్టం చేశారు.

కడతేర్చి.. కపట నాటకం

- వీధుల్లోని సీసీ కెమెరాలు పరిశీలించమని బాలిక కుటుంబ సభ్యులకు సలహా ఇచ్చిన కులవర్ధన్
- ఇంటిలోకి పోలీసులు రాగానే.. 'నా పనైపోయింది సార్' అంటూ వ్యాఖ్య
- రాత్రంతా మద్యం మత్తులోనే.. అక్కడే ఆరేడు మద్యం ఖాళీ బాటిళ్లు
- బాలిక మృతదేహాన్ని బయటకు తరలించేందుకు శతవిధాలా యత్నం!
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయాలు

మదనపల్లె: ముక్కుపచ్చలారని ఏడేళ్ల బాలికను పొట్టన పెట్టుకున్న కులవర్ధన్ ఇంటికి పోలీసులు వెళ్లిన సమయంలోనూ.., అంతకుముందు స్థానికులతో మాట్లాడినప్పుడు నాటకీయంగా వ్యవహరించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంటిలోకి పోలీసులు రావడంతోనే.. 'నా పనైపోయింది సార్' అని చెప్పి తర్వాత బెదిరింపు ధోరణితో మాట్లాడటం.. అంతకుముందు సోమవారం రాత్రి చిన్నారిని వెతుకుతున్నారా..?, కనిపించిందా..? అంటూ ఏమీ తెలియనట్లు చుట్టుపక్కల వారిని ఆరా తీసినట్టు తెలిసింది. అతడు వ్యవహరించిన తీరు చూస్తుంటే చిన్నారి మృతదేహాన్ని ఇంటి నుంచి బయటకు తరలించాలన్న ఆలోచనతో ఉండి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. బాలిక మృతదేహం తరలించడం సాధ్యం కాకపోవడం వల్లే రాత్రంతా మృతదేహాన్ని ఇంటిలోనే ఉంచుకున్నట్టు తెలుస్తోంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు బాలిక అదృశ్యం తర్వాత కులవర్ధన్ తీరుపై ఆసక్తికర విషయాలు బుధవారం వెలుగులోకి వచ్చాయి.

పోలీసులను చూడగానే.. బెదిరింపు ధోరణితో మాట్లాడి..

మంగళవారం ఉదయం పోలీసులు అనుమానితుడు కులవర్ధన్ ఇంటికి వెళ్లారు. తలుపు తట్టినా తీయలేదు. పై కప్పు కిటికీ నుంచి లోపలికి తొంగిచూడగా పడుకొని ఉన్నాడు. మళ్లీ తలుపు గడియ పగలగొట్టి లోపలికి వెళ్లిన పోలీసులను చూడగానే.. నా పని అయిపోయింది సార్.. అని అన్నాడు. బాలిక హత్య విషయం ఇక దాగదనుకుని.. అలా మాట్లాడి ఉంటాడని తెలుస్తోంది. తర్వాత పోలీసులు ఇల్లంతా గాలించి చివరకు నీటి డ్రమ్ము మూత తీసి చూడగా బాలిక అందులో మృతదేహం ఉండటంతో వెంటనే సీఐ మొహమ్మద్ రఫీకి ఫోన్ చేశారు. ఓ పోలీసు అధికారితో కులవర్ధన్.. మూడు నెలలు జైల్లో ఉండి మళ్లీ తిరిగి వస్తాను సార్, అప్పుడు చూస్తాను అంటూ హెచ్చరిక ధోరణితో మాట్లాడినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి బంధువు కూడా అతని బెదిరింపు ధోరణిని బహిరంగంగా చెప్పారు. దీన్ని బట్టి చూస్తే కులవర్ధన్ ప్రవర్తన ఎలాంటిదో అర్థమవుతుందని స్థానికులు అంటున్నారు.

కులవర్ధన్ (ఫైల్)

బాలిక బంధువులకు సలహాలిస్తూ...

సోమవారం సాయంత్రం చిన్నారిని ఇంట్లోకి తీసుకెళ్లిన కులవర్ధన్ ఆ రాత్రి 11 గంటలలోపే హత్య చేసి ఉంటాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసు వర్గాలు చెబుతున్న దాన్ని బట్టి పరిశీలిస్తే.. ఆ రోజు రాత్రి 11 గంటల సమయంలో ఇంటిలో నుంచి బయటకు వచ్చిన కులవర్ధన్.. చిన్నారి బంధువులతో మాట్లాడాడు. పాప దొరికిందా? వెతుకుతున్నారా..? అంటూ వారినే ప్రశ్నించాడు. రోడ్లపై దుకాణాల సీసీ కెమెరాలు ఉన్నాయని, పరిశీలించాలంటూ సలహాలు కూడా ఇచ్చాడు. అంటే ఆ సమయంలో చిన్నారి అతని ఇంటిలోనే ఉన్నట్టు, అప్పటికే నీటి డ్రమ్ములో ముంచి చంపేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

హత్యాచారం తర్వాత.. రాత్రంతా మద్యం సేవిస్తూనే..

సోమవారం రాత్రి తన ఇంటిలో బాలికను హతమార్చిన తర్వాత కులవర్ధన్ అక్కడే నిద్రించాడు. పోలీసులు ఇంటిలోకి వెళ్లినప్పుడు ఆరేడు ఖాళీ మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. అంటే ఈ ఘటనకు పాల్పడిన తర్వాత విపరీతంగా మద్యం సేవించి ఉంటాడని తెలుస్తోంది. ఆ మద్యం మత్తు వల్లే తలుపు తట్టినా లేవలేదని తెలుస్తోంది. పోలీసులకు దొరికిపోతానన్న ఆందోళనతో ఇలా అతిగా మద్యం సేవించి ఉండొచ్చని భావిస్తున్నారు.

బాలిక మృతదేహాన్ని తరలించాలనుకున్నాడా?

కులవర్ధన్ చిన్నారిని చంపేసిన తర్వాత ఇంటి నుంచి బయటకు తరలించాలన్న యత్నం జరిగిందా అన్న అనుమానాలు అతని ప్రవర్తనను బట్టి వ్యక్తమైనట్టు చెబుతున్నారు. ఆ రోజు రాత్రి ఘటన జరిగిన ప్రాంతంలోనే ఓ అగ్నిప్రమాదం జరగడంతో పోలీసులు అక్కడే ఉన్నారు. దాంతో ఇతను అనుకున్నది చేయలేకపోవడంతోనే.. ఇంటిలోకి పోలీసులు వచ్చినప్పుడు నా పనైపోయింది సార్ అని చెప్పి ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహం దొరక్కపోయి ఉంటే తప్పించుకునే అవకాశం ఉండేదన్న భావన అతడిలో కలిగిందని చెబుతున్నారు.

ఎదురింటిలోనే మృగాడున్నా..

కులవర్ధన్, అతడి చేతిలో హతమైన బాలిక నివాస గృహాలు ఎదురెదురుగానే ఉంటాయి. మధ్యలో వీధి రోడ్డు ఉంటుంది. పడమర దిశలో బాధిత చిన్నారి కుటుంబం, తూర్పుదిశలో నిందితుడు ఉంటున్న ఇల్లు ఉంది. అతడు దుర్బుద్ధి కలవాడని తెలిసినా, అనుమానం ఆ వైపు వెళ్లేసరికే ఆలస్యమైపోయింది. ఈలోపే కులవర్ధన్ బాలిక ప్రాణాలు తీసేసి తాపీగా మద్యం సేవించి నిద్రించాడు.

మృగాడు ఆత్మహత్య

- చెరువులో శవమై కనిపించిన బాలిక హత్యాచార కేసు నిందితుడు
- అదుపులోకి తీసుకున్నాక రక్షక్ వాహనం నుంచి తప్పించుకున్నాడన్న ఎస్పీ
- రెండు బృందాలు గాలిస్తుండగా చెరువులో మృతదేహం గుర్తించామని వెల్లడి

కనసానివారిపల్లె వద్ద తిరుగంగులప్ప చెరువులో కులవర్ధన్ మృతదేహం

మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై హత్యాచారం చేసిన నిందితుడు కులవర్ధన్(27) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం కనసానివారిపల్లె వద్ద హైవే సర్వీసు రోడ్డు పక్కనున్న తిరుగంగులప్ప చెరువులో అతడి మృతదేహాన్ని బుధవారం ఉదయం గుర్తించినట్టు పోలీసులు వెల్లడించారు. అనంతరం జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి మదనపల్లెలో మీడియా సమావేశంలో కేసు వివరాలు ప్రకటించారు. ఆయన కథనం ప్రకారం... ''సోమవారం సాయంత్రం బాలిక అదృశ్యంపై ఫిర్యాదు అందగానే పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. మంగళవారం ఉదయం బాలిక ఇంటికి ఎదురింట్లో నివసిస్తున్న కులవర్ధన్‌పై అనుమానంతో పోలీసులు అతని ఇంటికి వెళ్లారు. తలుపులు వేసుకుని లోపలే ఉండడంతో గడియ పగులగొట్టి లోపలికి వెళ్లారు. బాలిక మృతదేహాన్ని నీటి డ్రమ్ములో పోలీసులు గుర్తించి నిందితుడైన కులవర్ధన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో ఆగ్రహంతో ఉన్న 50 మంది గ్రామస్తులు గుమిగూడి అతడిపై దాడికి యత్నించారు. పోలీసులు రక్షక్ వాహనంలో తరలిస్తుండగా, ప్రజలు ఆందోళన చేస్తూ రహదారిని స్తంభింపజేశారు. ఈ క్రమంలో రక్షక్ వాహనం ఆగినప్పుడు కులవర్ధన్ పరారయ్యాడు. ఆ సమయంలో రక్షక్ వాహనం డ్రైవర్ ఒక్కడే ఉండడంతో కులవర్ధన్‌ను పట్టుకోలేకపోయాడు. నిందితుడి ఆచూకీ కోసం రెండు బృందాలతో పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం ఉదయం కనసానివారిపల్లె వద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం పడి ఉందని సమాచారం వచ్చింది. వెళ్లి చూడగా కులవర్ధన్‌దిగా నిర్ధారణ అయింది. అతడు భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కులవర్ధన్‌పై గతంలో ఒక కేసు ఉంది. ఫిర్యాదితో లోక్ అదాలత్‌లో కేసు రాజీ చేసుకున్నాడు. కురబలకోట మండలం కనసానివారిపల్లె వీఆర్వో సుస్మిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ముదివేడు పోలీసులు దర్యాప్తు చేపట్టారు'' అని ఎస్పీ వెల్లడించారు.

బాలికకు అంత్యక్రియలు

వీరబల్లి: హత్యాచారానికి గురైన బాలిక అంత్యక్రియలు బుధవారం జరిగాయి. వైఎస్సార్‌సీపీ ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డితోపాటు స్థానిక నాయకులు హాజరై బాలికకు కన్నీటి నివాళులు అర్పించారు.

సీమ హక్కుల కోసం మరో మహోద్యమం

- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే పూర్తి చేయాలి
- సీమ అభివృద్ధిపై చంద్రబాబు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- సీమకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని వైఎస్సార్‌సీపీ నేతల హెచ్చరిక

సమావేశంలో అనంత వెంకట్రామిరెడ్డి, బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, సాకే శైలజానాథ్, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, తలారి రంగయ్య తదితరులు

అనంతపురం: రాయలసీమ హక్కుల సాధనకు మరో మహోద్యమం అనివార్యమని వైఎస్సార్‌సీపీ నేతలు చెప్పారు. వెనుకబడిన రాయలసీమను అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు వెంటనే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నేతలు మాట్లాడారు. పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, హంద్రీ–నీవా వెడల్పు పనులు చేయకపోతే రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా పరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రయోజనాల కోసం చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపేసినట్లు తేలిపోయిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి మాటలను ఖండించాల్సిన చంద్రబాబు.. 20 టీఎంసీల కోసం ఎందుకంత రాద్ధాంతం అనటం సీమకు వెన్నుపోటు పొడవడమేనన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు పూర్తి చేసేవరకు ఊరుకోబోమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సాగునీటిరంగ నిపుణులు, మేధావులు, రాయలసీమ ఉద్యమకారులతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. తెలంగాణ అక్రమ ప్రాజెక్టులతో రోజుకు 8 టీఎంసీల నీరు తరలించుకుపోతోందని చెప్పారు. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా రాయలసీమ ప్రాంతానికి తీవ్రనష్టం జరిగేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాకే గాలేరు–నగరి, వెలిగొండ, హంద్రీ–నీవా, తెలుగుగంగ ప్రాజెక్టులు చేపట్టారని గుర్తు చేశారు. శ్రీశైలం డ్యామ్‌పై ఆధారపడ్డ ఈ ప్రాజెక్టుల్లో తగినంత నీళ్లు ఉండాలంటే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు చాలా ముఖ్యమని భావించిన వైఎస్సార్...ఆ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారని గుర్తు చేశారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కాగానే రోజుకు మూడు టీఎంసీల నీటిని తరలించేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.990 కోట్లు ఖర్చుచేసి 80 శాతం పనులు పూర్తి చేశారన్నారు. 2024లో చంద్రబాబు సీఎం అయ్యాక ఈ ప్రాజెక్టు పనులను పూర్తిగా పక్కనపెట్టేశారని ఆయన చెప్పారు.

ఉద్యమించకపోతే భవిష్యత్తులో తాగునీరూ దొరకదు

వైఎస్సార్‌సీపీ అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు బోరెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న మోసాలపై ఇప్పుడు ఉద్యమించకపోతే రాబోయే రోజుల్లో రాయలసీమకు సాగునీరే కాదు.. కనీసం తాగునీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు సాధ్యం కాదన్న ప్రాజెక్టులను వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిచేసి చూపించారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రయోజనాల కోసం చంద్రబాబు రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రయోజనాల అంశంలో చంద్రబాబు ప్రభుత్వం శత్రుభావంతో వ్యవహరిస్తోందని చెప్పారు. రాయలసీమకు కేటాయించిన ఎయిమ్స్, హైకోర్టు వంటి వాటిని ఒక్కొక్కటిగా అమరావతికి తరలించేశారన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చంద్రబాబు పట్టించుకోకపోతే పార్టీలకు అతీతంగా ప్రభుత్వంపై ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, తలారి రంగయ్య తదితరులు కూడా మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ సీఈసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బి.సి.రమేష్‌గౌడ్, మేయర్ వసీం సలీం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, నాయకులు జానీ, కాగజ్‌ఘర్ రిజ్వాన్, ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, సైఫుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆస్పత్రులు, క్లినిక్‌లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- నిర్మాణ సమయంలో ఖాళీ స్థలాలపై పన్ను 50 శాతానికి తగ్గింపు
- జనవరితోపాటు ఏప్రిల్, జూన్, అక్టోబర్‌లో కూడా ఓటర్ల నమోదు
- 'సుప్రీం' ఆదేశాల మేరకు ఇక నుంచి 'లెప్రసీ' అనే పదం నిషేధం
- చట్ట సవరణ బిల్లులకు ఆమోదం తెలిపిన అసెంబ్లీ

సాక్షి, అమరావతి: పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆయుష్ క్లినిక్‌లు, ఆస్పత్రులపై నియంత్రణ, పర్యవేక్షణ కోసం తీసుకొచ్చిన ఏపీ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులరైజేషన్) సవరణ బిల్లు–2026ను అసెంబ్లీ ఆమోదించింది. బిల్లు గురించి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వివరిస్తూ.. ఇప్పటి వరకు చట్టపరంగా కేవలం అల్లోపతిక్ ఆసుపత్రుల నిర్వహణను మాత్రమే అజమాయిషీ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికుందని.. ఆయుష్ ఆస్పత్రుల ఏర్పాటు, నిర్వహణ, అజమాయిషీపై ఎలాంటి అధికారం లేదన్నారు. ఈ చట్ట సవరణ బిల్లుతో అర్హులైన వారు మాత్రమే వైద్య సేవలందించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే, ఇప్పటికే ఉన్న ఆస్పత్రులు, క్లినిక్‌లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వీటి నిర్వహణ, నియంత్రణకు సంబంధించిన అప్పిలేట్ బోర్డుల్లో ఆయుష్ వైద్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామన్నారు.

నిర్మాణ సమయంలో 50 శాతం పన్ను..

నిర్మాణ సమయంలో ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50 శాతం రాయితీ ఇచ్చేందుకు ఉద్దేశించిన ఏపీ మున్సిపల్ లాస్ సెకండ్ ఎమెండ్‌మెంట్ బిల్లు–2026కు కూడా అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లు గురించి మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ వివరిస్తూ.. ఇప్పటి వరకు ఖాళీ స్థలాలపై నిర్మాణ సమయంలో కూడా 100 శాతం పన్ను విధిస్తుండడం వల్ల రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంపై తీవ్రభారం పడేదన్నారు. 50 శాతం రాయితీ ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉందన్నారు. ఈ బిల్లు రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగానికి కొత్త ఉత్సాహం ఇస్తుందన్నారు.

ఓటర్ల జాబితా సవరణ బిల్లుకూ ఆమోదం..

18 ఏళ్లు నిండిన వారికి ఇక నుంచి జనవరితోపాటు ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో కూడా ఓటు హక్కు పొందేందుకు వీలుగా ఓటర్ల జాబితా సవరణకు ఉద్దేశించిన ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లును కూడా అసెంబ్లీ ఆమోదించింది. ఈ బిల్లు గురించి మంత్రి కందుల దుర్గేష్ వివరిస్తూ.. ఇప్పటి వరకు 18 ఏళ్లు నిండిన వారికి ఏటా జనవరి 1వ తేదీ గడువుతో ఓటు హక్కు కల్పించే వారని.. కానీ, ఆ తర్వాత 18 ఏళ్లు పూర్తయిన వారు ఏడాదిపాటు నిరీక్షించాల్సి వచ్చేదన్నారు. ఈ పరిస్థితికి చెక్ పెడుతూ ఏటా జనవరితో పాటు ఏప్రిల్–1, జూన్–1, అక్టోబరు–1 తేదీలను గడువుగా నిర్ధారిస్తూ నాలుగు పర్యాయాల పాటు ఓటు హక్కు నమోదు చేసుకునే వెసులుబాటును కల్పిస్తూ కేంద్రం మార్గదర్శకాలు జారీచేసిందని మంత్రి చెప్పారు. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంటు ఓటర్ల జాబితాలను ఈ మేరకు సవరించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చారని.. ఇదే రీతిలో మున్సిపాల్టీలు, ఇతర స్థానిక సంస్థల ఓటర్ల జాబితాలను సవరించేందుకు వీలుగా ఈ చట్ట సవరణను తీసుకొచ్చామన్నారు. విద్యుత్ సుంకాల బిల్లుతో పాటు.. 'సుప్రీం' ఆదేశాల మేరకు చెవిటి–మూగ, లెప్రసీ (కుష్ఠు) అనే పదాలను వాడుకలో నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన బిల్లులను కూడా అసెంబ్లీలో ఆమోదించారు.

మరో విజయం లక్ష్యంగా... నేడు రెండో టి20లో ఆస్ట్రేలియా మహిళల జట్టుతో భారత్ 'ఢీ'

కాన్‌బెర్రా: 'డక్‌వర్త్ లూయిస్' పద్ధతిలో ఆస్ట్రేలియా మహిళల జట్టుపై తొలి టి20లో నెగ్గిన భారత జట్టు... మరో విజయం లక్ష్యంగా నేడు జరిగే రెండో టి20లో బరిలోకి దిగనుంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం గం. 1:45 నుంచి జరిగే ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. సిడ్నీలో ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ పేసర్ అరుంధతి రెడ్డి (4/22) కెరీర్ బెస్ట్ ప్రదర్శన చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా 133 పరుగులకే ఆలౌటైంది. అనంతరం భారత జట్టు 5.1 ఓవర్లలో వికెట్ కోల్పోయి 51 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం రావడంతో ఆట సాధ్యపడలేదు. ఫలితం రావడానికి అవసరమైన కనీస ఐదు ఓవర్లు పూర్తి కావడంతో... 'డక్‌వర్త్ లూయిస్' పద్ధతి ప్రకారం టీమిండియా 21 పరుగుల తేడాతో గెలిచింది. తొలి మ్యాచ్‌లో కనబరిచిన జోరును పునరావృతం చేసి సిరీస్‌లో 2-0తో ముందంజ వేయాలని హర్మన్ బృందం భావిస్తోంది.

అజేయంగా... అగ్రస్థానంతో

చివరి లీగ్ మ్యాచ్‌లోనూ భారత్ విజయం ● 17 పరుగులతో నెదర్లాండ్స్ ఓటమి
శివమ్ దూబే ఆల్‌రౌండ్ ప్రదర్శన ● 22న దక్షిణాఫ్రికాతో టీమిండియా 'సూపర్-8' మ్యాచ్

అహ్మదాబాద్: టి20 వరల్డ్ కప్‌లో లీగ్ దశను భారత జట్టు నాలుగు వరుస విజయాలతో అజేయంగా ముగించింది. గ్రూప్ 'ఎ'లో ఆడిన అన్ని మ్యాచ్‌లూ గెలిచి అగ్రస్థానంతో 'సూపర్ ఎయిట్స్'కు సిద్ధమైంది. బుధవారం జరిగిన పోరులో భారత్ 17 పరుగుల తేడాతో నెదర్లాండ్స్‌పై నెగ్గింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శివమ్ దూబే (31 బంతుల్లో 66; 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ చేశాడు. కెప్టెన్ సూర్యకుమార్ (28 బంతుల్లో 34; 2 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (27 బంతుల్లో 31; 3 ఫోర్లు, 1 సిక్స్), హార్దిక్ పాండ్యా (21 బంతుల్లో 30; 3 సిక్స్‌లు) మెరిపించారు. అనంతరం నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేసి ఓడిపోయింది. 'సూపర్ ఎయిట్స్'లో భాగంగా ఆదివారం దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతుంది.

చివరి 5 ఓవర్లలో 75...

భారత్ టాప్-3 కూడా ఎడంచేతివాటం బ్యాటర్లు కావడంతో ఆఫ్‌స్పిన్నర్ ఆర్యన్ దత్‌తో తొలి ఓవర్ వేయించి నెదర్లాండ్స్ చేసిన ప్రయోగం బాగా పని చేసింది. మూడో బంతికే అభిషేక్ శర్మ (0) బౌల్డ్ కాగా, ఇషాన్ కిషన్ (7 బంతుల్లో 18; 2 ఫోర్లు, 1 సిక్స్) కూడా ఆర్యన్ రెండో ఓవర్లో బౌల్డ్ అయ్యాడు. మరోవైపు తిలక్ కొన్ని చక్కటి షాట్లు ఆడటంతో పవర్‌ప్లేలో స్కోరు 51/2కు చేరింది. అయితే ఈ దశలో డచ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వరుసగా 20 బంతుల పాటు బౌండరీనే రాలేదు! వ్యక్తిగత స్కోరు 13 వద్ద లెవిట్ క్యాచ్ వదిలేయడంతో సూర్యకు లైఫ్ లభించింది. అయితే అదే ఓవర్లో తిలక్ వెనుదిరిగాడు. అనంతరం 2 పరుగుల వద్ద ఎల్బీ అప్పీల్‌పై 'అంపైర్స్ కాల్'తో బతికిపోయిన దూబే ఆపై చెలరేగిపోయాడు. అకెర్‌మన్ ఓవర్లో అతను 2 సిక్స్‌లు, ఫోర్ బాదాడు. నాలుగో వికెట్‌కు దూబేతో 76 పరుగులు (35 బంతుల్లో) జోడించిన తర్వాత సూర్య అవుటయ్యాడు. 15 ఓవర్లు ముగిసేసరికి భారత్ స్కోరు 118/4. ఇక్కడి నుంచి దూబే, పాండ్యా ధాటిగా ఆడటంతో చివరి 5 ఓవర్లలో భారత్ 8 సిక్స్‌లు, 3 ఫోర్లతో 75 పరుగులు జోడించడం విశేషం. వాన్ బీక్ ఓవర్లో 2 సిక్స్‌లు, ఫోర్ బాదిన దూబే 25 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

టపటపా...

భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నెదర్లాండ్స్ బ్యాటింగ్‌లో ఏ దశలోనూ దూకుడు కనిపించలేదు. పవర్‌ప్లేలో 36/1తో ఉన్న జట్టు స్కోరు సగం ఓవర్లు ముగిసేసరికి 72/2కు చేరింది. అయితే తర్వాత 31 పరుగుల వ్యవధిలో తర్వాతి 4 కీలక వికెట్లు కోల్పోయిన డచ్ వేగంగా ఓటమి వైపు సాగింది. కాషెట్ (26), క్రోస్ (25 నాటౌట్) చివర్లో 23 బంతుల్లో 47 పరుగులు జోడించి కొంత పోరాడినా...అప్పటికే ఆలస్యమైపోయింది.

గ్రూప్ 'ఎ' టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
భారత్	4	4	0	8	2.500
పాకిస్తాన్	4	3	1	6	0.976
అమెరికా	4	2	2	4	0.788
నెదర్లాండ్స్	4	1	3	2	-1.217
నమీబియా	4	0	4	0	-3.108

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (బి) దత్ 0; ఇషాన్ (బి) దత్ 18; తిలక్ (సి) మెర్వ్ (బి) వాన్ బీక్ 31; సూర్య (సి) (సబ్) గగ్‌టెన్ (బి) క్లీన్ 34; దూబే (సి) (సబ్) గగ్‌టెన్ (బి) బీక్ 66; పాండ్యా (సి) మెర్వ్ (బి) బీక్ 30; రింకూ (నాటౌట్) 6; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 193. వికెట్ల పతనం:** 1-0, 2-39, 3-69, 4-110, 5-186, 6-193. **బౌలింగ్:** ఆర్యన్ దత్ 4-0-19-2, వాన్ బీక్ 4-0-56-3, అకెర్‌మన్ 3-0-36-0, కైల్ క్లీన్ 4-0-38-1, డి లీడ్ 4-0-28-0, వాన్‌డర్ మెర్వ్ 1-0-15-0.

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్: లావిట్ (సి) సుందర్ (బి) పాండ్యా 24; డౌడ్ (బి) వరుణ్ 20; డి లీడె (సి) వరుణ్ (బి) దూబే 33; అకెర్‌మన్ (సి) రింకూ (బి) వరుణ్ 23; దత్ (బి) వరుణ్ 0; ఎడ్వర్డ్స్ (బి) బుమ్రా 15; కాషెట్ (సి) వాషింగ్టన్ సుందర్ (బి) దూబే 26; క్రోస్ (నాటౌట్) 25; బీక్ (నాటౌట్) 4; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 176. వికెట్ల పతనం:** 1-35, 2-51, 3-94, 4-94, 5-112, 6-125, 7-172. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 3-0-22-0, బుమ్రా 3-0-17-1, సుందర్ 4-0-36-0, వరుణ్ 3-0-14-3, పాండ్యా 3-0-40-1, అభిషేక్ 1-0-10-0, దూబే 3-0-35-2.

టి20 ప్రపంచకప్ సూపర్-8 మ్యాచ్‌ల షెడ్యూల్

తేదీ	ఎవరితో ఎవరు	వేదిక	సమయం
ఫిబ్రవరి 21	న్యూజిలాండ్ x పాకిస్తాన్	కొలంబో	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 22	ఇంగ్లండ్ x శ్రీలంక	పల్లెకెలె	మ.గం. 3 నుంచి
ఫిబ్రవరి 22	భారత్ x దక్షిణాఫ్రికా	అహ్మదాబాద్	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 23	జింబాబ్వే x వెస్టిండీస్	ముంబై	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 24	ఇంగ్లండ్ x పాకిస్తాన్	పల్లెకెలె	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 25	న్యూజిలాండ్ x శ్రీలంక	కొలంబో	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 26	వెస్టిండీస్ x దక్షిణాఫ్రికా	అహ్మదాబాద్	మ.గం. 3 నుంచి
ఫిబ్రవరి 26	భారత్ x జింబాబ్వే	చెన్నై	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 27	ఇంగ్లండ్ x న్యూజిలాండ్	కొలంబో	రాత్రి గం. 7 నుంచి
ఫిబ్రవరి 28	పాకిస్తాన్ x శ్రీలంక	పల్లెకెలె	రాత్రి గం. 7 నుంచి
మార్చి 1	జింబాబ్వే x దక్షిణాఫ్రికా	న్యూఢిల్లీ	మ.గం 3 నుంచి
మార్చి 1	భారత్ x వెస్టిండీస్	కోల్‌కతా	రాత్రి గం. 7 నుంచి
మార్చి 4	తొలి సెమీఫైనల్	కోల్‌కతా/కొలంబో	రాత్రి గం. 7 నుంచి
మార్చి 5	రెండో సెమీఫైనల్	ముంబై	రాత్రి గం. 7 నుంచి
మార్చి 8	ఫైనల్	అహ్మదాబాద్/కొలంబో	రాత్రి గం. 7 నుంచి

సూపర్-8 గ్రూప్‌ల వివరాలు
గ్రూప్-1: భారత్, జింబాబ్వే, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా.
గ్రూప్-2: ఇంగ్లండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, శ్రీలంక.

నోట్: పాకిస్తాన్ సెమీఫైనల్, ఫైనల్ చేరితే మ్యాచ్‌లను కొలంబోలో నిర్వహిస్తారు.

అభిషేక్ శర్మ 0, 0, 0...

వరల్డ్ కప్‌కు ముందు అసాధారణ ఫామ్‌తో రికార్డులు బద్దలు కొడుతూ వచ్చిన అభిషేక్ శర్మకు ఇక్కడ మాత్రం ఏదీ కలిసి రావడం లేదు. అమెరికాతో తొలి మ్యాచ్‌లో డకౌట్ అయిన అతను అనారోగ్యం కారణంగా నమీబియాతో బరిలోకి దిగలేదు. ఆపై వరుసగా పాక్, నెదర్లాండ్స్‌లపై కూడా 'సున్నా'లే నమోదు చేయడం తీవ్ర నిరాశను కలిగించే అంశం. బుధవారం మ్యాచ్‌లో అతని జెర్సీ విషయంలో కొంత డ్రామా చోటు చేసుకోవడంతో ఇన్నింగ్స్ ఆలస్యంగా ప్రారంభమైంది. తన జెర్సీని అభిషేక్ హోటల్‌లో మరచిపోవడంతో మరో జెర్సీ కోసం వెతకాల్సి వచ్చింది. ముందుగా అతను అర్ష్‌దీప్ జెర్సీని తీసుకున్నాడు. అయితే అర్ష్‌దీప్‌కు తుది జట్టులో చోటు దక్కడంతో చివరకు సిరాజ్ జెర్సీ (73 నంబర్)తో బ్యాటింగ్ వచ్చాడు. అయితే జెర్సీ మారినా అదృష్టం మాత్రం మారలేదు. ఫీల్డింగ్ సమయంలో మాత్రం అతను తన జెర్సీ (4)తోనే కనిపించాడు.

'సూపర్-8'కు పాకిస్తాన్

● చివరి లీగ్ మ్యాచ్‌లో నమీబియాపై భారీ విజయం
● ఫర్హాన్ అజేయ సెంచరీ

ఫర్హాన్

కొలంబో: టి20 ప్రపంచకప్‌లో తదుపరి దశకు అర్హత పొందాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆఫ్రికా పసికూన నమీబియా జట్టుతో బుధవారం జరిగిన గ్రూప్ 'ఎ' చివరి లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 102 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో మూడో గెలుపుతో పాకిస్తాన్ ఆరు పాయింట్లతో గ్రూప్ 'ఎ'లో రెండో స్థానంలో నిలిచి 'సూపర్-8' దశకు చేరుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ (58 బంతుల్లో 100 నాటౌట్; 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేసి పాక్ భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. కెప్టెన్ సల్మాన్ ఆఘా (23 బంతుల్లో 38; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), షాదాబ్ ఖాన్ (22 బంతుల్లో 36 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) కూడా మెరిపించారు. 200 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన నమీబియా 17.3 ఓవర్లలో 99 పరుగులకే ఆలౌటై ఓడిపోయింది. స్టీన్‌కాంప్ (22 బంతుల్లో 23; 3 ఫోర్లు, 1 సిక్స్), వోల్‌షెంక్ (20; 1 ఫోర్, 1 సిక్స్) మాత్రమే రెండంకెల స్కోరు దాటారు. పాక్ బౌలర్లలో ఉస్మాన్ తారిఖ్ 16 పరుగులిచ్చి 4 వికెట్లు... షాదాబ్ ఖాన్ 19 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టారు. ఫర్హాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పురస్కారం లభించింది.

3 ప్రస్తుతం పదో టి20 ప్రపంచకప్ జరుగుతుండగా... ఈసారే అత్యధికంగా మూడు సెంచరీలు నమోదయ్యాయి.

2 టి20 ప్రపంచకప్ చరిత్రలో అహ్మద్ షెహజాద్ (2014లో బంగ్లాదేశ్‌పై 111 నాటౌట్) తర్వాత సెంచరీ చేసిన రెండో పాకిస్తాన్ బ్యాటర్‌గా ఫర్హాన్ గుర్తింపు పొందాడు.

14 ఇప్పటి వరకు టి20 ప్రపంచకప్ చరిత్రలో నమోదైన సెంచరీలు

దక్షిణాఫ్రికా ధనాధన్...

● నాలుగో లీగ్ మ్యాచ్‌లో యూఏఈపై విజయం
● గ్రూప్ 'డి' టాపర్‌గా మార్క్‌రమ్ బృందం

కార్బిన్ బాష్

న్యూఢిల్లీ: గత టి20 ప్రపంచకప్ రన్నరప్ దక్షిణాఫ్రికా జట్టు ఈసారి కూడా తమ సత్తా చాటుకుంది. గ్రూప్ 'డి'లో లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి అజేయంగా 'సూపర్-8' దశకు సిద్ధమైంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టుతో బుధవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో మార్క్‌రమ్ సారథ్యంలోని దక్షిణాఫ్రికా ఆరు వికెట్ల తేడాతో నెగ్గింది. టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేసింది. అలీషాన్ షరఫు (38 బంతుల్లో 45; 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కార్బిన్ బాష్ 12 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా... అన్రిచ్ నోర్జే 28 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. అనంతరం దక్షిణాఫ్రికా జట్టు ఆడుతూపాడుతూ లక్ష్యాన్ని అధిగమించింది. 13.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసి గెలిచింది. మార్క్‌రమ్ (11 బంతుల్లో 28; 5 ఫోర్లు, 1 సిక్స్), రికెల్టన్ (16 బంతుల్లో 30; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), డెవాల్డ్ బ్రెవిస్ (25 బంతుల్లో 36; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ధనాధన్ ఆటతో మెరిపించారు.

గ్రూప్ 'డి' టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
దక్షిణాఫ్రికా	4	4	0	8	1.943
న్యూజిలాండ్	4	3	1	6	1.227
అఫ్గానిస్తాన్	3	1	2	2	-0.215
యూఏఈ	4	1	3	2	-1.364
కెనడా	3	0	3	0	-1.865

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

టి20 ప్రపంచకప్‌లో నేడు

వెస్టిండీస్ X ఇటలీ
వేదిక: కోల్‌కతా; ఉ.గం. 11 నుంచి

శ్రీలంక X జింబాబ్వే
వేదిక: కొలంబో; మ.గం. 3 నుంచి

అఫ్గానిస్తాన్ X కెనడా
వేదిక: చెన్నై; రాత్రి గం. 7 నుంచి

స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

'ప్లేట్లు కడిగి మ్యాచ్‌కు వెళ్లాం'

పాక్ హాకీ క్రీడాకారుల ఆవేదన

షకీల్

కరాచీ: హాకీలో నాలుగుసార్లు ప్రపంచ కప్ విజేత, మూడు ఒలింపిక్ స్వర్ణాలు సహా ఎన్నో ప్రతిష్టాత్మక విజయాలు సాధించిన పాకిస్తాన్ పురుషుల హాకీ జట్టు పరిస్థితి గత కొన్నేళ్లుగా మరింత దిగజారుతూ వస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో హోటల్ గదులు కూడా లేకుండా రోడ్డుపై గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఈ పర్యటనకు సంబంధించి మరో విషయాన్నీ కూడా జట్టు కెప్టెన్ షకీల్ అమ్మాద్ బట్ వెల్లడించాడు. హోటల్‌లో తమకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, కిచెన్‌ను తామే శుభ్రపర్చుకున్న తర్వాతే మ్యాచ్ ఆడేందుకు వెళ్లాల్సి వచ్చిందని అతను వాపోయాడు. స్వదేశానికి తిరిగి రాగానే పాకిస్తాన్ హాకీ సమాఖ్య (పీహెచ్‌ఎఫ్)పై అతను తీవ్ర విమర్శలు చేశాడు. 'ప్రస్తుత పీహెచ్‌ఎఫ్ మేనేజ్‌మెంట్ ఇంకా కొనసాగితే మేం ఆడటం కష్టం. ప్లేట్‌లు కడిగి కిచెన్‌ను శుభ్రం చేసుకున్న తర్వాతే మ్యాచ్ ఆడేందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే ఇంకా మా వైపు నుంచి ఎలాంటి ఫలితాలు ఆశిస్తారు. దాదాపు 13-14 గంటల పాటు రోడ్డుపై వేచి చూసిన తర్వాత మాకు హోటల్‌లో బస ఏర్పాటు చేశారు. మేం టోర్నీ కోసం అక్కడ 13 రోజులు ఉండాల్సి ఉంటే 10 రోజుల కోసమే హోటల్‌ను బుక్ చేశారు. దాంతో తర్వాతి మూడు రోజుల కోసం చవకైన మరో హోటల్‌కు మారాల్సి వచ్చింది. ఎంతో ఘోరమైన పరిస్థితిని ఎదుర్కొన్నాం కాబట్టే ఇప్పుడు బహిరంగంగా చెప్పాల్సి వస్తోంది' అని షకీల్ బట్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆస్ట్రేలియాలో పర్యటనలో పాకిస్తాన్ ఆడిన అన్ని మ్యాచ్‌లూ ఓడిపోయింది. తాజా పరిణామాలపై దేశ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డు ప్రత్యేక నివేదిక ఇవ్వనుంది.

రుతుజా జోడీ ఓటమి

దుబాయ్: భారత మహిళల టెన్నిస్ డబుల్స్ నంబర్‌వన్ రుతుజా భోస్లే దుబాయ్ ఓపెన్ డబ్ల్యూటీఏ-1000 టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. బుధవారం జరిగిన డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో రుతుజా (భారత్)-పీంగ్‌టార్న్ ప్లిపుయెచ్ (థాయ్‌లాండ్) ద్వయం 3-6, 6-7 (4/7)తో నాలుగో సీడ్ అనా డానిలినా (కజకిస్తాన్)-అలెగ్జాండ్రా క్రునిక్ (సెర్బియా) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి రౌండ్‌లో రుతుజా-ప్లిపుయెచ్ 7-5, 6-2తో ఇరి హొజుమి (జపాన్)-ఫాంగ్ సియెన్ వు (చైనీస్ తైపీ)లపై గెలిచారు. ఈ విజయంతో సానియా మీర్జా (2022లో సిన్సినాటి ఓపెన్) తర్వాత డబ్ల్యూటీఏ-1000 లెవెల్ టోర్నీలో మ్యాచ్ గెలిచిన రెండో భారత ప్లేయర్‌గా రుతుజా గుర్తింపు పొందింది. ప్రీక్వార్టర్ ఫైనల్లో ఓడిన రుతుజా-ప్లిపుయెచ్‌లకు 17,200 డాలర్ల (రూ. 15 లక్షల 60 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 120 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

యూకీ జంటకు నిరాశ

దోహా: ఖతర్ ఓపెన్ ఏటీపీ-500 టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో యూకీ బాంబ్రీ (భారత్)-ఆంద్రీ గొరాన్‌సన్ (స్వీడన్) జోడీ పోరాటం ముగిసింది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ-గొరాన్‌సన్ ద్వయం 4-6, 4-6తో టాప్ సీడ్ జూలియన్ క్యాష్-లాయిడ్ గ్లాస్‌పూల్ (బ్రిటన్) జంట చేతిలో ఓడిపోయింది. యూకీ-గొరాన్‌సన్‌లకు 23,490 డాలర్ల (రూ. 21 లక్షల 31 వేలు) ప్రైజ్‌మనీతో పాటు 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

జమ్మూకశ్మీర్ కొత్త చరిత్ర

తొలిసారి రంజీ ట్రోఫీలో ఫైనల్‌కు అర్హత ● సెమీఫైనల్లో బెంగాల్‌పై విజయం

కల్యాణి (పశ్చిమ బెంగాల్): సుదీర్ఘ నిరీక్షణ ముగిసింది. రంజీ ట్రోఫీలో అడుగు పెట్టిన 67 ఏళ్ల తర్వాత జమ్మూకశ్మీర్ క్రికెట్ జట్టు తొలిసారి ఈ ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో టైటిల్ పోరుకు అర్హత సాధించింది. రెండుసార్లు చాంపియన్ బెంగాల్ జట్టుతో నాలుగు రోజుల్లో ముగిసిన సెమీఫైనల్లో పారస్ డోగ్రా సారథ్యంలోని జమ్మూకశ్మీర్ జట్టు ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. బెంగాల్ నిర్దేశించిన 126 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు ఓవర్‌నైట్ స్కోరు 43/2తో నాలుగో రోజు జమ్మూకశ్మీర్ రెండో ఇన్నింగ్స్ కొనసాగించింది. 21.4 ఓవర్లు ఆడి రెండు వికెట్లు కోల్పోయి 83 పరుగులు సాధించి జమ్మూకశ్మీర్ విజయఢంకా మోగించింది. శుభమ్ పుందిర్ (27), పారస్ డోగ్రా (9) పెవిలియన్ చేరుకున్నా... వన్షజ్ శర్మ (83 బంతుల్లో 43 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్), అబ్దుల్ సమద్ (27 బంతుల్లో 30 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) జమ్మూకశ్మీర్ జట్టును విజయతీరాలకు చేర్చారు. తొమ్మిది వికెట్లు తీయడంతోపాటు 42 పరుగులు చేసిన జమ్మూకశ్మీర్ ఆటగాడు ఆకిబ్ నబీకి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పురస్కారంతోపాటు రూ. 50 వేలు ప్రైజ్‌మనీ దక్కింది. బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు... జమ్మూకశ్మీర్ 302 పరుగులు చేశాయి. బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులకు ఆలౌటైంది. కర్ణాటక, ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో సెమీఫైనల్ విజేత జట్టుతో ఈనెల 24 నుంచి హుబ్లీ వేదికగా జరిగే రంజీ ట్రోఫీ ఫైనల్లో జమ్మూకశ్మీర్ జట్టు తలపడుతుంది.

802 పరుగుల ఆధిక్యంలో కర్ణాటక

స్మరణ్

లక్నోలో ఉత్తరాఖండ్ జట్టుతో జరుగుతున్న రెండో సెమీఫైనల్లో కర్ణాటక జట్టు 802 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఓవర్‌నైట్ స్కోరు 149/5తో నాలుగో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఉత్తరాఖండ్ జట్టు 88.5 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌటైంది. కర్ణాటక బౌలర్లలో విద్యాధర్ పాటిల్, విజయ్‌కుమార్ వైశాఖ్ మూడు వికెట్ల చొప్పున తీశారు. 503 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం పొందిన కర్ణాటక ప్రత్యర్థి జట్టుకు ఫాలో ఆన్ ఇవ్వకుండా రెండో ఇన్నింగ్స్ ఆడాలని నిర్ణయం తీసుకుంది. ఆట ముగిసే సమయానికి కర్ణాటక రెండో ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 299 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన రవిచంద్రన్ స్మరణ్ (127; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) రెండో ఇన్నింగ్స్‌లోనూ శతకం సాధించడం విశేషం. కేఎల్ రాహుల్ (70 బ్యాటింగ్; 3 ఫోర్లు, 5 సిక్స్‌లు), కృతిక్ కృష్ణ (52; 9 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేశారు. మ్యాచ్ 'డ్రా'గా ముగిస్తే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా కర్ణాటక జట్టు ఫైనల్ చేరుకుంటుంది.

Tenth Class Biology Model Paper

BIOLOGICAL SCIENCE

Time : 2 Hours **Max. Marks : 50**

Instructions:

1. Question paper consists of 4 sections and 17 Questions.
2. Internal Choice is available only for Q.No. 12 and 16,17 questions
3. In the duration of 2 hours, 15 minutes of time is allotted to read the Question paper.
4. All answers should be written in the answer booklet only.
5. Answer should be written neatly and legibly

SECTION-I

Note: 1) Answer all the Questions.
2) Each question carries 1 mark. **(6×1 = 6 M)**

1. Name the hormone responsible for phototropism in plants.

2. Write a slogan to stop female foeticide.

3. Transfer of characters from parents to progeny is known as ....

4. Olfactory receptors detect
A) touch B) taste C) smell D) light

5. Identify the type of asexual reproduction in the given picture.

6. Two species, A and B, live in the same environment.Species A shows a wide range of variations among its individuals. Species B has individuals with very similar traits.
Which species is more likely to survive if the environment changes suddenly?

SECTION-II

Note: 1. Each question carry two marks.
2. Answer all the questions
(4 × 2 = 8 M)

7. Explain the digestion of fats in the human beings.

8. Read the following table and answer the questions.

	Hormone	*Endocrine gland*	*Function*
1	Thyroxine	Thyroid gland	Regulate metabolism for body growth
2	Oestrogen	Ovaries	Development of female sex organs, regulates menstrual cycle

a. Which gland secretions associated with the changes that occurs during puberty in females?
b. What is the function of the thyroxin hormone?

9. What is fermentation? Give two examples.?

10. Define the trophic level and mention the different trophic levels in a food chain.

SECTION-III

Note: 1) Answer all the Questions. **(5 × 4 = 20 M)**
2) Each question carries 4 marks.
3) There is an internal choice in only the question number 12.

11. What are the components of the transport system in human beings? What are the functions of these components?

12. A) Draw a neat labelled diagram of the Nephron
(or)
B) Process of fertilization in the flower.

13. People in your locality are throwing plastic bags into the nearby water streams. What environmental problems may arise with this practice? How will you create awareness among the people about this issue?

14. Give some suggestions to control high blood pressure and to maintain healthy heart.

15. Explain the process of monohybrid cross to understand Mendel's experiment with the checkerboard? (punnet square).

SECTION-IV

Note: 1) Answer all the Questions. **(2 × 8 = 16 M)**
2) Each question carries 8 marks.
3) Each question has an internal choice.

16. A) Write about an experiment to prove that carbon dioxide is essential for photosynthesis?
(OR)
B) Explain Lab activity what you followed in your school to observe spore formation in Rhizopus.

17. A) Compare and contrast nervous and hormonal mechanisms for control and coordination in animals.
(OR)
B) "The father is responsible for determining the sex of the baby, not the mother"- How would you analyse this statement?

ANSWERS

SECTION- I

1. Auxin

2. 'Save the girl child, save the future.' 'Girls are precious, don't let them perish.'

3. Heredity or Inheritance

4. (C) **5.** Binary Fission **6.** Species A

SECTION - II

7. 1. Fats are digested with the help of bile juice secreted by the liver and pancreatic juice secreted by the pancreas.
2. Bile salts in the bile juice breakdown large fat globules into smaller globules through emulsification
3. The enzyme lipase in pancreatic juice digests the emulsified fats

8. a) Ovary
b) Regulate metabolism for body growth

9. Fermentation is a biological process in which microorganisms break down organic substances (like sugars) to release energy in the absence of oxygen.
Ex: Yeast fermenting sugar to produce alcohol and carbon dioxide
Bacteria fermenting milk sugar to produce lactic acid

10. A trophic level is the position; an organism occupies in a food chain or food web based on its source of energy and nutrients.
Different trophic levels in a food chain are Producers, Primary consumers, Secondary consumers, Tertiary consumers and top carnivores

SECTION - III

11. The components of the Transport system in human beings are the heart, Blood and blood vessels
Functions:
Heart-Heart is the pumping station that receives deoxygenated blood from the body and pumps it to the lungs for the removal of carbon dioxide and receives oxygen rich blood from the lungs and pumps it to all body parts.
Blood- Blood is a fluid connective tissue. Transports gases like oxygen and carbon dioxide nutrients hormones and nitrogenous waste. It regulates body temperature.
Blood vessels-Help in the transport of blood from the heart to body parts by arteries, and from body parts to the heart by veins. Some blood vessels have continuity between them by capillaries

12. A.



A NEAT LABELLED DIAGRAM OF NEPHRON

12. B.



13. Environmental problems arise by throwing plastic bags into nearby streams are:
1. Plastic bags pollute water and block the flow of streams.
2. They harm aquatic life (fish, turtles) which may swallow them.
3. They cause waterlogging and spread of diseases.
4. Plastics take hundreds of years to decompose, leading to long-term pollution.

Awareness methods:
1. Organize street plays, rallies, and poster campaigns.
2. Educate people through school programs and community meetings.
3. Use social media and pamphlets to spread the message.
4. Encourage cloth or jute bags as alternatives.

14. Suggestions to control high blood pressure and maintain a healthy heart:
Eat a balanced diet rich in fruits, vegetables, whole grains, and less salt.
Exercise regularly (like walking, cycling, or yoga).
Avoid smoking, alcohol, and junk food.
Manage stress through meditation and relaxation.
Get regular health check-ups and maintain proper body weight.

15. 1. Mendel's monohybrid cross studied the inheritance

Continued on next page..

of one trait at a time, like the height of a pea plant.
2. He crossed a pure tall plant (TT) with a pure dwarf plant (tt).
3. The first generation (F1) all came out tall (Tt), showing that the tall trait is dominant.
4. He then crossed two of these F1 plants {Tt} to create the F2 generation.
5. The Punnett square (checkerboard) is used to predict the results of this cross.
6. It shows that in the F2 generation, the traits appear in a ratio of 3 Tall to 1 Dwarf, proving the principle of inheritance.



SECTION - IV

16. A.

a) **Aim:** To prove that carbon dioxide is necessary for photosynthesis

b) **Materials required:** Potted plants, Bell jar, Potassium hydroxide, Vaseline, Glass plates

c) **Procedure:**

1. Take two healthy potted plants which are nearly the same size.
2. Keep them in a dark room for three days so all the starch gets used up
3. Now place each plant on separate glass plates. Place a watch-glass containing potassium hydroxide by the side of one of the plants.
4. The potassium hydroxide is used to absorb carbon dioxide.
5. Cover both plants with separate bell jars.
6. Keep the plants in sunlight for about two hours.

d) **Observation:** Pluck a leaf from each plant and check for the presence of starch.

Leaf Inside the Bottle: (no CO_2 is Present)
No blue-black color appears
(no starch formed).

Leaf Outside the Bottle (CO_2 Present):
Turns blue-black, indicating starch formation

e) **Result:** This experiment proves that carbon dioxide is necessary for photosynthesis.



16. B

Aim: To observe bread mould or Rhizopus spore formation

Materials required: Bread slice, microscope, slide, magnifying glass, water, toothpick

Procedure:

1. Wet a slice of bread, and keep it in a cool, moist and dark place. Observe the surface of the slice with a magnifying glass. Record your observations for a week.
2. By using toothpick scrape the material developed on the bread slice and put it on a slide containing a drop of water on it. Observe it under a microscope

Observation:
A layer of white mass is seen on the slice. It is a mould called Rhizopus. Area of white mass with black colour balls increases on subsequent days.

Result:
The thread like structures that developed on the bread are the Hyphae of the bread mould.
The ball like structures is called sporangium which contains spores

17. A

Nervous Mechanism	Hormonal Mechanism
» Works through electrical impulses carried by neurons.	» Works through chemical messengerssecreted by endocrine glands and transported by blood.
» Response is very fast (milliseconds to seconds).	» Response is slow (seconds to hours or days).
» Effects are short-lived.	» Effects are long-lasting.
» Acts on specific organs (muscles or glands).	» Can affect multiple organs at the same time.
» Provides precise and localized action.	» Provides widespread and general action.
» Can be voluntary (somatic) or involuntary (autonomic).	» Mostly involuntary (regulates growth, metabolism, reproduction).
» Examples: Reflex action, hand withdrawal from hot object.	» Examples: Insulin controlling blood sugar, adrenaline during stress.
» Purpose: Rapid coordination and immediate response to changes in environment.	» Purpose: Long-term regulation of body processes like growth, metabolism, and reproduction.

17. B

1. Each human cell contains 23 pairs of chromosomes.
2. Out of these 23 pairs, 22 pairs are autosomes. The remaining 1 pair is allosome or sex chromosomes. These sex chromosomes decide the child sex.
3. There are two types of sex chromosomes - normal sized "X" and short one called "Y".
4. The female has XX chromosomes and the male has XY chromosomes.
5. So, the female gametes (ovum) contain only "X" chromosome.
6. But, the male gametes (sperm cell) have either "X" or "Y" chromosomes.
7. If the sperm cell carries "Y" Chromosomes fertilizes the ovum (X-chromosomes), the baby will have "XY" chromosomes. So, the baby will be a boy.
8. If the sperm cell carries "X" chromosomes fertilizes the ovum (X chromosomes), the baby will have "XX" chromosomes. So, the baby will be a girl.
9. So, the gametes produced by the male is the deciding factor for the sex determination.

OUR ENVIRONMENT

2 MARKS QUESTIONS

1. What is the role of decomposers in an ecosystem?
a) Decomposers break down dead plants and animals.
b) They return nutrients to the soil, helping new plants grow.

2. What will happen if we kill all the primary consumers in an ecosystem?
a) Herbivores disappear, so plants will grow uncontrollably.
b) Carnivores starve, because their food is gone.

3. What is ozone and how does it affect any ecosystem?
a) Ozone is a gas in the atmosphere that absorbs harmful UV rays.
b) If ozone reduces, living organisms get harmed by strong UV radiation.

4. What questions will you ask your teacher to know more about ecosystem?
a) How do plants and animals depend on each other in an ecosystem?
b) What are the different types of ecosystems and their features?

5. Write any two ways in which non-biodegradable substances affect the environment.
a) They pollute soil, water, and air because they do not decompose.
b) They harm animals when eaten or trapped in plastic

6. What is biological magnification? Explain with an example.
a) Biological magnification is the increase in the concentration of harmful chemicals in organisms at higher levels of the food chain.
b) For example, DDT sprayed on crops accumulates in insects ? eaten by fish ? eaten by birds, making the chemical more concentrated in birds.

7. What would happen, if the predators/ carnivores are removed from an ecosystem?
1. The population of herbivores will increase rapidly.
2. Overgrazing by herbivores can destroy plants and disturb the balance of the ecosystem.

8. What would happen, if the predators/carnivores are removed from an ecosystem?
If predators or carnivores are removed from an ecosystem:
1. The population of herbivores will increase rapidly.
2. Overgrazing by herbivores can destroy plants and disturb the balance of the ecosystem.

9. What s biological magnification? Explain with an example.
a) Biological magnification is the increase in the concentration of harmful chemicals in organisms at higher levels of the food chain.
b) For example, DDT sprayed on crops accumulates in insects → eaten by fish → eaten by birds, making the chemical more concentrated in birds.

P. Neelakantaiah
ZPHS Karakambadi,
Tirupati Dist.

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. The normal blood pressure (BP) in a healthy adult human is
A) 100/60 mm Hg
B) 120/80 mm Hg
C) 140/100 mm Hg
D) 90/50 mm Hg

2. Which hormone regulates urine formation?
A) Insulin B) Vasopressin
C) Adrenalin D) Testosterone

3. The gestation period in human beings is approximately
A) 180 days
B) 31 days
C) 280 days
D) 21 days

4. A food chain always begins with
A) Herbivore B) Carnivore
C) Producer D) None of these

5. Plants do not compete for which of the following?
A) Water B) Food
C) Space
D) All of the above

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	283	83,734
నిఫ్టీ ▲	94	25,819

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,816	▲	281
డోజోన్స్	49,818	▲	285
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,692	▲	136
డాక్స్	25,330	▲	332
షాంఘై	4,082	▼	52
నికాయ్ (శుక్రవారం ముగింపు)	57,143	▲	577

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	90.20	91.22
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	121.45	124.48
€	యూరో	ఎస్‌బీఐ	106.10	108.95
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	58.38	59.82
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	61.73	65.63
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.47	73.23
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.27	24.78
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.79	25.05
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.24	14.07

నిస్సాన్ ఎంపీవీ గ్రావైట్

ధర రూ. 5.65 లక్షల నుంచి ప్రారంభం

ఉదయ్‌పూర్: జపాన్ ఆటోమొబైల్ సంస్థ నిస్సాన్ తమ సెవెన్ సీటర్ ఎంపీవీ గ్రావైట్‌ని మార్కెట్లో విడుదల చేసింది. దీని ధర రూ. 5.65 లక్షల నుంచి రూ. 8.49 లక్షల వరకు (ఎక్స్–షోరూం) ఉంటుంది. ప్రస్తుతం మ్యాగ్నైట్ పేరిట భారత్‌లో ఒకే ఉత్పత్తిని విక్రయిస్తున్న నిస్సాన్‌కి ఇది రెండో మోడల్. ఈ ఏడాది టెక్టాన్ ఎస్‌యూవీతో పాటు విశాలమైన సెవెన్ సీటర్ సీ సెగ్మెంట్ ఎస్‌యూవీని కూడా ప్రవేశపెట్టనున్నట్లు నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరభ్ వత్స తెలిపారు. మొత్తం మీద ఏడాది వ్యవధిలో మూడు వాహనాలను తీసుకొచ్చినట్లవుతుందని వివరించారు. రూ. 6 లక్షల నుంచి దాదాపు రూ. 20 లక్షల వరకు ధర శ్రేణిలో వాహనాలతో పోర్ట్‌ఫోలియోను పటిష్టం చేసుకుంటామన్నారు. ప్రస్తుతం 160 డీలర్‌షిప్‌లు ఉండగా, ఈ ఏడాది ఆఖరు నాటికి వీటి సంఖ్యను 250కి పెంచుకోనున్నట్లు వత్స వివరించారు. అలాగే, ఎగుమతులపైనా దృష్టి పెడుతున్నామని, 2026–27 ఆర్థిక సంవత్సరంలో 1 లక్ష యూనిట్ల ఎక్స్‌పోర్ట్స్ మార్కును అధిగమిస్తామని ఆయన చెప్పారు.

కార్పొరేట్ల గ్రీన్‌గేమ్

- పర్యావరణం నుంచి ప్రాఫిట్ దాకా పోటీ
- టాప్‌లో హెచ్‌యూఎల్ ● రెండో స్థానంలో హెచ్‌సీఎల్ టెక్
- హరితహోరులో డాక్టర్ రెడ్డీస్, దివీస్‌కి కూడా చోటు
- పర్పెచ్యువల్ క్యాపిటల్ హురున్ ఇండియా ఇంపాక్ట్ 50 లిస్ట్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఐక్యరాజ్య సమితి నిర్దేశిత 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ)కు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, సానుకూల ప్రభావం చూపుతున్న 50 దేశీ కంపెనీల్లో హిందుస్తాన్ యూనిలీవర్ అగ్రస్థానంలో నిల్చింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ రెండో స్థానంలో, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ మూడో స్థానంలో నిల్చాయి. పర్పెచ్యువల్ క్యాపిటల్, హురున్ ఇండియా 50 జాబితాలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ఫార్మా దిగ్గజాలు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, దివీస్ ల్యాబ్స్ కూడా లిస్టులో చోటు దక్కించుకున్నాయి. ఎస్‌డీజీ లక్ష్యాలకు సంబంధించి నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా 150 కంపెనీలను వడబోసి ఈ జాబితాను రూపొందించినట్లు హురున్ ఇండియా ఫౌండర్ అనాస్ రెహ్మాన్ జునైద్ గురువారమిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. కంపెనీలు ఈ లక్ష్యాలను నివేదికలకు పరిమితం చేయకుండా, వ్యాపార వ్యూహాల్లో భాగంగా మార్చుకుంటున్నాయని వివరించారు. వినియోగ, వాణిజ్య, సామాజిక రంగాలపై అర్థవంతమైన ప్రభావం చూపే సంస్థలకు తాము తోడ్పాటు అందిస్తున్నామని పర్పెచ్యువల్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ ప్రణవ్ ప్రశాంత్, అన్విత ప్రశాంత్ వివరించారు.

నివేదికలోని మరిన్ని విశేషాలు..

➤ ఎస్‌డీజీ లక్ష్యాల సాధన దిశగా కృషి చేస్తున్న కంపెనీల సంఖ్యకు సంబంధించి 26 సంస్థలతో ముంబై అగ్రస్థానంలో ఉండగా, పుణే, అహ్మదాబాద్ తదుపరి రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ➤ మెటల్స్, మైనింగ్ రంగం నుంచి అత్యధికంగా 7 కంపెనీలు చోటు దక్కించుకున్నాయి. సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్, ఎనర్జీ, కన్జూమర్ గూడ్స్ రంగాల నుంచి తలో మూడు కంపెనీలు ఉన్నాయి. ➤ హిందుస్తాన్ యూనిలీవర్ 97 శాతం పునరుత్పాదక విద్యుత్‌ని వినియోగిస్తోంది. ➤ పర్సిస్టెంట్ సిస్టమ్స్, టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ ఇప్పటికే తటస్థ ఉద్గార స్థాయిని సాధించగా, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, హీరో మోటోకార్ప్ తదితర అయిదు దిగ్గజ కంపెనీలు ఇందుకోసం 2030ని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

➤ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కార్యకలాపాలపై జాబితాలోని కంపెనీలు రూ. 8,000 కోట్లకు పైగా ఇన్వెస్ట్ చేయగా, 20 కోట్ల మందికి పైగా లబ్ధి చేకూరింది. పర్యావరణ పరిరక్షణపరమైన చర్యలకు కంపెనీలు (48 సంస్థలు) అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయి. ➤ లిస్టులోని 50 కంపెనీల మొత్తం ఆదాయం రూ. 48.5 లక్షల కోట్లుగా, లాభం రూ. 4.95 లక్షల కోట్ల స్థాయిలో ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 10.7 లక్షల కోట్ల ఆదాయంతో అగ్రస్థానంలో ఉంది.

ట్రేడింగ్ చివర్లో టర్నింగ్

- బ్యాంకులు, మెటల్ షేర్లలో కొనుగోళ్లు
- సెన్సెక్స్ లాభం 283 పాయింట్లు
- 25,800 పైకి నిఫ్టీ

ముంబై: ట్రేడింగ్ చివరి గంటలో బ్యాంకులు, మెటల్, ఎఫ్‌ఎంసీజీ షేర్లు రాణించడంతో దేశీయ స్టాక్ మార్కెట్ మూడో రోజూ ముందడుగేసింది. అంతర్జాతీయ అనిశ్చితులు కొనసాగుతున్నా... దేశీయంగా నెలకొన్న సానుకూల సంకేతాలు కలిసొచ్చాయి. ఫలితంగా బుధవారం సెన్సెక్స్ 283 పాయింట్లు పెరిగి 83,734 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 94 పాయింట్లు లాభపడి 25,819 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 606 పాయింట్ల పరిధిలో 83,164 – 83,770 శ్రేణిలో కదలాడింది. నిఫ్టీ 25,645 వద్ద కనిష్టాన్ని, 25,828 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. ఆసియా మార్కెట్లలో జపాన్, ఇండోనేసియా 1%, థాయ్‌లాండ్ 0.50% పెరిగాయి.యూరప్ మార్కెట్లు 0.50% నుంచి 1% పెరిగాయి. అమెరికా సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ➡ ఎక్సైజ్ డ్యూటీ (పన్ను) పెంపు ప్రభావాన్ని కస్టమర్లకు బదిలీ చేస్తూ కంపెనీలు సిగరెట్ ధరలు పెంచడంతో పొగాకు ఉత్పత్తుల కంపెనీల షేర్లకు డిమాండ్ నెలకొంది. గాడ్‌ఫ్రే ఫిలిప్స్ 20%, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ 3%, ఐటీసీ 2% పెరిగి రూ.333 వద్ద ముగిశాయి.

➡ భారత్‌లో అతిపెద్ద గిగావాట్ స్కేల్ ఏఐ ఫ్యాక్టరీ నిర్మించేందుకు ఎన్‌విడియాతో భాగస్వామ్యం ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఎల్‌అండ్‌టీ ప్రకటించింది. ఫలితంగా ఎల్‌అండ్‌టీ షేరు 1% పెరిగి రూ.4,325 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 1.50% ఎగసి రూ.4,335 వద్ద గరిష్టాన్ని తాకింది.

➡ బీఎస్‌ఈ రంగాలవారీ ఇండెక్సుల్లో ప్రభుత్వ రంగ బ్యాంక్స్ ఇండెక్స్ 1.41%, మెటల్ 1.24%, ఎఫ్‌ఎంసీజీ 1.16%, క్యాపిటల్ గూడ్స్ 0.89%, ఇండస్ట్రియల్స్ 0.80%, కమోడిటీస్ 0.78%, బ్యాంకెక్స్ 0.72%, ఆయిల్‌అండ్‌గ్యాస్ 0.62%, టెలీకమ్యూనికేషన్ 0.59%, ఇంధన 0.55 శాతం లాభపడ్డాయి. మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.02%, 0.40 శాతం రాణించాయి.

ఫెడెక్స్ కార్గో హబ్

నవీ ముంబైలో ఏర్పాటుకు సై

ముంబై: వేగవంత రవాణా సర్వీసులందించే గ్లోబల్ దిగ్గజం ఫెడెక్స్ నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో పూర్తి ఆటోమేటెడ్ కార్గో కేంద్రాన్ని(హబ్) ఏర్పాటు చేయనుంది. 3,00,000 చదరపు అడుగులలో నెలకొల్పనున్న హబ్‌పై రూ. 2,500 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ కేంద్రాన్ని అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొంది. ప్రాంతీయ ఏకీకరణ, పునఃపంపిణీ కేంద్రంగా డిజైన్ చేయనున్న హబ్ ద్వారా దక్షిణాసియా, పశ్చిమాసియా, యూరప్, యూఎస్ వాణిజ్య రవాణాకు మద్దతివ్వనుంది. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో బుధవారం ఫెడెక్స్, అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ అధికారులు భూమిపూజను నిర్వహించారు.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..	
అమెరికా నుంచి నాణ్యమైన బొగ్గు	ఎన్‌విడియాతో ఎన్‌పీసీఐ జట్టు

ఫ్రెషర్స్‌కు పండగే!

- మెజారిటీ సంస్థల్లో నియామకాలు
- రిటైల్, ఈ–కామర్స్‌లో అత్యధికం
- టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక

ముంబై: ఈ ఏడాది ఫ్రెషర్లకు మెరుగైన ఉపాధి అవకాశాలు రానున్నాయి. 73 % సంస్థలు జనవరి–జూన్ మధ్య కాలంలో ఫ్రెషర్లను నియమించుకునే ఉద్దేశంతో ఉన్నట్టు టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ కెరీర్ అవుట్‌లుక్ సర్వేలో తెలిపాయి. విద్యార్హతలు ఒక్కటే కాకుండా.. అప్పటికే ఏవైనా ప్రాజెక్టులపై పనిచేసిన అనుభవం, ఇంటర్న్‌షిప్ చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని సర్వేలో రిక్రూటర్లు చెప్పారు. 2025 నవంబర్ నుంచి 2026 జనవరి మధ్య వివిధ రంగాల్లోని 1,051 సంస్థల రిక్రూటర్లను సర్వే చేసి టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ ఈ ఏడాది ప్రథమార్ధం లో నియామకాలు ఎలా ఉంటాయన్న దానిపై ఒక నివేదికను విడుదల చేసింది.

ఈ రంగాల్లో జోరు: రిటైల్, ఈ–కామర్స్, టెక్నాలజీ స్టార్టప్‌లు, తయారీలో ఈ ఏడాది ఫ్రెషర్లకు ఎక్కువ అవకాశాలు రానున్నాయి. రిటైల్ రంగంలో 91% సంస్థలు ఫ్రెషర్లను తీసుకునే ఉద్దేశంతో ఉన్నాయి. ఆ తర్వాత ఈ–కామర్స్ రంగంలో, టెక్నాలజీ స్టార్టప్ సంస్థలో 90 %, తయారీ కంపెనీల్లో 85% ఫ్రెషర్లను తీసుకోనున్నాయి. డార్క్ స్టోర్ అసిస్టెంట్ (క్విక్ కామర్స్), ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ–కామర్స్, టెక్నాలజీ స్టార్టప్‌లు డిజిటల్ సేల్స్ అసోసియేట్, జూనియర్ వెబ్ డెవలపర్లను నియమించుకోవాలని అనుకుంటున్నాయి. తయారీలో ఇన్వెంటరీ, లాజిస్టిక్స్ కోఆర్డినేటర్, బ్యాటరీ అసెంబ్లీ టెక్నీషియన్ ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంది. ఆరంభ స్థాయి ఉద్యోగుల నియామకం విషయమై కంపెనీలు నమ్మకంగా ఉన్నాయని, కొన్ని రంగాల్లో నియామకాల ఉద్దేశం 2025 ద్వితీయ ఆరు నెలల కాలంలో ఉన్న 41% నుంచి, ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలానికి 91 శాతానికి పెరిగినట్టు టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ వ్యవస్థాపకుడు, సీఈవో శంతను రూజ్ తెలిపారు. రవాణా రంగంలో నియామక ఉద్దేశ్యం 77 శాతానికి చేరిందని, విద్యుత్, ఇంధన రంగంలోనూ 22 % నుంచి 72 శాతానికి చేరినట్టు చెప్పారు.

బెంగళూరు టాప్: ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల అనుభవం ఉన్న వారు వేగంగా ఉపాధి అవకాశాలను పొందగలరని రూజ్ తెలిపారు. కేవలం డిగ్రీ అర్హతే కలిగిన వారు అవకాశం కోసం ఎక్కువ కాలం వేచి ఉండాల్సి రావొచ్చన్నారు. అధ్యయనమే దీనికి పరిష్కారమని సూచించారు. ఫ్రెషర్లకు అత్యధికంగా బెంగళూరులో (84 శాతం) అవకాశాలు రానున్నాయి. టెక్నాలజీ, స్టార్టప్‌లకు బెంగళూరు కేంద్రంగా ఉండడం తెలిసిందే. ఇక్కడ ఐటీలో 81 శాతం, ఈ కామర్స్, టెక్నాలజీ స్టార్టప్ సంస్థల్లో 90 శాతం, ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రా కంపెనీల్లో 61 శాతం ఫ్రెషర్లను తీసుకోవాలని అనుకుంటున్నాయి.

భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: ఇండియన్ హిస్టరీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం: కెమిస్ట్రీ
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: తెలంగాణ హిస్టరీ » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం: రీజనింగ్

విద్య, ఉద్యోగ సమాచారం

ఆర్‌బీఐలో 650 అసిస్టెంట్ పోస్టులు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కార్యాలయాల్లో అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 650.
» **రాష్ట్రాల వారీగా ఖాళీలు:** ముంబై-249, చెన్నై-53, కాన్పూర్–లక్నో-50, న్యూఢిల్లీ-49, గువాహటి-36, భోపాల్-30, కోల్‌కతా-29, బెంగళూరు-24, అహ్మదాబాద్-20, చండీగఢ్-20, భువనేశ్వర్-18, నాగ్‌పూర్-17, పాట్నా-17, జైపూర్-11, హైదరాబాద్-11, తిరువనంతపురం-కొచ్చి-10, జమ్మూ-06.
» **అర్హత:** ఏదైనా విభాగంలో కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పాస్ మార్కులు ఉంటే సరిపోతుంది. దీనితో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. అభ్యర్థి ఏ రాష్ట్ర కార్యాలయానికి దరఖాస్తు చేస్తున్నారో ఆ రాష్ట్ర అధికారిక భాషలో చదవడం, రాయడం, మాట్లాడటం తెలిసి ఉండాలి.
» **వయసు:** 01.02.2026 నాటికి 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ప్రారంభ వేతనం:** నెలకు రూ.58,514
» **ఎంపిక విధానం:** ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలు, భాషా నైపుణ్య పరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేదీ:** 16.02.2026.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ:** 08.03.2026
» **ప్రిలిమినరీ పరీక్ష తేది:** 11.04.2026.
» **మెయిన్స్ పరీక్షతేది:** 07.06.2026.
» **వెబ్‌సైట్:** https://opportunities.rbi.org.in/scripts/vacancies.aspx

ఎన్‌టీపీసీలో 515 ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులు

న్యూఢిల్లీలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ నియామకాలు గేట్–2025 స్కోర్ ద్వారా భర్తీ చేయనున్నారు.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 515.
» **విభాగాల వారీగా ఖాళీలు:** ఎలక్ట్రికల్–165, మెకానికల్–210, ఎలక్ట్రానిక్స్ /ఇన్‌స్ట్రుమెంటేషన్–125, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ–15.
» **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి సంబంధిత విభాగంలో కనీసం 65 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ(ఇంజనీరింగ్ లేదా టెక్నాలజీ/ఏఎంఐఈ) ఉత్తీర్ణతతో పాటు గేట్–2025 స్కోర్ తప్పనిసరి ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.40,000 నుంచి 1,40,000.
» **వయసు:** 27 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్–2025) స్కోర్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేదీ:** 11.02.2026.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ:** 25.02.2026
» **వెబ్‌సైట్:** https://www.ntpc.co.in

ఐవోసీఎల్ గుజరాత్ రిఫైనరీలో 609 అప్రెంటిస్‌లు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐవోసీఎల్) గుజరాత్ రిఫైనరీ యూనిట్ వివిధ విభాగాల్లో ట్రేడ్ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 609.
» **విభాగాలు:** కెమికల్ ప్లాంట్, ఫిట్టర్, కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సెక్రటేరియల్ అసిస్టెంట్, అకౌంటెంట్, ఫ్రెషర్ అండ్ స్కిల్ హోల్డర్స్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో బీఈ/బీటెక్/ఎంబీఏ/సీఏ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 31.01.2026 నాటికి 18 ఏళ్ల నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** విద్యార్హతల్లో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేదీ:** 07.02.2026.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ:** 20.02.2026
» **వెబ్‌సైట్:** https://iocl.com

ఐవోసీఎల్ బొంగైగావ్ రిఫైనరీలో 88 అప్రెంటిస్‌లు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐవోసీఎల్) బొంగైగావ్ రిఫైనరీ యూనిట్ వివిధ విభాగాల్లో అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 88.
» **ఖాళీల వివరాలు:** ట్రేడ్ అప్రెంటిస్–అటెండెంట్ ఆపరేటర్(కెమికల్ ప్లాంట్)–39, ట్రేడ్ అప్రెంటిస్(బాయిలర్)–మెకానికల్–16, టెక్నీషియన్ అప్రెంటిస్–కెమికల్–12, టెక్నీషియన్ అప్రెంటిస్–మెకానికల్–11, టెక్నీషియన్ అప్రెంటిస్ –ఇన్‌స్ట్రుమెంటేషన్–10.
» **విభాగాలు:** కెమికల్ ప్లాంట్, బాయిలర్, కెమికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో బీఎస్సీ /బీఈ/బీటెక్ /ఎంబీఏ/సీఏ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 31.01.2026 నాటికి 18 ఏళ్ల నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** అర్హత పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేదీ:** 07.02.2026
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ:**20.02.2026.
» **వెబ్‌సైట్:** https://iocl.com

సీఎస్‌యూ, న్యూఢిల్లీలో 43 నాన్ టీచింగ్ పోస్టులు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ శాన్‌స్క్రిట్ యూనివర్శిటీ ఆదర్శ్ సంస్కృత మహా విద్యాలయాలు/ఆదర్శ్ సంస్కృత శోధ్ సంస్థాన్‌లలో వివిధ విభాగాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 43.
» **పోస్టుల వివరాలు:** కాలేజ్ లైబ్రేరియన్–04, సెక్షన్ ఆఫీసర్–01, అసిస్టెంట్–15,ప్రొఫెషనల్ అసిస్టెంట్–01, అప్పర్ డివిజన్ క్లర్క్(యూడీసీ)–02, లోయర్ డివిజన్ క్లర్క్(ఎల్‌డీసీ)–20.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, నెట్/పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం, టైపింగ్ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
» **వయసు:**28.01.2026నాటికి 35 ఏళ్లు ఉండాలి.
» **వేతనం:** నెలకు ఎల్‌డీసీ పోస్టులకు రూ.19,000 నుంచి రూ.63,200, యూడీసీ పోస్టులకు రూ.25,500 నుంచి రూ.81,100, అసిస్టెంట్/ప్రొఫెషనల్ అసిస్టెంట్‌కు రూ.35,400 నుంచి రూ.1,12,400, సెక్షన్ ఆఫీసర్‌కు రూ.44,900 నుంచి రూ.1,42,400, కాలేజ్ లైబ్రేరియన్‌కు రూ.57,700 నుంచి రూ.1,82,400.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, డాక్యుమెంటేషన్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ:** 27.02.2026
» **వెబ్‌సైట్:** https://www.sanskrit.nic.in

బీఎస్‌ఎన్‌ఎల్‌లో కొలువులు

» 120 సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
» ఇంజనీరింగ్, ఫైనాన్స్ కోర్సుల ఉత్తీర్ణులకు అవకాశం
» సీబీటీ ద్వారా ఎంపిక ప్రక్రియ

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్‌ఎన్‌ఎల్).. ప్రైవేట్ టెలికాం సంస్థలకు ధీటుగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోంది. బీఎస్‌ఎన్‌ఎల్ తమ సేవలను మరింత విస్తరించేందుకు ఉద్యోగ నియామకాలు చేపట్టింది. 2026 సంవత్సరానికి సంబంధించి 120 సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో... బీఎస్‌ఎన్‌ఎల్ పోస్టుల వివరాలు, దరఖాస్తుకు అర్హతలు, ఎంపిక విధానం, వేతనాలు తదితర సమాచారం...

విభాగాల వారీగా ఖాళీలు

బీఎస్‌ఎన్‌ఎల్ మొత్తం 120 సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులను భర్తీ చేస్తోంది. వీటిని రెండు ప్రధాన విభాగాలుగా విభజించారు. టెలికాం స్ట్రీమ్ విభాగంలో 95 పోస్టులు ఉండగా, ఫైనాన్స్ స్ట్రీమ్ విభాగంలో 25 పోస్టులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బీఎస్‌ఎన్‌ఎల్ యూనిట్లలో భర్తీ చేయనున్నారు.

అర్హతలు

టెలికాం స్ట్రీమ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు ఎలక్ట్రానిక్స్, టెలీకమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఎలక్ట్రికల్ లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాల్లో కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ పూర్తి చేసి ఉండాలి. ఇక ఫైనాన్స్ పోస్టులకు చార్టర్డ్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు. అభ్యర్థుల వయస్సు 07.03.2026 నాటికి 21నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు(ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/పీడబ్ల్యూడీ) ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

వేతనాలు

నెలకు వేతన శ్రేణి రూ.24,900 నుంచి రూ. 50,500 వరకు ఉంటుంది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం– అలవెన్సులు, మెడికల్ సదుపాయాలు, పదోన్నతులు అదనంగా లభిస్తాయి.

సీబీటీ ద్వారా ఎంపిక

ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. మల్టిపుల్ ఛాయిస్ విధానంలో 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయం 180 నిమిషాలు. రెండు దశల్లో పరీక్ష జరుగుతుంది. పార్ట్–1(కామన్) లోని ఆప్టిట్యూడ్ టెస్ట్ 40 ప్రశ్నలు–40 మార్కులకు ఉంటుంది. క్వాంటిటేటివ్ ఎబిలిటీ, డేటా సఫిషియన్సీ, రీజనింగ్, వెర్బల్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, అనలిటిక్స్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు వస్తాయి. పార్ట్–2(టెక్నికల్)/ పార్ట్–2(ఫైనాన్స్) పరీక్ష 160 ప్రశ్నలు–160 మార్కులకు ఉంటుంది. ఈ పరీక్షల్లో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపికచేస్తారు. పార్ట్–1, పార్ట్–2ల్లో జనరల్ అభ్యర్థులు 50శాతం, రిజర్వేషన్ వర్గాలకు చెందినవారు 45 శాతం కనీస అర్హత మార్కులు పొందాలి. ప్రతి తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కింగ్ ఉంది. సర్టిఫికేట్‌ల పరిశీలన, వైద్య పరీక్షల అనంతరం కేటగిరీల వారీగా తుది ఎంపికచేస్తారు.

ముఖ్య సమాచారం

- ✦ **దరఖాస్తు విధానం:** అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ✦ **ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం:** 05.02.2026
- ✦ **దరఖాస్తు చేయడానికి చివరి తేది:** 07.03.2026.
- ✦ **దరఖాస్తుల సవరణ:** 08.03.2026 నుంచి 15.03.2026 వరకు
- ✦ **కంప్యూటర్ ఆధారిత పరీక్ష:** 29.03.2026
- ✦ **పరీక్ష కేంద్రాలు:** దేశవ్యాప్తంగా 27 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ కేంద్రాల్లో పరీక్షజరుగుతుంది.
- ✦ **వెబ్‌సైట్:** https://bsnl.co.in/en

రాత పరీక్ష లేకుండానే నేవీలో ఆఫీసర్

నేవీ జాబ్స్

» 260 ఎస్‌ఎస్‌సీ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్
» ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపిక

దేశ రక్షణ రంగంలో కొలువు కోరుకునే వారికి చక్కటి అవకాశం. సముద్ర మార్గంలో దేశ సరిహద్దులను కాపాడటంలో కీలక పాత్ర పోషించే భారత నౌకాదళం ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఇండియన్ నేవీ షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్‌ఎస్‌సీ) విధానంలో ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా మొత్తం 260 పోస్టులకు ఎంపిక ప్రక్రియ చేపట్టనుంది. ఎలాంటి రాతపరీక్ష లేకుండా..ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా నియా మకం జరపనుంది. ఎంపికైతే దేశ సేవచేసే అవకాశంతో పాటు ఆకర్షణీయమైన వేతనం అందుకోవచ్చు.

మొత్తం పోస్టులు 260

ఇండియన్ నేవల్ అకాడమి(ఐఎన్‌ఏ) జనవరి–2027 కోర్సులో ప్రవేశాలకు మొత్తం 260 షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్‌ఎస్‌సీ) ఆఫీసర్ పోస్టులకు నియామక ప్రక్రియ చేపట్టనుంది. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో 157 పోస్టులు, ఎడ్యుకేషన్ బ్రాంచ్‌లో 15 పోస్టులు, టెక్నికల్ బ్రాంచ్‌లో 78 పోస్టులు ఉన్నాయి. ఇవన్నీ లెవల్–10 గ్రేడ్‌లోని ఉద్యోగాలే.

గ్రాడ్యుయేషన్ ఉంటే చాలు

అభ్యర్థులు భారత పౌరులై ఉండాలి. అవివాహిత పురుషులు, మహిళలు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. కనీసం 60 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉండాలి. ప్రస్తుతం చివరి ఏడాది చదువుతున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. నిర్దిష్ట శారీరక, వైద్య ప్రమాణాలు కలిగి ఉండాలి. వయోపరిమితి 19 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి.

భారీ వేతనం

ఎంపికైన అభ్యర్థులకు 7వ వేతన సంఘం ప్రకారం లెవల్–10 వేతనం చెల్లించనున్నారు. ప్రారంభ వేతనం నెలకు రూ.1.25 లక్షల నుంచి రూ.1.5 లక్షల వరకు(వివిధ అలవెన్సులతో కలిపి) ఉంటుంది. దీనితో పాటు డీఏ, హెచ్‌ఆర్‌ఏ, యూనిఫాం అలవెన్స్ తదితర రక్షణ శాఖకు సంబంధించిన ప్రయోజనాలు లభిస్తాయి.

ఇంటర్వ్యూతోనే ఎంపిక

అభ్యర్థులను అకడెమిక్ ప్రతిభ ఆధారంగా ఇంటర్వ్యూకు ఎంపికచేస్తారు. డిగ్రీ, పీజీలో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు. ఎస్‌ఎస్‌బీ ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ పరీక్షల ఆధారంగా ఎంపికచేస్తారు. ఈ ఇంటర్వ్యూలు బెంగళూరు, భోపాల్, విశాఖపట్నం, కోల్‌కతా కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు కేరళలోని ఎజిమలలో ఉన్న ఇండియన్ నావల్ అకాడమి (ఐఎన్‌ఏ)లో 2027 జనవరి నుంచి శిక్షణ ఆరంభమవుతుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం:** 2026, జనవరి 24
- **దరఖాస్తులకు చివరి తేది:** 2026, ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

క్లుప్తంగా...

ఇంత దారుణంగా కొడతారా?

కస్టోడియల్ టార్చర్‌పై హైకోర్టు విస్మయం

సాక్షి, అమరావతి: ఒక చిన్నపాటి రియల్టర్‌ను పోలీసులు అక్రమంగా నిర్బంధించి, చేతులు విరిగేలా, భుజం జారేలా, కర్ణభేరి పగిలేలా దారుణంగా కొట్టడంపై హైకోర్టు తీవ్రస్థాయిలో స్పందించింది. ఆ వ్యక్తికి అయిన గాయాలకు సంబంధించిన ఫొటోలను పరిశీలించిన హైకోర్టు, ఇంత దారుణంగా కొడతారా? అంటూ పోలీసుల దుర్మార్గంపై విస్మయం వ్యక్తం చేసింది. సదరు వ్యాపారిని నిర్బంధించి చిత్ర హింసలు పెట్టి దారుణంగా కొట్టారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న బాపట్ల జిల్లా, కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర, కానిస్టేబుళ్లు బాలకృష్ణారెడ్డి, తిరుపతయ్యలను తన ముందు వ్యక్తిగత హాజరుకు ఆదేశించింది. బాపట్ల జిల్లా, కర్లపాలెంకి చెందిన రియల్టర్ రేగులగడ్డ విజయ్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌లో న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు బుధవారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈ నెల 25కి వాయిదా వేశారు. బాధ్యులైన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది సీహెచ్ విద్యాసాగర్ కోర్టుకు విన్నవించారు. ఈ ఏడాది జనవరి 2వ తేదీ రాత్రి 7 నుంచి 3వ తేదీ రాత్రి 11 గంటల వరకు కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌లోని సీసీ టీవీ ఫుటేజీని భద్రపరిచేలా ఆదేశాలు జారీ చేయాలని కూడా కోర్టును కోరారు.

‘సిపెట్’ ప్లాస్టిక్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

సాక్షి, అమరావతి: భారత ప్రభుత్వ సంస్థ ‘సిపెట్–విజయవాడ’లో నిరుద్యోగ యువతకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్టు సంస్థ డైరెక్టర్ డాక్టర్ శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (బెంగళూరు) సహకారంతో 120 మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. ఇప్పటికే 90 మంది శిక్షణలో ఉన్నారని, మరో 30 మందికి త్వరలో శిక్షణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదోతరగతి ఉత్తీర్ణత సాధించిన 18 నుంచి 30 ఏళ్లలోపు వారు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ సమయంలో రూ.11,300 ఉపకార వేతనం అందిస్తారని తెలిపారు. విశాఖపట్నం, అనంతపురం, హైదరాబాద్, బెంగళూరు, హోసూర్, చెన్నై ప్రాంతాల్లోని ప్రముఖ ప్లాస్టిక్స్, అనుబంధ సంస్థల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 81782 55627 నంబర్‌లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శేఖర్ సూచించారు.

కనిపించిన నెలవంక.. రంజాన్ మాసం ప్రారంభం

సాక్షి, అమరావతి : ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. నెలవంక బుధవారం కనిపించడంతో గురువారం నుంచి ఉపవాసాలు ప్రారంభం కానున్నాయి. నెలరోజుల అనంతరం షవ్వాల్ నెలవంకతో రంజాన్ పండుగను జరుపుకుంటారు. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30 అధ్యాయాలు ఈ మాసంలోనే పూర్తిచేస్తారు. దీనినే తరావీహ్ నమాజ్ అంటారు. ఈ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసం చేస్తూ అల్లాహ్‌ను ప్రార్థిస్తారు.

సముద్ర జలాలను చీల్చుకుంటూ జెమినీ బోట్స్‌లో వెళ్తున్న రక్షణ దళ సిబ్బంది

గగనతలంలో హెలికాప్టర్ల విన్యాసాలు

భారతీయతత్వాన్ని ప్రపంచానికి చాటాం

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

- దేశాల మధ్య ఐక్యత, విశ్వాసానికి ఇంటర్నేషన్ ఫ్లీట్ రివ్యూ
- దేశ ప్రయోజనాల రక్షణలో నావికాదళం పాత్ర ఎంతో కీలకం
- విశాఖలో రాష్ట్రపతి ముర్ము
- ఐఎన్ఎస్ సుమేధ నుంచి 71 దేశీ, విదేశీ నౌకల సామర్థ్యాల పరిశీలన

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: వసుధైక కుటుంబం అనే భారతీయ తత్వాన్ని ప్రపంచానికి ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్) ద్వారా చాటిచెబుతున్నామని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము తెలిపారు. క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం మన నావికాదళ విశేష లక్షణాలని ఆమె కొనియాడారు. వ్యూహాత్మకంగా విశాఖపట్నం ఎంతో కీలకమైన నగరమని, ఐఎఫ్ఆర్‌ను ఇక్కడ నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్నిస్తోందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. పదేళ్లకు ఒకసారి జరిగే ఐఎఫ్ఆర్‌కు విశాఖపట్నం మరోసారి వేదికైంది. త్రివిధ దళాధిపతి హోదాలో ఐఎఫ్ఆర్‌లో ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. విశాఖ తీరంలో లంగరేసిన మొత్తం 71 దేశీ, విదేశీ నౌకలను ఆమె ఐఎన్ఎస్ సుమేధ నుంచి పరిశీలించారు. రెండు గంటలకుపైగా నౌకల సామర్థ్యాన్ని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. భారతదేశం సముద్ర వారసత్వం కలిగిన దేశమని, దశాబ్దాలుగా ఇతర దేశాలతో సముద్ర మార్గంలో వాణిజ్యం జరిపామని గుర్తు చేశారు. సముద్ర మార్గాలు మన దేశ సంస్కృతి, భద్రతకు ప్రధాన ఆధారమని అభిప్రాయపడ్డారు. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే విషయాన్ని ఐఎఫ్ఆర్ ద్వారా మరోసారి చాటిచెప్పినట్టు అయ్యిందన్నారు. అంతర్జాతీయ స్నేహ సంబంధాలకు ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.

నావికాదళం మరింత బలోపేతానికి చర్యలు

ఐఎఫ్ఆర్‌లో భారత నావికాదళ విన్యాసాలతో మన శక్తి, సామర్థ్యాలను మరోసారి ప్రదర్శించగలిగామని రాష్ట్రపతి ముర్ము అన్నారు. భారత నావికాదళాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సముద్ర భద్రత, ఉగ్రవాద చర్యలను నిరోధించడంతోపాటు సముద్ర మార్గంలో జరిగే దోపిడీని అరికట్టడంలో భారత నావికాదళ కృషిని ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా విపత్తు సమయాల్లో భారత నావికాదళం స్వదేశంతోపాటు విదేశాల్లోనూ సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడుతోందని గుర్తు చేశారు. ‘సురక్షిత సముద్రం – సమృద్ధ భారత్’ అనే నినాదంతో మన నావికాదళం నిరంతరం ఎంతో జాగరూకతతో పనిచేస్తోందని ప్రశంసించారు. ఆమె ప్రత్యేకంగా ఒడిశాలోని బలి జాతర ఉత్సవాన్ని ప్రస్తావిస్తూ... ఇది ఆగ్నేయాసియాకు ప్రయాణించిన పురాతన కళింగ నావికులను గౌరవించడంతోపాటు ప్రాంతీయ సాంస్కృతిక స్పృహకు దోహదపడిందని పేర్కొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న త్రివిధ దళాల అధిపతి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రత్యేక ఆకర్షణగా ఐఎన్ఎస్ విక్రాంత్

ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోషించిన ఐఎన్ఎస్ విక్రాంత్ ఐఎఫ్ఆర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిగ్ – 29కే ఫైటర్ జెట్స్‌తోపాటు కామోవ్ – 31 హెలికాప్టర్లు, ఎంహెచ్ – 60ఆర్ మల్టీరోల్ హెలికాప్టర్లు.... ఇలా మొత్తం 36 హెలికాప్టర్లను తీసుకెళ్లగలిగే ఐఎన్ఎస్ విక్రాంత్‌ను విశాఖపట్నం కేంద్రంగా ఉన్న తూర్పు నావికాదళానికి కేటాయించారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ విక్రాంత్... ఆపరేషన్ సిందూర్ సమయంలో కరాచీ నగరానికి దగ్గరలో లంగరు వేసి శత్రువు గుండెల్లో దడ పుట్టించింది. రష్యా, యుఏఈ, బంగ్లాదేశ్, శ్రీలంక, మయన్మార్ తదితర విదేశాలతోపాటు స్వదేశానికి చెందిన మొత్తం 71 నౌకలు విశాఖ తీరంలో లంగరేసి నగరానికి కొత్త శోభను తీసుకొచ్చాయి. అదేవిధంగా నగరాల పేర్లతో ఉన్న ఐఎన్ఎస్ విశాఖపట్నం, ఐఎన్ఎస్ చెన్నై, ఐఎన్ఎస్ మైసూర్, ఐఎన్ఎస్ ముంబై యుద్ధ నౌకలు కూడా ఇందులో పాల్గొన్నాయి. భారత నౌకాదళంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మొదటి సర్వే నౌక ఐఎన్ఎస్ సంధాయక్‌కు అనకాపల్లి జిల్లాకు చెందిన కెప్టెన్ ధీరజ్ కమాండింగ్ అధికారిగా వ్యవహరించడం గమనార్హం.

ఆకట్టుకున్న నావికాదళ విన్యాసాలు

వివిధ యుద్ధనౌకల సామర్థ్యాన్ని పరిశీలిస్తూ రాష్ట్రపతి ముర్ము ముందుకు సాగుతున్న తరుణంలో నావికాదళం చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల (ఏఎల్‌హెచ్) నుంచి కాంబాట్ జంప్స్, యుద్ధ సమయంలో ఉపయోగించే టెన్ – టెన్ మెథడ్‌లో రెస్క్యూ డైవర్లని యుద్ధ నౌకలపై మోహరించడం, నీటి ఉపరితలానికి కేవలం 10 అడుగుల ఎత్తులో ఎగురుతూ రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడం, హెలికాప్టర్లపై నుంచి సాహసోపేతంగా సముద్రంలోకి దూకి.. బాధితులను రక్షించడం, వారిని హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించడం... వంటి విన్యాసాలు గగుర్పొడిచాయి. అదేవిధంగా రెండు హాక్ విమానాలు.. ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నట్లుగా ప్రెసిడెన్షియల్ యాచ్ మీదుగా గంటకు 400 నాటికల్ మైళ్ల వేగంతో దూసుకెళ్తూ నిర్వహించిన విన్యాసాలు కంటి రెప్ప వాల్చనీయలేదు. అనంతరం చేతక్ హెలికాప్టర్ ద్వారా ఫ్లైపాస్ నిర్వహించారు. ఆ తర్వాత ఏఎల్‌హెచ్ ధ్రువ్, యూహెచ్3హెచ్, సీకింగ్, కామోవ్ హెలికాప్టర్లు, విమానాలు సంభ్రమాశ్చర్యాలకు గురిచేసేలా చేసిన విన్యాసాలు నౌకాదళ సత్తాని చాటాయి. చివరిగా డోర్నియర్, మిగ్ – 29కే యుద్ధ విమానాలు డైమండ్ ఆకారంలో గంటకు 400 నాటికల్ మైళ్ల వేగంతో గాల్లో దూసుకొస్తూ చేసిన విన్యాసాలు యుద్ధ వాతావరణాన్ని తలపించాయి.

తీరంలో 6 వరుసల్లో 71 నౌకల లంగరు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తూర్పు నావికాదళ కేంద్రానికి ఉదయం 9.50 నిమిషాలకు చేరుకున్నారు. ఆమెకు నౌకాదళ ప్రధానాధికారి దినేష్ కె.త్రిపాఠితోపాటు గవర్నరు అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ యుద్ధనౌకలో ప్రయాణిస్తూ తీరప్రాంతం వెంబడి ఆరు వరుసల్లో లంగరు వేసిన 71 దేశీ, విదేశీ నౌకల సామర్థ్యాలను ఆమె పరిశీలించారు. మొత్తం 19 విదేశీ యుద్ధనౌకలతోపాటు భారత నేవీకి చెందిన 45 యుద్ధ నౌకలు, తీరప్రాంత రక్షణ నౌకలు, వాణిజ్య నౌకలు, పరిశోధన నౌకలు కూడా ఇందులో భాగమయ్యాయి. ఈ సందర్భంగా మిగ్ – 29 కే జెట్ ఫైటర్లు, డార్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్, చేతక్ హెలికాప్టర్లు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నిప్పులు చిమ్ముతూ ఎయిర్‌క్రాఫ్ట్‌లు దూసుకెళ్లిన దృశ్యాలు మురిపించాయి.

దూసుకుపోతున్న ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్

ఏయూ క్యాంపస్‌లో ‘రాజకీయ’ రగడ

ఏబీవీపీ, వామపక్ష విద్యార్థి సంఘాల బాహాబాహీ

రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

సాక్షి, అమరావతి/మద్దిలపాలెం: విశాఖ ఆంధ్రా విశ్వవిద్యాలయం (ఏయూ) క్యాంపస్‌లో బుధవారం విద్యార్థి సంఘాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఒకవైపు ఏయూ శతాబ్ది ఉత్సవాలు, మరోవైపు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్–2026) నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ వివాదం చర్చనీయాంశంగా మారింది. వర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మతపరమైన చర్యలు చేపడుతున్నాయంటూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాలు నిరసన చేపట్టాయి. ఇందుకు సంబంధించి ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు ఏయూ బంద్‌కు సన్నద్ధం కావడంతో వర్సిటీ అధికారులు వారితో చర్చించేందుకు బుధవారం రిజిస్ట్రార్ కార్యాలయానికి పిలిచారు. ఈ సమయంలో ఏబీవీపీ బృందం అక్కడికి చేరుకుంది. ఈ నేపథ్యంలో పరిస్థితులు దాడులకు దారితీశాయి. పోలీసులు జోక్యం చేసుకుని వారిని అడ్డుకున్నారు. ఏయూ ప్రాంగణంలో ‘వందేమాతరం’ గేయాన్ని ఆలపిస్తున్న ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై మంగళవారం ఎస్ఎఫ్ఐకి చెందిన కార్యకర్తలు సామూహిక దాడికి పాల్పడ్డారని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గోపి బుధవారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను వ్యతిరేకించినందుకు వామపక్ష విద్యార్థి సంఘాలపైనే దాడి జరిగిందని, విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్ఓ, ఏఐఎస్ఏ సంఘాల రాష్ట్ర కమిటీల ప్రతినిధులు సంయుక్తంగా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు మాట్లాడుతూ.. వర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా మతపరమైన చర్యలు చేపడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రాజ్యాంగబద్ధంగా సమాఖ్య స్ఫూర్తిని బలపరచాలి

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్

సాక్షి, చెన్నై: సమాఖ్యవాదం బలపడితేనే భారతదేశ ఐక్యత, ప్రజాస్వామ్యం నిలుస్తాయని, రాజ్యాంగ సవరణల ద్వారా అధికార వికేంద్రీకరణ అవశ్యమని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అభివర్ణించారు. తమిళనాడు శాసనసభలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై ఉన్నత స్థాయి కమిటీ నివేదిక మొదటి భాగాన్ని ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రాలకు అత్యధిక అధికారాలు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం చేయడానికి గత ఏడాది సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో సీఎం స్టాలిన్ ఓ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమర్పించిన నివేదిక తొలి భాగంలో ప్రస్తావించిన రాష్ట్ర స్వయం ప్రతిపత్తి, సమాఖ్య వ్యవస్థ బలోపేతం, ఆర్థిక హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సీఎం సభలో చర్చించారు. గతంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలను పరిశీలించిన రాజమన్నార్ కమిటీ, సర్కారియా కమిషన్, జస్టిస్ పూంచి కమిషన్ నివేదికలను ప్రస్తావిస్తూ, వాటి సిఫార్సుల అమలుపై ప్రశ్నలు సంధించారు. రాష్ట్రాల అభివృద్ధి దేశ అభివృద్ధికి మూలమని వ్యాఖ్యానించారు. రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరుగుతున్న నేపథ్యంలో సమాఖ్య స్ఫూర్తిని రాజ్యాంగబద్ధంగా బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాల్లో స్వయంప్రతిపత్తి – కేంద్రంలో సమాఖ్యవాదం అనే నినాదాన్ని మళ్లీ తెరపైకి తెస్తూ, ఇది కేవలం తమిళనాడుకే కాకుండా మొత్తం భారతదేశానికి మార్గదర్శకంగా ఉద్దేశించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎక్కువ అధికారాలను తన వద్ద ఉంచుకుని ఏకాధిపత్యం సాగిస్తోందని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశంపై చర్చించాలని పిలుపునిచ్చారు.



JASPER INDUSTRIES
Guntur: 7506024486; Chilakaluripet, Pidugurala: 9167061571; Narasaraopet: 9619940147
Images and illustrations are indicative and for information purpose only. All feature / specifications mentioned may vary from model to model and may not be available across all personas / variants. Features and specifications are subject to change without prior information. Please consult an authorized TATA Motors dealer for latest information on features / specifications before deciding to place an order. Colours may not match actual colours due to printing limitations. ♦As per Bharat NCAP 2024 score, applicable to Punch.ev, Curvv.ev and Nexon.ev. ~As per internal data provided by charge point operators. **Based on internal calculations. #Cumulative sales milestone achieved across the TATA.ev portfolio since inception. Sales figures are indicative and rounded off. ▲Effective prices shown are after applying applicable discounts on ex-showroom prices. Taxes, insurance, registration and other changes are additional. *All India ex-showroom price. ^Claim based on electric passenger vehicle sales as per Vahan data for the specified period. Details available at authorised dealerships. ■Offers vary by manufacturing year and personas. Discounts applicable on MY2025 vehicles may differ from those on MY2026 vehicles. Please check with authorised dealers for variant-wise and stock-wise details. Terms & conditions apply.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
గుంటూరు
గురువారం । 19 । ఫిబ్రవరి । 2026

కల్యాణ శుభలేఖ ఆవిష్కరణ

మంగళగిరి టౌన్: ఈ నెల 21న జరగనున్న మంగళగిరి భద్రావతి సమేత భావనాఋషి స్వామివార్ల కల్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రికను బుధవారం ఆవిష్కరించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ మట్టం బుధవారం 539.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 20,207 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

నిమ్మకాయల ధరలు



తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో బుధవారం క్వింటా నిమ్మ కాయలు కనిష్ట ధర రూ.7000, గరిష్ట ధర రూ.8600, మోడల్ ధర రూ.8000 వరకు పలికింది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (గురు)	సహరి (శుక్ర)
నరసరావుపేట	6.19	5.16
గుంటూరు	6.25	5.18
బాపట్ల	6.17	5.14

పచ్చ నేతల పైసాచికం!

- శివరాత్రి పర్వదినాన టీడీపీ నాయకుల ఇష్టారాజ్యం
- తిరునాళ్లలో బెల్టు షాపులతో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు
- రొంపిచర్లలో కోడి పందేలు, పేకాట శిబిరాలు ఏర్పాటు
- ఎక్కడా కనీసం అడ్డు కూడా చెప్పని అధికార యంత్రాంగం
- టీడీపీ నేతల ధనదాహంపై మండిపడుతున్న భక్తులు

ఒక వైపు డమరుక నాదాలు మార్మోగుతుంటే.. మరో వైపు టీడీపీ నేతలు కత్తి కట్టిన కోళ్లతో పందెం బరిలో రక్తం చిందించేలా చేశారు. ఒక వైపు "హర హర మహాదేవ" అంటూ భక్తులు నినదిస్తుంటే... మరో వైపు టీడీపీ నాయకులు అక్రమంగా మద్యం తెచ్చి సీసాలు గలగలమనిపించారు. ఒక వైపు భక్తులు కొండకు దారులు కడితే.. ఇంకోవైపు టీడీపీ నేతలు జూద శిబిరాలకు పేకాటరాయుళ్లను బారులుదీరేలా ఏర్పాట్లు చేశారు. భక్త కోటి తరలివచ్చి త్రికోటేశ్వరుని దర్శించుకునే వేళ చంద్రబాబు పాలనలో టీడీపీ నాయకుల కారణంగా కోటప్పకొండ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ఎన్నడూ లేని విధంగా కొండను అపవిత్రం చేస్తూ నాయకులు జేబులు నింపుకొన్నారు.

నరసరావుపేట టౌన్: శివరాత్రి అంటే ఉపవాసం, జాగారం, శివనామస్మరణ. భక్తి, నియమం, నియంత్రణల సమ్మేళనం. ముఖ్యంగా కోటప్పకొండ వంటి పుణ్యక్షేత్రంలో శివరాత్రి వేళ భక్తి పారవశ్యం తారస్థాయికి చేరుకుంటుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రభలు కట్టుకుని ఎంతో భక్తితో శివయ్య పాదాల చెంతకు భక్తులు చేరుకుంటారు. కానీ అడుగడుగునా టీడీపీ నాయకులు ఈ ఆధ్యాత్మిక వాతావరణాన్ని అపవిత్రం చేశారు. భక్తజన సమూహాల మధ్య అసాంఘిక కార్యకలాపాలు బహిరంగంగా కొనసాగించారు. మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండకు సుమారు పది లక్షల మందికిపైగా భక్తులు వస్తుంటారు. ఏటా ఒకటికి మించి మరొకటి భారీ విద్యుత్ ప్రభలు తరలివస్తాయి. భక్తులు కూడా తిరునాళ్ల వాతావరణాన్ని ఆస్వాదిస్తారు.

వరదలా పారిన మద్యం

ఆధ్యాత్మిక వాతావరణానికి భిన్నంగా ఈ ఏడాది టీడీపీ నాయకులు అసాంఘిక కార్యకలాపాలకు తెరతీశారు. తిరునాళ్ల నిర్వహించే కొండ కింద ప్రాంతంలో పదుల సంఖ్యలో బెల్టుషాపులు ఏర్పాటు చేశారు. నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు కోటేశ్వరరావు స్వయంగా బెల్టుషాపు నిర్వహిస్తూ మద్యం విక్రయించడం గమనార్హం. దీంతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నాయకులు

రొంపిచర్ల మండలం విప్పర్లలో ఏర్పాటు చేసిన పేకాట శిబిరం (ఫైల్)

కూడా బెల్టుషాపుల నిర్వాహకుల నుంచి డబ్బులు తీసుకొని అక్రమంగా మద్యం విక్రయాలకు తెరతీశారు. అక్కడ మద్యం అమ్మకాలను నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఇచ్చిన ఉత్తర్వులను తుంగలో తొక్కారు. అతిగా మద్యం సేవించిన వారితో కొందరు భక్తులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ఇన్నేళ్ల కొండ తిరునాళ్ల చరిత్రలో ఈ స్థాయిలో బహిరంగంగా మద్యం అమ్మకాలు చేసిన ఘటనలు లేవు. తిరునాళ్ల రోజు కొండ ప్రభలు ఏర్పాటు చేసే పరిసరాలలో బెల్టుషాపులు నిర్వహించేందుకు వేలం నిర్వహించినట్టు తెలుస్తోంది. టీడీపీ నాయకులకు డబ్బులు ముట్టచెప్పి బహిరంగంగా బెల్టుషాపులు నిర్వహించడం చంద్రబాబు మార్కు పాలనకు ఉదహరణగా నిలుస్తోంది. టీడీపీ నేతల కనుసన్నలలో బెల్టుషాపులు వెలవడంతో పోలీసులు చేతులెత్తేశారు. ఈ పరిణామాల పట్ల హిందుత్వవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఈ సంస్కృతి పునరావృతం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

కోటప్పకొండ తిరునాళ్లలో ఏర్పాటు చేసిన మద్యం బెల్టు షాపు (ఫైల్)

రొంపిచర్లలో 'బరి'తెగింపు...

రొంపిచర్ల పందెం కోళ్లు (ఫైల్)

శివరాత్రి పర్వదినాన కోటప్పకొండకు సమీపంగా ఉండే రొంపిచర్ల గ్రామంలో టీడీపీ నాయకులు భారీ ఎత్తున కోడి పందేలు, జూదశిబిరాలు ఏర్పాటు చేశారు. కొండకు వచ్చే వారిని ఆకర్షించేలా జూదాలు కొనసాగించారు. పందెంరాయుళ్లు కొండ కంటే ముందుగా రొంపిచర్ల వైపు కదలడం గమనార్హం. ఎన్నడూలేని విధంగా కోటప్పకొండ పవిత్రతను దెబ్బతీస్తూ ఇలా నిర్వహించడంపై భక్తులు మండిపడుతున్నారు. సాధారణంగా ఒకరిద్దరు పేకాట ఆడుతుంటేనే పోలీసులు పట్టుకుంటారు. అలాంటిది వందల మంది బహిరంగంగా ఇలా పేకాకుతున్నా, దీనిపై సమాచారం ఉన్నా పోలీసులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. పండుగ ముగిసి నాలుగు రోజులైనా బరుల నిర్వహకులను అరెస్ట్ చేయడం, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిపై చర్యలు వంటివేమీ ఉన్నతాధికారులు కూడా చేపట్టలేదు.

ఏసీబీ వలలో ఎనర్జీ అసిస్టెంట్

రైతు నుంచి రూ. 70 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో పట్టివేత

ఏసీబీకి చిక్కిన ఎనర్జీ అసిస్టెంట్ నాగేంద్రబాబు, తండ్రి శ్రీనివాసరావు

నకరికల్లు: ఓ రైతు నుంచి లంచం తీసుకుంటున్న విద్యుత్ శాఖ ఎనర్జీ అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు బుధవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టుకు తరలించారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహీంద్ర మత్తె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చేజర్ల గ్రామానికి చెందిన గుండాల రౌతమ్మ అనే మహిళా రైతు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అదే గ్రామంలో విద్యుత్ శాఖ ఎనర్జీ అసిస్టెంట్ నక్కబోయిన నాగేంద్రబాబు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు రూ. 80 వేలు లంచం డిమాండ్ చేసి రూ.70 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో రౌతమ్మ కుమారుడు యోహాను ఏసీబీ అధికారులను ఆశ్రయించగా అడిషనల్ ఎస్పీతో పాటు సీఐలు వి.సురేష్‌బాబు, ఎ.మన్మథరావు, బి.నాగరాజు, ఎస్ఐలు ఊరుకొంద చిచా, జయ భారత్‌రెడ్డి, సుబ్బయ్యలతో కలిసి మొత్తం 20 మంది ఆకస్మికదాడి నిర్వహించారు. యోహాను నుంచి ఎనర్జీ అసిస్టెంట్ తన తండ్రి సహకారంతో రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తండ్రి, కొడుకులు ఇరువురిపై కేసు నమోదు చేసి విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

న్యూస్‌రీల్

ముగిసిన అమరేశ్వరుని బ్రహ్మోత్సవాలు

అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరావతిలో వేంచేసియున్న బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యుడు కౌశిక చంద్రశేఖరశర్మ మాట్లాడుతూ రథోత్సవం పూర్తయిన స్వామి వారికి చూర్ణోత్సవం, వసంతోత్సవం నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంతో పంచాహ్నిక దీక్షా బ్రహ్మోత్సవాలు ముగిశాయన్నారు. అలాగే రాత్రి 10 గంటలకు నిర్వహించే ధ్వజావరోహణ కార్యక్రమంతో గురువారం నుంచి స్వామివారి ఏకాంతసేవ మహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వసంతోత్సవం అనంతరం స్వామివారిని పల్లకీలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా అనంత భోగేశ్వర స్వామి తిరునాళ్ల

కొల్లూరు : మహా శివరాత్రి వేడుకలలో భాగంగా కొల్లూరు అనంత భోగేశ్వర స్వామికి భక్తులు నీరాజనాలు పలికారు. అమావాస్యను పురస్కరించుకొని మంగళవారం రాత్రి పార్వతీ సమేత అనంత భోగేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవం నిర్వహించారు. భక్తులు దైవ దర్శనం చేసుకొని పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయ శాఖాధికారులు పర్యవేక్షణలో వేద పంతులు అనంత భోగేశ్వర స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన దేవతామూర్తులు ఉత్సవ విగ్రహాలతో మేళతాళాల నడుమ నిర్వహించిన రథోత్సవానికి భక్తుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ పి.ఏడుకొండలు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డపనేని రమేష్ రథోత్సవంలో పాల్గొన్నారు.

దుర్గమ్మ నిత్యాన్నదానానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి బుధవారం పలువురు భక్తులు విరాళాలను అందచేశారు. గుంటూరు జిల్లా గోరంట్లకు చెందిన కొండూరు కృష్ణమూర్తి, ఉమామహేశ్వరి అమ్మవారి నిత్యాన్నదానానికి రూ.1,00,001 విరాళం ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేష వస్త్రాలను అందించారు.

బగళాముఖి ఆలయంలో అమావాస్య హోమాలు

చందోలు(కర్లపాలెం): చందోలులోని బగళాముఖి అమ్మవారి ఆలయంలో మంగళవారం రాత్రి 85వ అమావాస్య హోమాలు, విశేష పూజలు రుత్వికుల ఆధ్వర్యంలో జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన హోమం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాపట్ల జిల్లా రిజిస్ట్రార్ శైలజ, ఆలయ కమిటీ చైర్మన్ చక్రధర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన చంద్రబాబు ప్రభుత్వం

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- పథకాల అమలుకు బడ్జెట్లో కనీస నిధుల కేటాయింపు కూడా లేదని మండిపాటు

తెనాలి: చంద్రబాబు ప్రభుత్వం బడ్జెట్ పేరుతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల్లో కొన్నింటి ప్రస్తావన లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని మోసం కాకుండా మరేమంటారని ప్రశ్నించారు. అసెంబ్లీలో చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శివకుమార్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలను నమ్మించి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కన్నా మెరుగైన పరిపాలన, మరింత సంక్షేమం అని హామీలు ఇచ్చారన్నారు. ఇదే కోవలో చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలను గుప్పించినట్టు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి, కుటుంబంలో ఎంతమంది చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. అందుకు తగిన కేటాయింపులు ఏ బడ్జెట్‌లోనూ లేవన్నారు.

కేటాయింపులతోనే తేటతెల్లం

రైతు భరోసా కింద జగన్ ప్రభుత్వం రూ.13,500 ఇస్తే.. రూ.20 వేల చొప్పున ఇస్తామని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. రాష్ట్రంలో 53.58 లక్షల అర్హత కలిగిన రైతులకు ఏటా రూ.10,700 కోట్లు కావాల్సినా తొలి ఏడాది ఎగ్గొట్టారని మండిపడ్డారు. రెండో ఏడాది రూ.4,600 కోట్లు కేటాయించి ఒక్కో రైతుకు రూ.7 వేల నుంచి రూ.10 వేలు ఇచ్చారని తెలిపారు. మూడో బడ్జెట్‌లోనూ తగిన కేటాయింపులు లేవని శివకుమార్ చెప్పారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్ల హామీ కూడా అమలులో బూటకంగా మారిందన్నారు. 1.58 కోట్ల అర్హులకు రూ.4,835 కోట్ల బడ్జెట్ అవసరమని తెలిపారు. తొలి ఏడాది ఒక సిలిండరు ఇచ్చారు... రెండు ఎగ్గొట్టారని చెప్పారు. తర్వాత బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పింఛను రూ.4 వేలు ఇస్తున్నా కావాల్సిన బడ్జెట్ లేదన్నారు. 50 ఏళ్లు నిండిన వారికి పింఛను ఎక్కడని ప్రశ్నించారు. ప్రపంచంలోనే సూపర్ రాజధాని నిర్మిస్తామంటూ కేవలం రూ.6 వేల కోట్ల కేటాయింపు ఏ మూలకు వస్తాయని నిలదీశారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతికి నిధుల ప్రస్తావన ఏదని శివకుమార్ ప్రశ్నించారు. అధికారంలోకి రావటానికి అడ్డగోలు హామీలనిచ్చి సంపద సృష్టి చేతకాక, హామీల అమలులో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఆడబిడ్డ నిధి, యాభై ఏళ్లకే పింఛను, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకాలకు నిధుల కేటాయించలేదన్నారు. దీనిని బట్టి ఆ పథకాలకు మంగళం పాడినట్టుగా బడ్జెట్‌తో చెప్పకనే చెప్పారని అన్నారు.

నేడు గుంటూరుకు అంబటి

- కార్యకర్తలూ తరలిరండి .. ఘన స్వాగతం పలుకుదాం..
- వైఎస్సార్‌సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పిలుపు

మాట్లాడుతున్న అంబటి మురళీకృష్ణ, చిత్రంలో నూరిఫాతిమా, వనమా, మౌనిక తదితరులు

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలై గురువారం గుంటూరు రానున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ప్రతి కార్యకర్త తరలిరావాలని వైఎస్సార్‌సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సిద్ధార్థనగర్‌లోని అంబటి రాంబాబు నివాసం వద్ద బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

- అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాంబాబు నివాసంపై దాడి చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిందన్నారు. అంబటిపై దాడి చేసి టీడీపీ నేతలు తృప్తి చెందారని, ప్రజలు ఏమాత్రం హర్షించలేదన్నారు. ఈ ఘటన అనంతరం వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గుంటూరు పర్యటన పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఎంతో మనోధైర్యం నింపిందని చెప్పారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలని తెలిపారు.
- వైఎస్సార్‌సీపీ లీగల్ విభాగం ఎంతో ప్రతిష్టాత్మకంగా పనిచేసిందని, వారి పనితీరుతోనే 36 కేసులు ఒక్క దెబ్బతో నిలుపుదల అయ్యాయని పేర్కొన్నారు.
- గురువారం కృష్ణా బ్యారేజీ వద్ద అంబటికి మంగళగిరి నేతలు స్వాగతం పలుకుతారని, అక్కడి నుంచి వచ్చిన తరువాత కాజ టోల్‌గేటు వద్ద గుంటూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరై ఆయనకు స్వాగతం పలుకుతారని తెలిపారు. పెదకాకాని నుంచి పొన్నూరు నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా ఆధ్వర్యంలో అంబటిని తోడుకొని వస్తారన్నారు. ఈ పోరాటం ఇంతటితో ఆగదని, రాబోయే రోజుల్లో దుష్ట శిక్షణ తథ్యమని హెచ్చరించారు.
- వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ అంబటి రాంబాబును 18 రోజులపాటు అక్రమంగా నిర్బంధించి, అనేక రకాల ఇబ్బందులు పెట్టారన్నారు.
- తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను బిహార్ కంటే ఘోరంగా చంద్రబాబు మార్చేశారని మండిపడ్డారు. అందుకు నిలువెత్తు నిదర్శనం ఏడు గంటలపాటు పోలీసుల సాక్షిగా అంబటి నివాసంపై జరిగిన దాడేనన్నారు.
- అంబటి ధైర్యానికి, ఆయన సిద్ధాంతాలకు అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి వెనుక నుంచి వెళ్లిపోవాలని చెప్పిన నేపథ్యంలో తాను వెనుకడుగు వేయబోనన్న ఆయన మనోధైర్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు.
- పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యలతోనే దాడి జరిగిందని, టీడీపీ నేతలు 18 రోజులపాటు పైశాచిక ఆనందాన్ని పొందారన్నారు.
- అంబటి రాంబాబు కుమార్తె మౌనిక మాట్లాడుతూ కష్టకాలంలో అండగా నిలబడి ధైర్యం నింపిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా లీగల్ విభాగం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.
- సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నయనానందకరం... తెప్పోత్సవం

వైభవంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామివారి జలవిహారం

తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెదకాకాని: శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెదకాకాని శివాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఈ వేడుక భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పుష్పమాలలు, విద్యుత్ కాంతులతో శోభాయమానంగా అలంకరించిన హంస వాహనంలో ఆలయానికి ఉత్తర భాగాన ఉన్న మంచినీటి చెరువులో భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి తెప్పోత్సవ వేడుకను భక్తులు తిలకించి తరించారు. గురువారం భ్రమరాంబ విశేష అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం పెదకాకాని పుర వీధులలో అశ్వ వాహనముపై గ్రామోత్సవం మేళ తాళముల నడుమ వైభవంగా జరిగింది. ముందుగా అర్చకులు, వేదపండితులు భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్లకు శాస్త్రోక్తముగా పూజలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు పంచహారతులు ఇచ్చారు. ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పరీక్షలు ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్మీడియెట్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించిన జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

గుంటూరు వెస్ట్: 'ఇంటర్మీడియెట్ విద్యార్థులు అందరూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆకాంక్షించారు. ఇంటర్మీడియెట్ పరీక్షలు ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం రాత్రి స్థానిక కలెక్టరేట్ నుంచి వసతి గృహాల్లో ఉండి ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చారు.

- ఎకడమిక్ లెవెల్‌లో జరిగే ప్రతి పరీక్ష మనల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందనే విషయాన్ని మరచిపోవద్దన్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఉంటాయని అన్నారు.
- జిల్లాలో 87 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మొత్తం 68,898 మంది విద్యార్థులు
- హాజరవుతున్నారన్నారు. వీరందరిలోనూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు టాపర్స్ గా నిలవాలని పిలుపునిచ్చారు.
- ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని ఇప్పటి వరకు చదివిన సబ్జెక్టులను క్షుణ్ణంగా పునఃశ్చరణ చేయాలని సూచించారు. ఎటువంటి భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ రెండు రోజులు ప్రశాంతత పొందాలని చెప్పారు.
- బాగా తెలిసిన జవాబులను ముందుగా రాయడం వల్ల మన మీద మనకు విశ్వాసం పెరుగుతుందని అన్నారు. భవిష్యత్తుకు ఇంటర్మీడియెట్ పరీక్షలు అత్యంత కీలకమని ఎవరు అశ్రద్ధ చేయవద్దని సూచించారు.
- ఇంటర్మీడియట్ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయి పరీక్షలు అనేకం ఉన్నాయని వాటిలోనూ పోటీ పడాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలని, కృషి, పట్టుదల ఉండాలని, అవి జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాయని హితబోధ చేశారు.
- ప్రతి ఒక్కరూ టాపర్‌గా నిలవడానికి ఆలోచన చేయాలని ప్రేరణ కల్పించారు. ఇంటర్మీడియెట్ పరీక్షల్లో గుంటూరు జిల్లా టాప్ ర్యాంకులో నిలవాలని, వసతి గృహాల్లో చదివిన గుంటూరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులలో నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం
(బుధవారం ధరలు)

వచ్చిన బస్తాలు	1,06,635
అమ్మకాలు	1,02,831
నిల్వ	24,592

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–20,000
నంబరు–5	13,500–22,000
341	14,000–23,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,000–19,500
నంబరు–5	13,000–20,500
341	14,000–22,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 – 17,500
బాడిగ–355	14,000 – 24,000
దేవనూరు డీలక్స్	15,500 – 24,500
ఆర్మూర్	13,000 – 16,500
తాలుకాయలు	8,000 – 11,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000–17,000
బాడిగ – 355	14,000–23,000
తాలు	8,500 – 10,500

–కొరిటెపాడు (గుంటూరు)

పసుపు ధరలు
(బుధవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 709

కొమ్ములు : 471 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,700	12,300	10,700

కాయలు : 238 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,700	12,501	10,700

మొత్తం అమ్మకాలు : 531.75 క్వింటాళ్లు

–దుగ్గిరాల

అంబటిపై పథకం ప్రకారమే దాడి

- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి
- గుంటూరులో అంబటి రాంబాబు కుటుంబ సభ్యులకు పరామర్శ

మీడియాతో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్రంలో మౌనిక తదితరులు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) / పట్నంబజారు (గుంటూరు ఈస్ట్) : గుంటూరులోని మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, మౌనిక, మనోజ్ఞలను మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు బుధవారం పరామర్శించారు. విధ్వంసమైన ఇల్లు, కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

●మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ అంబటి రాంబాబుపై ఒక పథకం ప్రకారమే దాడికి ఒడిగట్టారని అన్నారు. గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి, 200 మందితో అంబటి రాంబాబు ఇల్లు, కార్యాలయం వద్దకు వచ్చి విధ్వంసకాండ సృష్టించడం ఏంటని ప్రశ్నించారు.

● ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వమైతే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అమలవుతుందని, కానీ ఈవీఎంల ద్వారా విచిత్రంగా కూటమి ప్రభుత్వంఎన్నికైందని చెప్పారు. ఇంతటి అరాచక ప్రభుత్వాన్ని ఇన్నేళ్ల రాజకీయ చరిత్రలో చూడలేదన్నారు.

●ఈవీఎంలపై ఇటీవల ఒకరూ కూలంకుషంగా చెప్పారని, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఎన్నేసి ఓట్లు పడ్డాయనేది వివరించారని అన్నారు. ఒక నిమిషానికి ఎవరైనా తొమ్మిది ఓట్లు వేయగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈవీఎంలపై ఇప్పటి వరకు ఎల్లో మీడియా నోరు తెరవలేదని, వారికి పేపర్లు ఉన్నాయని, వారి చేతుల్లో మాఫియా ఉందని, డబ్బు ఉందని, మద్యం ఉందని ఆరోపించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, చిత్రంలో అంబటి మురళీకృష్ణ, బాలవజ్రబాబు

●రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థ చంద్రబాబుకు రక్షణగా నిలిచారని ఆరోపించారు.

● 164 సీట్లతో గెలిచి ఏం సాధించారని మండిపడ్డారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటైనా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పదేపదే తప్పులు చేస్తుందని, అయితే ఎల్లో మీడియా ఎందుకు ఇంతగా మౌనంగా ఉంటుందంటే ఒకరికి చైర్మన్ పదవి, ఒకాయనకు గుత్తేదారు పనులు, మరొకరికి వేల కోట్ల ఖరీదు చేసే భూములు అప్పగించారని ఆరోపించారు.

దాడి హేయమైన చర్య...

➡ దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో దాడులు జరుగుతుంటే కూటమి నేతలు వాటిని ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు.

➡ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహిళ అయి ఉండి, మహిళలపై దాడిచేసి, ఒక హింసాత్మక వాతావరణం సృష్టిస్తే కనీసం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.

➡ నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న అంబటి నివాసంపై దాడి హేయమైన చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే టీడీపీ నేతలు, కార్యకర్తలు గుండాలు అంబటి నివాసంపై దాడి చేశారన్నారు.

కార్యక్రమంలో పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గంగాధరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కృపాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల్లో మహిళల ప్రాతినిధ్యం కీలకం

- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు టీవీ రామిరెడ్డి
- మార్చి 7న సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో మహిళా దినోత్సవం

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సంఘం నేతలు

గుంటూరు వెస్ట్: ప్రభుత్వ ఉద్యోగ సంఘాల్లో మహిళా ప్రాతినిధ్యం ఎంతో కీలకమని, వారి సలహాలు, సూచనలు ఎంతో ముఖ్యమని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ రామిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మార్చి 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి రామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల విజయవాడలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర మహిళా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన హేమలతతో పాటు గుంటూరు జిల్లా మహిళా కార్యవర్గం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన షేక్ షబానా సుల్తానాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి పెద్ద రత్తయ్య, నగర శాఖ అధ్యక్షులు కరీముల్లా షా ఖాదరి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, లక్ష్మీనారాయణ, శోభన్ బాబు, అలీసు, వెంకటరమణ, గాయత్రి, హైంద వి.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు తప్పనిసరి

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

పెట్రోల్ బంకు యజమానులతో చర్చిస్తున్న జేసీ

గుంటూరు వెస్ట్: పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు అవసరమైన కనీస సదుపాయాలనైన తాగునీరు, మరుగుదొడ్లు, గాలి మెషిన్ తదితరవి ఉండాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో డిఎస్ఓ కోమలి పద్మతో కలిసి ఐఓసి, హెచ్‌పీసీ, బీపీసీ పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆయిల్ ట్యాంకర్లకు, మొబైల్ బౌజర్లకు తప్పనిసరిగా ఫామ్– ఎఫ్ లైసెన్స్‌లు పొందాలన్నారు. ఖాతాదారులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. బంకుల్లోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెట్రోల్ బంకుల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోల్ బంకు యజమానులు తెలిపిన కొన్ని ఇబ్బందులపై జేసీ సానుకూలంగా స్పందించారు.

కాలుదువ్వితే బహుమతి కొట్టేస్తాయి!

తెలంగాణలో బలంచూపిన పల్నాడు ఎడ్లజత

మేళ్ళచెరువులో బండలాగుతున్న ఇర్లపాడు సర్పంచ్ మంగు రమాదేవి ఏడుకొండలు ఎడ్ల జత

నాదెండ్ల: ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో పల్నాడు జిల్లా ఎడ్ల జత తెలంగాణలోనూ సత్తాచాటాయి. మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణలోని సూర్యాపేట జిల్లా మేళ్ళచెరువులో ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. బుధవారం న్యూకేటగిరి విభాగంలో జరిగిన పోటీల్లో 13 ఎడ్ల జతలు పాల్గొనగా, పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామ సర్పంచ్ మంగు రమాదేవి ఎడ్ల జత 5,367 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాయి. ఎడ్ల యజమానులు రమాదేవి, ఏడుకొండలు రూ.90 వేలు నగదు, షీల్డును నిర్వాహకుల నుండి అందుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ జరిగిన పోటీల్లో పాల్గొన్న ప్రతిసారి ప్రథమ స్థానం సాధిస్తూ విజయపరంపర కొనసాగించింది. ఇప్పటి వరకూ రెంటచింతల, దుర్గి, నాదెండ్లలో జరిగిన పోటీల్లో న్యూకేటగిరి విభాగంలో ప్రథమస్థానంలో నిలిచాయి. గురువారం తెలంగాణ మంచిర్యాలలో జరుగుతున్న న్యూకేటగిరి విభాగంలో పాల్గొననున్నాయి.

క్రిమినల్ కేసుల విచారణ వేగవంతం చేయాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో నమోదైన క్రిమినల్ కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గడువు లోపు చార్జిషీట్లు న్యాయస్థానంలో దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణలో ఎటువంటి ఆలస్యం జరగకుండా సంబంధిత డీఎస్పీలు, సీఐలు, విచారణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గుర్తుతెలియని నేరస్తుల కేసులను తగ్గించేందుకు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని అన్నారు. నమోదైన అన్ని కేసులలో ఈ–సాక్ష్య గుర్తింపు సంఖ్యలు సృష్టించాలని చెప్పారు. దాతలు, దుకాణ యజమానులు, ప్రముఖుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లోనూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. నేర ప్రభావిత ప్రాంతాల్లో రాత్రి బీట్లు బలోపేతం చేయాలన్నారు. రౌడీషీటర్లపై బైండోవర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు.

రామలింగేశ్వరుడికి రూ.10 లక్షల ఆభరణాల సమర్పణ

పెనమలూరు: మండలంలోని యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామికి భక్తులు రూ.10 లక్షలు విలువ చేసే ఆభరణాలను బుధవారం సమర్పించారు. విజయవాడ పటమటకు చెందిన కొడాలి సీతారాం బాబు, ఉషారాణి దంపతులు బంగారపు పూతతో జటాజాతం, నాగాభరణం తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత సంగా నరసింహారావు, ఈఓ ఎన్. భవాని పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ జాయింట్ కమిషనర్ శ్రీ లీల

కొలకలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

తెనాలి టౌన్: మాదకద్రవ్యరహిత సమాజ నిర్మాణంలో ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ జాయింట్ కమిషనర్ యడ్ల శ్రీలీల సూచించారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో శ్రీ భారత్ ఫౌండేషన్, ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామ పురవేదిక వద్ద ఏర్పాటు చేసిన సభలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ యడ్ల శ్రీలీల మాట్లాడారు. డ్రగ్స్ మహమ్మారి దేశ యువతను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వాటి నిర్మూలనకే ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఎక్సైజ్ సూపరిండెంట్ వి.అరుణ కుమారి మాట్లాడుతూ, ప్రజా చైతన్యం తోనే మత్తు పదార్ధ రహిత సమాజాన్ని నిర్మించుకోగలమని అన్నారు. ఏఈఎస్ మారయబాబు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి విక్రయాలు, సేవనం వివరాలు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరారు. పొన్నెకంటి చక్రవర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించిన సభలో తెనాలి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.వి. చలం, ఎక్సైజ్ ఈగల్ ఎస్ఐ సునీల్, ఏపీ అసోసియేషన్ సైకాలజిస్ట్ డాక్టర్ కె.శ్రీనివాస్, తన్నీరు కళ్యాణ్ కుమార్, నవజీవన్ బాల భవన్ నిర్వాహకురాలు కవిత, స్క్వేర్డ్ ఇన్‌స్పెక్టర్ నారాయణ తార, యడ్ల శ్రీధర్, గూడూరు చంద్రం, వల్లూరు అజయ్, గ్రామ మాజీ సర్పంచ్ వల్లూరు వరప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు తన్నీరు సుబ్బారావు, 'చిన్నారి స్నేహం' మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నరసరావుపేట ఈస్ట్: విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 2026–27 విద్యా సంవత్సరానికి గాను 25 శాతం ఉచిత ప్రవేశాలకు ఈనెల 20 నుంచి మార్చి 10వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామారావు బుధవారం తెలిపారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న అనాథ, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు పిల్లలు, ఎస్సీ, ఎస్టీ బీసీ, ఓబీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పిల్లలు ఒకటవ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. అర్హులైన వారు తమ ప్రాథమిక వివరాలతో htt p://cre.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు తల్లిదండ్రుల ధ్రువపత్రాలతో పాటు పిల్లల వయసు ధృవీకరణ సమర్పించాలని తెలిపారు. సీబీఎస్ఈ, ఐబీ, ఐసీఎస్ఈ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 ఏప్రిల్ 2 నుంచి 2021 మార్చి 31వతేదీ మధ్య జన్మించి ఉండాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 జూన్ 2 నుంచి 2021 మే 31వ తేదీ మధ్య జన్మించి ఉండాలని స్పష్టం చేశారు. వివరాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయాలు, అలాగే 9849851047, 9963192485 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

బస్సు ఢీకొని ఒకరి మృతి

రోడ్డు ప్రమాదంలో మరణించిన నాగరాజు

అమరావతి: మండలంలోని మునగోడు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మరణించిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం అమరావతి నుండి క్రోసూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు మునగోడు బస్టాండు సెంటర్ సమీపంలో బెల్లంకొండ మండలం వెంకటాయపాలెంకు చెందిన పాదిలి నాగరాజు (32) రోడ్డుదాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. సుమారు 50 అడుగుల దూరం ఈడ్చుకుని పోవటంతో నాగరాజు అక్కడిక్కడే మరణించాడు. ప్రమాద సమాచారం తెలుసుకున్న అమరావతి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నాగరాజు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం అమరావతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదకారణమైన ఆర్టీసీ బస్‌ను అమరావతి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతుడు నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కొత్త పెన్షన్ రూల్స్ లబ్ధి చేకూర్చేవిగా ఉండాలి

ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాని డిమాండ్

సత్తెనపల్లి: కొత్త పెన్షన్ రూల్స్ ఉద్యోగులకు లబ్ధి చేకూర్చేవిగా ఉండాలని ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ఎమ్ సుభాని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు కొత్త పెన్షన్ రూల్స్–2026 లో ముసాయిదా విడుదలలో భాగంగా 1980 నుంచి ఉన్న వాటిని కాకుండా, 33 ఏళ్ళ సర్వీసు నిండితే పబ్లిక్ ఇంటరెస్ట్ దృష్ట్యా రిటైరవ్వమని తెలియజేసే అధికారం, జీత నష్టం, సెలవు కాలాన్ని పెన్షన్ లెక్కింపునకు పరిగణనలోకి తీసు కొనబడదనే అంశం ఇబ్బంది కలిగించేలా రూపొందించటం తగదన్నారు. ముసాయిదా నిర్మాణంలో వ్యతిరేక అంశాలను చేర్చితే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి పెద్ద ఎత్తున ఉద్యమకార్యాచరణ రూపొందిస్తామన్నారు. కొత్తచట్టాలు, ముసాయిదాలు ఎప్పుడూ పాతవాటికంటే మెరుగ్గా ఉండాలి కాని, ఉన్నవాటిని హరించే విధంగా ఉండకూడదన్నారు.

హైడ్రోపోనిక్స్ సాగు పద్ధతులతో రైతులకు మేలు



హైడ్రోపోనిక్స్ సాగు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వీసీ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి

బాపట్ల: హైడ్రోపోనిక్స్ (మట్టి లేని) సాగు.. నేటి స్మార్ట్, సుస్థిర వ్యవసాయ పద్ధతులు రైతులకు ఎంతో మేలు చేస్తాయని ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి పేర్కొన్నారు. బాపట్లలోని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో హైడ్రోపోనిక్స్ మట్టి లేని సాగు నేటి స్మార్ట్, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి మాట్లాడుతూ ఈశిక్షణ శిబిరంలో 13మంది కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొనటం సంతోషకరమన్నారు. రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించటం ఉపయోగకరమన్నారు. హైడ్రోపోనిక్స్ మట్టి లేని సాగు వల్ల తక్కువ నీటి వినియోగంతో పంటను పండించుకోవచ్చని, అందువల్ల రైతులు మంచి ఆదాయం పొందేందుకు అవకాశం ఉందని చెప్పారు. యూనివర్సిటీ పరిధిలోని 18 కాలేజీలు 33 పరిశోధన కేంద్రాల్లో ఈ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ ఎ.మణి, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ జి.శివనారాయణ, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.ప్రసన్న రాణి, అసోసియేట్ డీన్ డాక్టర్ ఈఈ స్మిత్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ కృపావతి, డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఎస్.విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాయలంలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయని ఏఎన్‌యూ పీజీ కోర్సుల సమన్వయకర్త ఆచార్య మన్నం సుబ్బారావు పేర్కొన్నారు. పీజీ ప్రొఫెషనల్, ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లోని అన్ని కోర్సుల్లోని విద్యార్థులకు ఈ పరీక్షలు జరుగుతున్నాయన్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని మణిపాల్ హాస్పిటల్ ది బెస్ట్ కస్టమర్ సర్వీస్ ఇన్ హెల్త్ కేర్ అవార్డు గెలుచుకున్న ఆసుపత్రి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫన్ అండ్ జాయ్ సంస్థ, వరల్డ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ కాంగ్రెస్ సహకారంతో ఈ అవార్డును ముంబయి నగరం తాజ్‌ల్యాండ్స్ ఎండ్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ జె.రామాంజనేయరెడ్డి స్వీకరించారని పేర్కొన్నారు. రోగి క్షేమమే ప్రధానంగా వైద్యసేవల్లో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు, హెల్త్‌కేర్ రంగంలో అగ్ర వైద్య సేవలు అందిస్తున్నందుకు ది బెస్ట్ కస్టమర్ సర్వీస్ ఇన్ హెల్త్‌కేర్ అవార్డు లభించిందని తెలిపారు. మణిపాల్ ఏఏహెచ్ఆర్‌పీపీ అక్రిడిడేషన్ పొందిందని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సీఎం పర్యటనలో లోపాలు రానివ్వద్దు

అధికారులకు కలెక్టర్ కృతికా శుక్లా దిశానిర్దేశం

వినుకొండలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్

నరసరావుపేట: ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలతో ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 21న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండలో పర్యటిస్తున్న నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర పర్యటనలో భాగంగా వినుకొండలోని ఎన్ఎస్‌పీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న ప్రజా వేదికను సర్వాంగ సుందరంగా సిద్ధం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో సభావేదిక వద్ద ఆకర్షణీయమైన స్టాళ్లు ఏర్పాటు చేయాలన్ని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా డీఆర్‌డీఏ ద్వారా రూ.100 కోట్లు, మెప్మా ద్వారా రూ.50 కోట్లు రుణాలు ఇప్పించాలని ఎల్‌డీఎంకు సూచించారు.

ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

ఈ నెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో ఎస్పీ కృష్ణారావు భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణ, హెలీప్యాడ్ వద్ద, సభా ప్రాంగణాన్ని, ప్రభుత్వ వైద్యశాలను, పలు ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్పీతో పాటు ఆర్డీవో మధులత, పట్టణ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

FINANCIAL SERVICES

■ శింగో కంపెనీ:లోన్స్, ప్రాపర్టీ లోన్స్, ప్రాజెక్ట్ లోన్స్, పర్సనల్ లోన్స్, అగ్రికల్చర్ ప్రాజెక్టు లోన్స్, బిజినెస్ టేక్ ఓవర్ లోన్ & లోన్ ఏజెంట్ కావలెను. జీతం+కమీషన్. ✆ 9050130793

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు లో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు.తీసుకుంటాం ✆ 83338 33368

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు. కొనబడును సంప్ర॥✆ 87907 41166

WANTED

■ Saripudi Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CRE's and Service Advisors, Both freshers and experienced candidates can apply. Attractive Salary + incentives. Interview on 23-02-2026. ✆ 7799960199, 149

■ మార్టూరు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. ఫ్రీ రూం + సబ్సిడీ క్యాంటీన్ కలదు. సంప్ర॥ 70139 99435, 8897169133

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు సీనియర్ సివిల్ ఇంజనీర్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 50,000/– నుండి 60,000/– వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: సివిల్ ఇంజనీరింగ్, వయస్సు: 30సంవత్సరములు పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించవగలరు. ఫోన్ నెంబర్ : 8978480429

■ గుంటూరు బస్‌స్టాండ్ ఎదురు Office నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul: 10th-డిగ్రీ, జీతం: 8500 - 9000/- టైం: 9.00 AM- 5.30 P.M. ✆99893 98775

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. అ: 10th-డిగ్రీ, జీ:13000 - 15000/- + ఇన్సెంటివ్స్ సంప్ర: 9381801860, 7995533679

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు : సీనియర్ బ్యాచ్ ఇన్‌ఛార్జ్‌లు, పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 25సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు మధ్య ఉండవలెను. నెలకు 18000/– వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9248722246

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/– నుండి 21000/– వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 8978480435

■ గుంటూరులో గల ఎటుకూరు, బొంతపాడు నందు జాబ్ చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. సంప్ర॥ ✆ 8367460999, 8367490999

■ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, వ్యాపారస్తులు, గృహిణీలు టీచర్స్ కావలెను. వయస్సు :45 to 65 yrs సంప్ర ✆ 98853 08538

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10,000 నుండి 13000/– వరకు ఇవ్వబడును.(ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 9248733340

■ శ్రీ లక్ష్మీహోంకేర్ సంస్థ Hyd నందు వృద్దులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీ కేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు, కావలెను. జీ: 18,000 to 30,000. రూం+మీల్స్ ఫ్రీ. 9347148051

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారు తెలిపిన రీతి ... చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంకు అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దని పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

మలేరియా ల్యాబ్ పరిశీలన

దుగ్గిరాల: ఈమని గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మలేరియా ప్రయోగశాలను బుధవారం సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్ పరిశీలించారు. కీటక జనిత వ్యాధుల తీవ్రత, క్షేత్రస్థాయిలో మలేరియా రక్తపూతల నమూనాలు ఏ విధంగా ఆరోగ్య సిబ్బంది సేకరిస్తున్నారని పరిశీలించామని ఆయన తెలిపారు. ల్యాబ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించామని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి గ్రామీణ సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ అసిస్టెంట్ తుల్లిమిల్లి వెంకటేశ్వరరావు, సయ్యద్ మున్నీ పాల్గొన్నారు.

మట్టి నమూనాల తనిఖీ

ఫిరంగిపురం: మండల పరిధి నుదురుపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నమోదు అవుతున్న రైతుల విశిష్ట నమోదు పద్ధతిని బుధవారం జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు అందజేసి ఆమె ఆమె మాట్లాడారు. పొలం ఉన్న ప్రతి రైతు వ్యవసాయ సహాయకుల ద్వారా ఏపీఎఫ్ఆర్ యాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. నమోదు చేయించుకోలేకపోతే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు అనర్హులవుతారని చెప్పారు. పొలం ఉన్న ప్రతి రైతుకు విశిష్ట నమోదు తప్పనిసరి అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సేకరిస్తున్న మట్టి నమూనాలను తనిఖీ చేసి తగిన సూచనలు అందజేశారు. ఆమె వెంట ఏవో జె.వాసంతి, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

వ్యక్తిగత దాడులు సరికాదు

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల మత విద్వేష చర్యలకు గురైన కోవాబన్ విక్రేత వలికి మద్దతుగా సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగతంగా ఒకరిపై మతోన్మాద కోణంలో దాడి చేయడం సరైనది కాదని విమర్శించారు. రొట్టలు కల్తీ అని యాగీ చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేష్ వలికి అండగా నిలబడడంతో పాటు, జరిగిన సంఘటనను ఖండించడం ఆహ్వానించదగ్గ విషయని తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, నవీన్ ప్రకాష్, సుందరరావు, రాఘవయ్య, పీరు సాహెబ్, బక్కిరెడ్డి, రామకృష్ణ, విజయబాబు, మేరి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

కొల్లిపర: మండల పరిధిలోని గుదిబండి వారి పాలెం గ్రామంలో కొలువైన కనకదుర్గమ్మ తల్లి అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం వైభంగా నిర్వహించారు.ఆలయంలో ఉదయం వేద పండితులు గణపతి, నవగ్రహ, దుర్గాదేవి హోమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్ని కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పొంగలి, గాజులు, పసుపు, కుంకుమ సమర్పించి వారి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ వారు ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు.

త్వరలో అంగలకుదురు చెరువు అభివృద్ధి

తెనాలిరూరల్: మండలంలోని అంగలకుదురు గ్రామంలోని చెరువు అభివృద్ధి పనులను త్వరలో చపట్టనున్నారు. నాలుగెకరాల చెరువును కేంద్రం నిధులు రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు చేసేందుకు అంచనాలను సిద్ధం చేశారు. ఈ క్రమంలో డ్వామా పీడీ పి.శంకర్‌జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్, ఇతర అధికారులు బుధవారం పరిశీలించారు. చెరువు చుట్టూ బెంచీలు ఏర్పాటు చేయడం, పార్కు, సోలార్ లైటింగ్ వంటివి ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

తెలుగులో తీర్పు చెప్పిన న్యాయమూర్తి

తెనాలిరూరల్: తెనాలిలో న్యాయమూర్తి శుక్రవారం తెలుగులో తీర్పు చెప్పారు. తెనాలి రెండో అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) పల్లగాని రాజశేఖర్ క్రిమినల్ కేసుకు సంబంధించిన తీర్పును తెలుగులో చెప్పారు. కొల్లిపర పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబరు 197/2021కు సంబంధించిన కేసు బుధవారం విచారణకు వచ్చింది. సాక్షాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.

కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు నాగమల్లేశ్వరి, సువర్ణకుమారిలతో కలిసి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం యాజమాన్యం నిర్లక్ష్యానికి కార్మికులు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నా పాలకవర్గ పార్టీలు స్పందించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో శారద, అన్నమ్మ, రిబ్కా, నవనీతమ్మ, కాసమ్మ కూర్చొన్నారు. కార్యక్రమంలో సుభాని, వై.సాంబశివరావు, అంకయ్య, డి.నాగేశ్వరరావు, ఆశీర్వాదం, ఇశ్రాయేల్, ఖాసిం, హగ్గయ్య, దేవరాజు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను అడ్డుకున్న సీపీఎం నాయకులు..

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం స్మార్ట్ విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తున్న యువకులను సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఇంటి యజమానులకు తెలియకుండా పాత మీటర్లను తొలగించి కొత్తగా స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు. దీంతో ఇంటి యజమాని సీపీఎం నాయకులకు తెలియజేయడంతో ఆ ప్రాంతానికి వెళ్లి అడ్డుకున్నామని సీపీఎం జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య తెలిపారు. స్మార్ట్ మీటర్లు ఆదాని కంపెనీకి ఇచ్చారని.. దీని వల్ల విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగే అవకాశముందని అన్నారు. స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడానికి ఎవరైనా వస్తే వారిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, గోవిందు, సత్యనారాయణ, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం పుష్కర ఘాట్‌ల శుభ్రం

సీతానగరం వద్ద వ్యర్థాలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం పుష్కర ఘాట్‌ల వద్ద బుధవారం వీవీఐటీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వదినాన పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మెట్లమీద, నదిలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు వదిలారని అన్నారు. దీంతో పర్యాటకులకు ఇబ్బంది కలుగజేస్తోందని తెలిపారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించామని.. తడి, పొడి చెత్తలను ఎలా వేరు చేయాలి.. వాటి ద్వారా కలిగే లాభాలను వివరించామని అన్నారు. సుమారు 300 కేజీల వ్యర్థాలను తొలగించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీవీఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్–9 కో ఆర్డినేటర్ సుధాకర్, వాష్ ఇనిస్టిట్యూట్ ఐఈసీ కో ఆర్డినేటర్ సురేష్, శానిటేషన్ సెక్రటరీలు, వివిధ సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ షేక్ సలీమ్ బాషా, జి.లింగేశ్వరరెడ్డి

మంగళగిరి టౌన్: రానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీమ్ బాషా, గుంటూరు జోన్–3 పాఠశాల విద్యాప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.లింగేశ్వరరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళగిరి మండల పరిధిలోని చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం వారు పరిశీలించారు. పాఠశాలలోని గణిత, సైన్స్ ల్యాబ్‌ల్లో విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక గురించి తెలుసుకుని విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులకు అడ్వాన్స్‌గా పాఠాలు బోధించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న భవిత కేంద్రాన్ని పరిశీలించారు. బుద్ధిమాంద్యము గల పిల్లలు తమ పనులు తాము చేసుకునే విధంగా శిక్షణ ఇవ్వాలని.. ఇలాంటి వారిని ప్రేమతో ఆదరించి బోధించాలని తెలియజేశారు. విద్యార్థుల వసతి విషయంలో రాజీ పడవద్దని పేర్కొన్నారు.

మొరాయించిన విద్యుత్ మోటార్లు

నిలిచిపోయిన తాగునీటి సరఫరా

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని పోలకంపాడు ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే విద్యుత్ మోటార్లు మొరాయించడంతో మంగళవారం సాయంత్రం, బుధవారం పూర్తిగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పోలకంపాడు కొండపై గల 90 వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్‌లో నీటిని నింపేందుకు ఉండవల్లి సెంటర్ తాడేపల్లి వెళ్లే రహదారిలో బకింగ్‌హామ్ కెనాల్ ఒడ్డున విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేశారు. షార్ట్ సర్క్యూట్‌తో మోటార్లు కాలిపోవడంతో ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేయలేకపోయారు. మంగళవారం మధ్యాహ్నం ట్యాంక్‌కు వాటర్ నింపేందుకు మోటర్ ఆన్ చేయగా అప్పటికే మోటార్లు కాలిపోయి ఉన్నాయి. గమనించి వాటర్ సప్లయ్ సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియజేయగా బుధవారం ఉదయం మరమ్మతులకు పంపించారు. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు కూడా మోటార్లకు మరమ్మతులు అవ్వలేదు. కార్పొరేషన్ అధికారులు గురువారం ఉదయం తాగునీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ ఓవర్‌హెడ్ ట్యాంక్ ద్వారా ఉండవల్లిసెంటర్ నుంచి పోలకంపాడు, సంజీవయ్య నగర్ వరకు తాగునీరు సరఫరా అవుతుంది. ఇక్కడ ఉన్న నివాసాలన్నీ కొండ ప్రాంతంలో ఉండడంతో చేతి బోర్లు కూడా సరిగా పనిచేయడం లేదు. కార్పొరేషన్ అధికారులు కనీసం ట్యాంకర్లను కూడా పంపించకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

దుగ్గిరాల: విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నిమిత్తం గురువారం చిలువూరు గ్రామంలో విద్యుత్ సరఫరా ఉండదని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేళం అనిల్‌బాబు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు, అమీనాబాద్ గ్రామాల్లో గురువారం మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆశాఖ ఏఈ దుర్గాప్రసాద్ బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

మేడికొండూరు: విద్యుత్ షాక్‌కు గురై గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన మేడికొండూరు మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పేరేచర్ల జంక్షన్ నుంచి నరసరావుపేట బైపాస్ రోడ్డులోని పొగాకు కంపెనీ ఎదురుగా గల బ్రిక్స్ కంపెనీలో గుర్తుతెలియని వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మరణించినట్లు తెలిపారు. మృతుని వయస్సు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు 86888 31380 నంబర్‌ను సంప్రదించాలని ఎస్సై ఖాజీబాబు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయాన్ని సాగుచేయాలి

కొల్లిపర: రానున్న భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయం .. ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా యావత్తు భారత దేశంతో పాటు ప్రతి దేశంలో గుర్తింపు పొంది... రైతులు ఆచరించే విధంగా వ్యవసాయం ముందుకు సాగాలని ఫ్రాన్స్ దేశానికి చెందిన, ఫ్రెంచ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సంస్థ నుంచి డా: బ్రూనో డోరిన్, డాక్టర్ క్లేర్ లేపాట్ బృందం సభ్యులు బుధవారం కొల్లిపర మండలంలోని అన్నవరం, మున్నంగి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, ప్రకృతి వ్యవసాయంలో రైతులు ఎటువంటి పద్ధతులు అవలంభిస్తున్నారన్న విషయాలను చర్చించి రైతులను అభినందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువులు వాడటంతో పాటు పలు పంటల విధానాల వల్ల నేల సారం పెరగటంతో పాటు, సంవత్సరం పొడవునా ఆదాయం లభించటంతోపాటు, మానవాళి రసాయనాలు లేని మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉన్నామని తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రాజకుమారి, రైతు సాధికార సంస్థ నుంచి యశస్వి ఫ్రెంచ్ ప్రతినిధులకు ఏ గ్రేడ్ ఏటీఎం సూర్యమండల నమూనా గురించి ఫ్రెంచ్ ప్రతినిధులకు వివరించారు.

మసీదు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

తెనాలిఅర్బన్: రంజాన్ నెల ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని 27 మసీదుల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ మొఘల్ ఆహ్మద్ బేగ్ మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికను కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రతిరోజు మసీదుల వద్ద ప్రార్థనలు జరుగుతుంటాయని, ముస్లింలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలిఅర్బన్: ప్రముఖ వ్యాపారి తోటకూర వెంకట సుబ్బారావు 13వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు శ్రీకనకదుర్గమ్మ దేవస్థానం కమిటీ డైరెక్టర్ తోటకూర వెంకట రమణరావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీశివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి వారి అన్నదాన కేంద్రంలో బుధవారం పేదలకు అన్నదానం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను మాట్లాడుతూ పేద పిల్లలకు విద్యను అందించాలనే ఉద్దేశంతో గంగానమ్మపేటలో ఆయన హైస్కూల్‌ను నిర్మించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో తోటకూర సత్యనారాయణ ప్రసాద్, తోటకూర హరీష స్వామి కుమార్, హేమశ్రీకృష్ణ, బాబురావు, శ్రీనివాసరావు, బుజ్జి, అకేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి పోస్ట్‌మార్టం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలో నివాసం ఉండే ఏఎన్ఎమ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులకు అవగాహన లేక ఫిర్యాదు చేయలేదు. దీంతో బంధువులు సూచనల మేరకు తల్లి ఫిర్యాదు చేయడంతో తుళ్లూరు పోలీసులు బుధవారం తాడేపల్లి కత్తులపేటలోని శ్మశానవాటికలో పోస్ట్‌మార్టం నిర్వహించారు. సేకరించిన వివరాల ప్రకారం .. తాడేపల్లి పట్టణ పరిధిలోని పోలీస్‌స్టేషన్ వద్ద నివాసం ఉండే సాతుపాటి శ్యామల(51) తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎమ్‌గా పనిచేస్తున్నారు. 2025 డిసెంబర్ 2వ తేదీన అనంతవరంలో విధుల నిమిత్తం వెళుతుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఆ సమయంలో శ్యామలకు కాలు విరిగింది. ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2026 జనవరి 11వ తేదీన మృతి చెందారు. ఘటనపై బంధువుల సూచనల మేరకు శ్యామల తల్లి సామ్రాజ్యం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో తుళ్లూరు ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య పర్యవేక్షణలో ప్రభుత్వ వైద్యులు పోస్ట్‌మార్టం నిర్వహించి ఘటనపై విచారణ చేపట్టారు.

శ్రీనివాసరావుకు ఘనంగా నివాళులు

నివాళులు అర్పిస్తున్న వేణుగోపాల సోమిరెడ్డి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని కేఎల్ రావు కాలనీలో నివాసం ఉండే రావాడి శ్రీను(45) బుధవారం మృతిచెందారు. వైఎస్సార్ సీపీ కేఎల్ రావు కాలనీ 19వ వార్డు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రావాడి కోటేశ్వరరావు తండ్రి శ్రీను వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. ఇటీవల అనారోగ్యం కారణంగా శ్రీను మృతిచెందడంతో పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి వారి ఇంటికి వెళ్లి శ్రీను భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి మేకా వెంకటరామిరెడ్డి, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు చిలుకోటి శ్రీనివాస మధు, 19వ వార్డు అధ్యక్షులు చిన్నం అనిల్, నాయకులు కాజా వెంకటకృష్ణ, సుదర్శనరావు, ఏసుపోగు రవిరాజు, ఏలూరి రాజు, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ-లాటరీ విధానంలో రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

రైతులకు రిటర్నబుల్ ప్లాట్ పత్రాలు అందజేస్తున్న సీఆర్డీఏ అధికారులు

తాడికొండ: రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన 7 గ్రామాలకు చెందిన రైతులకు బుధవారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో ఈ–లాటరీ విధానంలో 151 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 80 నివాస ప్లాట్లు కాగా 71 వాణిజ్య ప్లాట్లు. మొత్తం 77 మంది రైతులు, భూ యజమానులకు ఈ–లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించారు. ఉండవల్లి, పెనుమాక, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలె, రాయపూడి, వెంకటపాలెం, మందడం గ్రామాలకు చెందిన రైతులకు ఈ–లాటరీ నిర్వహించగా 31 రెసిడెన్షియల్, 22 కమర్షియల్ ప్లాట్లు మొత్తంగా 53 ప్లాట్లను మెట్ట(డ్రై) భూములిచ్చిన రైతులకు.. 41 రెసిడెన్షియల్, 44 కమర్షియల్ ప్లాట్లు మొత్తంగా 85 ప్లాట్లను జరీబు భూములిచ్చిన రైతులకు.. ఉండవల్లిలో సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ఏడుగురు రైతులకు 13 ప్లాట్లను(జరీబు) సీఆర్డీఏ అధికారులు కేటాయించారు. లాటరీ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రొవిజనల్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు మాట్లాడుతూ.. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించారో వివరించడానికి జీఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామని అన్నారు. కార్యక్రమంలో సీఆర్డీఏ ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏజీ చిన్నికృష్ణ, ఎం.శేషిరెడ్డి, కేఏస్ భాగ్యరేఖ, బి.సాయి శ్రీనివాసనాయక్, సీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రతిభ

పూణేలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ఫిరంగిపురం: ఆగస్త ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సాంసంగ్ వారు ఈనెల 17, 18న పూణేలో నిర్వహించిన జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్‌లో మండలంలోని వేములూరిపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఇ.జ్యోతిర్మయి, బి.అనుశ్రీలు పాల్గొని అవార్డు అందుకున్నట్లు పాఠశాల హెచ్ఎం లింగంశెట్టి సాంబయ్య బుధవారం తెలిపారు. వారికి పూణేలోని చాంధీఫామ్స్‌లో బుధవారం నిర్వహించిన జాతీయస్థాయి ఎగ్జిబిషన్‌లో ఖరాడ్కర్, ఇంటర్నేషనల్ స్కిల్‌టెక్ యూనివర్సిటీ పూణే, రాజేష్‌కృష్ణన్ సాంసంగ్ సెమీకండక్టర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, ధృమేత్‌వ్యాస్, లీడ్ సీఎస్ఆర్ సాంసంగ్ సెమీ కండక్టర్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని చెప్పారు. వారికి గైడ్ టీచర్‌గా పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు వీఎస్ రామాంజనేయులు వ్యవహరించారని అన్నారు. విద్యార్థులను ఫోన్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డీఈవో సలీంబాషా, డీఎస్‌వో గౌస్‌మీరా, ఉపాధ్యాయులు అభినందించారని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రజలు వ్యతిరేకించాలి

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు పాశం రామారావు

పెదకాకాని: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పెట్టుబడిదారులకు రాయితీలు, ఇచ్చి సామాన్య ప్రజలపై భారాలు మోపేదిగా ఉందని, ఈ బడ్జెట్‌ను ప్రజలంతా వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. పెదకాకాని సుందరయ్య కాలనీలో బుధవారం పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఉల్లంగుల శివయ్య అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ గత బడ్జెట్‌తో పోలిస్తే కీలకమైన వ్యవసాయ రంగానికి గ్రామీణ అభివృద్ధికి విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గించారని చెప్పారు. ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన విధంగా సూపర్ సిక్స్ పథకాల్లో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000, ఆడబిడ్డల నిధికి నెలకు రూ.1,500, ఎస్సీ, ఎస్టీ బీసీలలో 50 ఏళ్ల దాటిన వారికి పెన్షన్ సంబంధించి చేసిన వాగ్దానాలకు నిధులు కేటాయింపు లేదన్నారు.

ఆత్మ పరిశీలన చేసుకోవాలి

వాక్యోపదేశం చేస్తున్న ఫాదర్ కరుణాకరరెడ్డి, విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి

ఫిరంగిపురం: తపస్సు కాలంలో ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలని కొల్పింగ్ యూత్‌సెంటర్ డైరక్టర్(గుంటూరు) ఫాదర్ తుమ్మా కరుణాకరరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాల ఏసుదేవాలయంలో విభూది బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ కరుణాకరరెడ్డి వాక్యోపదేశం చేస్తూ 40 దినాలు తపస్సు కాలంలో ప్రతి మానవుడు ప్రార్థన చేసుకోవాలని, దాని ద్వారా పాప ప్రక్షాలన జరుగుతుందని చెప్పారు. తపస్సు కాలం అనగా దేవుని అనుగ్రహకాలమన్నారు. ఈ సమయంలో దేవుని స్వరమును అంగీకరించే విధంగా దేవుని మాటను విని పశ్చాత్తాపం చెందాలని చెప్పారు. ఈ కాలంలో హృదయపరివర్తన చెందాలని దాని ద్వారా భగవంతుడికి సన్నిహితంగా ఉంటామని వివరించారు. అనంతరం దివ్య పూజాబలి నిర్వహించి క్రైస్తవులకు విభూదిని అందజేశారు. కార్యక్రమంలో బాల ఏసుదేవాలయ విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి, సహాయక గురువులు ఫాదర్ కె.సాగర్, ఫాదర్ డి.చంద్రశేఖర్,(మార్నింగ్ స్టార్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్) డికెన్ బ్రదర్ ఎం.జోసఫ్‌కిరణ్, సెయింట్ ఆన్స్ సిస్టర్స్, గుడిపెద్దలు, మరియదళ సభ్యులు, కథోళిక క్రైస్తవులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు మార్గదర్శి పండా కోటేశ్వరరావు

తెనాలి: నిజాయితీ, నిబద్ధత, విలువలతో కూడిన వృత్తి జీవితాన్ని గడిపిన ఆదర్శ న్యాయవాది పండా కోటేశ్వరరావు ధన్యజీవిగా పలువురు న్యాయవాద ప్రముఖులు నివాళి అర్పించారు. పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది స్వర్గీయ పండా కోటేశ్వరరావు శతజయంతి వేడుకను బుధవారం స్థానిక ముత్యంశెట్టి పాలెంలో ఘనంగా నిర్వహించారు. సభకు ప్రముఖ చిత్రకారిణి, రచయిత సీతాసుధాకర్ అధ్యక్షత వహించారు. సీనియర్ న్యాయవాది శ్రీరామమూర్తి మాట్లాడుతూ నాటిరోజుల్లో న్యాయవాదులు వృత్తి జీవితంలో నీతి, నిజాయితీ, సభ్యత, సంస్కారం పాటించేవారని గుర్తుచేసుకున్నారు. కోటేశ్వరరావు సంప్రదాయాన్ని విడవకుండా, మూలాలను మరవకుండా న్యాయవాద వృత్తికి నూరుశాతం న్యాయం చేశారని చెప్పారు. గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సామాజిక ఇంజినీర్లుగా వ్యవస్థ పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత న్యాయవాదులదేనని పండా కోటేశ్వరరావు తరచూ చెప్పటమే కాకుండా ఆవిధంగా నడుచుకున్నారని తెలిపారు.

నేటి నుంచి కల్యాణ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తెనాలి: పట్టణ బాలాజీరావుపేట, అయ్యప్పపురంలో ప్రధాన అయ్యప్ప దేవాలయం వార్షికోత్సవం, అక్కడి కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు, ఫాల్గుణ పౌర్ణమి దుర్గమ్మ తిరునాళ్లు ప్రారంభం కానున్నాయి. నిర్వాహకులు దుర్భా హరిబాబుస్వామి బుధవారం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో పోస్టరును ఆవిష్కరించారు. వివరాలను తెలియజేశారు. ఆలయంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీనుండి 27వ తేదీవరకు వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.తొలిరోజున ఉదయం అంకురారోపణ, ధ్వజారోహణ, హోమాలు అనంతరం స్వామివారిని పెండ్లికుమారుని చేసి, శాంతిపూజ చేస్తామని తెలిపారు. 27వ తేదీ వరకు రోజూ ఒక్కో వాహనంపై కళ్యాణ వేంకటేశ్వరుని ఊరేగింపు ఉంటుందని, భక్తులు పాల్గొనాలని కోరారు. మార్చి నెల 2వ తేదీన ఫాల్గుణ పౌర్ణమి దుర్గమ్మ తిరునాళ్ల ఉంటుందని దుర్భా హరిబాబు స్వామి వెల్లడించారు. ఆరోజు ఉదయం పాల పొంగల్లు, పసుపు గౌరీదర్శనం ఆరంభిస్తామని తెలిపారు. దేవస్థానం వద్ద భక్తులు పొంగలి తయారుచేసి అమ్మవారికి సమర్పించాలని కోరారు. అనంతరం సంకీర్తన, లలితా సహస్ర నామ పారాయణ, ఉదయం 10 గంటలకు కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ కళ్యాణం, సాంస్కృతిక ప్రదర్శన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నసంతర్పణ జరుగుతుందని వివరించారు. సాయంత్రం కూచిపూడి భరతనాట్యం తదుపరి అన్న సంతర్పణ ఉంటుందని, రాత్రి 8.30 గంటలకు జూనియర్ డీవీ సుబ్బారావు బృందంతో సత్యహరిశ్చంద్ర పూర్తినాటక ప్రదర్శన ఉంటుందని వివరించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో
మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

● వైరల్

ఫ్యామిలీ పోయెమ్‌కు 30 మిలియన్‌లు!

మిలియన్‌ల కొద్ది వ్యూస్ ఊరకే రావు... ఎంతో కొంత శక్తి ఉండాలి! అలాంటి శక్తి ఈ ఉర్దూ కవితకు ఉంది.

'పాత కాలంలో– ఈ కాలంలో' టాపిక్‌పై తన్వీ జోషి అనే మహిళ చదివిన ఉర్దూ కవిత విని నెటిజనులు 'వాహ్వా వాహ్వా' అంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియోను ఒకేరోజులో 30 మిలియన్‌ల మందికి పైగా వీక్షించడం విశేషం. ప్రముఖ ఉర్దూ కవయిత్రి షబీనా ఆదీల్ రాసిన కవితను కాస్త మార్చి చెప్పింది జోషి.'డబ్బు మనిషిని మారుస్తుందా?'

యస్... అంటుంది ఈ కవిత్వం.

'నడమంత్రపు సిరి నరం మీది కురుపు ఊరకనే ఉండనివ్వదు' అనే సామెత మన తెలుగులో ఉంది కదా!

అకస్మాత్తుగా ధనవంతులైన వారిలో కొందరికి నేల మీద కాలు ఆనదు. గత జీవితాన్ని మరిచిపోతారు. గర్వం తలకెక్కుతుంది... ఇలాంటి వారి గురించి ప్రస్తావించడమే కాదు, పాతతరం కుటుంబ విలువలు, కొత్తతరం కుటుంబ విలువల మధ్య తేడా గురించి చెబుతుంది ఈ ఉర్దూ కవిత.

కవిత్వంలోని పంక్తుల పదును మాట ఎలా ఉన్నా, 'మిజాజ్'లాంటి పదాల ఉచ్చారణకు సంబంధించి సోషల్ మీడియాలో చర్చ జరిగింది. కవిత్వం చదివిన వ్యక్తి ఏఐ–జనరేటెడ్ మోడల్ అని కూడా కొందరు అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఆమె ఏఐ మోడల్ కాదని పంజాబ్ అమ్మాయి అని తెలిసింది.

● సమ్‌థింగ్ స్పెషల్

ఇచట కలలు అమ్మబడును!

'నాకొక కల వచ్చింది తెలుసా!' అని చెబితే... 'బ్రహ్మాండంగా ఉంది. ప్లీజ్...ఆ కలను నాకు అమ్ముతావా' అని అవతలి వ్యక్తి అడిగితే నవ్వుకుంటాం. ఇప్పుడు నవ్వులాటగా అనిపించినా ఒకప్పుడు ఇలాంటి సంభాషణలు సహజంగా జరిగేవి. వన్స్ అపాన్ ఏ టైమ్ కొరియాలో కలల క్రయ, విక్రయాలు జోరుగా సాగేవి. అలనాటి అరుదైన సంప్రదాయానికి తిరిగి ప్రాణం పోస్తోంది కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్...

ఆరవ శతాబ్దంలో కొరియాలో కలల అమ్మకాలు, కొనుగోళ్లు జోరుగా సాగేవి! కలలలో తమకు అదృష్టాన్ని తెచ్చిపెట్టే శకునాలు ఉంటాయని ఒకప్పుడు కొరియాలో బలంగా నమ్మేవాళ్లు. కల గురించి విన్న వ్యక్తి ఆ కల తనకు ప్రయోజనకరంగా ఉంది అని భావిస్తే, తనకు విక్రయించాల్సిందిగా కలలు కన్న వ్యక్తిని అడగవచ్చు. అమ్మడానికి ఆ వ్యక్తి ఓకే అంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. లేదా విలువైన వస్తువు ఏదైనా ఇవ్వవచ్చు.

ఎస్... ఆధారాలు ఉన్నాయి!

'అకాడమీ ఆఫ్ కొరియన్ స్టడీస్ ఆర్కైవ్స్'లో కలల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. ఉదాహరణకు 1900 సంవత్సరంలో తనకు వచ్చిన కలలో డ్రాగన్, పులి కనిపించిన ఒక వ్యక్తి తన కలను అమ్ముకున్నాడు.

డ్రీమ్ అడ్వర్‌టైజింగ్

మెలకువతో ఉన్నప్పుడే కాదు నిద్రలో ఉన్నప్పుడు కూడా కస్టమర్‌లకు చేరువకావడానికి రకరకాల ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నాయి కొన్ని పెద్ద కంపెనీలు. 'వద్దు బాబోయ్' అనుకున్నా ఆ కంపెనీల అడ్వర్‌టైజ్‌మెంట్‌లు కలలలోకి వస్తాయన్న మాట! తరుచుగా వినిపించే, కనిపించే ఆడియో, వీడియో క్లిప్‌ల ద్వారా వినియోగదారుల సబ్‌కాన్షియస్‌లోకి వెళుతున్నాయి బడాకంపెనీల ప్రకటనలు. ఈ కాన్సెప్ట్‌ను 'డ్రీమ్ అడ్వర్‌టైజింగ్' అంటున్నారు. 'డ్రీమ్ అడ్వర్‌టైజ్‌మెంట్స్ రాబోయే కాలంలో పీడకలగా మారనున్నాయి' అని హెచ్చరిస్తున్నారు స్లీప్ ఎక్స్‌పర్ట్‌లు. అమెరికన్ యువతలో 48 శాతం మందికి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన అడ్వర్‌టైజింగ్ కలలు తరచుగా వస్తున్నట్లు ఒక నివేదిక తెలియజేసింది. కోకా–కోలా, యాపిల్, మెక్‌డోనాల్డ్‌లాంటి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన కలలు వస్తుంటాయట. యాదృచ్ఛికంగా ఈ బ్రాండ్‌లకు సంబంధించిన యాడ్స్ పదే పదే చూడాల్సి రావడం, మెమోరీ రీయాక్టివేషన్ వల్లే ఇలాంటి కలలు వస్తాయని చెబుతున్నారు నిపుణులు.

కలలు వేలం వేస్తారు!

కలల వేలానికి సంబంధించి లొంగ్సు పార్క్ ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. తమకు వచ్చిన కలల గురించి ఈ వెబ్‌సైట్ ద్వారా ఇతరులతో పంచుకోవచ్చునని తెలియజేసింది. 'మేము కొనుగోలు చేసిన కల నిజమా కాదా అనేది ఎలా తెలుసుకోవాలి. దానికి ఆధారం ఏమిటి' ఈ ప్రశ్నను చాలామంది పార్క్‌ను అడుగుతుంటారు. 'ఆరోజు నుంచి ఈరోజు వరకు కలలను నిరూపించుకునే ఆధారలేవీ లేవు. అది అసాధ్యం కూడా. ఒకరిపై ఒకరికి విశ్వాసమే ప్రధానం. నిజాయితీ మాత్రమే ప్రధానం' అని చెబుతుంది పార్క్. వెబ్‌సైట్‌లో కొన్ని కీలక పదాలు నమోదు చేస్తారు. ఉదాహరణకు 'పాము' అనే కీవర్డ్ కనిపించింది అనుకుందాం. అది పాము కలకు సంబంధించిన వ్యక్తి గురించి సమాచారాన్ని అందిస్తుంది. పాములు కలలో కనిపిస్తే కొరియన్ సంప్రదాయం ప్రకారం జీవితంలో, కెరీర్‌లో విజయం సాధించబోతున్నారని అర్థం. మంటల్లో ఇల్లు ఉన్నట్లు కల వస్తే కష్టాలు కాలిపోతున్నాయని అర్థం. చెడు శకునాలకు సంబంధించిన కలలు కూడా ఉన్నాయి. పండ్లు ఊడిపోయినట్లు కల వస్తే సన్నిహిత వ్యక్తిని కోల్పోతున్నారని అర్థం.

అత్యవసరంగా డబ్బు అవసరం ఉండడం వల్లే తన కలను విక్రయించినట్లు ఒప్పంద పత్రంలో ఉంది. కొన్నిసార్లు కలలు అమ్మడానికి ఆ కలల యజమానులు అంగీకరించకపోవచ్చు. తమ కలలు రహస్యంగానే ఉండిపోవాలని అనుకోవచ్చు. తమ కలలను ఇతరులతో పంచుకుంటే వాటి శక్తి తగ్గిపోతుందనుకోవడమే దీనికి కారణం.

● లొంగ్సు పార్క్

గతం నుంచి వర్తమానంలోకి...

పన్నెండవ శతాబ్దానికి చెందిన కొరియన్ అధికారిక చరిత్ర 'ది హిస్టరీ ఆఫ్ త్రీ కింగ్‌డమ్స్'లో కలల అమ్మకాలకు సంబంధించిన పురాతన కథలు ఉన్నాయి. అలనాటి ఆ పాత సంప్రదాయాన్ని వర్తమానంలోకి తీసుకు వచ్చింది లండన్‌కు చెందిన కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్.

అలా మొదలైంది...

కొన్ని సంవత్సరాల క్రితం లండన్‌లోని ఒక కేఫ్‌లో తన స్నేహితురాలిని కలిసినప్పుడు మాటల మధ్యలో రాత్రి తనకు కలలో టొమాటో సైజ్ బ్లూ బెర్రీ కనిపించిందని చెప్పింది పార్క్. 'ఎంత మంచి కల! నాకు అమ్మేసెయ్' అని ప్రతిపాదించింది ఆ స్నేహితురాలు. పార్క్ స్నేహితురాలు గర్భవతి. గర్భంతో ఉన్న వారికి బ్లూ బెర్రీ కలలో కనిపిస్తే... పండంటి బిడ్డ పుడతాడని కొరియాలో నమ్మకం! తన కలను అమ్మేసింది పార్క్. హోటల్ బిల్‌ను పార్క్ స్నేహితురాలే చెల్లించడంతో డీల్ పూర్తయింది! 'ఇష్టపూర్వకంగా ఉంటేనే కలల లావాదేవీలు పని చేస్తాయి' అని చెబుతోంది పార్క్. కొన్ని నెలల తరువాత... పండంటి బిడ్డను కన్నట్లు స్నేహితురాలి నుంచి మెసేజ్ వచ్చింది.

దీంతో కొరియన్ సంప్రదాయాలలోని కలల గురించి పార్క్‌కు ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తే కలల వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడానికి కారణం అయింది.

ఆ కలే... అవతార్!

'కలలదేముంది? ఇలా వస్తాయి... అలా పోతాయి' అని రాత్రి కలలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎన్నో కలలు ఎన్నో ఆవిష్కరణలకు కారణం అయ్యాయి. అద్భుతమైన ఆలోచనలు ఎన్నో తనకు కలల రూపంలోనే వచ్చాయని చెప్పారు ప్రసిద్ధ శాస్త్రవేత్త నికోలా టెస్లా. తన ఆత్మకథ 'మై ఇన్వెన్షన్స్'లో కలల ప్రస్తావన ఉంటుంది. చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన 'అవతార్' గురించి పరిచయం అక్కర్లేదు. 'అవతార్' ఐడియా జేమ్స్ కామెరూన్‌కు ఎలా వచ్చింది అనేది ఆసక్తికర విషయం. కామెరూన్ యువకుడిగా ఉన్నప్పుడు రాత్రి ఒక కల వచ్చింది. ఆ కలలో అతడికి మరో లోకం కనిపించింది. బంగారంలా మెరుస్తున్న చెట్లు, అందమైన జీవులతో ఉన్న అద్భుత లోకం ఇది. ఆ కల కామెరూన్‌తో ఉండి చివరికి అవతార్‌లో పండోర ప్రపంచంగా రూపం దాల్చింది. 'పందొమ్మిది సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు నేను కన్న కల అది' అని 'అవతార్' గురించి చెబుతుంటారు కామెరూన్.

● జేమ్స్ కామెరూన్

● నేడు వరల్డ్ ఆంత్రపాలజీ డే

ఆమె అడుగుజాడలు

ఫస్ట్ లేడీ

● ఐరావతి కార్వే

మన దేశంలోని మొట్ట మొదటి మహిళా ఆంత్రపాలజిస్ట్ ఐరావతి కార్వే. జర్మనీలో శిక్షణ పొందిన కార్వే పుణేలోని దక్కన్ కళాశాలలో మానవశాస్త్ర విభాగాన్ని ప్రారంభించారు.

భారతీయ సంస్కృతి, నాగరికత, కులవ్యవస్థపై ఆమె విలువైన రచనలు చేశారు. ఆంత్రపాలజీ అంటే గుర్తుకు వచ్చే మహిళ అయినప్పటికీ కార్వే జీవితం గురించి చాలా విషయాలు తెలియవు. ఈ లోటును పూరించేలా ఆమె మనవరాలు ఉర్మిలా దేశ్‌పాండే, విద్యావేత్త థియాగో బార్బోసాతో కలిసి 'ది రీమార్కబుల్ లైఫ్ ఆఫ్ ఐరావతి కార్వే' అనే పుస్తకం రాశారు.

ఆమెదే రిస్క్

● మధుమాల

అండమాన్, నికోబార్ దీవులలోని ఆదిమజాతి ప్రజలపై పరిశోధన చేసిన ప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్త మధుమాల చటోపాధ్యాయ. అండమాన్ దీవులలో ఫీల్డ్‌వర్క్ చేయడానికి మధుమాలను అనుమతించే ముందు ఆంత్రపాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అక్కడ ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రభుత్వం బాధ్యత వహించదని నిర్ధారిస్తున్న పత్రాలపై సంతకం చేయాలని కోరింది. అయినప్పటికీ ఆమె వెనకడుగు వేయలేదు. అండమాన్, నికోబార్ దీవులలోని వివిధ తెగలపై ఆరు సంవత్సరాలు పరిశోధన చేశారు.

ఫెమినిస్ట్ ఆంత్రపాలజీ

20వ శతాబ్దంలో 'ఫెమినిస్ట్ ఆంత్రపాలజీ' ఊపందుకుంది. పురుషాధిపత్య వాదనలు, వివరణలను సవాలు చేసింది. మన దేశంలో వర్గం, కులం, ప్రాంతాల వారీగా మహిళల స్థితిగతులను అధ్యయనం చేయడంలో ఫెమినిస్ట్ ఆంత్రపాలజీ కీలక పాత్ర పోషించింది. ఉదాహరణకు దళిత మహిళలు పితృస్వామ్య భావజాలానికి మాత్రమే కాకుండా కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయడం గురించి విశ్లేషించింది.

సాక్షి సినిమా

● రథన్, జీవీ సుబ్రహ్మణ్యం, శ్రీ విష్ణు, నయన సారిక, మారుతీ రావు, సుమంత్ నాయుడు

మంచి వేడుకలాంటి సినిమా

- శ్రీ విష్ణు

''విష్ణు విన్యాసం' మూవీ ఫస్ట్ హాఫ్‌కి యువత పిచ్చిపిచ్చిగా కనెక్ట్ అవుతారు. సెకండ్ హాఫ్ ఫ్యామిలీస్‌కి విపరీతంగా నచ్చుతుంది. చివరి 15 నిమిషాలు కుర్రాళ్లకి, కుటుంబ సభ్యులకూ నచ్చుతుంది. మంచి వేడుకలాంటి సినిమా ఇది. తప్పకుండా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు'' అని హీరో శ్రీ విష్ణు తెలిపారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో శ్రీ విష్ణు, నయన సారిక హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'విష్ణు విన్యాసం'. హేమ, శాలిని సమర్పణలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు .జి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న రిలీజ్ కానుంది. బుధవారం నిర్వహించిన ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీ విష్ణు మాట్లాడుతూ– ''ఒంగోలు నేపథ్యంలో మారుతీ రావుగారు ఈ మూవీ తీశారు. 28న అందరూ ఫ్యామిలీతో థియేటర్స్‌కి వెళ్లండి. మీ అందరికీ నచ్చుతుంది'' అని పేర్కొన్నారు. ''ఇది మామూలుగా ఉండే ప్రేమకథ కాదు. చాలా మలుపులు ఉన్నాయి. ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు'' అన్నారు నయన సారిక. ''విష్ణుగారి నుంచి ఎలాంటి అంశాలు కోరుకుంటున్నారో అవన్నీ ఈ సినిమాలో ఉంటాయి'' అని యదునాథ్ మారుతీ రావు చెప్పారు. ''ఫ్యామిలీతో వచ్చి మా విష్ణు చేసే విన్యాసాన్ని థియేటర్స్‌లో ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను'' అన్నారు సుమంత్ నాయుడు .జి. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ రథన్ మాట్లాడారు.

నవ్వులకు క్లాప్

● సత్యదేవ్, ఫరియా, అనిల్ రావిపూడి

ప్రేక్షకులకు కడుపుబ్బా నవ్వులు పంచేందుకు శ్రీకారం చుట్టారు హీరో సత్యదేవ్. ఆయన నటిస్తున్న 15వ సినిమా షూటింగ్ ఆరంభం అయింది. లక్ష్మీ నారాయణ పుట్టంచెట్టి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా కథానాయిక. త్రిశూల్ విజనరీ స్టూడియోస్‌పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రారంభోత్సవానికి డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై, హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ఛాన్ చేయగా, లక్ష్మీ నారాయణ పుట్టంచెట్టి దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ– ''ప్రేక్షకుల పెదాలపై నవ్వులు పూయించే చిత్రం ఇది. త్వరలో రెగ్యులర్ షూట్ ఆరంభిస్తాం. గాయకుడు రామ్ మిరియాల మా సినిమాతో సంగీత దర్శకునిగా మారారు'' అని తెలిపారు. ''సత్యదేవ్‌గారికి ఈ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది'' అన్నారు వంశీ నందిపాటి. 'వెన్నెల' కిశోర్, వైవా హర్ష, ఎస్ఎస్ కాంచి, సురేష్ గురు నటించనున్న ఈ మూవీకి కెమెరా: సుజాత సిద్ధార్థ్, సంగీతం: రామ్ మిరియాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నవీన్ రెడ్డి.

నిర్మాతగా నిత్యా మీనన్

- సమాజాన్ని ప్రభావితం చేసే చిత్రాలకే ప్రాధాన్యం

''సినిమాలు తీయడమంటే కథలు చెప్పడం మాత్రమే కాదు... నాకు అంతకన్నా ఎక్కువ. మనుషుల అంతరంగాన్ని తాకే ప్రక్రియ అది. మన ఆలోచనకు మించిన చోటుకి వెళ్లి, అక్కడి మనుషులను చేరుకోవడం అన్నమాట. అలాంటి సినిమాలు తీయాలన్నది నా ఆకాంక్ష'' అంటున్నారు నిత్యా మీనన్. బాలనటిగా 1998లో కెరీర్ ఆరంభించి, ఆ తర్వాత ఓ పదేళ్లు పలు భాషల చిత్రాల్లో నటించారామె. 'అలా మొదలైంది' (2011)తో తెలుగు పరిశ్రమకు హీరోయిన్‌గా పరిచయమయ్యారు నిత్యా మీనన్. ఇన్నేళ్లుగా మాతృభాష మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ వంటి భాషల్లో కథానాయికగా సినిమాలు చేస్తూ వస్తున్నారు నిత్యా మీనన్. ఇప్పుడు నిర్మాతగా మారుతున్నారు. సొంత బేనర్‌కి 'కేయారీ ప్రొడక్షన్స్' అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని మంగళవారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు నిత్యా మీనన్.

''మనుషులు చేయలేని అద్భుతాలను సినిమాలు సృష్టిస్తాయి. అలాంటి అద్భుతమైన సినిమాలు చేయాలని నటిగా నా కెరీర్ మొదలుపెట్టినప్పుడే అనుకున్నాను. ఇప్పుడు నిర్మాతగా కూడా నా ఆలోచన అదే. సమాజాన్ని ప్రభావితం చేసే కథలు తెరపైకి తీసుకురావాలన్నది నా లక్ష్యం. కథకు, పాత్రలకు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలే ఈ బేనర్ నుంచి వస్తాయి'' అని నిత్య పేర్కొన్నారు. అయితే ఈ బేనర్‌పై నిర్మించనున్న తొలి సినిమా గురించిన వివరాలేమీ ఆమె తెలియజేయలేదు.

● గోపీ అచ్చర, శివాని, సుహాస్, సందీప్ కిషన్, వంశీ, నరేంద్ర రెడ్డి

టీజర్ ఆసక్తికరంగా అనిపించింది

- సందీప్ కిషన్

''కథను నమ్మి సినిమాలు చేసే హీరో సుహాస్. నిజాయితీగా కష్టపడే తను 'హే బల్‌వంత్'తో ప్రేక్షకుల మనసులు మళ్లీ గెలుచుకుంటాడు. ఈ మూవీ టీజర్ చూడగానే నాకు ఆసక్తికరంగా అనిపించింది. సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది'' అని హీరో సందీప్ కిషన్ తెలిపారు. సుహాస్, శివానీ నాగారం జోడీగా నటించిన చిత్రం 'హే బల్‌వంత్'. గోపీ అచ్చర దర్శకత్వంలో బి. నరేంద్ర రెడ్డి నిర్మించిన ఈ మూవీని బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ నెల 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'నాట్ ఏ టైటిల్' పేరుతో నిర్వహించిన ఈవెంట్‌కి సందీప్ కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుహాస్ మాట్లాడుతూ– ''మజిలీ' సినిమాతో నాకు బ్రేక్ వచ్చింది. ఆ టైమ్‌లోనే పెద్ద హీరోయిన్‌తో ఓ సినిమాలో ఆఫర్ వచ్చింది. సెట్‌కి వెళ్లాక.. ఒకాయన 'ఇతన్ని ఎందుకు పిలిచారు?' అన్నారు. కట్ చేస్తే కీర్తీ సురేష్‌గారితో కలిసి 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా చేశాను. నేను గొప్పగా ఫీలైన సందర్భం అది. 'హే బల్‌వంత్'తో నాకు పెద్ద హిట్ వస్తుందని నమ్ముతున్నాను'' అని చెప్పారు. ''ప్రేక్షకులకు వంద శాతం వినోదం అందించే చిత్రం 'హే బల్‌వంత్'. ఈ మూవీపై ఉన్న నమ్మకంతో దర్శకుడు గోపీకి రెండో సినిమాకి అడ్వాన్స్ ఇస్తున్నాను'' అని చెప్పారు వంశీ నందిపాటి. ''ఈ సినిమా విషయంలో ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు ఎంతో సహకరించారు'' అన్నారు బి. నరేంద్ర రెడ్డి. ''తప్పకుండా బ్లాక్‌బస్టర్ అయ్యే సినిమా ఇది'' అని గోపీ అచ్చర, శివానీ నాగారం పేర్కొన్నారు. కెమెరామేన్ మహీ రెడ్డి, సంగీత దర్శకుడు వివేక్ సాగర్, దర్శకుడు సందీప్ రాజ్, నిర్మాత ధీరజ్ మొగిలినేని తదితరులు పాల్గొన్నారు.

నిలకడగా సలీం ఖాన్ ఆరోగ్యం

బాలీవుడ్ దిగ్గజ కథా రచయిత, నటుడు సలీం ఖాన్ (హీరో సల్మాన్ ఖాన్ తండ్రి) అనారోగ్య కారణాలతో మంగళవారం ముంబైలోని లీలావతి ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లీలావతి ఆస్పత్రి వైద్యులు మీడియాతో మాట్లాడుతూ– ''వయసు సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న సలీంగారు మా ఆస్పత్రిలో చేరారు. ప్రాథమిక పరీక్షల తర్వాత ఐసీయూకు తరలించాం. నిపుణులైన డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉంది. అయితే సేఫ్ సైడ్‌గా వెంటిలేటర్‌ను ఏర్పాటు చేశాం. అంతేకానీ, ఎలాంటి ఇబ్బంది లేదు. ఆ వెంటిలేటర్‌ని నేడు తొలగించే అవకాశాలున్నాయి. ఆయనకు బ్లడ్ ప్రెజర్ అధికంగా ఉంది. స్వల్పంగా బ్రెయిన్ హెమరేజ్ (మెదడులో రక్తస్రావం) జరిగింది. దానికి చికిత్స అందించాం. సర్జరీ అవసరం లేదు. కానీ, వయసు రీత్యా పూర్తిగా కోలుకునేందుకు ఎక్కువ సమయం పడుతుంది'' అని పేర్కొన్నారు. సలీం ఖాన్ త్వరగా కోలుకోవాలని పలువురు సినీ ప్రముఖులు, ఆయన అభిమానులు కోరుతున్నారు.

క్రేజీ కల్యాణంలో కీర్తి



● అనుపమ

పెళ్లి చుట్టూ సాగే కథతో పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రంగా 'క్రేజీ కల్యాణం' రూపొందింది. ఈ కల్యాణంలో కీర్తిగా పెళ్లి కూతురి గెటప్‌లో సందడి చేశారు అనుపమా పరమేశ్వరన్. నరేష్ వీకే, అనుపమా పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, 'రాజు వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వంలో బూసమ్ జగన్ మోహన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో అనుపమ పోషిస్తున్న పాత్ర పేరు కీర్తి. మంగళవారం (18.02.) అనుపమా పరమేశ్వరన్ పుట్టినరోజు సందర్భంగా పెళ్లి కూతురి గెటప్‌లో సంతోషంగా డ్యాన్స్ చేస్తున్న కీర్తి లుక్‌ని విడుదల చేశారు. ''పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించాం. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ జరిపాం'' అన్నారు నిర్మాత. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, కెమెరా: శ్యామ్ దూపాటి.

ప్రత్యేక పాటతో ఎంట్రీ

● శ్రష్టి వర్మ

వరుణ్ సందేశ్, సుమన్, సాయి కుమార్, నటరాజ్, వితికా షేరు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞానప్రభ తోట దర్శకత్వంలో మేరం భాస్కర్ నిర్మిస్తున్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా ద్వారా డ్యాన్సర్ అండ్ కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఓ ప్రత్యేక పాటతో వెండితెరపై ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాలోని 'న్యాయం చేయరా దేవుడా..' అనే ప్రత్యేక పాటలో ఆమె నర్తించారు. ఈ సందర్భంగా జై జ్ఞాన ప్రభ తోట మాట్లాడుతూ– ''ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు లేని విధంగా డ్యాన్సర్ అండ్ కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌తో ఎంట్రీ ఇస్తున్నారు. చంద్రబోస్ సాహిత్యం, సునీత గానం ఈ చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న మా సినిమాని త్వరలోనే రిలీజ్ చేస్తాం'' అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: వెంకట హనుమ.

వేసవి సెలవుల్లో....

● రోహన్ రాయ్, అరుణ్

''భర్త మహాశయులకు విజ్ఞప్తి, 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్' చిత్రాల ఫేమ్ మాస్టర్ రోహన్ రాయ్, '35 చిన్న కథ కాదు' సినిమా ఫేమ్ మాస్టర్ అరుణ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'సమ్మర్ హాలిడేస్'. శ్రీకర్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ధీరజ్ మొగిలినేని నిర్మించారు. ఈ సినిమా టైటిల్‌ను బుధవారం ప్రకటించి, మే 1న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ''చిల్డ్రన్ మూవీగా రూపొందిన చిత్రం 'సమ్మర్ హాలిడేస్'. మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే ఒక అందమైన కథతో ఈ సినిమాను రూపొందించారు దర్శకుడు శ్రీకర్. ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సాయి ప్రకాశ్, సంగీతం: సింజిత్ యెర్రమల్లి.

అతి పురాతనం... అత్యంత విశిష్టం
తిరువారూర్ త్యాగరాజ ఆలయం

మనదేశంలో గల శైవ క్షేత్రాలలో కెల్లా అత్యంత విశిష్టమైనది, ప్రత్యేకమైనది, పురాతనమైనదీ తమిళనాడు రాష్ట్రం తిరువారూర్ జిల్లాలో గల త్యాగరాజ స్వామి క్షేత్రం. సువిశాలమైన సన్నిధి, అతి పెద్ద రథం కలిగి ఉండటం ఆలయ ప్రత్యేకత. సుమారు రెండు వేలసంవత్సరాల క్రితం చోళరాజ వంశీయులు నిర్మించిన ఈ ఆలయం భారతీయ శిల్ప కళా విశిష్టతకి నిలువెత్తు నిదర్శనం.

తిరుచిరాపల్లి నగరానికి 120 కిలోమీటర్ల దూరంలో గల తిరువారూర్ త్యాగరాజ స్వామి దర్శనం దివ్యమైన అనుభూతిని కలిగిస్తుంది. అలాగే చోళరాజుల శిల్ప కళా వైభవం సందర్శకులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంది. దేవాలయంలో అడుగు పెట్టడంతోటే చోళ వంశీయుల ప్రాధాన్యత తెలిపే శిల్పసంపద మనకి కనువిందు చేస్తుంది. గణపతి, భూత గణాలు, వారి వెనుక రథం నడుపుతూ చోళరాజు, ఇంకా నిశితంగా గమనించి చూస్తే ఆ రథ చక్రం కింద నలిగి చనిపోయిన ఒక ఆవు దూడ ఉంటుంది. దానికి సంబంధించిన కథని, చోళరాజ వైభవాన్ని, ఆయన శాసనాలను దేవాలయం లోపల చిత్రీకరించారు. అలాగే మహా శైవభక్తులైన అప్పర్ జ్ఞాన సంబంధర్ మాణిక్యవాసగార్ సుందరర్ కావ్యాలను అక్షర రూపంలో గోడల మీద చెక్కారు. తిరువారూర్ త్యాగరాజ స్వామి దేవాలయం లోకి అడుగు పెట్టిన వెంటనే మనకి చోళ సామ్రాజ్యంలోకి ప్రవేశించిన అనుభూతి కలుగుతుంది.

విష్ణువు వక్షభాగంలో శివలింగం

ఇంద్రుడు తాను ఇచ్చిన స్కంద బింబాన్ని తిరిగి అడిగి తీసుకోవడానికి పశ్చిమ గోపురం వద్ద ఇప్పటికీ వేచి ఉన్నాడని నమ్ముతారు. అందుకే ఉత్సవాలలో ఊరేగింపు సమయాలలో త్యాగరాజస్వామి వారి విగ్రహాన్ని పశ్చిమ గోపురం వైపుకి తీసుకు రారు. అలాగే ఈ స్కంద బింబం కదలికలు పాలకడలిలో శేష తల్పంపై యోగ నిద్రలో ఉన్న శ్రీ మహావిష్ణువు ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా భావిస్తారు.

ముచుకుంద రాజు పూర్వజన్మలో వానరుడిగా కైలాసంలో అన్ని చోట్లకీ యథేచ్ఛగా సంచరిస్తుండేవాడు. ఓసారి శివ పార్వతులు ఏకాంతంగా ఉన్నప్పుడు చెట్టు పై నుండి ఆకులు రాల్చుతుండగా చూసిన పార్వతీదేవికి కోపం వచ్చి శపించబోయింది. అప్పుడు శివుడు అనునయించి ఆ వానరుడు భక్తితో మనకి పత్రం సమర్పించాడు కాబట్టి వచ్చేజన్మలో శివభక్తునిగా జన్మిస్తాడని వరమిస్తాడు. ఆ వానరమే ముచికుంద చోళ రాజుగా జన్మించాడని చెప్తారు. త్యాగరాజ స్వామి దర్శనం తరువాత గోపురం నుండి బయటకి వచ్చినప్పుడు పాల కడలిలో యోగ నిద్రలో ఉన్న శ్రీ మహావిష్ణువు, ఆయన వక్షస్థలంలో శివ లింగం దర్శనమిస్తాయి.

రాజ గోపురం వెనకాల పెద్ద గణపతి విగ్రహాన్ని వాతాపి గణపతి సన్నిధి అంటారు. ఈ మహా గణపతి ముందు కూర్చుని కర్ణాటక సంగీతం రాగ చక్రవర్తి ముత్తు స్వామి దీక్షితులు వారు వాతాపి గణపతిమ్ భజే కీర్తన ఆలపించారు. కర్ణాటక సంగీత త్రయంగా జన్మించిన దీక్షితులు, త్యాగరాజ స్వామి, శ్యామ శాస్త్రులు త్యాగరాజ స్వామి ఆలయ ప్రాంగణాలలో కీర్తనలు ఆలపించేవారు. కర్ణాటక సంగీత సామ్రాజ్యంలో త్రిమూర్తులుగా పిలువబడే వీరు తిరువారూర్ లోనే జన్మించారు. గర్భగుడి పక్కనే యమచండికేశ్వర ప్రతిష్ట ఉంది. తిరువారూర్ లో జన్మించిన వారందరు శివ గణనాథులు వారికీ మరణం లేదు ముక్తి పొంది కైలాసానికి వెళ్లేవారు. అందువలన యముడికి పని లేదు. కనుక దేవతలు యముడిని యమ చండికేశ్వరునిగా ప్రతిష్ఠించారు. అందుకే తిరువారూర్ లో జన్మించిన వారికి పునర్జన్మ ఉండదని, నేరుగా ముక్తి పొందుతారని విశ్వాసం.

ఆలయంలో కొలువై ఉన్న సన్నిధి దేవత కమలాంబాల్‌ను చూడటానికి రెండు కన్నులు చాలవనిపిస్తుంది. అమ్మవారిని దర్శనం చేసుకుని బయటికి వస్తే 33 ఎకరాల విస్తీర్ణంలో గల పుష్కరిణి, ఆ పుష్కరిణి మధ్యలో ఒక శివాలయం దర్శనమిస్తాయి. పూజారులు రెండు వారాలకొకసారి పడవలో వెళ్లి ప్రదోష పూజ జరుపుతారు. అప్పుడు భక్తులు కూడా వెళ్లి పూజలో పాలు పంచుకుంటారు. అలాగే త్యాగరాజ స్వామి వారికి నిత్యం జరిపే ప్రదోష పూజకు ముక్కోటి దేవతలూ విచ్చేస్తారని విశ్వాసం.

తిరువారూర్ త్యాగరాజ స్వామి వారి దర్శనం శివభక్తులకే కాకుండా సకల మానవాళికి ఒక అవ్యాజమైన భక్తి భావన కలుగుతుంది. ఈ దేవాలయంలో కూర్చుంటే ఒక మహా సామ్రాజ్యమే సాగిపోవడం అద్భుతమైన రాజనీతి వాటికి నిదర్శనంగా కనిపిస్తున్న అద్భుత శిల్ప సంపద, మైమరిపించే సంగీత సభలు వెరసి మహా శివ సన్నిధి సర్వ మానవాళిపై కురిపించే కరుణా కటాక్షాలకు నిదర్శనంగా నిలుస్తుంది.

- ఈఎస్. మాధవన్

తేనె చుక్కలు

ప్రపంచంలో వెలకట్టలేని సంపదలు రెండే రెండు! ఒకటి మనశ్శాంతి!!
రెండు సంతృప్తి!!!
ఈ రెండింటిని సంపాదించుకున్న వాళ్ళు ప్రతి క్షణం అఖండమైన ఆనందాన్ని అనుభవిస్తారు!
ఇవి... సంపాదించుకోవటానికి కష్టపడక్కర్లేదు.
ఎంతో ఆనందంగా సంపాదించుకోవచ్చు!
కులదైవ (ఇలువేలుపు) నామ స్మరణ చేస్తే చాలు.
ఆ వెలకట్టలేని రెండు సంపదలనూ ప్రసాదిస్తాడు!

● కథానీతి

కడుపు నిండిన వారికి కాదు... డొక్కలు ఎండిన వారికి...

ప్రత్యుపకారం చేసే స్తోమత లేని నిరుపేదలకు, దీనులకు, అభాగ్యులకు చేసే సాయమే భక్తులకు అత్యంత ఫలదాయకమని శాస్త్రాలు బోధించాయి. నీళ్లు తోడి చెరువులో పోయడం అవివేకం, నిష్ఫలమైన కార్యం. నీళ్లు చెట్టుకు పోయాలి లేదా చేనుకు తోడాలి లేదంటే దాహంతో గొంతెండిపోతున్న వారి దప్పిక తీర్చాలి. అదే దేవుడు మెచ్చే మంచి పని. ఉన్నవారికే విందు భోజనాలు పెట్టడమూ అంతే. వారి మానసిక పరిస్థితిని బట్టి కొందరు మెచ్చుకుంటారు. మరికొందరు పెదవి విరుస్తారు. అలా కాకుండా, లేనివారికి పచ్చడన్నం పెట్టినా అది వాడికి పరమాన్నంతో సమానంగా భావిస్తాడు. ఇందుకో చిన్న ఉదాహరణ చూద్దాం...

ఒక ధనవంతుడు గొప్ప విందు ఏర్పాటు చేసి పుర ప్రముఖులనందరినీ ఆహ్వానించాడు. అయితే వాళ్లంతా కూడబలుక్కొని ఏవేవో సాకులు చెప్పి విందుకు రాలేమన్నారు. అందుకతను నిరుపేదలు, వికలాంగులనందరినీ విందుకు తోడుకొని రమ్మని తన సేవకులను పురమాయించాడు. వాళ్లెంతో ఆనందంగా విందుకొచ్చారు. అయినా ఇంకా స్థలముంటే, రాజవీధుల్లోని భిక్షగాళ్లను, కంచెల్లో పని చేసే కూలీలను కూడా పిలవమన్నాడతను. అలా కొత్త ఆహ్వానితులతో విందుశాల, అనుకోని ఆహ్వానంతో నిరుపేదల కడుపులూ నిండాయి. ధనికుని హృదయం కూడా ఆనందంతో నిండిపోయింది.

గొప్ప వాళ్లంతా అహకారంతో తృణీకరించగా, ఆ అవకాశాన్నే అత్యానందంతో పేదలు, నిర్భాగ్యులు, అణగారిన వారికిచ్చిన అద్భుతమైన ప్రేమను వర్ణించిన ఉపమానమిది..

ఇనుప ముక్కను బాగా కాలిస్తే
అందులోకి ఉష్ణం వ్యాపిస్తుంది.
ఆ ఉష్ణం ఇనుపముక్క ఎంతవరకు
విస్తరించి ఉందో అంతవరకు వ్యాపిస్తుంది.
అందులో వేడి కనిపించకపోవచ్చు.
ముట్టుకుంటే చుర్రుమనిపిస్తుంది.

తేనె చుక్కలు

ఆధ్యాత్మికత అనే సరస్సులో
నామం అనే రాయి వేసి శబ్దం చేస్తే
తరంగాలు మొదలవుతాయి!
ఆ తరంగాలు మనసంతా వ్యాపించి శరీరమంతా
నిండిపోతాయి!
ఏ నామాన్నయితే మనం స్మరిస్తున్నామో
ఆ దేవుడికి సంబంధించిన రూపాన్ని
మన మదిలో నిలుపుతాయి.
నామం అనేది ఆధ్యాత్మిక
శబ్ద తరంగం!

యెహోవా నా కాపరి. నాకు లేమి కలుగదు (కీర్తన 23:1). ఆదినుండి సర్వశక్తుడైన దేవుడు మానవునితో సంబంధాన్ని, సహవాసాన్ని కలిగియుండాలని ఆశిస్తున్నాడు. దేవుని సహవాసంలో దొరికే ఆనందం, సంతృప్తి లోకంలో మరెక్కడా దొరకవు. దేవునితో వ్యక్తిగత సంబంధం ఉన్నవాడు ప్రపంచానికి దీవెనకరంగా జీవించగలడు. దావీదు దేవునితో తనకున్న వ్యక్తిగత సంబంధపు ఔన్నత్యాన్ని, సహవాసపు మాధుర్యాన్ని తరచుగా తాను రాసిన కీర్తనలలో ప్రస్తావించాడు. దేవుడు నా బలము, నాకు వెలుగు, నాకు రక్షణ, నా శృంగము, శైలం, నా కోట, నా సహాయకుడు అను మాటలు ఆ మహోన్నత అనుభవాన్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తాయి. దేవునితో అనిర్వచనీయమైన సహవాసాన్ని కలిగినవాడు గనుకనే నా హృదయానుసారుడు అని దేవుని చేత పిలువబడ్డాడు.

విశ్రాంతి, ఆత్మీయ నడిపింపు, ధైర్యము, ఆదరణ, పరిశుద్ధాత్మ అభిషేకం, కృపాక్షేమం, నిత్యరాజ్య ప్రాప్తి మనకు లభిస్తాయి. గాఢాంధకార లోయలో ఒకవేళ నడవాల్సి వచ్చినా ప్రభువు మనలను విడువడు. తన రెక్కల చాటున మనలను భద్రపరుస్తాడు. చిరకాలము ఆయనతో నివసించే పరమభాగ్యం మన సొంతమవుతుంది. మహోన్నతుని తృణీకరించడమంటే వీటన్నిటినీ వదులుకున్నట్టే.

యేసుక్రీస్తు మందను విడనాడే కాపరి కాదు. తాను ప్రేమించిన మందకోసం ప్రాణం పెట్టిన

మంచి కాపరి మనకుండగా...

● సువార్త

మనమంతా గొర్రెలవలే మనకిష్టమైన త్రోవల్లో తప్పిపోయి చెదరిపోయినప్పుడు ప్రేమగల క్రీస్తు మనలను వెతుకుతూ వచ్చి తన భుజాలమీద మనలను మోసి సురక్షిత ప్రాంతంలో మనలను స్థిరపరచి నిత్యజీవాన్ని ప్రసాదించాడు. నిజమైన కాపరి లక్షణాలను యేసు ప్రభువు నిర్వచించాడు, ఋజువుచేశాడు. జీవం గల దేవుని పాదాలను హత్తుకోకపోతే నిర్జీవాన్ని కోరుకొన్నట్టే కదా! (కీర్తన 49:14). రక్షణలేనివారు పాతాళంలో ఓ మందగా యాతన అనుభవిస్తారు. క్షయత వారిని కమ్ముకుంటుంది. జీవాధిపతియైన క్రీస్తు కాపరిగా ఉండాలో లేక శాశ్వత మరణం కాపరిగా ఉండాలో తేల్చుకోవాల్సింది మనమే. మనిషి నిర్ణయమే అతని గమ్యాన్ని నిర్దేశిస్తుంది.

దేవుడు మనకు కాపరిగా ఉంటే సమృద్ధి, కాపరి. నీ దేవుడు నీకు ఏమిచ్చాడు అని ఎవరైనా ప్రశ్నిస్తే 'నా దేవుడు నా కోసం తన ప్రాణాన్నే అర్పించాడు' అని సగర్వంగా గొంతెత్తి చెప్పగలిగే పరమ భాగ్యం మనకు అనుగ్రహించబడింది. క్రీస్తు ప్రభువు మనందరికోసం తన సర్వస్వాన్ని ధారపోసాడు. మన రక్షణార్థం, మన సౌభాగ్యం కోసం దేవుడు సిలువలో తన విలువైన ప్రాణాన్ని త్యాగం చేయడం ద్వారా మనలను కూడా విలువ కలిగినవారుగా మార్చాడు. క్రైస్తవ ప్రపంచానికి సుపరిచితమైన పాట ఉంది. ''మంచి కాపరి మనకుండగా భయమేల ఓ సంఘమా! గొప్ప కాపరి మనకుండగా దిగులేల ఓ సంఘమా! ఆమేన్!

- డా. జాన్ వెస్లీ, క్రైస్ట్ వర్షిప్ సెంటర్

రమజాన్ కాంతులు

ఆకలి పాఠం.. సానుభూతి మార్గం
రమదాన్ ఉపవాసం

ఆకాశపు సంధ్యా వర్ణంలో ఆ వెండి వర్ణపు నెలవంక ప్రత్యక్షమవ్వగానే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 180 కోట్లకు పైగా ప్రజల జీవనశైలి ఒక్కసారిగా ఒక ప్రాచీన లయ వైపు మళ్ళుతుంది. రాబోయే ముప్పై రోజుల పాటు, పగటి గంటలు నిశ్శబ్దంగా మారిపోతాయి. అక్కడ స్పూన్ల శబ్దాలు గానీ, ఉదయపు కాఫీ ఆవిర్లు గానీ వినిపించవు. అక్కడ వినిపించేదల్లా ఒక లోతైన, సామూహిక మౌనం మాత్రమే.

ఇదే రమదాన్. కానీ దీనిని కేవలం ఆహార నియంత్రణగా మాత్రమే చూడటం అంటే ఒక అడవిలోని గొప్పతనాన్ని వదిలేసి కేవలం చెట్లను మాత్రమే లెక్కపెట్టడం లాంటిది. ఇస్లామిక్ సంప్రదాయంలో, ఉపవాసం (సౌమ్) అనేది ఒక శిక్ష కాదు; అది ఒక 'ఆధ్యాత్మిక రసవాదం'. లోపల ఉన్న దైవిక శక్తిని పునరుద్ధరించుకోవడానికి భౌతిక ప్రపంచం నుండి ఉద్దేశపూర్వకంగా విడదీసుకునే ప్రక్రియ ఇది.

ఆత్మ నిర్మాణం

ఈ ప్రయాణం తెల్లవారుజామున, ప్రకృతి నిశ్శబ్దంగా ఉన్నప్పుడు చేసే 'సహర్' భోజనంతో మొదలవుతుంది. ఆ క్షణం నుండి సూర్యుడు అస్తమించి 'ఇఫ్తార్' చేసే వరకు, ఒక ముస్లిం తన అంతరాత్మ అనే గర్భాలయంలోకి ప్రవేశిస్తాడు. ఉపవాసం సారాంశం 'తఖ్వా' అనే భావనలో ఉంది. ఇది దైవ స్మరణలో ఉండే ఒక ఉన్నత స్థితి, ఇది మనిషికి ఆధ్యాత్మిక దిక్సూచిలా పనిచేస్తుంది.

నేటి ఆధునిక ప్రపంచంలో, మనం నిరంతరం వినియోగ సంస్కృతి అనే హోరులో మునిగిపోతున్నాం. రమదాన్ ఇక్కడ ఒక నిర్మాణాత్మక జోక్యంలా పనిచేస్తుంది. శరీరానికి అత్యంత ప్రాథమిక అవసరాలైన ఆహారాన్ని, నీటిని నిరాకరించడం ద్వారా, భక్తుడు తన 'నఫ్స్' (అహాన్ని) అదుపు చేస్తాడు. భౌతిక తృప్తి లేని ఆ శూన్యంలో, ఆత్మ వికసించడానికి చోటు దొరుకుతుంది. ఇది లోతైన 'నియ్యత్' (సంకల్పం) గల సమయం. ఇక్కడ ప్రతి సామాన్యమైన పని కూడా దైవచిత్తానికి అనుగుణంగా మార్చబడుతుంది.

ఒక ఆధునిక 'రీసెట్'

ఆధ్యాత్మిక విషయాలను పక్కన పెడితే, శతాబ్దాల నాటి ఈ సంప్రదాయంలోని గొప్పతనాన్ని సైన్స్ ఇప్పుడు అంగీకరిస్తోంది. శరీర కణాల శుద్ధీకరణ (Autophagy), జీర్ణక్రియకు విశ్రాంతి, మానసిక స్పష్టత వంటి శారీరక ప్రయోజనాలు ఎంతో ఉన్నాయి. అయితే, నిజమైన 'డిటాక్స్' మాత్రం భావోద్వేగపరమైనది.

రమజాన్ అనేది వ్యక్తిత్వ నిర్మాణానికి ఒక ప్రయోగశాల. ఇది కేవలం కడుపుతోనే కాదు, నాలుకతో (అబద్ధాలు, చాడీలు మానేయడం), కళ్ళతో (దురాశను వదలడం) మరియు హృదయంతో (ద్వేషాన్ని తుడిచేయడం) ఉపవాసం ఉండమని కోరుతుంది. ఇది 'ఎమోషనల్ ఇంటెలిజెన్స్'లో 30 రోజుల కఠినమైన శిక్షణ వంటిది.

సానుభూతిలో ఒక పాఠం

పేదరికం గురించి చదవడం వేరు, ఆకలితో కడుపులో కలిగే ఆ ఖాళీతనాన్ని అనుభవించడం వేరు. రమదాన్ అత్యంత శక్తివంతమైన సామాజిక సాధనం ఇదే. ఉపవాసం అందరినీ ఒకే గాడిలోకి తెస్తుంది; ఒక కోటీశ్వరుడు, ఒక కూలీ ఇద్దరూ ఒకే దాహాన్ని పంచుకుంటారు.

ఈ ఉమ్మడి బలహీనత మనుషుల మధ్య ఉన్న సానుభూతి లోపాన్ని పూడ్చివేస్తుంది. ఇది దానాన్ని కేవలం ఒక బాధ్యతగా కాకుండా, హృదయాంతరాళం నుండి వచ్చే స్పందనగా మారుస్తుంది. 'సదకా' (స్వచ్ఛంద దానం) 'జకాత్ అల్-ఫితర్' ద్వారా, ఆ నెలలో లభించే ఆధ్యాత్మిక ఉన్నతికి సమానంగా సమాజంలోని అణగారిన వర్గాల ఆర్థిక ఉన్నతికి భరోసా లభిస్తుంది. మన మానవత్వం అనేది మన దగ్గర లేని వారికి మనం చేసే సేవ ద్వారానే కొలవబడుతుందని ఇది గుర్తు చేస్తుంది.

సామాజిక బంధం: ఇఫ్తార్, ఉమ్మత్

ఉపవాసం అనేది ఒక వ్యక్తి యొక్క అంతర్గత పోరాటం (జిహాద్ అన్-నఫ్స్) అయినప్పటికీ, ఉపవాస విరమణ (ఇఫ్తార్) మాత్రం ఒక సామాజిక అద్భుతం. మగ్రిబ్ ఆజాన్ వినిపించగానే, ఆ ఏకాంత పోరాటం సామూహిక ఆనందంగా మారుతుంది.

ఢిల్లీలోని పెద్ద మసీదుల నుండి లండన్‌లోని సామాన్య గృహాల వరకు, ఇఫ్తార్ టేబుల్ అనేది 'ఒకే సమాజం' (ప్రపంచ ముస్లిం సమాజం)కి ఒక చిహ్నం. కుటుంబాలు కలిసి కూర్చుని ఒక ఖర్జూరం పండును, గ్లాసు నీటిని పంచుకున్నప్పుడు, ఆధునిక జీవన వేగంలో నలిగిపోతున్న బంధాలు మళ్ళీ బలపడతాయి. ఇది 'సబ్ర్' (ఓర్పు) కోసం కేటాయించిన సమయం. తన పట్ల తాను ఓర్పుగా ఉండటం, అంతకంటే ముఖ్యంగా ఇతరుల పట్ల దయతో ఉండటం.

తుది పరివర్తన

నెల ముగింపులో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు జరుపుకున్నాక, లక్ష్యం మళ్ళీ పాత 'సాధారణ' జీవితంలోకి వెళ్ళిపోవడం కాదు. రమదాన్ ఉపవాసం యొక్క నిజమైన విజయం, ఆ నెల ముగిసిన తర్వాత మనలో మిగిలి ఉన్న మార్పుపై ఆధారపడి ఉంటుంది.

హృదయం మరింత మృదువుగా మారిందా? సాయం చేయడానికి చెయ్యి మరింత సిద్ధంగా ఉందా? మనస్సు మరింత క్రమశిక్షణతో ఉందా? రమజాన్ ఆధ్యాత్మికత అనేది ఆత్మలో కలిగే ఒక నిశ్శబ్ద విప్లవం. మనం కేవలం ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతున్న భౌతిక జీవులం మాత్రమే కాదు, భౌతిక ప్రపంచంలో ప్రయాణిస్తున్న ఆధ్యాత్మిక జీవులమని ఇది గుర్తు చేస్తుంది.

- ముహమ్మద్ ముజాహిద్

బిజినెస్ రీల్

ఫ్రాన్స్ పోర్టుతో ఏపీసెజ్ జట్టు

న్యూఢిల్లీ: ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనమిక్ కారిడార్ (ఐఎంఈసీ)వ్యాప్తంగా కనెక్టివిటీని, పరస్పర సహకారాన్ని పటిష్టపర్చుకునే దిశగా ఫ్రాన్స్‌కి చెందిన పోర్ట్ ఆఫ్ మార్సెలీ ఫోస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీసెజ్) వెల్లడించింది. దీని ప్రకారం ఐఎంఈసీ మార్గంలోని కీలక పోర్టుల్లో సమన్వయాన్ని పెంచుకునేందుకు ఐఎంఈసీ పోర్ట్స్ క్లబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఈ ఎంవోయూని కుదుర్చుకున్నట్లు ఏపీసెజ్ పేర్కొంది. ఐఎంఈసీ తూర్పున ఏపీసెజ్‌కి చెందిన ముంద్రా, హాజిరా పోర్టులు దక్షిణాసియా, పశ్చిమాసియాను అనుసంధానించే కీలక బహుళ లాజిస్టిక్స్ హబ్‌గా నిలుస్తున్నాయి. మార్సెలీ ఫోస్ అనేది యూరప్‌లో అతి పెద్ద సమీకృత మల్టీమోడల్ పోర్టు వ్యవస్థల్లో ఒకటి.

అదానీ గ్రూప్ అతి భారీ పెట్టుబడులు

ఏఐ రెడీ డేటా సెంటర్లపై 100 బిలియన్ డాలర్లు



న్యూఢిల్లీ: పునరుత్పాదక ఇంధన ఆధారిత హైపర్‌స్కేల్ ఏఐ రెడీ డేటా సెంటర్ల ఏర్పాటుకు 2035కల్లా 100 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు అదానీ గ్రూప్ తాజాగా వెల్లడించింది. దీంతో సర్వర్ల తయారీ, క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్, సపోర్టింగ్ పరిశ్రమల ద్వారా మరో 150 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు వీలున్నట్లు అంచనా వేసింది. తద్వారా దేశీయంగా 250 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎకోసిస్టమ్ ఏర్పాటుకు వీలు కలగనున్నట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలియజేసింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

19-2-2026

విశాఖ	515–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515–00
విజయవాడ	525–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	520–00
వరంగల్	522–00
రిటైల్ ధర	5.80

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
INDIGO	5,125.00	2.9
TCS	3,281.20	1.97
MAXHEALTH	1,048.00	1.64
TECHM	1,605.00	1.62
INFY	1,627.10	1.57

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
SUNPHARMA	1,746.00	-2.62
TATASTEEL	167.95	-1.4
POWERGRID	257.9	-1.23
ASIANPAINT	2,758.40	-0.98
TATACONSUM	1,169.00	-0.92

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,023
ఎన్ఎస్ఈ	92,768
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	2,04,760
ఎఫ్ఐఐ	+ 1,154
డీఐఐ	+ 440

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	65.30 (రాత్రి 11.30కు)	$ 62.26 (క్రితం ముగింపు)
బ్రెంట్	70.30 (రాత్రి 11.30కు)	$ 67.42 (క్రితం ముగింపు)

అమెరికా నుంచి నాణ్యమైన బొగ్గు

చమురు, బొగ్గు సరఫరాలో వైవిధ్యం ● కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్

న్యూఢిల్లీ: అమెరికా నుంచి నాణ్యమైన కోకింగ్ కోల్ దిగుమతి పట్ల ఆసక్తిగా ఉన్నట్టు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. చమురు, బొగ్గు కొనుగోలును భారత్ మరిన్ని దేశాల మధ్య వైవిధ్యం చేసుకోవాలని చూస్తున్నట్టు చెప్పారు. వీటి కోసం రెండు మూడు భౌగోళిక ప్రాంతాలపైనే ఆధారపడి ఉన్నట్టు, దీని కారణంగా ధరల్లో అస్థిరతలు ఉంటున్నట్టు పేర్కొన్నారు. భారత ఆర్థిక వృద్ధికి అవసరమైన వస్తువులు కొన్నింటిని అమెరికా అందించగలదన్నారు. ఏఐ అప్లికేషన్లకు గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూలు), డేటా సెంటర్ల ఎక్విప్‌మెంట్, అత్యధిక పనితీరుతో కూడిన కంప్యూటింగ్ అవసరాన్ని ప్రస్తావించారు. అమెరికా పోటీ పడలేని ఉత్పత్తులను భారత్ తయారు చేయగలదని, పెట్టుబడులు, టెక్నాలజీ వనరుల పరంగా అమెరికా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముంబైలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి గోయల్ మాట్లాడారు. వచ్చే ఐదేళ్లలో అమెరికా నుంచి 100 బిలియన్ డాలర్ల విమానాలకు ఇప్పటికే డిమాండ్ ఉందని.. స్థానిక సామర్థ్యాలను మరింత పెంచాల్సి ఉందని చెప్పారు. ఇటీవలే భారత్–అమెరికా మధ్య తొలి దశ ద్వైపాక్షిక ఒప్పందానికి అంగీకారం కుదరడం తెలిసిందే. దీని కింద వచ్చే ఐదేళ్లలో అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల వస్తువులను భారత్ కొనుగోలు చేయనుంది. వచ్చే వారంలో భారత బృందం అమెరికా పర్యటనకు వెళ్లనుంది. ఒప్పందానికి సంబంధించి తుది పత్రాలను ఖరారు చేయనుంది. దీనిపై మార్చిలో ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. అమెరికాతో ఒప్పందం వల్ల భారత సంస్థలకు పెద్ద ఎత్తున అవకాశాలు రానున్నట్టు మంత్రి గోయల్ చెప్పారు. ముఖ్యంగా కార్మిక ఆధారిత రంగాలు, టెక్నాలజీ సేవలకు డిమాండ్ ఉంటుందన్నారు.

భారత్ పెట్టుబడులకు విశ్వసనీయ గమ్యస్థానం

నార్వే ఇన్వెస్టర్లతో ఆర్థిక మంత్రి సీతారామన్

న్యూఢిల్లీ: వాణిజ్యం, పారిశ్రామిక సహకారం, దీర్ఘకాల పెట్టుబడులకు భారత్ స్థిరమైన, నమ్మకమైన వాతావరణం కల్పిస్తున్నట్టు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘం (ఈఎఫ్‌టీఏ), ఐరోపా, యూకే, యూఎస్‌తో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను ప్రస్తావించారు. నార్వే పర్యటనలో భాగంగా మంత్రి సీతారామన్ ప్రముఖ కంపెనీల సీఈవోలు, ఇన్వెస్టర్లతో ఓస్లోలో సమావేశమయ్యారు. భారత్‌లో పెట్టుబడులు, వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థపై ఈ సందర్భంగా సానుకూల చర్చలు జరిగినట్టు మంత్రి చెప్పారు. పౌరులు, కంపెనీలకు నిబంధనల అమలు భారాన్ని తగ్గించే దిశగా 2026–27 బడ్జెట్‌లో సంస్కరణలపై దృష్టి పెట్టినట్టు గుర్తు చేశారు. విధానాల్లో స్పష్టత, స్థూల ఆర్థిక వాతావరణం, ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను ఈ సందర్భంగా అక్కడి సీఈవోలు, ఇన్వెస్టర్లు అభినందించినట్టు కేంద్ర ఆర్థిక శాఖ ఎక్స్‌ప్లాట్‌ఫామ్‌పై చేసిన పోస్ట్‌లో పేర్కొంది. భారత్‌లో సంస్కరణలు, వృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై ఇన్వెస్టర్లకు నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) సీఈవో తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి సీతారామన్ నార్వే ప్రధాని జోనాస్ గార్‌స్టోర్‌తోనూ భేటీ అయ్యారు. భారత ప్రధాని మోదీ నార్వే పర్యటన (ఈ ఏడాది చివర్లో) కోసం వేచి చూస్తున్నామని.. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య సహకారం మరింత విస్తృతమవుతుందన్న ఆశాభావాన్ని జోనాస్ వ్యక్తం చేశారు.

ఐటీపై ఇన్వెస్టర్ల ఆందోళన అర్థరహితం

ఐటీ కంపెనీల భవిష్యత్తుపై ఇన్వెస్టర్లలో వ్యక్తమవుతున్న ఆందోళన 'అర్థరహిత'మైనదిగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ మరింతగా విస్తరించడంలో పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. సైబర్ సెక్యూరిటీ, డేటా స్క్రబ్బింగ్ లాంటివి ఇందుకు ఉదాహరణలని ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి తెలిపారు. ఆంత్రోపిక్‌లాంటి కంపెనీలు వినూత్న ఏఐ ప్లాట్‌ఫాంలను ప్రవేశపెడుతుండటంతో ఐటీ కంపెనీల షేర్లు గత కొద్ది రోజులుగా క్షీణించిన నేపథ్యంలో గోయల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొన్నాళ్లుగా వివిధ దేశాలు, యూరోపియన్ యూనియన్‌లాంటి కూటములతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు, అమెరికాను కూడా కలిపితే తొమ్మిది డీల్స్ అవుతాయని గోయల్ చెప్పారు.అమెరికాతో ఒప్పందంలో రైతులు, చిన్న సంస్థల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు ఉన్నాయన్నారు.

ప్రైవేటు క్రెడిట్ పెట్టుబడులు జూమింగ్



ముంబై: దేశంలో ప్రైవేటు క్రెడిట్ వ్యాపారం జోరుగా విస్తరిస్తోంది. 2025లో ప్రైవేటు క్రెడిట్ పెట్టుబడులు 35 శాతం పెరిగి 12.4 బిలియన్ డాలర్లకు చేరినట్టు ఈవై ఇండియా వెల్లడించింది. రియల్ ఎస్టేట్, హెల్త్‌కేర్ రంగాల్లోని సంస్థలు ప్రైవేటు క్రెడిట్‌ను ఎక్కువగా వినియోగించుకున్నాయి. బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు కాకుండా ఇతర సంస్థలు (అసెట్ మేనేజర్లు, హెడ్జ్ ఫండ్స్, ప్రైవేటు ఈక్విటీ సంస్థలు) సమకూర్చే రుణాలను ప్రైవేటు క్రెడిట్‌గా చెబుతారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు తగిన అర్హతలు లేని సందర్భాల్లో కంపెనీలు ప్రైవేటు క్రెడిట్‌ను ఆశ్రయిస్తుంటాయి. ''2025 మొదటి ఆరు నెలల్లో ప్రైవేటు క్రెడిట్ లావాదేవీలు బలంగా ఉండగా, ద్వితీయ ఆరు నెలల్లో మోస్తరుకు చేరాయి. మొత్తం 12.4 బిలియన్ డాలర్లతో 166 లావాదేవీలు నమోదయ్యాయి. అంతకుముందు ఏడాదితో చూస్తే 35 శాతం అధికం'' అని ఈవై ఇండియా పార్ట్‌నర్ విశాల్ బన్సాల్ పేర్కొన్నారు. గతేడాది ద్వితీయ ఆరు నెలల్లో 3.4 బిలియన్ డాలర్ల విలువైన లావాదేవీలు నమోదు కాగా, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లావాదేవీల విలువ 3.3 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఈవై ఇండియా నివేదిక తెలిపింది. ఇందులో 35 శాతం మేర గత రుణాల చెల్లింపులకు, కొనుగోళ్లకు, మూలధన వ్యయాల కోసం తీసుకున్నవిగా పేర్కొంది. వ్యాపార వృద్ధి కోసం, బ్యాలన్స్‌షీట్ పటిష్టత అవసరాల దృష్ట్యా ప్రైవేటు క్రెడిట్‌కు డిమాండ్ ఉన్నట్టు తెలిపింది. గతేడాది టాప్ డీల్స్‌లో.. ఫార్మ్‌ఈజీ గ్రూప్ 193 మిలియన్ డాలర్లు, షాపూర్జీ పల్లోంజి గ్రూప్ సంస్థ 183 మిలియన్ డాలర్లు, జీఎంఆర్ గ్రూప్ 182 మిలియన్ డాలర్ల లావాదేవీలు పెద్దవిగా ఉన్నాయి.

ఎన్‌విడియాతో ఎన్‌పీసీఐ జట్టు

న్యూఢిల్లీ: భారత్‌లో పేమెంట్స్ వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సావరీన్ ఏఐ మోడల్‌ని మెరుగుపర్చేందుకు ఎన్‌విడియాతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పీసీఐ) జట్టు కట్టింది. ఈ ఒప్పందం కింద పేమెంట్స్ సంబంధ ఏఐ ఫౌండేషన్ మోడల్ రూపకల్పన కోం ఎన్విడియాకి చెందిన నెమోట్రాన్‌ని ఉపయోగించుకుంటుంది. నియంత్రణ, డేటా సార్వభౌమత్వానికి అనుగుణంగా ఉంటూనే విశ్వసనీయత, భద్రతను పెంపొందించేదిగా ఈ మోడల్ ఉంటుందని ఎన్‌పీసీఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ కె. విశాల్ తెలిపారు. మరోవైపు, దేశీ పేమెంట్స్ వ్యవస్థ కోసం నిర్దిష్ట డొమైన్‌లకు సంబంధించిన ఫైనాన్స్ మోడల్ ఫర్ ఇండియా (ఫిమి) ల్యాంగ్వేజ్ మోడల్‌ని ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టింది. అటు, సీనియర్ సిటిజన్లకు డిజిటల్ చెల్లింపుల భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాన్ని కూడా చేపట్టింది.

ఆహారోత్పత్తిలో లోటు నుంచి మిగులుకు

కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్

నోయిడా: భారత్ ఆహార లోటు నుంచి మిగులు స్థానానికి పురోగమించిందని.. ఆహార భద్రతా సవాళ్లను ఎదుర్కొనే దేశాలకు అవసరమైతే సాయం చేసే స్థితిలో ఉందని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. అమిటీ వర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుందని ధీమాగా చెప్పారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందంటూ. వికసిత్ భారత్ సాకారాన్ని వారు ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ శతాబ్దంలో మొదటి 25 ఏళ్లు ముగిశాయని, వచ్చే 25 ఏళ్లు ఎంతో కీలకమని.. యువత భుజాలపై ఎంతో బాధ్యత ఉందన్నారు. దేశ యువత త్వరలో కీలక నాయకత్వ స్థానాలను అధిరోహిస్తుందని, ఈ సందర్భంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొనుందని చెప్పారు. సవాళ్లు ఎదురైనప్పుడు వాటిని వదులుకోవడం, లేదంటే అవకాశాలుగా మలుచుకోవడం అనే రెండు ఎంపికలే ఉంటాయన్నారు. అంతర్జాతీయ సవాళ్లకు భారత్ సిద్ధమైందని, కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవడమే కాకుండా, టెక్నాలజీలో అంతర్జాతీయ దిగ్గజంగా అవతరిస్తుందని చెప్పారు.

కొచిన్ షిప్‌యార్డ్‌కు ఫ్రెంచ్ ఆర్డర్

విలువ రూ. 3,267 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం కొచిన్ షిప్‌యార్డ్ తాజాగా నౌకల నిర్మాణ కాంట్రాక్టును దక్కించుకుంది. ఆరు ఎల్ఎన్‌జీ ఆధారిత వెస్సెల్స్ సరఫరా కోసం ఫ్రాన్స్ షిప్పింగ్, లాజిస్టిక్స్ కంపెనీ సీఎంఏ సీజీఎం గ్రూప్ నుంచి ఆర్డర్లు లభించాయి. వీటి విలువ 36 కోట్ల డాలర్లు(రూ. 3,267 కోట్లు) కాగా.. ఇందుకు పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ సహాయ మంత్రి శంతను ఠాకూర్ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందంపై సంతకాలు చేశాయి. తాజా కాంట్రాక్టులతోకలిపి మొత్తం కొచిన్ షిప్‌యార్డ్ ఆర్డర్ బుక్ విలువ రూ. 23,000 కోట్లను తాకింది. తొలి వెస్సెల్‌ను 36 నెలల్లోగా డెలివరీ చేయగలమని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్, ఎండీ జోస్ వీజే వెల్లడించారు. వెరసి 2029 ఫిబ్రవరికల్లా తొలి వెస్సెల్‌ను అందిస్తామని, ఆపై ఏడాదికి రెండు చొప్పున మిగిలిన వెస్సెల్స్‌ను సైతం సరఫరా చేసే వీలున్నట్లు తెలియజేశారు. వీటిని కొరియా మారిటైమ్ కన్సల్టెంట్స్ కో లిమిటెడ్ డిజైన్ చేస్తుందని, కేరళలోని కొచిన్ షిప్‌యార్డ్‌లో నిర్మిస్తామని పేర్కొన్నారు. ఒక్కొక్కటి 6 కోట్ల డాలర్ల(సుమారు రూ. 545 కోట్లు)తో నిర్మితమయ్యే ఈ ఎల్ఎన్‌జీ ఆధారిత నౌకలు 700 టీఈయూ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వివరించింది.

‘స్నాప్‌డీల్’కు జరిమానా

నాసిరకం బొమ్మలు అమ్మినందుకు సీసీపీఏ కొరడా ● బీఐఎస్ ప్రమాణాలు ఉల్లంఘించినందుకు చర్యలు

సాక్షి, న్యూఢిల్లీ: ఆన్‌లైన్‌లో నాణ్యతా ప్రమాణాలు లేని, ప్రమాదకరమైన బొమ్మలను విక్రయిస్తున్న ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ 'స్నాప్‌డీల్' (ఏస్ విక్టర్ లిమిటెడ్)పై కేంద్రం కొరడా ఝుళిపించింది. బీఐఎస్ ప్రమాణాలు లేని నాసిరకం బొమ్మలను అమ్మినందుకు గాను కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) కఠిన చర్యలకు ఉపక్రమించింది. రూ. 5 లక్షల జరిమానా విధించింది. వినియోగదారుల హక్కులను ఉల్లంఘిస్తూ, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సోమవారం సీసీపీఏ చీఫ్ కమిషనర్ నిధి ఖరే, కమిషనర్ అనుపమ్ మిశ్రా నేతృత్వంలో జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విచారణలో వెలుగుచూసిన లోపాలు ఇవే..

2021 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన 'టాయ్స్ (క్వాలిటీ కంట్రోల్) ఆర్డర్ 2020'ను స్నాప్‌డీల్ ఉల్లంఘించినట్లు సీసీపీఏ సుమోటోగా గుర్తించింది. అథారిటీ జరిపిన సమగ్ర విచారణలో పలు కీలక అంశాలు వెలుగుచూశాయి. యాప్ నుంచి తొలగించామని చెబుతున్నప్పటికీ.. 2025 డిసెంబర్ వరకు నాసిరకం బొమ్మలు ప్లాట్‌ఫామ్‌పై అందుబాటులోనే ఉన్నాయి. విక్రయిస్తున్న చాలా బొమ్మల వివరాల్లో తయారీదారుల పేరు, చిరునామా, బీఐఎస్ నెంబర్ వంటి కనీస సమాచారం లేదు. స్టాలిన్ ట్రేడింగ్ కంపెనీ, త్రిఫ్ట్ కార్ట్ అనే రెండు విక్రయ సంస్థల ద్వారా ఈ నాసిరకం బొమ్మలను అమ్మించి స్నాప్‌డీల్ రూ.41,032 మేర కమీషన్ ఫీజులు పొందింది. అమ్మకం దారులు ఇచ్చిన సమాచారాన్ని విశ్వసిస్తూ.. ఎలాంటి తనిఖీలు చేయలేదు.

సీసీపీఏ జారీ చేసిన తాజా ఆదేశాలు...

వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం జరిమానాతో పాటు స్నాప్‌డీల్‌కు సీసీపీఏ పలు కఠిన ఆదేశాలు జారీ చేసింది. భవిష్యత్తులో ఎలాంటి నాన్–బీఐఎస్ బొమ్మలను తమ ప్లాట్‌ఫామ్‌లో ప్రదర్శించబోమని, విక్రయించబోమని హామీ ఇవ్వాలి. వినియోగదారులు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా గ్రీవెన్స్ ఆఫీసర్ వివరాలు, సంప్రదించాల్సిన నంబర్లు, ఈమెయిల్ ఐడీలను వెబ్‌సైట్‌లో స్పష్టంగా, ప్రముఖంగా ప్రదర్శించాలని స్పష్టం చేసింది. సురక్షితమైన డిజిటల్ మార్కెట్‌ను అందించేందుకు నిరంతరం పనిచేస్తామని సీసీపీఏ పునరుద్ఘాటించింది.

స్నాప్‌డీల్ వాదనను తోసిపుచ్చిన సీసీపీఏ...

తాము కేవలం షాపింగ్ మాల్ తరహాలో ఒక 'ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్' మాత్రమేనని, అందులో అమ్మే వస్తువుల నాణ్యతకు తమకు సంబంధం లేదని స్నాప్‌డీల్ వాదించింది. అయితే, ఈ వాదనను సీసీపీఏ తీవ్రంగా తోసిపుచ్చింది. 'తూఫాన్ సేల్' వంటి ప్రమోషనల్ ఈవెంట్లను నిర్వహించడం, నాసిరకం వస్తువులకు 'గ్రేట్ క్వాలిటీ' అంటూ ట్యాగ్‌లు ఇవ్వడం, డెలివరీలు, రిఫండ్లను నియంత్రిస్తున్నందున ఆ వాదన చెల్లదని స్పష్టం చేసింది. కొనుగోలుదారులకు చేరే వస్తువుల నాణ్యత, భద్రత విషయంలో ప్లాట్‌ఫామ్‌లదే పూర్తి బాధ్యత అని తేల్చిచెప్పింది.

హెచ్‌యూఎల్ సామర్థ్య విస్తరణ

రెండేళ్లలో రూ. 2,000 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్తాన్ యూనిలీవర్(హెచ్‌యూఎల్) తయారీ సామర్థ్య విస్తరణ చేపడుతోంది. ఇందుకు రూ. 2,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. వేగవంత వృద్ధిలో ఉన్న ప్రీమియం విభాగాలు సౌందర్యం, ఆరోగ్యపరిరక్షణ, గృహ సంరక్షణపై పెట్టుబడులు వెచ్చించనుంది. ప్రతిపాదిత పెట్టుబడులకు తాజాగా సమావేశమైన బోర్డు ఆమోదముద్ర వేసినట్లు కంపెనీ పేర్కొంది. రెండేళ్ల కాలంలో వివిధ ప్రాంతాలలోని యూనిట్లకు పెట్టుబడులు కేటాయించనున్నట్లు తెలియజేసింది. కంపెనీ గృహ సంరక్షణ విభాగంలో సర్ఫ్ ఎక్సెల్, రిన్, డోమెక్స్, వీల్, విమ్, కంఫర్ట్ తదితర సుప్రసిద్ధ ప్రొడక్టులను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ఇదేవిధంగా బ్యూటీ, వెల్‌బీయింగ్ విభాగంలో డవ్, లక్మే, పాండ్స్, వేజలైన్, సన్‌సిల్క్, గ్లో అండ్ లవ్లీ తదితర బ్రాండ్లను రూపొందిస్తోంది. వెరసి కంపెనీ అధిక వృద్ధిలో ఉన్న ప్రీమియం విభాగాలు.. చర్మ, కేశ సంరక్షణ, వ్యక్తిగత, గృహ సంరక్షణ తదితరాలపై వ్యూహాత్మకంగా దృష్టిపెడుతోంది. తద్వారా తయారీ సామర్థ్యాలతోపాటు.. విక్రయాలను సైతం పెంచుకునే ప్రణాళికలు అమలు చేస్తోంది.

పాకెట్ ఎఫ్‌ఎం.. 10 లక్షల క్రియేటర్ల లక్ష్యం

ముంబై: ఈ ఏడాది (2026) ఆఖరు నాటికి 10 లక్షల క్రియేటర్ల స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆడియో సిరీస్ ప్లాట్‌ఫాం పాకెట్ ఎఫ్‌ఎం వెల్లడించింది. గత ఏడాది వ్యవధిలో 3 లక్షల మంది పైగా క్రియేటర్లు తమ తొలి స్టోరీలను ఈ ప్లాట్‌ఫాం మీద పబ్లిష్ చేసినట్లు వివరించింది. దీనితో తమ క్రియేటర్ ఎకానమీ విలువ రూ. 300 కోట్లు దాటిందని, 2026 ఆఖరు నాటికి ఇది మూడు రెట్లు పెరిగి రూ. 1,000 కోట్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నట్లు పాకెట్ ఎఫ్‌ఎం పేర్కొంది. 2025 నాటి కంపెనీ డేటా ప్రకారం టాప్ 10 శాతం మానిటైజ్డ్ క్రియేటర్లు 2025లో సంయుక్తంగా రూ. 50 కోట్లు ఆర్జించారు. టాప్ 1 శాతంలోని వారు ఏటా రూ. 50 లక్షలు పొందగా, 20 శాతం మంది పైగా క్రియేటర్లు నెలకు రూ. 1 లక్ష పైగా అందుకుంటున్నారు. తమ ఏఐ ఉత్పత్తుల శ్రేణితో కంటెంట్ క్రియేషన్‌కి పట్టే సమయం 90 శాతం పైగా తగ్గిందని పాకెట్ ఎఫ్‌ఎం తెలిపింది.

ఖాన్ యూనిస్‌లో శిథిలాల నడుమ తాత్కాలిక టెంట్ బయట రంజాన్ తొలి రోజు ఉపవాసాన్ని విరమిస్తున్న ఓ నిర్వాసిత కుటుంబం

బుధవారం రంజాన్ ఉపవాసాల తొలి రోజు గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇఫ్తార్ నిమిత్తం ఆహారం కోసం అన్నదాన కేంద్రాల వద్ద నిర్వాసిత పాలస్తీనావాసుల దైన్యం

సాంకేతిక ఫలాలు అందరికీ

స్విట్జర్లాండ్ అధ్యక్షుడు పర్మెలిన్

న్యూఢిల్లీ: ''కీలక సాంకేతికతల తాలూకు పరిజ్ఞానం అన్ని దేశాలకూ లబ్ధి చేకూర్చాలి. ప్రపంచ సమగ్ర ప్రగతికి ఇది చాలా ముఖ్యం'' అని స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పర్మెలిన్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా కృత్రిమ మేధను ప్రజాస్వామీకరించేందుకు భారత్ తదితర దేశాలు చేస్తున్న కృషికి తోడుగా నిలుస్తామని ప్రకటించారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొనేందుకు భారత్ వచ్చిన ఆయన బుధవారం పీటీఐ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ''దేశాల నడుమ డేటా ప్రవాహానికి అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఎంతో ఉంది. అదే సమయంలో దేశాల డేటా సార్వభౌమత్వాన్ని కాపాడటం కూడా చాలా ముఖ్యం. ఆ రెండింటి మధ్య సరైన సంతులనం ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం దేశాలన్నీ కట్టుదిట్టమైన నియమ నిబంధనలను రూపొందించుకోవాలి'' అని అభిప్రాయపడ్డారు. ఏఐ కారణంగా కార్మికులకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా పర్మెలిన్ నొక్కిచెప్పారు. ప్రపంచ స్థాయిలో విశ్వసనీయమైన ఏఐ ఫ్రేమ్‌వర్క్ రూపకల్పనలో తన వంతు పాత్ర పోషించేందుకు స్విట్జర్లాండ్ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ కంప్యుటేషన్ అండ్ఏఐ నెట్‌వర్క్ (ఐసీఏఐఎన్) వంటి సంస్థలు ముందుకు రావాల్సిన అవసరముందని చెప్పారు. నైతికత తదితరాలకు సంబంధించిన అంశాల్లో ఏఐ వాడకం సామాజిక, సాంస్కృతిక కట్టుబాట్లు తదితరాలకు లోబడి ఉండాలని అభిప్రాయపడ్డారు. భారత్‌తో స్విట్జర్లాండ్‌కు అద్భుత సంబంధాలున్నాయని పర్మెలిన్ ఈ సందర్భంగా చెప్పారు. వచ్చే ఏడాది ఏఐ సదస్సుకు స్విట్జర్లాండ్ ఆతిథ్యమిచ్చే అవకాశముంది.

బంధుప్రీతి, పక్షపాతం

ప్రజాస్వామ్యానికి శాపం

అధికారుల స్వార్థపూరితంగా వ్యవహరించడం దారుణం

- హరియాణాలో ఫ్లాట్ల కేటాయింపులో అక్రమాలపై సుప్రీంకోర్టు అసహనం

న్యూఢిల్లీ: బంధుప్రీతి, స్వార్థం, పక్షపాతం అనేవి ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా మారాయని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. నిబంధనలు అమలు చేయాల్సిన ప్రభుత్వ అధికారులే స్వార్థపూరితంగా వ్యవహరించడం దారుణమని ఆక్షేపించింది. రెండు విలాసవంతమైన ఫ్లాట్లను హరియాణా హౌసింగ్ సొసైటీ ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులకు కట్టబెట్టడాన్ని న్యాయస్థానం తప్పుపట్టింది. అర్హులకు దక్కాల్సిన ఫ్లాట్లను అనర్హులకు ఇవ్వడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఆ కేటాయింపును రద్దు చేసింది. ఈ అంశంలో జోక్యం చేసుకోలేమని తేల్చిచెబుతూ పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వును సుప్రీంకోర్టు కొట్టివేసింది. నిబంధనలకు విరుద్ధంగా, పక్షపాతం ప్రదర్శిస్తూ అనర్హులకు ఫ్లాట్లు కేటాయించారంటూ తప్పుపట్టింది. సమాజం నిర్దేశించుకున్న సొంత నియావళిని ఉల్లంఘించారని పేర్కొంది. రెండు సూపర్ లగ్జరీ డీలక్స్ ఫ్లాట్లను ఇద్దరు అనర్హులకు కేటాయించడాన్ని సవాలు చేస్తూ హరియాణా పట్టణాభివృద్ధి సంస్థ(హుడా), అర్బన్ ఎస్టేట్, టౌన్, కంట్రీ ప్లానింగ్ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం(హెచ్ఈడబ్ల్యూఏ) సభ్యుడు దినేశ్ కుమార్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. ఈ ఫ్లాట్ల కేటాయింపును సమర్థించడానికి ఎలాంటి కారణం కనిపించడం లేదని పేర్కొంది. ఇక్కడ ఉన్నతాధికారులు పక్షపాతం ప్రదర్శించారని, స్వార్థపూరితంగా నిర్ణయం తీసుకున్నారని వెల్లడించింది. అధికార దుర్వినియోగం జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నట్లు తేల్చిచెప్పింది. పిటిషనర్‌కు కోర్టు ఖర్చుల కింద రూ.50 వేల చెల్లించాలని హుడాను ఆదేశించింది. నెల రోజుల్లోగా ఆ ఫ్లాట్ల నుంచి ఖాళీ చేయాలని వాటిని అక్రమంగా దక్కించుకున్న ప్రభుత్వ ఉద్యోగులకు స్పష్టంచేసింది.

వధువు అడుగు పెడుతుంటే అక్షతలు చల్లడం ఆచారం.. కానీ అక్కడ ఆకాశం నుంచి నోట్ల వర్షం కురిసింది. డ్యాన్స్ ఫ్లోర్ అడుగు కనిపించనంతగా కరెన్సీ తివాచీ పరచుకుంది. ఫిబ్రవరి 14న పంజాబ్‌లోని తార్న్ తరణ్‌లో జరిగిన ఒక వివాహం ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆ పెళ్లిలో ఏకంగా రూ.10 కోట్లను వానలా కురిపించారన్న వార్త దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

నోట్లు నిజం.. కోట్లు అబద్ధం

వైరల్ వీడియో వెనుక అసలు నిజం

అసలేం జరిగిందంటే..

వైరల్ అవుతున్న వీడియోలో వరుడు సంచుల్లోంచి నోట్ల కట్టలను తీసి గాలిలోకి విసురుతుంటే, అతిథులు కూడా అతనితో జత కలిసారు. చూస్తుండగానే ఆ ప్రాంగణమంతా కరెన్సీ మయమైపోయింది. ఆస్ట్రేలియాలో ట్రక్కుల వ్యాపారం చేసే వరుడి కుటుంబం కావడంతో, ఆ ఆడంబరం చూసి నెటిజన్లు ఆ మొత్తం రూ.8.5 కోట్ల నుండి రూ.10 కోట్ల వరకు ఉంటుందని లెక్కలు కట్టేశారు. ఇది పంజాబీ సంప్రదాయంలో భాగమే అయినా, ఈ స్థాయి ధన ప్రదర్శన అందరినీ విస్మయానికి గురిచేసింది.

అవి పది రూపాయల నోట్లే!

అయితే, ఈ 'కోట్ల'కథనంపై వరుడి కుటుంబం, ఈవెంట్ మేనేజర్లు తీవ్రంగా స్పందించారు. ఇది కేవలం వ్యూస్ కోసం జరిగిన అతిశయోక్తి అని వారు కొట్టిపారేశారు. 'మేము సంబరాల్లో భాగంగా డబ్బులు విసిరిన మాట వాస్తవమే, కానీ అది రూ.2 లక్షలు మాత్రమే. సోషల్ మీడియా దీనిని కోట్లకు పెంచేసింది'.. అని వరుడి సోదరుడు స్పష్టం చేశారు. ఆ నోట్లలో ఎక్కువ భాగం పది రూపాయల నోట్లేనని, వాటితో పాటు కొన్ని డాలర్లు కూడా ఉన్నాయని డీజే యజమాని వివరించారు. మొత్తం విలువ రూ.2.5 లక్షల నుండి రూ.4 లక్షల లోపే ఉంటుందని తేల్చిచెప్పారు.

సోషల్ మీడియా కనికట్టే!

వ్యూస్, లైకుల కోసం సోషల్ మీడియా ఎంతటి కల్పిత గాథలనైనా అల్లుతుందని ఈ ఉదంతం మరోసారి నిరూపించింది. కళ్లముందు నోట్ల తివాచీ కనిపించినా, ఆ మెరుపు వెనుక ఉన్నది కోట్ల సంపద కాదు.. కేవలం ప్రచారపు ఆర్భాటమే. నిజం నిలకడ మీద తెలుస్తుందని చెప్పడానికి ఈ 'క్యాష్ పార్టీ' ఒక ఉదాహరణ.

- సాక్షి, నేషనల్ డెస్క్

సరిగా చదువు చెప్పలేదు...

'కొవిడ్' పరిహారం ఇవ్వండి!

- బ్రిటన్ వర్సిటీలకు భారత విద్యార్థుల డిమాండ్
- లేదంటే న్యాయపోరాటం చేస్తామంటూ నోటీసులు

లండన్: కరోనా సమయంలో తమకు సరైన విద్యా సేవలు అందించనందుకు బ్రిటన్‌కు చెందిన 36 యూనివర్సిటీలు పరిహారం చెల్లించాలని 20 వేల మంది విదేశీ విద్యార్థులు డిమాండ్ చేశారు. వారిలో 500 మందికి పైగా భారత విద్యార్థులు కూడా ఉన్నారు. ఈ విషయంలో 'స్టూడెంట్ గ్రూప్ క్లెయిం' సంస్థ వారికి సాయపడుతోంది. స్వదేశీ విద్యార్థులను కూడా కలుపుకుని 2020-21 విద్యా సంవత్సరానికి గాను 1.7 లక్షల మందికి పరిహారం చెల్లించాలని సంస్థ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆయా వర్సిటీలకు తాజాగా నోటీసులు పంపింది. తక్షణం సరైన పరిహారం చెల్లించి పక్షంలో న్యాయపోరాటం తప్పదని హెచ్చరించింది. ''ప్రత్యక్ష బోధన, వర్సిటీల్లోని లైబ్రరీలు, స్టూడియోల్లో అభ్యసన తదితరాలన్నింటికీ కలిపి విద్యార్థులు భారీగా ఫీజులు చెల్లించారు. కానీ కరోనా కారణంగా బోధన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరిగింది. దాంతో వారికి తీరని నష్టం వాటిల్లింది'' అని ఆరోపించింది. రెగ్యులర్ గ్రాడ్యుయేట్ కోర్సులతో పోలిస్తే బ్రిటన్‌లో ఆన్‌లైన్ కోర్సుల ఫీజులు 25 నుంచి 50 శాతం మేరకు తక్కువగా ఉంటాయి. కరోనా కారణంగా రెగ్యులర్ కోర్సులు కూడా ఆన్‌లైన్ తరహాలోనే సాగినందున ఆ మేరకు ఫీజును విద్యార్థులకు వెనక్కు ఇచ్చి ఉండాల్సిందన్నది 'స్టూడెంట్ గ్రూప్' వాదన. అన్ని ఖర్చులూ చుక్కలనంటిన కరోనా కాలంలో ఆ మొత్తాలు వారికి ఎంతగానో పనికొచ్చేవని ఆ సంస్థ గుర్తు చేసింది.

ఇండియాకు ఎప్పుడు వస్తానో చెప్పలేను

బాంబే హైకోర్టుకు తెలియజేసిన విజయ్ మాల్యా

ముంబై: భారత్‌కు కచ్చితంగా ఎప్పుడు తిరిగి వస్తానో చెప్పలేనని పరారీలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బాంబే హైకోర్టుకు తెలియజేశారు. స్వదేశానికి రావడానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం రద్దు చేసిన తన పాస్‌పోర్టును పునరుద్ధరించుకోవడంలో ఇబ్బందులు ఉన్నట్లు వెల్లడించారు. యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)ను విడిచిపెట్టి వెళ్లిపోకుండా చట్టపరంగా నిషేధించారని, ఇంగ్లండ్, వేల్స్ కోర్టులు ఆదేశాలిచ్చాయని గుర్తుచేశారు. ఈ మేరకు విజయ్ మాల్యా స్టేట్‌మెంట్‌ను ఆయన తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే హైకోర్టు నివేదించారు. విజయ్ మాల్యా 2016 నుంచి యూకేలోనే ఉంటున్నారు. తనను 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడి'గా గుర్తిస్తూ ఇచ్చిన ఉత్తర్వును, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ల చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ విజయ్ మాల్యా గతంలో బాంబే హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. భారత్‌కు కచ్చితంగా ఎప్పటిలోగా తిరిగి వస్తారో చెప్పాలని విజయ్ మాల్యాను ఆదేశించింది. స్వదేశానికి వచ్చి విచారణను ఎదుర్కొనే ఉద్దేశం ఉందా? లేదా? అని నిలదీసింది. లేకపోతే ఆయన పిటిషన్లను తిరస్కరిస్తామని తేల్చిచెప్పింది. దీనిపై విజయ్ మాల్యా తాజాగా స్పందించారు. స్వదేశానికి ఎప్పుడు వస్తానో చెప్పలేనన్నారు. భారతీయ బ్యాంకుల నుంచి రూ.వేల కోట్లు రుణంగా తీసుకొని తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టినట్లు విజయ్ మాల్యాపై అభియోగాలు నమోదైన సంగతి తెలిసిందే.

ముంబై డ్రమ్ డే సన్నాహకాల్లో భాగంగా బుధవారం స్థానిక మెరీన్ డ్రైవ్ వద్ద సాధన చేస్తున్న డ్రమ్మర్ గినో బ్యాంక్స్, మృదంగం మేస్త్రో శ్రీధర్ పార్థసారథి, తబలాకారుడు ఓజస్ ఆదిత్య తదితరులు

నేను రాహులియన్‌ను కాదు

- రాహుల్ గాంధీ నాకంటే చాలా చిన్నవాడు
- నేను ఏనాడూ ఆయనతో కలిసి పనిచేయలేదు
- కాంగ్రెస్ సీనియర్ నేత మణి శంకర్ అయ్యర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి మణి శంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను గాంధీయన్, నెహ్రూవియన్, రాజీవియన్‌ను మాత్రమేనని.. రాహులియన్‌ను (రాహుల్ గాంధీని అనుసరించేవారు) ఎంతమాత్రం కాదని తేల్చిచెప్పారు. రాహుల్ గాంధీ తన కంటే చాలా చిన్నవాడని, రాజకీయ జీవితంలో తమ ఇద్దరి మధ్య చాలా దూరం ఉందని పేర్కొన్నారు. తాను ఇందిరావియన్‌ను అంటూ ఏనాడూ చెప్పలేదని వెల్లడించారు. అత్యవసర పరిస్థితిని విధించడం, దేశంలో ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చడాన్ని పూర్తిగా వ్యతిరేకించానని గుర్తుచేశారు. రాహుల్ గాంధీపై ఇటీవల తాను చేసిన ప్రకటన మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంపై మణి శంకర్ అయ్యర్ బుధవారం స్పందించారు. రాహుల్ గాంధీ తన కంటే 30 ఏళ్లు చిన్నవాడని చెప్పారు. అలాంటప్పుడు తాను రాహులియన్‌ను అవుతానని ఎలా అనుకుంటారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీతో కలిసి పనిచేసే అవకాశం ఏనాడూ రాలేదన్నారు.

అందుకే రాజీవియన్ అని చెప్పుకుంటా..

''నా వయసు ఆరేళ్లు, తన సోదరుడి వయసు నాలుగేళ్లు ఉన్నప్పుడు మహాత్మాగాంధీ మమ్మల్ని చేతులతో ఎత్తుకున్నారు. వీరిద్దరూ నా కంటికి సూర్యుడు, చంద్రుడు అని అన్నారు. అప్పటి నుంచి నేను గాంధేయవాదిగా మారిపోయా. నాకు ఆరేళ్లు ఉన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారు. ఆయన పదవి నుంచి దిగిపోయేటప్పుడు నా వయసు 23 ఏళ్లు. నెహ్రూ విలువలు, ఆదర్శాలు చూస్తూ పెరిగా. అందుకే నన్ను నేను నెహ్రూవియన్ అని చెప్పుకుంటా. రాజీవ్ గాంధీ నాకంటే రెండేళ్లు చిన్నవారు. ఆయనను ప్రధానమంత్రి కార్యాలయంలోకి తీసుకెళ్లారు. ఎన్నో గొప్ప పనులు చేశారు. కాబట్టి నేను రాజీవియన్ అని చెప్పుకోవడం నాకు ఇష్టం. రాహుల్ గాంధీతో కలిసి పనిచేయలేదు. మా ఇద్దరి మధ్య చాలా దూరం ఉంది. అందుకే నేను రాహులియన్‌ను కాదు'' అని మణి శంకర్ అయ్యర్ స్పష్టంచేశారు. ఆయన కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో విభేదిస్తున్నట్లు ఇటీవల వార్తలు వస్తున్నాయి. మణి శంకర్ అయ్యర్ ఆదివారం కేరళ రాజధాని తిరువనంతపురంలో మాట్లాడారు. సీపీఎం నేత పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని తేల్చిచెప్పారు.

కునో జాతీయ పార్కులో

మూడు చీతా పిల్లల జననం

38కు చేరిన మొత్తం చీతాల సంఖ్య

న్యూఢిల్లీ: దేశంలో చీతాల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని కునో జాతీయ పార్కులో మూడు చీతా పిల్లలు జన్మించాయని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ బుధవారం తెలియజేశారు. దాంతో దేశంలో చీతాల సంఖ్య 38కు చేరుకుందని వెల్లడించారు. దక్షిణాఫ్రికా నుంచి తరలించిన 'గామిని' అనే చీతా ఇటీవలే మూడు పిల్లలకు జన్మనిచ్చిందని తెలిపారు. కునో పార్కులో నూతన అధ్యాయం మొదలైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం 'ప్రాజెక్టు చీతా'ను ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఇందులో భాగంగా మూడేళ్ల క్రితం నమీబియా, దక్షిణాఫ్రికా నుంచి 20 చీతాలను రప్పించింది. కునో జాతీయ పార్కులో వాటికి అనువైన వాతావరణం ఉండడంతో అక్కడ వదిలిపెట్టారు. అవి సంతానాన్ని వృద్ధి చేసుకుంటున్నాయి. దేశంలో జన్మించిన చీతా పిల్లల్లో 27 పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతున్నాయి. కొన్ని పిల్లలు పుట్టిన కొన్నిరోజులకే మరణించాయి. ప్రతి ఒక్క చీతా పిల్ల జననం 'ప్రాజెక్టు చీతా' పునాదిని మరింత బలోపేతం చేస్తుందని భూపేంద్ర యాదవ్ ఉద్ఘాటించారు.

కేరళలో 20 వేల మంది టీచర్ల క్రమబద్ధీకరణ

తిరువనంతపురం: ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న 20 వేల మంది టీచర్లను క్రమబద్ధీకరించినట్లు కేరళ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టులో ఉన్న పెండింగ్ కేసులు ఇటీవలే పరిష్కారమయ్యాయి. దీంతో 20 వేల మందికి లబ్ధి చేకూరుతుందని కేరళ విద్యా శాఖ మంత్రి శివన్‌కుట్టీ చెప్పారు. అపాయింట్‌మెంట్ తేదీ నుంచి వారికి అన్ని రకాల సర్వీసు ప్రయోజనాలు వర్తింపజేస్తామని అన్నారు. కేరళ ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ల నియామకంలో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారు. దివ్యాంగుల హక్కుల చట్టం-2017 ప్రకారం ఈ రిజర్వేషన్లు ఇచ్చారు. 1996 నాటి చట్టం ప్రకారం దివ్యాంగులకు కేవలం 3 శాతం రిజర్వేషన్లు ఉండేవి. ఈ రిజర్వేషన్ల అంశాన్ని సవాలు చేస్తూ కొన్ని ఎయిడెడ్ స్కూళ్ల యాజమాన్యాలు తొలుత కేరళ హైకోర్టును, తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దివ్యాంగుల రిజర్వేషన్లతోపాటు జనరల్ కేటగిరీలో నియమితులైన టీచర్ల క్రమబద్ధీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది.

ప్రతి బూత్‌లో కనీసం 50 శాతం ఓట్లు

అస్సాం బీజేపీ కార్యకర్తలకు నితిన్ నబీన్ పిలుపు

దిబ్రూగఢ్: త్వరలో జరుగబోయే అస్సాం శాసనసభ ఎన్నికల్లో ప్రతి బూత్‌లో బీజేపీ కనీసం 50 శాతం ఓట్లు సాధించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కార్యకర్తలకు లక్ష్యంగా నిర్దేశించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆయన బుధవారం అస్సాంకు చేరుకున్నారు. దిబ్రూగఢ్‌లో బీజేపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో ఘన విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని అన్నారు. కాంగ్రెస్‌పై నితిన్ నబీన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. అస్సాంను ఓటు బ్యాంకు రాజకీయాలకు అడ్డాగా మార్చిందన్నారు. చొరబాటుదార్లకు ఎందుకు అండగా నిలుస్తున్నారో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. రాష్ట్రంలో హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం చొరబాటుదార్లను వెనక్కి పంపిస్తోందని గుర్తుచేశారు. స్థానిక ప్రజల హక్కులను చోరీ చేస్తామంటే ప్రభుత్వం సహించబోదని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పాలన ఉన్నప్పుడు జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ జెండా ఎగురవేశారని నితిన్ నబీన్ విమర్శించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ జెండాకు స్థానం లేదన్నారు.

ఇతర పార్టీలతో పొత్తు ప్రసక్తే లేదు

బీఎస్పీ అధినేత మాయావతి స్పష్టీకరణ

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొనే ప్రసక్తే లేదని బహుజన సమాజ్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మాయావతి తేల్చిచెప్పారు. ఈ విషయంలో మీడియాలో వస్తున్న వార్తలను ఆమె ఖండించారు. అవి ఫేక్ న్యూస్ అంటూ కొట్టిపారేశారు. తమ సొంత బలంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తామని బుధవారం తేల్చిచెప్పారు. ఇతర పార్టీలతో పొత్తుకు బీఎస్పీ సిద్ధమైందంటూ కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దీని వెనుక కొందరు రాజకీయ నాయకులతో ఓ వర్గం మీడియా ప్రమేయం ఉందని మండిపడ్డారు. తప్పుడు వార్తలు ఎవరూ నమ్మొద్దని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీకి దిగుతామంటూ 2025 అక్టోబర్ 9న జరిగిన బహిరంగ సభలో ప్రకటించానని మాయావతి గుర్తుచేశారు. అదే ప్రకటనకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. గతంలో పొత్తు రాజకీయాల వల్ల నష్టపోయామని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై ఆమె విరుచుకుపడ్డారు. ఆ మూడు పార్టీలూ సంకుచిత మనస్తత్వం కలిగిన పార్టీలు అంటూ మండిపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆక్షేపించారు.

కనీసం ముగ్గురు పిల్లలను కనండి

హిందువులకు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ పిలుపు

లక్నో: హిందూ మతస్థులను ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ పేర్కొన్నారు. హిందూ సమాజం మొత్తం సాధికారత సాధించాలని చెప్పారు. హిందువులకు ఇప్పుడు వచ్చిన ముప్పేమీ లేనప్పటికీ వారంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హిందూ దంపతులు కనీసం ముగ్గురు పిల్లలకు జన్మనివ్వాలని పేర్కొన్నారు. ఈ విషయం బాగా ఆలోచించాలని కోరారు. జననాల సంఖ్య తగ్గిపోయిన సమాజాలు భవిష్యత్తు కనుమరుగు అవుతాయని శాస్త్రీయ పరిశోధనలు చెబుతున్నాయని గుర్తుచేశారు. వివాహం పరమార్థం కోరికలు తీర్చుకోవడం కాదని వ్యాఖ్యానించారు. కొత్త తరాన్ని సృష్టించడమే వివాహం ఉద్దేశమని వివరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో సరస్వతి శిశు మందిరంలో తాజాగా నిర్వహించిన సామాజిక సామరస్య సమావేశంలో మోహన్ భాగవత్ ప్రసంగించారు. దేశంలో హిందువుల సంఖ్య నానాటికీ తగ్గుతోందని పునరుద్ఘాటించారు. బలవంతపు మత మార్పిడులను కచ్చితంగా ఆపాల్సిన అవసరం ఉందన్నారు. మతం మారిన వారిని మళ్లీ హిందూ సమాజంలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు వేగవంతం చేయాలని కోరారు. అలా తిరిగివచ్చిన వారి అభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలని మోహన్ భాగవత్ చెప్పారు.

'మంట'గలిసిన మానవత్వం

- పసిబిడ్డతో సహా తల్లి సజీవ దహనం
- చేతబడి నెపంతో దారుణం

చైబాసా (జార్ఖండ్): ఆమె గుండెలకు హత్తుకున్నది తన ప్రాణాన్ని.. ఆ గుంపు నిప్పు పెట్టింది ఆ ప్రేమనే.. ముక్కుపచ్చలారని ఏడాది పసికందును, గుండెల్లో హత్తుకున్న తల్లిని.. మూఢత్వం రగిలించిన మంటలు బూడిద చేశాయి. చేతబడి అనే ఒక అబద్ధపు ముద్ర.. కన్నపేగును, అమ్మ ఒడిని నిలువునా దహించివేసిన వేళ, అక్కడ కాలిపోయింది ఇద్దరు మనుషులు మాత్రమే కాదు.. ఈ సమాజపు మానవత్వం.. నాగరిక సమాజం తలదించుకునేలా జార్ఖండ్‌లో మంత్రగత్తె నెపంతో ఒక మహిళను, ఆమె ఏడాది వయసున్న పసికందును సజీవ దహనం చేసిన ఘోరం వెలుగు చూసింది.

మంత్రగత్తె నెపంతో..: పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లా కుమారదుంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనమిది. మృతురాలి బంధువు ఒకరు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు. అయితే, ఆ మహిళ చేసిన చేతబడి వల్లే అతను చనిపోయాడని స్థానికులు కొందరు నమ్మారు. ఈ క్రమంలో అర్ధరాత్రి దాదాపు 12 మంది వ్యక్తులు ఆమె ఇంటిపై దాడి చేశారు. భార్యాభర్తలిద్దరినీ బయటకు లాగి ఘర్షణకు దిగారు. గందరగోళం మధ్య, ఆమె చేతిలో ఏడాది బాబు ఉండగానే దుండగులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. తల్లి, బిడ్డ అక్కడికక్కడే మంటల్లో కాలి బూడిదయ్యారు. ఈ దాడిలో భర్త కూడా గాయపడగా, అతను ఎలాగోలా ప్రాణాలతో తప్పించుకుని రాత్రంతా బంధువుల ఇంట్లో తలదాచుకున్నాడు. బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నలుగురు నిందితులను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు జగన్నాథ్‌పూర్ ఎస్డీపీవో రాఫెల్ ముర్మ్ తెలిపారు. కేవలం మూఢనమ్మకాలతోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దాడిలో పాల్గొన్న ఇతర మహిళలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. గాయపడిన భర్తను చికిత్స నిమిత్తం కుమారదుంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గుప్తుల కాలం నాటి ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

గుప్తులు

1. కింది వాటిలో గుప్తుల రాజధానిగా వర్ధిల్లిన నగరం ఏది?
   ఎ) పాటలీపుత్రం బి) ఉజ్జయిని
   సి) ఎ, బి డి) పైవేవీకాదు
2. గుప్తవంశ మూల పురుషుడు ఎవరు?
   ఎ) శ్రీగుప్తుడు బి) చంద్రగుప్తుడు
   సి) సముద్రగుప్తుడు డి) కుమారగుప్తుడు
3. కింది వాటిని జతపరచండి.
   గ్రూపు – ఎ
   1. గుప్తశకం ప్రారంభకులు
   2. గుప్తుల్లో అగ్రగణ్యుడు
   3. నలందా విశ్వవిద్యాలయ స్థాపకుడు
   4. 'నవరత్నాలు' అనే కవులను పోషించినవారు
   5. గుప్తవంశ చివరి పాలకుడు
   గ్రూపు – బి
   a. మొదటి చంద్రగుప్తుడు
   b. సముద్రగుప్తుడు
   c. కుమారగుప్తుడు
   d. రెండో చంద్రగుప్తుడు
   e. విష్ణుగుప్తుడు
   ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
   బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
   సి) 1-c, 2-a, 3-d, 4-e, 5-b
   డి) 1-b, 2-e, 3-d, 4-c, 5-a
4. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) గుప్తుల రాజభాష 'సంస్కృతం'
   బి) గుప్తుల రాజముద్రిక 'గరుడ'
   సి) గుప్తుల అధికారిక న్యాయపుస్తకం 'యజ్ఞవల్కస్మృతి'
   డి) పైవన్నీ
5. గుప్తుల కాలం నాటి ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త ఎవరు?
   ఎ) ఆర్యభట్ట బి) బ్రహ్మగుప్త
   సి) ఎ, బి డి) ఎవరూ కాదు
6. రెండో చంద్రుగుప్తుడి కాలంలో గుప్త సామ్రాజ్యాన్ని సందర్శించిన విదేశీ యాత్రికుడు ఎవరు?
   ఎ) పాహియాన్ బి) హుయాన్‌త్సాంగ్
   సి) స్ట్రాబో డి) మార్కోపాలో
7. కింది వాటిలో సముద్రగుప్తుడి బిరుదు ఏది?
   ఎ) కవిరాజు బి) పరాక్రమాంక
   సి) ఇండియన్ నెపోలియన్
   డి) పైవన్నీ
8. సముద్రగుప్తుడి విజయాలు తెలిపే అలహాబాద్ స్తంభ శాసనం రచయిత ఎవరు?
   ఎ) రవికీర్తి బి) హరిసేన
   సి) బుధకీర్తి డి) శర్వవర్మ
9. మౌర్యులకు అర్థశాస్త్రం ఎలాంటిదో గుప్తులకు కింద పేర్కొన్న ఏ గ్రంథం అలాంటిది?
   ఎ) మృచ్ఛకటికం బి) కథాసరిత్సాగరం
   సి) నీతిసారం డి) రఘువంశం
10. గుప్తుల వంశక్రమాన్ని వివరిస్తున్న పురాణం ఏది?
    ఎ) విష్ణుపురాణం బి) మత్స్యపురాణం
    సి) వాయు పురాణం డి) పైవన్నీ
11. శకుల దండయాత్ర,ధ్రువాదేవితో రెండో చంద్రుగుప్తుడి వివాహం గురించి వివరిస్తున్న గ్రంథం ఏది?
    ఎ) దేవీ చంద్రగుప్తం
    బి) ముద్రారాక్షసం
    సి) స్వప్నవాసవదత్త
    డి) కౌముదీ మహోత్సవం
12. గుప్తుల కాలానికి చెందిన ప్రముఖ రచయితలు, వారి గ్రంథాలను జతపరచండి.

గ్రూపు – ఎ	గ్రూపు – బి
1. కౌముదీ మహోత్సవం	a. వజ్జిక
2. దేవీ చంద్రగుప్తం	b. విశాఖదత్తుడు
3. నీతిసారం	c. కామాంధకుడు
4. కథాసరిత్సాగరం	d. సోమదేవసూరి
5. మృచ్ఛకటికం	e. శూద్రకుడు

    ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
    బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
    సి) 1-b, 2-a, 3-e, 4-d, 5-c
    డి) 1-b, 2-e, 3-b, 4-c, 5-a
13. ఎక్కువ మంది చరిత్రకారుల ప్రకారం గుప్తులు ఏ వర్ణానికి చెందినవారు?
    ఎ) క్షత్రియ బి) శూద్ర
    సి) వైశ్య డి) బ్రాహ్మణ
14. సముద్రగుప్తుడి గురించి కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) దక్షిణ భారత దండయాత్రలో 12మంది రాజులను ఓడించాడు
    బి) రెండో ఆర్యావర్త దండయాత్రలో 9 మంది రాజుల కూటమిని కౌశాంబి యుద్ధంలో ఓడించాడు
    సి) వీణ వాయిస్తున్నట్లు నాణేలు విడుదల చేశాడు
    డి) పైవన్నీ
15. కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) గుప్తుల కాలంలో వైదిక మతం హిందూ మతంగా మారింది
    బి) విష్ణువును దశావతారాల్లో పూజించడం ప్రారంభమైంది
    సి) గుప్తుల కాలం నుంచే బుద్ధుడిని విష్ణువు దశావతారాల్లో ఒకరిగా భావించారు
    డి) పైవన్నీ
16. 'షానామా' గ్రంథం ప్రకారం అర్ధాషీర్ అనే పారశీక రాజు గుప్తవంశానికి చెందిన ఏ పాలకుడితో స్నేహాన్ని కాంక్షించాడు?
    ఎ) శ్రీగుప్తుడు
    బి) చంద్రగుప్త విక్రమాదిత్య
    సి) బాణుగుప్తుడు
    డి) బుధగుప్తుడు
17. నవరత్నాల్లో అగ్రగణ్యుడైన కాళిదాసుకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) కాళిదాసు రచించిన నాటకాలు – మాళవికాగ్నిమిత్రం, అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయం
    బి) కాళిదాసు రచించిన కావ్యాలు– రఘువంశం, మేఘదూతం, కుమార సంభవం
    సి) కాళిదాసు రచించిన పద్యకావ్యం – రుతు సంహారం
    డి) పైవన్నీ
18. ఆర్యభట్ట తెలియజేసిన ఖగోళ అంశాలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) గ్రహణాలు ఏర్పడే విధానాన్ని శాస్త్రీయంగా వివరించారు
    బి) భూభ్రమణం గురించి వివరించారు
    సి) స్థానం మారితే 0 విలువ మారడం గురించి తెలిపారు
    డి) పైవన్నీ
19. న్యూటన్ కంటే ముందే భూమ్యాకర్షణ శక్తి గురించి వివరించిన భారతదేశ ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎవరు?
    ఎ) బ్రహ్మగుప్త బి) ఆర్యభట్ట
    సి) వరాహమిహిరుడు డి) ఘటకర్ణ
20. పరంపరంగా కొనసాగుతున్న వైదిక సాహిత్యాన్ని ఏ పాలకుల కాలంలో రచించారు?
    ఎ) కుషాణులు బి) రాజపుత్రులు
    సి) గుప్తులు డి) చోళులు
21. భారతదేశంలో మొట్టమొదటి శస్త్రచికిత్స వైద్యుడు ఎవరు?
    ఎ) సుశ్రుతుడు బి) ధన్వంతరి
    సి) వాగ్భటుడు డి) పాలకాశ్యపుడు
22. గుప్తుల కాలం నాటి వైద్యశాస్త్ర గ్రంథాలు, వాటి రచయితలను జతపరచండి.

గ్రూపు – ఎ	గ్రూపు – బి
1. ధన్వంతరి	a. వైద్యశాస్త్రం
2. పాలకాశ్యపుడు	b. హస్తాయుర్వేదం
3. సుశ్రుతుడు	c. సుశ్రుత సంహిత
4. వాగ్భటుడు	d. అష్టాంగసంగ్రహం

    ఎ) 1-a, 2-b, 3-c, 4-d
    బి) 1-d, 2-c, 3-b, 4-a
    సి) 1-b, 2-d, 3-a, 4-c
    డి) 1-c, 2-a, 3-d, 4-b
23. ఏ పాలకుడి కాలం నుంచి గుప్త సామ్రాజ్యంపై హూణులనే విదేశీ తెగల దండయాత్ర ప్రారంభమైంది?
    ఎ) బుధగుప్త బి) కుమారగుప్త
    సి) స్కందగుప్త
    డి) నరసింహ బలాదిత్య
24. రెండో చంద్రగుప్తుడి (చంద్రగుప్త విక్రమాదిత్య) విజయాలను వివరించే ప్రముఖ శాసనం ఏది?
    ఎ) మెహ్రౌలి ఇనుపస్తంభ శాసనం
    బి) ఎరాన్ శాసనం
    సి) భింతారీ శాసనం
    డి) జునాఘడ్ శాసనం
25. చరిత్రకారులు భారతదేశంలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా కీర్తించారు?
    ఎ) గుప్తులు బి) మౌర్యులు
    సి) కుషాణులు డి) రాజపుత్రులు
26. హుణుల ప్రముఖ నాయకుడైన తోరమానుడిని ఓడించిన గుప్త పాలకుడు ఎవరు?
    ఎ) స్కందగుప్త
    బి) నరసింహ బలాదిత్య
    సి) విష్ణుగుప్త డి) కుమారగుప్త
27. గుప్తుల కాలంలో బాణుగుప్త వేయించిన ఏ శాసనం సతీసహగమనం గురించి మొదటి శాసనాధారంగా ఉంది?
    ఎ) ఎరాన్ శాసనం
    బి) నలంద శాసనం
    సి) మాండసోర్ శాసనం
    డి) సాంచి శాసనం
28. కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) గుప్తులు రాజ్యాన్ని 'భుక్తి' అనే రాష్ట్రాలుగా విభజించారు.
    బి) భుక్తికి పాలకుడు 'ఉపారికుడు'
    సి) గ్రామ పాలనలో 'పంచమండల సభ' తోడ్పడేది
    డి) పైవన్నీ
29. గుప్తుల వాస్తు నిర్మాణ శైలిని ఏమంటారు?
    ఎ) నగర శైలి బి) ద్రవిడ శైలి
    సి) దేశీయ శైలి డి) మధుర శైలి
30. కింది వాటిలో గుప్తుల కాలం నాటి ప్రముఖ రేవు పట్టణం ఏది?
    ఎ) తూర్పున 'తామ్రలిప్తి'
    బి) పశ్చిమాన 'బ్రోచ్'
    సి) ఎ, బి డి) పైవేవీకాదు
31. గుప్తుల కాలంలో నిర్మించిన గుహాలయాలు ఏవి?
    ఎ) అజంతా బి) భాగ్
    సి) ఉదయగిరి డి) పైవన్నీ
32. కింది వాటిలో గుప్తుల కాలంలో నిర్మించిన ప్రముఖ ఆలయం ఏది?
    ఎ) దేవఘర్ – దశావతార దేవాలయం
    బి) భూమన – శివాలయం
    సి) నాచనకుథారా – పార్వతీ ఆలయం
    డి) పైవన్నీ
33. గుప్తుల కాలంలో పంటలో ఎంతభాగం భూమి శిస్తుగా ఉండేది?
    ఎ) 1/6 బి) 2/5
    సి) 1/2 డి) 3/5

సమాధానాలు

1) సి; 2) ఎ; 3) ఎ; 4) డి; 5) సి;
6) ఎ; 7) డి; 8) బి; 9) సి; 10) డి;
11) ఎ; 12) ఎ; 13) సి; 14) డి; 15) డి;
16) బి; 17) డి; 18) డి; 19) ఎ; 20) సి;
21) ఎ; 22) ఎ; 23) బి; 24) ఎ; 25) ఎ;
26) బి; 27) ఎ; 28) డి; 29) ఎ; 30) సి;
31) డి; 32) డి; 33) ఎ.

మౌర్య యుగం

1. కింది వాటిలో మౌర్యుల కాలంలో ముఖ్య రేవు పట్టణం ఏది?
   ఎ) తామ్రలిప్తి బి) బ్రోచ్
   సి) సోపార డి) పైవన్నీ
2. మౌర్యుల కాలంలో పంటలో ఎంతభాగాన్ని భూమిశిస్తుగా వసూలు చేసేవారు?
   ఎ) 1/2 బి) 1/4 సి) 1/3 డి) 2/5
3. మౌర్యుల కాలంలో శ్రేణులు సేకరించిన నిధులపై ఎంతశాతం వడ్డీ చెల్లించేవి?
   ఎ) 15 బి) 12 సి) 20 డి) 10
4. మౌర్యుల రాజప్రసాదం బయటపడిన ప్రాంతం ఏది?
   ఎ) తాసలి బి) కుమ్రహార్
   సి) సారనాథ్ డి) సువర్ణగిరి
5. అశోకుడు 8400 స్తూపాలను నిర్మించినట్లు తెలుపుతున్న గ్రంథం ఏది?
   ఎ) దివ్యవదన బి) దీపవంశ
   సి) అశోకవదన డి) ఛుళువంశ
6. జాతీయపతాకంలోని ధర్మచక్రం, నాలుగు సింహాల తలలను అశోకుడు నిర్మించిన ఏ స్తూపం నుంచి స్వీకరించారు?
   ఎ) రాంపూర్వ బి) సారనాథ్
   సి) రుమ్మిందై డి) లౌరియా నందన్ ఘర్
7. చంద్రగుప్త మౌర్యుడు సామాన్య కుటుంబీకుడని తెలిపిన గ్రీకు రచయిత ఎవరు?
   ఎ) జస్టిన్ బి) ఎరియన్
   సి) మెగస్తనీస్ డి) స్ట్రాబో
8. అశోకుడు నిర్మించిన ఏకశిలా స్తంభాలు, వాటి ఫలకాలపై ఉన్న జంతువుల చిత్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

గ్రూపు – ఎ	గ్రూపు – బి
1. రాంపూర్వ	a) వృషభం
2. రుమ్మిందై	b) గుర్రం
3. లౌరియా నందన్ ఘర్	c) సింహం
4. సారనాథ్	d) నాలుగు సింహాలు

   ఎ) 1-a, 2-b, 3-c, 4-d
   బి) 1-d, 2-c, 3-b, 4-a
   సి) 1-b, 2-a, 3-c, 4-d
   డి) 1-c, 2-d, 3-a, 4-b
9. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) మౌర్యుల పతనానికి కారణం ఆర్థిక భారం – డి.డి. కోశాంబి
   బి) మౌర్యుల పతనానికి కారణం అత్యధిక కేంద్రీకృత పాలన – రొమిలా థాపర్
   సి) ఎ, బి డి) పైవేవీకాదు
10. శాసనాల్లో పేర్కొన్న అశోకుడి కుమారుడు ఎవరు?
    ఎ) తివర బి) జలుక
    సి) సంప్రతి డి) కునాల
11. అశోకుడి అలహాబాద్ స్తంభ శాసనంపై శాసనాలు చెక్కించిన పాలకుడు ఎవరు?
    ఎ) సముద్రగుప్తుడు బి) జహంగీర్
    సి) ఎ, బి డి) పైవేవీ కావు
12. దక్కన్ ప్రాంతాన్ని జయించిన మౌర్య పాలకుడు ఎవరు?
    ఎ) చంద్రగుప్త బి) బిందుసార
    సి) అశోకుడు డి) దశరథ
13. సింధు, గంగా, యమున.. ఈ మూడు నదుల పరీవాహక ప్రాంతాలపై ఆధిపత్యం సాధించిన మొదటి పాలకుడు ఎవరు?
    ఎ) అశోకుడు బి) కనిష్కుడు
    సి) చంద్రగుప్త మౌర్యుడు
    డి) పుష్యమిత్రశుంగుడు
14. అశోకుడి శిలా శాసనాల్లో దక్షిణ భారతదేశానికి చెందిన ఏ పాలకుల గురించి పేర్కొన్నారు?
    ఎ) చోళులు బి) పాండ్యులు
    సి) ఎ, బి డి) పైవేవీ కాదు
15. కౌటిల్యుడి అర్థశాస్త్రంలో ఎన్ని అధికరణలు ఉన్నాయి?
    ఎ) 15 బి) 20 సి) 16 డి) 18
16. కౌటిల్యుడి మరో పేరు?
    ఎ) విష్ణుగుప్త బి) చాణక్య
    సి) ఎ, బి డి) పైవేవీ కాదు

సమాధానాలు

1) డి; 2) బి; 3) ఎ; 4) బి;
5) ఎ; 6) బి; 7) ఎ; 8) ఎ;
9) సి; 10) ఎ; 11) సి; 12) బి;
13) సి; 14) సి; 15) ఎ; 16) సి.

దంతక్షయాన్ని నివారించడానికి టూత్‌పేస్టులలో కలిపే పదార్థం



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

కెమిస్ట్రీ

మాదిరి ప్రశ్నలు

1. వాతావరణ అధ్యయనానికి ఉపయోగించే బెలూన్‌లలో వాడే జడవాయువు ఏది?
   1) హీలియం 2) నియాన్
   3) ఆక్సిజన్ 4) నైట్రోజన్
2. రేడియోధార్మిక జడవాయువు రేడాన్ రసాయనిక సంకేతం ఏది?
   1) Ra 2) Rn 3) Re 4) Rd
3. క్యాన్సర్ చికిత్సకోసం ఉపయోగించే మలాము(ఆయింట్‌మెంట్)లో వాడేది?
   1) అయోడిన్ 2) బ్రోమిన్
   3) రేడాన్ 4) రేడియం
4. 'సూపర్ ఫ్లూయిడ్' అని దేనికి పేరు?
   1) గాజు 2) ద్రవ అమ్మోనియా
   3) ద్రవీకృత నైట్రోజన్
   4) ద్రవీకృత హీలియం
5. కిందివాటిలో ఉత్కృష్ట వాయువులని దేనికి పేరు?
   1) హీలియం 2) నియాన్
   3) ఆర్గాన్ 4) అన్నీ
6. ఏక పరమాణుక వాయువు ఏది?
   1) హైడ్రోజన్ 2) ఆక్సిజన్
   3) నైట్రోజన్ 4) హీలియం
7. కిందివాటిలో సులభంగా సమ్మేళనాలను ఏర్పరచలేని మూలకం ఏది?
   1) సల్ఫర్ 2) ఆక్సిజన్
   3) నైట్రోజన్ 4) హీలియం
8. హీలియం మూలకం పేరు గ్రహించిన 'హీలియోస్' అనే పదానికి అర్థం?
   1) జడత్వం 2) సూర్యుడు
   3) ఉత్కృష్టమైన 4) చంద్రుడు
9. గాల్లోని జడవాయువుల్లో గరిష్టంగా ఉండేది?
   1) హీలియం 2) నియాన్
   3) ఆర్గాన్ 4) క్రిప్టాన్
10. ఉత్కృష్ట వాయు మిశ్రమం నుంచి జడ వాయువులను వేరుచేసే పద్ధతి?
    1) దీవార్ 2) సోనార్
    3) ఫిషర్ 4) రామ్సే
11. కింది వాటిలో వాసన ఉండే వాయువు?
    1) ఆర్గాన్ 2) నైట్రోజన్
    3) హైడ్రోజన్ 4) క్లోరిన్
12. విద్యుత్ బల్బుల్లో ఉండే వాయువు ఏది?
    1) ఆక్సిజన్ 2) కార్బన్ డై ఆక్సైడ్
    3) ఆర్గాన్ 4) నైట్రోజన్
13. ద్రవరూపంలో ఉన్నప్పుడు పాత్ర గోడలపైకి ఎగబాకే వాయువు ఏది?
    1) హీలియం 2) నియాన్
    3) నైట్రోజన్ 4) హైడ్రోజన్
14. సముద్రపు లోతుల్లోకి వెళ్లే ఈతగాళ్ల శ్వాసక్రియకు సహాయపడేందుకు ఆక్వాలంగ్ పరికరాలను వాడతారు. వీటిలో ఉండే వాయు మిశ్రమం ఏది?
    1) 10% ఆక్సిజన్, 90% నైట్రోజన్
    2) 20% ఆక్సిజన్, 80% నైట్రోజన్
    3) 20% హీలియం, 80% ఆక్సిజన్
    4) 20% ఆక్సిజన్, 80% హీలియం
15. సాధారణంగా బెలూన్‌లు, ఎయిర్‌షిప్ లలో వాడే వాయువు ఏది?
    1) కార్బన్ డై ఆక్సైడ్ 2) హీలియం
    3) హైడ్రోజన్ 4) నైట్రోజన్
16. సూర్యుడు, ఇతర నక్షత్రాల్లో శక్తి ఉత్పన్నమయ్యేందుకు కారణమయ్యే ప్రక్రియ?
    1) హైడ్రోజన్ సంలీనం
    2) రేడియం సంలీనం
    3) హీలియం సంలీనం
    4) నైట్రోజన్ సంలీనం
17. సూర్యుడిలో కేంద్రక సంలీనం చర్య జరిగి చివరగా ఏర్పడే మూలకం?
    1) హైడ్రోజన్ 2) హీలియం
    3) ఆక్సిజన్ 4) నైట్రోజన్
18. ఫొటోగ్రాఫిక్ ఫ్లాష్ బల్బుల్లో వాడే జడ వాయువు?
    1) హీలియం 2) నియాన్
    3) ఆర్గాన్ 4) క్జినాన్
19. బొగ్గుగని కార్మికుల టోపీలైట్లలో వాడే వాయువు?
    1) క్రిప్టాన్ 2) హీలియం
    3) నియాన్ 4) ఆక్సిజన్
20. మండే వాయువు(దహనశీలి) ఏది?
    1) ఆక్సిజన్ 2) హైడ్రోజన్
    3) 1, 2 4) నైట్రోజన్
21. కింది వాటిలో ఏ వాయువు దహన శీలి కాదు, కానీ దహన దోహదకారి?
    1) ఆక్సిజన్ 2) హైడ్రోజన్
    3) కార్బన్ మోనాక్సైడ్ 4) అన్నీ
22. దహనశీలి కాని వాయువు ఏది?
    1) మీథేన్ 2) కార్బన్ మోనాక్సైడ్
    3) కార్బన్ డైఆక్సైడ్ 4) హైడ్రోజన్
23. ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్లలో వాడే వాయువు?
    1) మీథేన్ 2) ఆక్సిజన్
    3) హీలియం 4) నైట్రోజన్
24. వాహనాల టైర్లలో నింపేందుకు ఎక్కువగా వాడుతున్న వాయువు ఏది?
    1) ఆక్సిజన్ 2) నైట్రోజన్
    3) హీలియం 4) నియాన్
25. జడ వాతావరణం కోసం వాడే వాయువు/లు ఏవి?
    1) హీలియం 2) ఆక్సిజన్
    3) నైట్రోజన్ 4) 1, 3
26. ఆక్సిజన్ ట్యూబ్‌ల్లో నైట్రోజన్ బదులుగా ఏ వాయువును కలపడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు?
    1) హైడ్రోజన్ 2) ఆర్గాన్
    3) క్రిప్టాన్ 4) హీలియం
27. వాణిజ్య ప్రకటనలకు వాడే నియాన్ ట్యూబ్‌లో నియాన్‌తోపాటు ఆర్గాన్, మెర్క్యురీ బాష్పాలను వినియోగిస్తే కనిపించే రంగు?
    1) లేత నీలిరంగు 2) నారింజ
    3) ముదురు ఎరుపు 4) బంగారు ఛాయ
28. బ్రౌన్ రంగు ట్యూబ్‌లో నియాన్, హీలియం వాయువుల మిశ్రమం తీసుకుంటే కనిపించే రంగు ఏది?
    1) నీలిరంగు 2) బంగారు ఛాయ
    3) తెలుపు 4) ఎరుపు
29. రంగులేని ఎలక్ట్రిక్ బల్బులో నియాన్ వాయువును నింపితే కనిపించే రంగు?
    1) నారింజ ఎరుపు 2) నీలం
    3) పసుపు 4) ఆకుపచ్చ
30. వాతావరణంలో ఏ వాయువు ఎక్కువ పరిమాణంలో ఉంటే గ్రీన్‌హౌస్ ప్రభావం కనిపిస్తుంది?
    1) హీలియం 2) నైట్రోజన్
    3) కార్బన్ డైఆక్సైడ్ 4) ఆక్సిజన్
31. ఉత్కృష్ట వాయువుల సంయోజకత?
    1) సున్నా 2) ఒకటి
    3) రెండు 4) మూడు
32. అతి తక్కువ చర్యాశీలత ఉన్న వాయువు?
    1) ఆక్సిజన్ 2) హైడ్రోజన్
    3) ఫ్లోరిన్ 4) హీలియం
33. ఫ్లోరైడ్ ఏ భాగాన్ని నష్టపరుస్తుంది?
    1) దంతాలు 2) కళ్లు
    3) నాలుక 4) చెవులు
34. ద్విపరమాణుక అణువు కానిది ఏది?
    1) ఫ్లోరిన్ 2) క్లోరిన్
    3) ఆక్సిజన్ 4) హీలియం
35. 'క్రయోజనిక్ ద్రవం' ఏది?
    1) ద్రవ ఆక్సిజన్ 2) ద్రవ హైడ్రోజన్
    3) నీరు 4) ద్రవ హీలియం
36. వాయు థర్మామీటర్‌లలో ఏ వాయువును ఉపయోగిస్తారు?
    1) నియాన్ 2) హైడ్రోజన్
    3) హీలియం 4) ఆక్సిజన్
37. హాలోజన్ విద్యుద్దీపాల్లో అయోడిన్ లేదా బ్రోమిన్ సమ్మేళనాలతో కలిపే జడవాయువు ఏది?
    1) హీలియం 2) క్రిప్టాన్
    3) క్జినాన్ 4) రేడాన్
38. బలమైన ఆమ్లం ఏది?
    1) HF 2) HCl 3) HBr 4) HI
39. థైరాయిడ్ సమస్యతో సంబంధం ఉన్నది?
    1) ఫ్లోరిన్ 2) అయోడిన్
    3) క్లోరిన్ 4) బ్రోమిన్
40. సాధారణంగా మున్సిపాలిటీ సరఫరా చేసే నీరు, స్విమ్మింగ్‌పూల్ నీటిని క్రిమిరహితం చేయడానికి వాడే వాయువు?
    1) ఫ్లోరిన్ 2) క్లోరిన్
    3) బ్రోమిన్ 4) అయోడిన్
41. కృత్రిమ వర్షాలకోసం 'మేఘబీజనం'(క్లౌడ్ సీడింగ్)లో వాడే సమ్మేళనం?
    1) సిల్వర్ క్లోరైడ్ 2) సిల్వర్ అయోడైడ్
    3) సిల్వర్ ఫ్లోరైడ్ 4) సిల్వర్ బ్రోమైడ్
42. దంతక్షయాన్ని నివారించడానికి టూత్‌పేస్టులలో కలిపే పదార్థం?
    1) ఫ్లోరైడ్ 2) క్లోరైడ్
    3) సోడియం 4) 2, 3
43. రిఫ్రిజిరేటర్లలో ఉపయోగించే సాధారణ రిఫ్రెజరెంట్ ఏది? **(S.I.2010)**
    1) నియాన్
    2) ఫ్రియాన్ /అమ్మోనియా
    3) స్పిరిట్ 4) ఏదీకాదు
44. అణు ఇంధనాన్ని శుద్ధి చేసేందుకు ఉపయోగించే సమ్మేళనం?
    1) యురేనియం హెక్సాఫ్లోరైడ్
    2) సోడియం ఫ్లోరైడ్
    3) సోడియం క్లోరైడ్ 4) కాల్షియం ఫ్లోరైడ్
45. ఫొటోగ్రఫీలో వాడేది?
    1) సోడియం బ్రోమైడ్ 2) సిల్వర్ బ్రోమైడ్
    3) సోడియం క్లోరైడ్ 4) సిల్వర్ క్లోరైడ్
46. ఏ హాలోజన్ లోపిస్తే గాయిటర్ వ్యాధి వస్తుంది?
    1) ఫ్లోరిన్ 2) అయోడిన్
    3) బ్రోమిన్ 4) క్లోరిన్
47. జడవాయువులో జతకూడని ఎలక్ట్రాన్ల సంఖ్య?
    1) 0 2) 1 3) 2 4) 3
48. హాలోజన్లలో జతకూడని ఎలక్ట్రాన్ల సంఖ్య?
    1) 1 2) 0 3) 2 4) 4
49. కిందివాటిలో ఏది నిజం కాదు?
    1) రేడియం క్షయం అయ్యే ప్రక్రియలో రేడాన్ లభిస్తుంది
    2) జడవాయువుల్లో క్జినాన్ చర్యాశీలత ఎక్కువ
    3) వాతావరణంలో పుష్కలంగా లభించే వాయువు హీలియం
    4) అత్యంత తేలికైన జడవాయువు హీలియం
50. ఆస్తమా వ్యాధిగ్రస్తుల ప్రాణం నిలపడానికి అందించే వాయు మిశ్రమం?
    1) 4 :1 నిష్పత్తిలో ఆక్సిజన్, హీలియం
    2) 4 :1 నిష్పత్తిలో హీలియం, ఆక్సిజన్
    3) 4 :1 నిష్పత్తిలో నియాన్, ఆక్సిజన్
    4) 4 :1 నిష్పత్తిలో ఆక్సిజన్, నియాన్
51. జడవాయువును మొట్టమొదటగా కనుగొన్న శాస్త్రవేత్త ?
    1) కావెండిష్ 2) విలియం రామ్‌సే
    3) రేలీ 4) ఫ్రాంక్‌లాండ్
52. కింది వాటిలో మంద వాయువు? **(S.I.2010)**
    1) హీలియం 2) హైడ్రోజన్
    3) క్లోరిన్ 4) నైట్రోజన్ ఆవర్తన
53. వాతావరణంలో ఉండని జడవాయువు?
    1) హీలియం 2) నియాన్
    3) ఆర్గాన్ 4) రేడాన్
54. బాహ్యకక్ష్యలో అష్టక ఎలక్ట్రాన్‌లు లేని జడ వాయువు?
    1) నియాన్ 2) రేడాన్
    3) హీలియం 4) ఆర్గాన్
55. సముద్ర మొక్కల్లో ఉండేది?
    1) అయోడిన్ 2) క్లోరిన్
    3) క్లోరిన్ 4) సల్ఫర్
56. హైడ్రోఫ్లోరికామ్లం(HF)ను దేనిలో నిల్వ చేయలేం?
    1) ఇనుప సీసా 2) ప్లాస్టిక్ సీసా
    3) గాజు సీసా 4) తగరపు సీసా
57. యాంటిసెప్టిక్ ధర్మం ఉన్న వాయువు?
    1) ఫ్లోరిన్ 2) అయోడిన్
    3) క్లోరిన్ 4) బ్రోమిన్

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 4	5) 4
6) 1	7) 4	8) 2	9) 3	10) 1
11) 4	12) 3	13) 1	14) 4	15) 2
16) 1	17) 2	18) 4	19) 1	20) 2
21) 1	22) 3	23) 3	24) 2	25) 4
26) 4	27) 1	28) 2	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 4	35) 4
36) 3	37) 2	38) 4	39) 2	40) 2
41) 2	42) 1	43) 2	44) 1	45) 2
46) 2	47) 1	48) 1	49) 3	50) 2
51) 2	52) 1	53) 4	54) 3	55) 1
56) 3	57) 2			

‘నిజాం కాలేజీ’ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ హిస్టరీ

అసఫ్‌జాహీలు

1. హైదరాబాద్‌లో మొదటి విద్యా సదస్సు నిర్వహించడానికి కారకుడు ఎవరు?
   1) మొహిబ్ హుస్సేన్
   2) రావిచెట్టు రంగారావు
   3) అఘోరనాథ్ చటోపాధ్యాయ
   4) మహమ్మద్ ముర్తజా
2. హైదరాబాద్‌లో ఏ సంవత్సరంలో మొదటి సారిగా విద్యా సదస్సు నిర్వహించారు?
   1) 1915 2) 1916
   3) 1917 4) 1913
3. సికింద్రాబాద్‌లో గాంధీ ఆసుపత్రి (కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ హాస్పిటల్)ని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1882 2) 1880
   3) 1851 4) 1886
4. హైదరాబాద్‌లో మొట్టమొదటి నూలు మిల్లును ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1870 2) 1874
   3) 1871 4) 1872
5. ‘ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్’ను ఎప్పుడు స్థాపించారు?
   1) 1929 2) 1918
   3) 1938 4) 1925
6. నిజాం ప్రభుత్వం షాబాద్‌లో ఆధునిక సిమెంట్ ఫ్యాక్టరీని ఎప్పుడు స్థాపించింది?
   1) 1935 2) 1938
   3) 1928 4) 1925
7. పారిశ్రామికాభివృద్ధి కోసం నిజాం ప్రభుత్వం కోటి రూపాయలతో ‘ఇండస్ట్రియల్ ట్రస్ట్ ఫండ్’ ఏర్పాటు చేసిన సంవత్సరం?
   1) 1931 2) 1927
   3) 1929 4) 1932
8. కాగజ్‌నగర్‌లో కాగితాల పరిశ్రమ, బోధన్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1930 2) 1933
   3) 1935 4) 1937
9. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతుల ప్రచారం కోసం ప్రభుత్వం ‘శేద్య చంద్రిక’ పత్రికను ప్రారంభించిన సంవత్సరం?
   1) 1886 2) 1882
   3) 1884 4) 1888
10. నిజాం ప్రభుత్వం ‘భూముల నవీన సేద్యాల చట్టం’ను ఏ సంవత్సరంలో చేసింది?
    1) 1905 2) 1909
    3) 1907 4) 1910
11. హైదరాబాద్ రాష్ట్రంలో వ్యవసాయ రంగ ఆధునికీకరణకు కో-ఆపరేటివ్ శాఖను ఏర్పాటు చేసిన సంవత్సరం?
    1) 1915 2) 1916
    3) 1917 4) 1914
12. హైదరాబాద్‌లో మొదటిసారిగా ‘బ్యాంక్ ఆఫ్ బెంగాల్’ శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1868 2) 1864
    3) 1865 4) 1866
13. కింది వాటిలో సరైంది ఏది?
    1) హైదరాబాద్‌లో దేశంలోనే మొదటిసారిగా ఆర్టీసీ వ్యవస్థను ఏర్పాటు చేశారు
    2) 1932లో హైదరాబాద్‌లో బస్సు సౌకర్యాన్ని కల్పించారు
    3) 1936 నాటికి తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలకు బస్సులు నడిపించడం ప్రారంభించారు
    4) పైవన్నీ
14. భారతదేశంతో హైదరాబాద్‌కు వైమానిక సంబంధం ఏర్పడిన సంవత్సరం?
    1) 1932 2) 1935
    3) 1937 4) 1933
15. హైదరాబాద్ విద్యుత్ రంగాభివృద్ధికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    1) 1913లో డీజిల్ పవర్ స్టేషన్‌ను నిర్మించి వీధి దీపాలు ప్రారంభించారు
    2) 1921లో హుస్సేన్ సాగర్ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపించి జంట నగరాలకు విద్యుత్ అందించారు
    3) 1930లో నిజాంసాగర్‌లో హైడ్రో ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేశారు
    4) పైవన్నీ
16. హుస్సేన్ సాగర్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?
    1) 1919 2) 1921
    3) 1923 4) 1925
17. మూసీ నదిపై ఉస్మాన్ సాగర్‌ను ఏ సంవత్సరంలో నిర్మించారు?
    1) 1921 2) 1920
    3) 1915 4) 1917
18. హైదరాబాద్‌లో మురుగు నీటి(డ్రైనేజీ) వ్యవస్థను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1922 2) 1918
    3) 1920 4) 1924
19. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు తొలి సారిగా ఎప్పుడు ఎన్నికలు నిర్వహించారు?
    1) 1932 2) 1936
    3) 1934 4) 1938
20. 1931లో ‘భక్తప్రహ్లాద’ సినిమాకు పాటలు రాసిన తెలంగాణ కవి ఎవరు?
    1) ధర్మవరం రామకృష్ణమాచార్య
    2) హెచ్.ఎం. రెడ్డి
    3) చందాల కేశవదాసు
    4) మల్లాది అచ్యుతరామశాస్త్రి
21. చందాల కేశవదాసు ఎక్కువ కాలం ఏ జిల్లాలో ఉన్నారు?
    1) మెదక్ 2) నల్లగొండ
    3) కరీంనగర్ 4) మహబూబ్‌నగర్
22. కింది వారిలో ప్రముఖ ఫొటోగ్రాఫర్ ఎవరు?
    1) దీన్‌దయాళ్ 2) రామచంద్ర పిళ్లై
    3) సోమసుందర్ మొదలియార్
    4) రావిచెట్టు రంగారావు
23. హైదరాబాద్‌లో మొదటిసారిగా పరీక్షలు నిర్వహించిన సంస్థ ఏది?
    1) శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం
    2) విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి
    3) రాజరాజనరేంద్ర ఆంధ్ర భాషా నిలయం
    4) ప్రతాపరుద్ర ఆంధ్ర భాషా నిలయం
24. 1872లో సికింద్రాబాద్‌లో మొదటిసారిగా గ్రంథాలయాన్ని స్థాపించింది ఎవరు?
    1) ముదిగొండ శంకరాంధ్రులు
    2) రావిచెట్టు రంగారావు
    3) సోమసుందర్ మొదలియార్
    4) సురవరం ప్రతాపరెడ్డి
25. ‘ఆంధ్రుల సాంఘిక చరిత్ర’ పుస్తక రచయిత?
    1) నాయని వెంకట రంగారావు
    2) ఆదిరాజు వీరభద్రరావు
    3) సురవరం ప్రతాపరెడ్డి
    4) భాగ్యరెడ్డి వర్మ
26. ‘కాకతీయ సంచిక’ ఏ సంవత్సరంలో వెలువడింది?
    1) 1932 2) 1931
    3) 1929 4) 1935
27. ‘నిజాం కాలేజీ’ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1880 2) 1885
    3) 1884 4) 1887
28. ‘గోలకొండ పత్రిక’ మొదటి సంచిక ఏ సంవత్సరంలో వెలువడింది?
    1) 1924 2) 1925
    3) 1926 4) 1927
29. ‘దేశబంధు పత్రిక’ను ఏర్పాటు చేసిన సంవత్సరం?
    1) 1929 2) 1926
    3) 1927 4) 1928
30. ‘సుజాత పత్రిక’ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1929 2) 1928
    3) 1927 4) 1926
31. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ మొదటి సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు?
    1) మందుముల నర్సింగరావు
    2) సురవరం ప్రతాపరెడ్డి
    3) మాడపాటి హనుమంతరావు
    4) కె.వి. రంగారెడ్డి
32. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ మొదటి సమావేశాన్ని ఎక్కడ నిర్వహించారు?
    1) జోగిపేట 2) దేవరకొండ
    3) ఖమ్మం 4) సిరిసిల్ల
33. నిజామాంధ్ర మహాసభ రెండో సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు?
    1) సురవరం ప్రతాపరెడ్డి
    2) బూర్గుల రామకృష్ణారావు
    3) కొండా వెంకట రంగారెడ్డి
    4) మాడపాటి హనుమంతరావు
34. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ మహిళా సమావేశాలకు అధ్యక్షత వహించిన తొలి మహిళ ఎవరు?
    1) టి. వరలక్ష్మమ్మ
    2) నడింపల్లి సుందరమ్మ
    3) యల్లాప్రగడ సీతాకుమారి
    4) మాడపాటి మాణిక్యాంబ
35. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ మహిళా సమావేశాలకు అధ్యక్షత వహించిన రెండో మహిళ ఎవరు?
    1) టి. వరలక్ష్మమ్మ
    2) నడింపల్లి సుందరమ్మ
    3) యల్లాప్రగడ సీతాకుమారి
    4) మాడపాటి మాణిక్యాంబ
36. ఎక్కడ నిర్వహించిన నిజామాంధ్ర మహాసభలో ‘బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణమే నిజామాంధ్ర రాష్ట్ర ప్రజల ఆశయం’ అనే తీర్మానాన్ని ఆమోదించారు?
    1) ఖమ్మం 2) నిజామాబాద్
    3) షాద్‌నగర్ 4) సిరిసిల్ల
37. ఎక్కడ నిర్వహించిన సమావేశంలో నిజామాంధ్ర మహాసభ అతివాద, మితవాద వర్గాలుగా చీలిపోయింది?
    1) భువనగిరి 2) జోగిపేట
    3) చిలుకూరు 4) ఖమ్మం
38. నిజామాంధ్ర మహాసభ అతివాద వర్గానికి నాయకత్వం వహించింది ఎవరు?
    1) కొండా వెంకట రంగారెడ్డి
    2) రావి నారాయణ రెడ్డి
    3) మాడపాటి హనుమంతరావు
    4) సురవరం ప్రతాపరెడ్డి
39. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ నాలుగో సమావేశం, దీంతో పాటు నిర్వహించిన మహిళా సమావేశాలకు అధ్యక్షత వహించిన ప్రముఖులు వరసగా ..?
    1) రావి నారాయణ రెడ్డి, మాడపాటి మాణిక్యమ్మ
    2) మాడపాటి హనుమంతరావు, భాగ్య శీలాదేవి
    3) మందముల నర్సింగరావు, నందగిరి ఇందిరాదేవి
    4) మాడపాటి హనుమంతరావు, మాడపాటి మాణిక్యాంబ
40. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ ఎన్నో సమావేశంలో తెలుగు భాషా ప్రచారానికి ఒక సాహిత్య సంస్థ ఉండాలని తీర్మానించారు?
    1) 3 2) 8 3) 7 4) 6
41. ఆంధ్ర మహాసభ నిర్వహించిన మొత్తం సభలెన్ని?
    1) 12 2) 15 3) 13 4) 14
42. కింది వాటిలో సరైంది ఏది?
    1) 1936లో మహారాష్ట్ర పరిషత్‌ను ఏర్పాటు చేశారు
    2) 1937లో కర్ణాటక పరిషత్‌ను ఏర్పాటు చేశారు
    3) 1937లో అయ్యంగార్ కమిటీని ఏర్పాటు చేశారు 4) పైవన్నీ
43. ఆంధ్ర మహాసభకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    1) 1944లో ఆంధ్ర మహాసభ రెండు వర్గాలుగా చీలిపోయింది
    2) అతివాద వర్గం చివరకు కమ్యూనిస్టు పార్టీలో విలీనమైంది
    3) మితవాద వర్గం హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీలో విలీనమైంది 4) పైవన్నీ
44. కింది వాటిలో రాజ్యాంగ సంస్కరణల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ?
    1) అయ్యంగార్ కమిటీ
    2) రావి నారాయణ రెడ్డి కమిటీ
    3) వామన్ నాయక్ కమిటీ
    4) కొరాట్కర్ కమిటీ
45. హైదరాబాద్ నవాబుకు పాశ్చాత్యులతో మొదటిసారిగా వ్యాపార సంబంధాలు ఏ సంవత్సరంలో ఏర్పడ్డాయి?
    1) 1651 2) 1653
    3) 1655 4) 1677
46. బ్రిటిషర్లతో నిజాం ఏ సంవత్సరంలో చేసుకున్న ఒప్పందాన్ని హైదరాబాద్ రాజ్యంలో బ్రిటిషర్ల ఆధిపత్యానికి తొలిమెట్టుగా పేర్కొంటారు?
    1) 1751 2) 1755
    3) 1756 4) 1759
47. ‘సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్’ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
    1) 1832 2) 1833
    3) 1834 4) 1836
48. పాశ్చాత్య విజ్ఞానాన్ని అనువదించడానికి ‘ట్రాన్స్‌లేషన్ బ్యూరో’ అనే ప్రెస్‌ను స్థాపించింది ఎవరు?
    1) రెండో సాలార్‌జంగ్
    2) షమ్ ఉల్ ఉమ్రా 3) సయ్యద్ అలీ
    4) జమాలుద్దీన్ అఫ్గానీ
49. ‘దారుల్ ఉలూమ్’ కాలేజీని ఏ సంవత్సరంలో స్థాపించారు?
    1) 1851 2) 1852
    3) 1855 4) 1857
50. హైదరాబాద్‌లో ‘రోమన్ క్యాథలిక్ మిషన్’ ఏ సంవత్సరంలో పాఠశాలలను ప్రారంభించింది?
    1) 1855 2) 1857
    3) 1850 4) 1858
51. విద్య కోసం ఒక ప్రత్యేక శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1865 2) 1870
    3) 1875 4) 1860
52. విద్య కోసం ఒక ‘డైరెక్టరేట్’ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1880 2) 1884
    3) 1885 4) 1882
53. 1884లో దేశంలోనే తొలిసారిగా ‘ఇస్లామియా బాలికల పాఠశాల’ను ఎవరు స్థాపించారు?
    1) జమాలుద్దీన్ అఫ్గానీ
    2) షమ్ ఉల్ ఉమ్రా
    3) ముల్లా అబ్దుల్ ఖయ్యూం
    4) సయ్యద్ అలీ బిల్‌గ్రామీ
54. విద్యా రంగంలో నిర్బంధ విద్య స్కాలర్‌షిప్ సంస్కరణలు ప్రతిపాదించింది ఎవరు?
    1) జమాలుద్దీన్ అఫ్గానీ 2) షమ్ ఉల్ ఉమ్రా
    3) ముల్లా అబ్దుల్ ఖయ్యూం
    4) సయ్యద్ అలీ బిల్‌గ్రామీ
55. హైదరాబాద్ విద్యారంగ అభివృద్ధిలో మైలురాయిగా పేర్కొనే ‘ఏ ప్లీ ఫర్ కంపల్సరీ ఎడ్యుకేషన్’ పుస్తక రచయిత ఎవరు?
    1) ముల్లా అబ్దుల్ ఖయ్యూం
    2) జమాలుద్దీన్ అఫ్గానీ
    3) సయ్యద్ అలీ బిల్‌గ్రామీ
    4) షమ్ ఉల్ ఉమ్రా
56. ‘హైదరాబాద్ అసఫియా స్టేట్ సెంట్రల్ లైబ్రరీ’ని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1875 2) 1892
    3) 1894 4) 1890

సమాధానాలు

1) 4	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 3	8) 2	9) 1	10) 3
11) 4	12) 1	13) 4	14) 2	15) 4
16) 2	17) 2	18) 1	19) 3	20) 3
21) 2	22) 1	23) 2	24) 3	25) 3
26) 4	27) 4	28) 1	29) 2	30) 3
31) 2	32) 1	33) 2	34) 2	35) 1
36) 2	37) 1	38) 2	39) 4	40) 4
41) 4	42) 4	43) 4	44) 1	45) 2
46) 4	47) 3	48) 2	49) 3	50) 1
51) 2	52) 4	53) 4	54) 3	55) 1
56) 2				

Who is sitting third to the right of O?

BANK EXAMS
REASONING

Directions (Q. No.1-5): Read the following information carefully and answer the questions given below:

10 friends (5 boys P, Q, R, S and T and 5 girls A, E, I, O and U) are playing a game and they are sitting in a circle. The distance between every two friends is equal. Two boys and two girls are facing opposite to the centre of the circle and other 6 friends are facing towards the centre of the circle.

A is fourth to the left of O, who is third to the right of P. R is second to the right of T, who is not near to E. There are three friends between I and R, S is second to the left of U and facing the centre of the circle. P and E are sitting opposite and facing each other. I is second to the left of Q. A is facing opposite to the centre of the circle. More than three boys or girls are not sitting together. Not more than two friends who are facing opposite to the centre of the circle are sitting together.

1. Which two girls are sitting facing opposite to the centre of the circle?
   1) I and U 2) O and A
   3) E and I 4) O and E
   5) O and I
2. Which of the following boys is not sitting between two girls?
   1) P 2) Q 3) R 4) S
   5) Both P and S
3. What is the position of I vis-a-vis A?
   1) Immediate left
   2) Immediate right
   3) Opposite 4) 1 and 3
   5) None of these
4. Which two boys are facing opposite to the centre of the circle?
   I) R and Q 2) Q and P
   3) R and T
   4) Can't be determined
   5) All of the above are possible
5. How many persons are sitting between S and Q?
   I) Four 2) Three
   3) Two 4) One
   5) Either 1 or 3

Directions (Q. No. 6-10): Read the following information carefully and answer the questions given below.

A, B, C, D and E are five men sitting in a line facing to south - while M, N, O, P and Q are five ladies sitting in a second line parallel to the first line and are facing to North.

- B who is just next to the left of D, is opposite to Q.
- C and N are diagonally opposite to each other.
- E is opposite to O who is just next right of M.
- P who is just to the left of Q, is opposite to D.
- M is at one end of the line.

6. Who is sitting third to the right of O?
   1) Q 2) N 3) M
   4) P 5) Data inadequate
7. If B shifts to the place of E, E shifts to the place of Q, and Q shifts to the place of B, then who will be the second to the left of the person opposite to O ?
   1) Q 2) P 3) E 4) D 5) N
8. Which of the following pair is diagonally opposite to each other?
   1) EQ 2) BO 3) AN
   4) AM 5) BP
9. If O and P, A and E and B and Q interchange their positions, then who will be the second person to the right of the person who is opposite to the person second of the right of P?
   1) D 2) A 3) E 4) O 5) M
10. In the original arrangement who is sitting just opposite to N?
    1) B 2) A 3) C 4) D 5) E
11. Which of the following expressions will be true if the expression ‘H £ G = K > F’ is definitely true?
    1) K ³ H 2) G = F
    3) H ³ F 4) F ³ G
    5) None is true
12. Which of the following expressions will not be true if the expression ‘P £ Q < R = S’ is definitely true?
    1) S ³ P 2) P < R 3) S > Q
    4) P < S 5) None of these
13. In which of the following expressions does the expression ‘W < Z’ hold true?
    1) W > Y < X £ Z
    2) Z > X £ Y £ W
    3) Z ³ Y > X ³ W
    4) Z > Y = X < W
    5) Z ³ X > Y £ W
14. In which of the following expressions will the expression ‘L < R’ be definitely true?
    1) L ³ M > N = R
    2) L = M < N > R
    3) L < M £ N £ R
    4) R ³ M = N < L
    5) None of these
15. In which of the following expressions does the expression ‘D > A’ does not hold true?
    1) A < B £ C = D
    2) D ³ B > C ³ A
    3) A £ B = C < D
    4) D ³ C ³ B > A
    5) A > B £ C = D

Directions (Q. No. 16-20): A question followed by two statements numbered I and II is given below. The question may or may not be answered with the help of these statements. You have to decide if these statements are sufficient to answer the question.

Give answer:

1) if only statement I is sufficient to answer the questions but statement II is not
2) if only statement II is sufficient to answer the questions but statement I is not
3) if either statements I or II is sufficient to answer the question
4) if the two statements are not sufficient but still more data is needed to answer the question
5) if both statements I and II are together sufficient to answer the question

16. In which year was Rahul born?
    Statements:
    I. Rahul at present is 25 years younger to his mother.
    II. Rahul's brother, who was born in 1964, is 35 years younger to his mother.
17. How many children does M have?
    Statements:
    I. H is the only daughter of X who is wife of M.
    II. K and J are brothers of M.
18. The last Sunday of March, 2006 fell on which date?
    Statements:
    I. The first Sunday of that month fell on 5th.
    II. The last day of that month was Friday.
19. **Question:** What is the code for 'sky' in the code language?
    Statements:
    I. In the code language, 'sky is clear' is written as 'de ra fa'.
    II. In the same code language, 'make it clear' is written as 'de ga jo'.
20. **Question:** How many children are there between P and Q in a row of children?
    Statements:
    I. P is fifteenth from the left in the row.
    II. Q is exactly in the middle and there are ten children towards his right.

ANSWERS WITH EXPLANATION

Q. No. (1-5):



Ans: 1) 2; 2) 5; 3) 1; 4) 1; 5) 3

Q. No. (6-10):



Ans: 6) 2; 7) 1; 8) 4; 9) 2; 10) 2

Q. No. (11-15):

11. K ≥ H, Will definitely hold true. **Ans: 1**
12. P ≤ Q < R = S
    S ≥ P, Will not be true **Ans: 1**
13. W < Z
    Z ≥ Y > X ≥ W **Ans: 3**
14. L < R, Will be true
    L < M ≤ N ≤ R **Ans: 3**
15. D > A, Does not hold true in expression (5):
    A > B ≤ C = D **Ans: 5**

Q. No. (16-20):

16. From both I and II, we find that Rahul is (35-25) = 10 years older than his brother, who was born in 1964. So, Rahul was born in 1954. **Ans: 5**
17. From I, we conclude that H is the only daughter of M. But this does not indicate that M has no son. The information given in II is immaterial. **Ans: 4**
18. From I, we conclude that 5th, 12th, 19th and 26th of March, 2006 were Sundays. So, the last Sunday fell on 26th. From II, we conclude that 31st March, 2006 was Friday. Thus, 26th March, 2006 was the last Sunday of the month. **Ans: 3**
19. The only word common to I and II is 'clear' and as such, only the code for 'clear' can be ascertained from the given information. **Ans: 4**
20. From II, Q being in the middle, there are 10 children to his right as well as to his left. So, Q is 11th from the left. From I, P is 15th from the left. Thus, from both I and II, we conclude that there are 3 children between P and Q. **Ans: 5**